నెం జ్ఞపున్న పరిచి. వెం • కటాచల దాసు

మాత్రిడుమ ... • ముక్తాగుమ్మ

సౌరాష్ట్ర—ఆది

ప॥ పల్లెదేని కూడుచు ... నా—కై శీకింతటి వలచితివే ॥పల్లె॥

అ॥ తల్లికం ... వేగిరపడదేలా ॥పల్లె॥

చ ర ణ ము

తనువు మీన కంపం మనుజుము. ... తం బుట్టింపదేనాతో కూటమి

అనఘా! ... ంపనలువురనగు బాటగు ॥ప॥

గీ. ఎల్లవేదమ్ము లెఱుఁగు ... తెం ద్రియుఁడు, ప
రాశరముకీం ... దాశరాజు
పట్టితో గంగనొద్దనఁ ... పలు
గలసె నను పడి ... ముస జిరము

వ. అనిన నమ్మునినాథుండు తనతోడి కూటమిం గన్యాత్వంబు చెడకుండ వరంబిడి నీవు వసువను రాజర్షి వీర్యంబునం బుట్టినదానవుగాని సూతకులప్రసూతవు గావని చెప్పి శరీరసౌగంధంబు యోజనపరిమితంబగునట్లు ప్రసాదించి యోజనగంధియనియు, గంధవతియనియుఁ బిలువం బడెదవుగాక యనుచు వాంఛేయ నుద్యోగించిన చీకటి తప్పారు లెఱుంగకుండ.

మం జ రు లు

తపోమహిమ నమ్ముని బయల్వెల్లఁ గ • తమోమయము గావించె
తపోధనుం డాపరాశరుఁడు స • త్యవతిం గూడి రమించె
పరమేష్ఠికల్పుఁడగు పరాశరుఁడు స • మాగమమున సత్యవతి
వర సద్యోగర్భంబున వేద • వ్యాసుం గనియె స్తుతమతి
తనకోరిన వరములిడి వానియుం గ • జనియె నా తనూజుండు
తనకన్యాత్వమునిల్ప వరమొసగి • చనియె నా మునీంద్రుండు.

విజ్ఞప్తి

తే. గీ. వ్యాసవిరచిత సంస్కృత • భారతమ్ము
దెలుగు జేసిరి తిక్కనా • దులు; శివార్ప
ణమ్ముగానది యతఁగా • నప్రబంధ
సరణి రచియింతు నాజన్మ • సార్థకముగ

ఉ. తప్పులకుప్ప నాకయిత • దానికి దోడుగ గొప్పసాములే
జెప్పగబోని మేటికత • జెప్పగబూనితి నెక్కసక్కెమా
జప్పనగాదె బాసబిగి • చాలనియల్లిక, నాకొలందికిన్
బప్పునగాలు వేయకనె • బాసనిపించుట నోటిమాటలే

చ. పెదవుల జాఱుచేతడవు • పిన్నలసైత మెఱుంగగా రసం
బొదర నొకొక్క పద్దెమున, కొక్కొక నెత్తుచుచక్కనొద్చుచుం
బదనుగ పేలవంబుగను • పట్టగనీక చరిత్రమంతయుం
బదిలముగా రచించెచెలు • వంబిసుదుం గవితాకుమారికిన్

తే. గీ. భారతము దెనిగించిన • వారిలోన
వినుతి పాత్రులుగాన క • విత్రయమ్ము
సరస తిరుపతి వెంకటే • శ్వర సుకవులు
చెలఁగి యవ్వారి ననుసరిం • చితిని నేను.

సీ. వరలు పేలాపుర • ప్రాంతమందేను కా
పురముందు పోతునూ • ర్పురవరమున
పరిమివంశజుడ నా • పస్తంబసూత్రుడ
హారితసగోత్రుడ • ధరణిసురుడ
సుబ్బరాయుడుతాత • సుందరరాముండు
జనకుండు జనయిత్రి • కనకమాంబ

యుంచినవారాశి న • న్నాలమిచ్చెంచిన తల్లి
తనరారు మహాలక్ష్మి • ధర్మపత్ని
కనవ కేంద్ర్యాపు కడి • కాంల లక్ష్మీపతి
హానుమకే నమస్కా • నట్టి వేల్పు

తే. గీ. సుకుదారాంపుడు, గతాత్మ • సుతలిగావురు
పయూసు ముష్పగిరోసవ • వత్సరంబు
హారిటలు సెప్పగాలిన , యుక్తి సుకవి
నఖిలజనులు సు బ్రహ్మణ్య • కంద్రు నన్ను.

సీ. జమునరౌద్వీపకోటి • సత్యవతీ దేవి
కన్న పాయుంబువం • గన్న శాన్ప
నాల్గు వేదముల ది • న్నగ విభాగించి ప
ల్గాథ • ల్లి నమేటి • కయిసరయ్య
చవులూర భాగత • చరితమెల్లను వివ
హాయిగా బాడిన • కోయిలదొర
తొలుకాగమబ్బులం • దులకించు మెరుగైన
తనకాంతినొప్పాగ • తపసిమిన్న

తే. గీ. వెన్నవవతార మను వాసి • గన్న సామి
పరమభాగవతాగ్రణి • బ్రహ్మవేత్త
కాలవేది సార్థక చిర • కాలజీవి
యగు పరాశరసుతు వ్యాసు • నభినుతింతు.

ఉ. ఎన్నఁడు నాడిబొంకడు స • మిద్ధగుణుండు ప్రశాంతమూర్తి, పే
రెన్నికఁగన్న సత్కథకు • డెంతయు గన్నకుమారుపోల్కన
న్నన్నివిధమ్ములం గను ద • యానిధిగావున సన్నుతింతు వి
ద్వన్నుతు వెంటపాటికుల • వార్ధిశశాంకుని సుబ్బయాఖ్యునిన్.

వ. ఇది యిట్లుండ.

చ. భరతకులాగ్రగణ్యుఁడు, నృ♦పాలవరేణ్యుడు, పుణ్యమూర్తి, సు
స్థిరవిభవాభిరాముడు, ప్ర♦తీపకుమారుడు శంతనక్షమా
వరుడొకనాడు వేటకని ♦ వచ్చి వనాంతరభూముఁ లెల్లఁ గ్రు
మ్మరి, తుదిగాంగసైకతస ♦ మంచిత చారుధరాతలమ్మునన్.

సీ. నల్లనౌ నునుకురుల్ ♦ నాచుదీవలుగాగ
లలిమేని మడుతలే ♦ యలలుగాఁగ
వెడద వాల్గన్నులో ♦ క్కెడ గండుమీల్గాగ
మురిపెంపు చిఱునవ్వు ♦ నురుగుగాగ
తోరంపు దిటవుకు ♦ త్తుక వలమురిగాగ
పాలిండ్లు మేటిగు ♦ బ్బలులుగాగ
నెసగు పిఱుందులే ♦ యిసుకతిన్నెలు గాగ
మేలిసరాల్ ♦ రతనాలుగాగ

గీ. పిక్కలు మొసళ్ళ ♦లోనైన పొక్కిలిసుడి
గాగలావణ్య జలరాశి ♦ గాదనర్చు
చివురుబోడి నొకర్తెగాం ♦ చిసుమశరుడు
సంభ్రమము గొల్ప డగ్గఱి ♦ శంతనుడనె

సహాన – ఆది

ప॥ ఎవరిదాన వింకేలవచ్చితీ– వేకతంబయిట్లున్న హేతువే ॥ఎవ॥
అ॥ చివురుబోడిరాచిల్క– రౌతుపై–మవులపగిలివచ్చినరతివోసీ ॥ఎవ॥

చ ర ణ ము

మోహనాంగి పాంథుడనేడస్నితి– మోవిపానకంబిమ్మా
బాహుమూలముననదిమి తాప– భారముడిపిపాలింపుమొకతూరి ॥ఎవ॥

చ. అనవిని యత్తఱిఁ గోదరియు నా ♦ జననాయకుకు సాభిలాషయై
కనుగొనునంత నొండొరుల ♦ గాటపుఁబ్రజాడ్యులు నాయకాళిగా
గొని వెడవింటివంటయును ♦ గొబ్బున వారల ధైర్యవల్లులం
దునియలుగా నొనర్ప నృపుతో ♦ గడకిల్లెన నమ్మృగాక్షియున్

మ. విను మేనెవ్వతెనైన నేమి సకలోర్వీనాథ! నన్నాలిగా
గన నీకుం దలపున్న షపిచుము వక్ల్కంబొక వారింపరా
కను మోదింపుము నాయొనర్చు పనులీ♦కైనన్, భవత్కామితం
బెనయింతున్ ప్రతికూల మెప్పుడగునే ♦ నైబోదు నిచ్ఛాగతిన్.

ఆ. అనిన శంతనుండు ♦ అట్టులేయని దాని
ప్రేమమీర దగ బ ♦ రిగ్రహించె
నెలమి గంగ వాని ♦ కిష్టోపభోగముల్
సలుపుచుండు నంత ♦ శాపవశత.

సీ. వరుణాదివసువులా ♦ వనితకు బుత్రులై
పుట్టుచునుండ న♦ ప్పొలతివారి
పుట్టినప్పుడ గొని ♦ పోయి నిర్దయయై జ
లంబుల వైవగ * డంగ నృపతి
గని దాని వారింప ♦ గా నోడు జెలువ త
న్నడబాసి పోవునం * చెద దలంచి
యంత గొన్నాళ్ళక * క్కాంత కష్టమె తన
యుండుదయార్కతే * జుండు బుట్ట

గీ. బుడుత నెప్పటియట్టు లం * బువులవైవ
బోవగని శంతనుం * డతి పుత్రమోహ
మున నివారింప దలకొని * మునుపొనర్చు
సమయభంగంబుగా నిట్లు * చానకనియె

సావేరి—ఆది

ప॥ కొడుకుల నేడ్వుర మడియించితి వీ
ఘోరమేమి సుతఘాతిని వైతివి ॥కొ॥

అ॥ కడుపారఁగన్న బిడ్డల జలముల
బడవైవఁగ నీచేతు లెట్లాడె ॥కొ॥

చరణము

సమయభంగమానకోడి నీచేతను - సాహసము నివారింపఁగానైతి
భ్రమరవేణి బాలార్క తేజుని - బాలుని నైన బ్రతికింపుమా నేడు ॥కొ॥

క. సంతతికై కావింతురు
కాంతలు పుణ్యవ్రతానేకము లెంతయు నీ
సంతును గన్నకుమారుల
నంతముగావింతురే జలాంతరమందున్

వ. అని విని జాహ్నవియు,

మంజరులు

సమయభంగముగ నడ్డుజెప్పితివి - జనెద నిన్నింక వీడి
కుమారరమణ నే గంగను నేడే - పరి కూటమి నీ కొడి
అష్టవసువులు వసిష్ఠ శాపమున - నాత్మభవులైరి మనకు
నష్టమ వసు వీపుత్రకుండు దీ - ర్ఘాయుష్కుండై బ్రతుకు.

తే. గీ. అనుచు జాహ్నవీదేవి ధరాధిపునకు
స్వస్వరూపంబుజూపి దేవవ్రతుండు
తండ్రు నాకడ బెరుగునంతకు వసించు
నని సుతుం గొనిచనె భూపుఁ డరిగెఁ బురికి.

ఉ. వేద చతుష్టయంబు చదివెం బ్రియకుమార వసిష్ఠునొద్ద ధ
ర్మాది సమస్తశాస్త్రములు దైత్యగురుశుక్రుల పోలికన్ ధను
ర్వేదము నభ్యసించె [illegible] భృగురాముకడన్ సనత్కుమా
రాదులవోలె తత్త్వవిదుఁడయ్యె నృపాలతనూజుఁ డెంతయున్

ద్విపదలు

అంత గొన్నిదినంబు ♦ లరిగినయంత
శంతనుండును తనూ ♦ జాతు డున్నెడకు
జని సమస్తకళా వి ♦ శారదుండైన
తనయుఁ దోడ్కొని గృహం * బున కేగుదెంచి
సకల భూవర సమ ♦ క్షమున గాంగేయు
బ్రకటితంబుగ యౌవ ♦ రాజ్యాభిషిక్తుఁ
గావించి యొకనాఁడు ♦ ఘన యమునాన
దీవారిలో నొక్క ♦ తెఱవ తా నోడ
గడపుచో జని దాని ♦ గని యబ్బురముగ
వెడవింటి దొరబారిఁ బడి మెచ్చె నిట్లు

కమాచి—ఆది

ప॥ అతను సమ్మోహనాస్త్రంబనదగు
నయ్యారే వెయ్యేట కొయ్యారి ॥యత॥

అ॥ ప॥ మతిమాలినబ్రహ్మ దీని జాలరి
మగువగా జేసెనే తెలివిమాలి ॥అత॥

చరణము

చెల్లరే సన్నజాజుల గోయఁ—జేయిగందు పల్లవమృదుపాణికి
తల్లిదండ్రులిటు లోడనడుప నీ-తలిరుబోడి నియమించిరెంచ కే॥

చ. అతనుడు దుండగీడు హరి ♦ ణాక్షివివాహితయో. తదన్యయో
సుతుడుగలాడు మోహ మొగి ♦ జూడదుమంచియుచెష్టయున్, విరూ
పితముగ వర్ణసంకరపు ♦ బెండిలి యాడహసించు లోక, మీ
సతి ననుసమ్మతించునొ ప్ర ♦ సన్నతవీడి నిరాకరించునో.

సీ. ఘనతరధనధాన్య • కనకసద్వస్తువా
హనముఖ్యభోగభా • గ్యములకన్న
సకలలోకైక సం • స్తవనీయ వివిధ వి
ద్యానిరంకుశచణ • త్వమునకన్న
నిఖలసామంతరా • ణ్ణికరసముత్పూజి
తధరాధినాయక • త్వమునకన్న
నజరామరణ దీపి • తానంద విభవ వి
స్తార సురాధిప • త్యమునకన్న
తే. గీ. వాడివయసున నింకు జ • వ్వనులతోడ
నెఱపు గాటంబు కూటము • నిముసమేని
శీఘ్రమొడగూర్చు తనువు దా • ల్చినఫలంబు
అంగనాసంగ మానంద • మనుపమంబు.

వ. అని తలపోయుచు న జ్జననిభుం డా లతాతన్వి కడకుం జని.

ఉ. సొమ్ములులేకయే సహజ • సుందరివైనను ముమ్మరంపు మో
హమ్మున ముంపజాలిన ల • తాంగి, భవత్కులమెద్ది ! నీ నివా
సమ్మెట? న్యాయమెయ్యది? యొ • సంగుమిదే తనివార రాచసుం
కమ్మగ మోవిపానకము • కాయజుశాసన మిద్ది ముద్దియా!

వ. అనిన విని తొయ్యలిపయ్యెద సర్దుకొనుచు నొక్కింత తొలగి.

మోహన—చతురశ్ర

ప॥ నే పల్లెదాన-నీకేల నాపై మనసీనిధాన

అ॥ సూనశరుని క్రొవ్వాడికోలలకు-స్రుక్క నేలతగు నేయిది మేల। నే।

చరణము

దాశరాజు కూతురను నాని-వాస మదియె కనుమాభయాతురను
నేసేయుదు నీపని నాజనకుని-శాసనమున నాపేరు సత్యవతి । నే।

చ. నరవర రాచసుంకము గ ♦ నా వసిచ్చెద కామినీమనో
హరుడవు, యస్వతంత్ర నగ ♦ దా నిదండ్రులచాటుదాన, నీ
వరుగుము దాశరాజు క ♦ డ కరుగ నమ్మతిజూపు, నాపయిం
బరిణయమౌదుగాక నన ♦ ఘ రవిజనాయకసాక్షిగా ననున్.

ఆ. వె. అనిన విని నృపాలు ♦ డటికి మోదమంది, తత్
క్షణము దాశరాజు ♦ కడకు జనిమ
నోభిమతము దెలుప ♦ నత్యంత భక్తిబూ
జించి యతడు సంత ♦ సించి పలికె.

ఉ. పాయక కన్నియం దగిన ♦ వానికొసంగుట లోకవర్తనం
బేయెడ దల్లిదండ్రుల క ♦ దృష్టమెకా నిను బోంట్లకిచ్చుటల్
ఈయలివేణి నాలిగ గ్ర ♦ హింపఁ దలంపు హృదయించెనేని భూ
నాయక ! నీపరోక్షమున ♦ నామనుమండె నృపుండు గావలెన్.

తే. గీ. అనిన గాంగేయు యువరాజు ♦ నాత్మదలచి
వసుమతీపాలుఁ డెద్దియుం ♦ బలుకఁబోక
చని నిరుత్తరుఁడై నిజ ♦ సదనమునకు
నెంతయుం గుందె ♦ నిట్లు మరింత చింత.

నాదనామ క్రియ—ఆది

ప॥ నేనేటికి వేటకై పోయి యము- న తీరమునం జేరితిని ।నేనే।

అ॥ప॥ మానుగాసత్యవతినేఁ గంటి. దానిపై తగనివలపేలగొంటి। నేనే।

చ ర ణ ము

దాశరాజు తనదౌహిత్రుని భూ-పాలునిగా జేయుమని గోరనేల
దోసమనక గాంగేయు నేరీతి-ద్రోసి రాజాదుగాంతాలోలత। నేనే।

ఉ. బాహుపరాక్రమాంచితుడు ♦ పౌరవవంశవివర్ధనుండు, ఘో
రాహవదోహలుండు నిఖి ♦ లాస్త్రవిదగ్రణియైన పీత సం
దేహుని జాహ్నవీతనయు ♦ నేటికి నేనొక పల్లెదానిపై
మోహముచే నధర్మవిధిఁ ♦ బోలునె రాజ్యవిహీనుఁ జేయుటల్?

చ. నలువురు గేలిసేయ నిజనందను డుండగ పెండ్లియాడి ని
ర్మలగుణు నాకగాతనయు ♦ రాజ్యవిహీను నొనర్పజాల, న
య్యలికులవేణిపై గలుగు ♦ నగ్గలపుం దమి సైపజాల, నూ
యెలవలె నూగులాడుమన ♦ మెద్దియు దోఁచదికేమి సేయుదున్

గీ. అనుచు వలవంత గుందు శంతనుడు రాజ్య
పాలనము సేయఁ డాహార ♦ పానముల గ్ర
హింపఁ డొక్కింత నిదుర వోఁ ♦ డీవిధాన
మరసి గాంగేయుఁ డొక్కనా ♦ డనియె నిట్లు

కన్నడ—రూపకము

ప॥ ఈవిచారమునకు హేతు - వేమో యెఱిగింపుతండ్రి ॥ఈ॥
అ॥ ప॥ దేవేంద్రవిభవమున ధా - త్రీతలయం బేలువాడ ॥వీ॥
1. అవిధేయులుగారు పౌరు - లారయ శాత్రవులు లేరు
భవదీయంబగు నాజ్ఞకు - ప్రతికూలము లేదెన్నడు ॥ఈ॥
2. ప్రాకటముగ నీకెందును - నీకోరని కోర్కెగలదె
నాకనదీసంభవుండ - నందనుండ నేనుండగ ॥నీ॥

ఉ. వాడిమగంటవా దివిజ ♦ వర్గము సైతము దేరిచూడగా
నోడు, నిరంకుశుండవు; స ♦ మస్తజగత్ప్రశంసా ధురీణతన్
బోడిమిగన్నవాడను ♦ నూజుడ, లోఁగలవాంఛితంబు వే
మోడక దెల్పుమిా క్షణమ ♦ పోయి మనోభిమతంబు దీర్చెదన్.

వ. అని పల్కు దేవవ్రతుఁ గాఁగలించుకొని.

కేదార—రూపకము

ప॥ నాయనా గంగానందన - నలిన వైరికుల భూషణ ॥నా॥
అ॥ ప॥ సాయక విద్యారహస్య సంవేదివి నీకెదు రేది ॥నా॥

చ ర ణ ము

1. ఏకపుత్రు డనపత్యుడు * నెండే నొకరూపటంగ్రు
నీకుదోడుగా బుత్రుల, నేబడయ దలంచినాడ ॥నా॥

2. ఎనమండ్ర కుమారుల గని – యనిమిషనది నిను నాకిడె
తనలోనే కలిపికొనియె – తక్కిన కొమరుల నపుడే ॥నా॥

చ. మగటిమిగల్గువాడ వరి – మర్దన సాహసికుండ వౌదు వె
న్నగ నటుగాన నీయునికి – నమ్మగరాదు, వివాహమయ్యెదన్
దగిలెను నామనం బాక ని – తంబినిపై నది దాశపుత్రి, యా
మ్మగుదను నాకొసంగఁదల – పోయుచుఁదాన నె నడ్డదిడ్డముల్

వ. అన విని గాంగేయుండు.

పూర్వకళ్యాణి — త్రిశ్రగతి

ప॥ నీమనోభిమతము దీర్తు – నిక్కమిదియె నా ప్రతిజ్ఞ ॥నీ॥

అ॥ ప॥ యీామెయి నాకల్లైతేని – నెటులో సమాధానపరచి ॥నీ॥

చ॥ వ్రతములు తపములు జపములు – పితృ సేవకు సాటిగావు
"పితృదేవోభవ" యటంచు – వేదము వాకొనుగాదే ॥నీ॥

క. అనివల్క గంగ కొడుకొ
య్యాఁ బయనంబయ్యె నంత – యమునకడను శం
తనుని వియోగమునై పమి
వనజాయత నేత్ర సత్య – వతి వనరు నిటుల్.

పున్నాగతోడి—మిశ్రగతి

ప॥ అందరానిపండ్లు – కాశింప ఫలమేమి
యిల గాలిలో మేడ – లల్ల సార్థక మేమి ॥అం॥

అ॥ కందర్పశతకోటి – సుందరు డా జేని
పొందు నాకెటు లబ్బు – మందభాగ్యురాల ॥కం॥

చరణము

నమ్మి నాన జేసుకొంటి - పేర్మి
నాటి రాచవాని మాటలు నిజమని
యెమ్మెయి రాడేమిసేతు చేలనైతి
నీవిరోగజలధి - నెట్టు గడచుదాన ॥నా॥

చ. పురుషుల నమ్మరాదు, పువు * బోడుల నిర్మలచిత్తవృత్తులం
దలచి, ప్రమోహబీజములె * దన్ వెదజల్లి యసత్యవాక్పయో
ధర జలధారలం దడిపి * దర్పక తాప నిదాఘతీవ్రదు
ష్కర కిరణప్రసారముల * గాల్తు రభీష్టనవాంకురంబులన్.

తే. గీ. సత్యవతి యీవిధిం గుందు * సమయమందు
సురనదీ సూను డాపల్లె * దొరను జేరి
జనకు నభిమత మెరిగింప * గనె యతండు
తొంటియ ట్లంత దేవవ్ర * తుండుబలికె.

ఉ. అక్కరలేదు నాకు పర * మాత్మనిసాక్షిగ రాజ్యమింతయు
న్నిక్కము మేదినీవరుడు * నీ మనుమం డగుగావుత; నేను వ
ల్దిక్కుల గెల్చి యాతనికి * దేజము పెంపును గూర్తుc గావునన్
దక్కము సంశయం బభిమ*తంబొడగూర్పుమునాదు తండ్రికిన్

వ. అనిన విని దాశరాజును,

తే. గీ. ఆడితప్ప వెరుంగుదు * నది యటుండ
నీ కొమరులేని మనుమలే * నియు వివాద
మునకు ముందెన్న డేవత్తు * రని తలంతు
దీని కేమి చెప్పెదు సమా * ధాన మనఘ ?

వ. అని పల్కు దాశరాజుం గని దేవవ్రతుం డిట్లనియె.

ఉ. ఆరయ బెండ్లియాడిన గ * దా మరి సంతతి గల్గు చేరికే
నూర్జ బ్రహ్మచారినయి *యుండును పెండిలి మానుకొందు నా

సారసమిత్ర చంద్రగుల * రాశిగ నమ్మనము; నీకు శంతన
ధర్మకర్మమణుండె యొల్లెడల * కన్నను గొండొక భాగ్యమున్నదే.

వ. ఇట్లు రాజ్య పరిత్యాగంబును, బ్రహ్మచర్య వ్రత పరిగ్రహంబును జేసిన దేవవ్రతుని భీష్ముండని పొగడుచు సురలు సుమవృష్టిం గురిసి రంత దాశరాజు సంతసిల్లి యొసంగిన సత్యవతిం దోడ్కొని కరిపురికి జనుగ శంతనుండును గాంగేయు నాలింగనం బొనర్చె.

సాకి—ఆది

ప॥ కురుకుల వర్ధన - గంగానందన - కొమరుడవన నీవే- నాకోర్కె-
దీర్చినావ.

అ॥ప॥ సరిలేరీ ముజ్జగముల నీకు-సంభావ్య జితేంద్రియత్వమునను॥కురు

చ ర ణ ము

రామ పూరు నరపతులు దక్క గల - రా! పుత్రులలోననే - పితృ
భక్తిరతులు ॥రామ॥

నామనోభీష్ట మీడేర్చితివి గాన-తండ్రీ స్వేచ్ఛాజీవివి గమ్మయో ॥కురు।

శా. ఆలోచింపగ నాకు నాత్రము వివా*హంబేల నీయట్టి స
చ్ఛీలుం డాత్మజుడుండ! నిం దియములెం* తేఁ జంచలంబుల్; కుమా
రా! లోకుల్లను గాముకుం గనుచుదూ*రం జూతు రిప్పట్టునన్
జాలింపందగు నీవొనర్చిన ప్రతి * జ్ఞ ల్కీవ దేవవ్రతా!

వ. అన విని భీష్ముండును.

సీ. పలికి బొంకని మహా * త్ముల కాలవాలమై
కొమరారు వంశ ము * కురుకులంబు
విష్ణుపాదమున నా * విర్భవించిన లోక
పావని గంగాభ * వాని తల్లి
ధర్మతత్పరుడవై * ధరణి బాలించు శం.
తనుడవు నన్గన్న * తండ్రి వీవు

పరశువుం గయిబూను * పరమ మునీంద్రుడా
యగ్ని తేజుడు జామ , దగ్ని గురుడు

తే.గీ. పరమసత్యవ్రతుండ దే , వవ్రతుండ
నట్టి నేనెట్టు పట్టిన * పట్టువీడి
యమృతకిరణా న్వయఖ్యాతి * నగ్గి గల్పి
ప్రతినగావించి తిరుగు దెంప్పగిది తండ్రి!

తే.గీ. ఆయురారోగ్యములు హెచ్చు * నాశలడంగు
యశముం బ్రాపించు, నడుగంటు * స్వార్థపరత
వెడలు హైన్యంబు తనుకాంతి * హెచ్చు పెరుగు
వలరు బ్రహ్మచారులకు నా * త్మైక్యమవల.

వ. ఇట్లు పల్కు తనూభవు మనోనిశ్చలత్వంబున కబ్బురపడి శంతనుండు సంతసిల్ప నంత నమాత్యవరులెల్ల కరిపురం బలంకరింప నొక్క శుభ ముహూర్తంబున.

కళ్యాణి—ఆది

ప॥ సత్యవతిశంతనులవివాహము।జరిగెమహావైభవముగనయ్యెడ॥స॥
అ॥ప॥ నిత్యసత్యవ్రతుడుగాంగేయుడునిరుపమానందవార్నిధిదేలగ।స।

చరణము

ధరణింగల రాజన్యులెల్లరుహు। పరికింపగ గన్నుల పండువుగా
మురిపెంబునసామజపురమునగల।ముగుదలెల్లపేరంటముసేయగ।సత్య

తే. గీ. లలితసత్యవతీశంత * నుల వివాహ
వైభవముగాంచి యానంద * వార్ధిదేలి
రెల్లవారు దంపతుల దీ * వించి రంత
చేడెలు న్మంగళారతుల్ * బాడి రిట్లు.



మహాభారతము

భీష్మవిజయము

కాంభోజ—ఆదితాళము

ప॥ గురుశిష్యుల సంగ్రామకథ వినుడు
  గురుతరానందమంచుఁ డానాటి ॥గురు॥

అ॥ప॥ నిరతధర్మతత్పరుడు భీష్ముడా
  పరశురాము గయ్యమున జయించిన ॥గురు॥

చరణము

చిత్రాంగదుఁడు విచిత్రవీర్యుఁడన। పుత్రులనిర్వురఁగనియె దాశ
పుత్రి వారు యౌవనులుగాకుండ। జోయెదివికి శంతనమహీవరుఁడు।గు

చ. జనకున కుత్తరక్రియలు * సల్పి పదంపడి దేవవాహినీ
తనయుఁడు నిల్పెఁ బేర్మి పెద * తమ్ముని సింగపుగద్దెపై, నతం
డును సురసిద్ధసాధ్యగరుడోరగ దానవ మానవావళిం
గొనగొని చీరికిం గొనఁడ * కుంఠిత ఘోర రణాభిలాషియై.

మంజరులు

చిత్రాంగదుఁడను గంధర్వవిభుఁడు । చెలఁగి మహాసమరమున
చిత్రాంగదునొకనాఁడు పోరాడి । చెనకెఁ గురుక్షేత్రమున
ఆపగేయుఁడు విచిత్ర వీర్యురా । జ్యాభిషిక్తు గావించి
యాపైఁ గాశీరాజకూఁతుల స్వ। యంవర మాకర్ణించి

తమ్ములకు వివాహమ్ముసేయఁగా - దలఁచి తా ధనుర్ధరుఁడై
శీఘ్రమ్మున రథమెక్కి యొక్కరుఁడు వా - రాణసీపురోన్ముఖుఁడై
చని యందు స్వయంవరమున మూఁగిన - జననాథులు వెఱగుపడ
కొన కన్యల రథంబెక్కించు - కొని పల్కె పిడుగులు బడ.

శంకరాభరణము—త్రిశగతి

ప॥ మీసమున్న నన్నడ్డుడు మీరోశూరమ్మన్యులు ॥మీ॥
అ॥ ప॥ నాసహోదరున కిల్లాం - డ్రం జేసెద నీముఖ్వుర ॥మీ॥
చ॥ జగమున గాంధర్వరాక్షస - వివాహము లుత్తమములు
జగతీనాథులకు కాన - మగటిమిఁగన్బర్చి యిపుడె ॥మీ॥

సీ. అనిపల్కి కాశీవి • భునకు జెప్పి బిరాన
నరుగుచో రాజు లె • ల్లరును దాక
నోడించి పెక్కుర • నగ్గాడి యేక వీ
రుండయి పోవ సా • ల్వుండు గదిసి
పటుసాయకమ్ములం • బ్రహరింప బ్రళయ రౌ
ద్రునివోలె భీష్ముండు • క్రుద్ధుఁడగుచు
విరథు గావించిన • విమనోరథుండు సా
ల్వుండును నిజపురం • బునకు జనియె

తే. గీ. నంత శాంతనవుఁడు క • న్యకల ముగుర
తమ్మునకు బెండ్లి సేయ య • త్నపడుచుండ
నందు బెద్దదియగు నంబ • యనియె నను వ
రించె సాల్వుండు సాల్వు వ • రించి తేను.

క. అన విని గాంగేయుం డం
బను సాల్వుని కొఱకు విడిచి • వరశుభలగ్నం
బున తన యనుజాతున కొ
య్యన బెండిలి జేసె నంబి • కాంబాలికలన్.

వ. అంత సంజయుఁ డా సాల్వునికడ కేగి తా వచ్చిన విధ మెఱిం
గింప నతండు "భీష్ముచే నంటంబడి రథంబున నుంచబడితివిగాన
నిన్నొల్ల" ననుచు మందిరము వెడల నడిచిన నా పెయు భీష్మునికడ
కేతెంచి తన యవస్థ నివేదించుకొ. శాంతనవుండును "నీవన్యాను
రక్తచిత్తవు గాన నిన్ను నా తమ్మునకు వివాహంబు సేయనొల్ల"
ననిన నంబయు నుభయభ్రష్టయై కొంత మున్యాశ్రమంబులపొంత
తపంబొనర్పనుద్యోగింప నామె మాతామహుండగు హోత్రవాహనుం
డను రాజర్షి వచ్చి తద్వృత్తాంతంబు విని యాబను పరశురాము
నాశ్రయింపజేయ నమ్మహనీయుండు నాబను వెంటనిడుకొనిపోయి
కురుక్షేత్రమ్మునంగల సరస్వతీతీరంబున విడిసి దేవవ్రతుంబిలువనం
ప నతండునయ్యెడకుంజనిజామదగ్న్య నర్చించుచు.

శ్రీరాగము—ఆది

ప॥ గురువరేణ్యతావకపల్లవమృదు-చరణంబులకివేనానమస్కృతులు
అ॥ప॥శరణాగతవత్సలుడవుకరుణా-శరధివంబుజాసనతుల్యుండవు॥గు॥

చ ర ణ ము

విత్తమందున నిరాశయున్ సమగ-నిజ-ధర్మంబును సత్యవ్రతదీక్షయు
చిత్తశుద్ధియున్ బ్రహ్మచర్యసం - సిద్ధిగలుగ నాశీర్వదింపుమా ॥గు॥

సీ. మిక్కిలి కంటె సా • మింగొల్చి కలికుట
ముల్లవిద్య కడముట్ట • దెలిసినావు
బిరుదురామగల సం • బరము లొక్కెడ మాపి
కేలగాజులు దొడి • గించినావు
తూలించి మన్నీంద్ర — నేలనాల్గు చెఱంగు
లొగి బాపలకు దాన • మొసఁగినావు
యెకిమీంద్ర రక్తపు • టేఱులం బాఱించి
పితరులం దృప్తిగా • వించినావు

తే. గీ తపసి మిన్నవు నాల్గు వే * దము లెఱుంగు
దిట్ట వాత్మైక వేద్యుండ * వట్టి నీకు
దిన్న నగు భక్తి భాగీర * థీసుతుండు
శిష్యపరమాణుః విదె నమ * స్కృతి యొనర్చు.

వ. అన విని జామదగ్ని దేవవ్రతుం జేరదీసి బుజముఁ దట్టుచు,

ఉ. నీసుగుణంబు లన్నియును * నే విని సంతస మందుచుంటి నెం
దే సరిరారు నీకొరులు * నేరిచి రియ్యిషువిద్య నాకడన్
భూసుర భూమిసాన్వయులు * బోలరు నిన్నెవరైన గాని శో
భాసు! భవన్నిమిత్తమున * భవ్యయశం బొనగూడె నాకునున్.

ఉ. తమ్ముని పెండ్లి కంబను వృ * థా గొని తెచ్చి పరిత్యజించినా
విమ్మెయి తానానాథయయి * యేడ్చుచు నాశ్రమమందె, నన్నపా
యమ్మగు నాడుదాని యుసు * రంటిన దుర్యశ మబ్బుఁ గావునన్
దమ్మునికిచ్చి పెండిలిరొ * నర్పుము నాపలు కాలకింపుమా.

వ. అన విని యాపగేయుండును.

మలయమారుతము - చతురశ్రగతి

ప॥ తెలియనిదేమున్నదిసర్వజ్ఞులు-కలితధర్మవేత్తలుగురువర్యులు॥ తె॥
అ॥ ప॥ వలపుగలదుసాల్వునిపై తనకని-పలికెనందునపరిత్యజించితిని॥ తె॥

చ ర ణ ము

చనువుమాలి కోపించినం జెప్ప - జాలగాని శాలాహివిధంబున
వననురాగదాంపత్యముకులనా-శనకారణమగుగాదేదలంపగ॥ తె॥

తే. గీ. సమధికాశ్రితపక్షపా * తమున నిట్టు
లంటిరేకాని వాసుదే * వాంశజులు భృ
గూత్తములునైన మీకు శి * ష్యుడను నాకు
తప్పుపనిసేత గల్గునే * యెప్పుడైన?

వ. అన విని జమదగ్ని కుమారుండు కోపితుడై

ఉ. ఈ వనితా లామయెడ * నించుక లోపము గల్గబట్టియే
యీవిషయంబు శూకఱకు * నిట్టుల వచ్చుట మేము సెప్పుటల్
నీవు తృణీకరించుటయు * నేడు తటస్థము లయ్యె; మూర్ఖ సుం
తే విడు మంతమాత్రమున * కీపె నధోగతిపాలు జేసెదే!

బిలహరి - చతురశ్రగతి

ప॥ నాయానతీ జవదా టెదవా-నన్ను నీవెఱుగవా శాంతనవా ॥నా॥
అ॥ ప॥ సాయకాగ్ని పాల్జేసి నిన్ను నీ
సహజన్మని నమయింతు నిప్పుడే ॥నా॥

చ ర ణ ము

వీరుడనని గర్వించితివా నను - భీరునిగా భావించితివా ॥వీరు॥
పోరినాపరశుధార తెలియవా-యోరినిమిషమాత్రమునపాలియవ॥నా॥

తే.గీ ఈపె కీవెద్దియే గతి * జూపవేని
యెవ్వడేని పతిలోక డాద * రింపడేని
దురిత మీయము యావన * దుర్మదమున
సేయఁ దద్దురితంబు ని * న్జెందుజుమ్ము.

తే. గీ. సహజవైరంబు క్షత్రియ * జాతియందు
నాకు గల దది మాను కో * న్నాఁడ కొంత
కాలమున నుండి ఛాత్రులు * గా గొని మముఁ
జెనటివై యొడల్ రగులజే* సితివి మరల.

వ. అని తలుకు జామదగ్నిం గని భీష్మండును

ఉ. అంటిరిగాని సేయగల - రా సమరమ్ము గుమారుతోడ, ము
క్కంటికి సాటివచ్చు మొన * గాడవు నీ కెదు రేది ! పోర న
న్గెంటిన మీకు గల్గునొకో * కీతిని నేను జయంబు నంది పే
ర్గాంటిన యేని యాపయిని * లోకులు కాకులు గేలిసేయ రే!

తే. గీ. అనిన విని జామదగ్ని కా * లానలంబు
వోలె మండుచు మొనలేర్చి పో * ర రమ్ము

వేగ వాకూర్చురతల్ గట్టి । పెట్టు మనగ
కవలి యిట్లనె గురునితో । గంగకొడుకు.

కేదారగౌళ—ఆది

ప॥ నీకఱపినయానాటి మేటి విలు- నేరుపుజవి జూచెదవో గురవ ॥నీ॥
అ॥ప॥ భూసురుడవు, గురుడవు, పూజ్యుడవని- నేసందేహించితినింతద
నుక నీసమరము తప్పకవచ్చెగాన-నిల్చితినీతో ననిసేయగ ॥నీ॥

చ. ఇరువదియొక్క-మాఱు లవ । నీశుల గెల్చితినంచు సారెకున్
గరువము లాడుచుందు వట! । నాఁ డరికుండరవారవీరకే
సరి సురవాహినీసుతుడు । శాంతనవుం డుదయింప కుంటచే
బిరుదము సెల్లె జెల్లవిక । బీరము, లీవును నన్నెఱుంగ వే

తే. గీ. సేనలేటికి మున్ను మీ । సేవ జేసి
నే గడించిన విద్యయే । నేడు నాకు
సమరతలమందు నిలుచు శా । పటగ, విజయ
కరము తావక పదభక్తి । గురవరేణ్య!

క. అనిపల్కి- సర్వమయ్యాది
చనుదెంచియు విన్నవించి । సత్యవతికి! నా
య్యానవచ్చి రథముడిగి వా
కొనియెన్ గాంగేయుడిట్లు । గురువర్యుని తోన్.

సీ. భృగుకుల క్షీరవా । రిధి పూర్ణ చంద్రీయ
పరశురామాయ తు । భ్యం నమోస్తు
సజ్జన స్తుతిపాత్ర । జమదగ్ని పుత్రాయ
పరశురామాయ తు । భ్యం నమోస్తు
సమరశోషిత సమ । స్త ధరాధి నాథాయ
పరశురామాయ తు । భ్యం నమోస్తు
అఖిలాస్త్ర శస్త్ర వి । ద్యా రహస్యజ్ఞాయ
పరశురామాయ తు । భ్యం నమోస్తు

తే. గీ. పుణ్యశీలాయ భూరిత । బోధనాయ
సచ్చిదానంద రూపాయ । శాశ్వతాయ
గురువరేణ్యాయ ధారుణీ । సురవరాయ
వాసుదేవాంశజాయ తు । భ్యం నమోస్తు

తే. గీ. నేను రథమందు మీరు క్షో । ణీతలమున
నిలిచి యుద్ధంబు సేయుట । నీతిగాదు
మీ రరద మెక్కుదురేని నన్ను । తేరువాయు
మందురో సెలవిండు మ । హానుభావ.

వ. అనిపల్కు గాంగేయుంగని సంతసించుచు నత్తపసిఱేఁడిట్లనియె.

రాగు—ఆది

ప॥ కరమానందించితిని భక్తికి-గాంగేయా భువనత్రయగేయ
అ|ప| నెఱినమస్కారము సెరుపకున్నెడ-నినుశపించిన పునునీపాటికి |క॥
చ. భళీభళిరా భారతవీరుడవు-భాగ్యమేమందు నాశిష్యుడవు
బలునోములు దానేమినోచెనో-భాగీరథి నిన్నంగ నబ్బాయి||క||

క. అని పల్కి జామదగ్న్యుయు
మునుకొని రథమెక్కి సమర । మున ముంగట భీ
ష్మునిపై శరవర్షము గురి
సిన నయ్యని రథము చెంత । జేరకయుండన్.

తే. గీ శంతనసూతుండు వారించి । సరగనొక్క
భల్లమున భృగురాముని । విల్లు విఱుగ
గొట్ట నొండొక విల్గొని । కుపితుడగుచు
రాము డేసెను దీవ్రమా । ర్గణశతంబు.

క. సాయక నికరమ్మున గాం
గేయుడు గురునంగకములు । గిటిగొన నేయన్
గాయమ్ము సుడివడన్ మూ
ర్ఛాయత్తుండగుచు సోలె । నరదమ్ముపయిన్.

వ. అంత గొంతతడవునకు మూర్ఛదేరి.

నాట—చతురశ్రగతి

ప॥ వీరుడగుదువు గాంగేయానా।విల్లుమనిమిమూర్ఛిల్లజేసితివి॥వీరు॥
అప। లేరునీకన్నములో్లోకమ్ములఁ పోరినన్నోర్చు శూరమ్మన్యులు ।వీ

చ ర ణ ము

బాగు బాగు, గర్వింపవలదునీ। పడు మదవపు బింకమ్ములు మానుము
సాగవింక నీయాటలునాకడ। సరినేటితోడనే నీయాయువు ॥వీరు।

తే. గీ. అనుచు మరుదస్త్రమే ముగు ♦ వ్యాకశరమున
దానివారించె శంతనా ♦ త్మజుఁడు మఱియు
పావకాస్త్ర ప్రయోగంబు ♦ వారుణాస్త్ర
నిహతిభంగించె దాని మా ♦ నియును గినిసి.

తే. గీ. సాయకంబొండు భీష్మవ ♦ క్షస్థలమున
నాటనేయగ నొచ్చి శం ♦ తనసుతుండు
నరదమున సోలిపడియె నం ♦ తంత నున్న
తపసు తంబయు నార్య్యచై ♦ తన్యముడిగి

తే. గీ. కురుకులుడు మూర్ఛదేఱి భృ ♦ గుప్రవరుని
మగిడి సాయకధారాని ♦ మగ్నుజేసి
కసిపోరాడ నిట్టు లి ♦ ర్వదియు రెండు
దివసములు సెల్లె మఱునాటి ♦ బవరమందు.

మం జ రు లు

గంగకొడుకు మూర్ఛిల్లఁజేయు భార్గవుడు దెలిసి తృతిమించి
గాంగేయున్ మూర్ఛిల్లజేసె బ ర్గవుడుసూతున్ వధించి
తెలిసియొక్కింత బోరిభ గీరథీసుతుడు నాటిరేయి
కలలో వసువులు మోహనాస్త్రమిడ గన్నుదెఱచి దళవాయి
మరునాటి కయ్యమునఁ నస్త్రమున్ గురునిపై నేయగడగ
దరికేగుదెంచి నారదుఁడు తత్తరమునం బల్కెవడిగ.

భైరవి - రూపకము

ప॥ ఏయకుమేయకు నోగాంగేయ మోహనాస్త్రంబిటు ॥ఏయ॥
అ॥ ప॥ ఓయన్నాగురుడు దీని । కుపసంహారమ్ము దెలియఁ ॥ఏయ॥
1. గురునవమానించు టెప్పుడు । కూడదని నీకెరింగ్ట్లుకు
కురుకుల వర్ధనుడ వస్త్ర । కోవిదుడవు నీతివిదుడ ॥ఏ॥
2. పరశురాముకడ నేర్చిన । శరవిద్యయె చూపుదువని
స్మరియించితి వన్యత్తు ॥ శర మీవిధి సత్యరతుడ ॥ఏ॥
ఉ. మీరిన కౌతుకంబునను • మీగురుశిష్యుల సంగరంబు గ
న్నారఁ గన న్విమానచరు • లై సురలోకసమందు నిల్వగా
వీరుడవై, ధనుర్నిగమ • వేత్తల కెల్లను మిన్నవై వసు
స్మారిత మోహనాస్త్రమున • సత్యముదప్పి గురున్ జయించెదే.
వ. అనవిని కురుప్రవరుండును.
తే. గీ. 'గురునితో నాపగేయుండు • గ్రుద్దులాడె'
నన్నమాట రానేవచ్చె • ననఘ! మోహ
నాస్త్రమేయక మానినే • మైనగాని,
శంతనుసుతుండు రాముచే • జావవలయు
కానిచో లొంగవలయు భా • ర్గవుడు నాకు.
క. అనిన విని నారదుడు గ
న్నన వసువులచేత భీష్ము । నకు జెప్పింపన్
వినెనాతడు, జమదగ్నిజుఁ
బనివడి నందనున కిట్లు । వాకొనె నంతన్.

కాంభోజి — ఖండగతి

ప॥ చాలి పుహూ పోరు । శాంతనవుతో నేడు
సామాన్యు డితడు గాడు । భువన త్రయవీరుడు ।చా।
అ।ప॥ పోలదీ దీక్ష వైరము విప్రజాతికొగి
యాలింప లేదెనీవు బ్రా । హ్మణస్యక్షణం కోపమన ।చా।

చరణము

విసివి వేసారితివి-వసుమతీనాయకుల
గసిమసంగిరణంబుల - విరువదియొక్క-మారు ||వి||
వసుమూర్తి నితని నీ - వశముగాను వధింప
స్వచ్ఛందజీవి యితడు నా - తండ్రి నామాటలు విని ||చా||

తే. గీ. శాపమును చాపమును వాఖ్య । సాధనములు
శత్రువధకునై బ్రాహ్మణ । క్షత్రియులకు,
బాపలము తాపసుల మందు । పాపకృత్య
మేటికీమునిసేత శాం । తింపుమయ్య!

క. జమదగ్ని పరశురాముని
సమరము మానుమని చెప్ప । సమయంబున న
య్యమర నదీసుతుడు జని
నమస్కృతి యొనర్ప గురుడు । నలరి యనె నిటుల్.

ఉ. అంచిత బాహువిక్రమస । హాయుడవై నవమానాస్త్రమా
ర్గించి ననున్ జయించితి వౌ । కించుక బంటుతనమ్మునన్ గురు
ని జ్ఞించెను శిష్యుడంచు నిను । మింటను మేదిని సన్నుతింప నా
లించుచు గర్ణపేయముగ । నే మనుచుం జిరకాలజీవివై

వ. అనిపల్కి యంబంగని.

ఉ. వాడిమగండు వీనిగెలు । వందర మేరికి నైనగాదు, పో
రాడితి శక్తికిన్మిగిలి, । యంతయు నిష్ఫలమయ్యె. పొమ్మ నీ
వేడకుబోయెదో యచటి । కెంతయు బజ్జకు బెన్గులాడితిం
బోడిమితప్పె గార్యమిక । బోదు పరాభవ మెన్నిభంగులన్.

వ. అని పల్కి నంబయు దపంబు పెంపున జన్మాంతరంబున నైనను భీష్ముని వధింతుననుచు యధేచ్ఛంజనియెనంతబరశురాముండును గాంగేయుని వీడ్కొలిపి మహేంద్రశైలంబునకుంజన్న భీష్ముండు నిల్లుసేరి తద్వృత్తాంతంబెల్ల సత్యవతికిని వేదించి సంతసంబున నుండె.

శ్రీ

మహాభారతము

పాండవజననము

యమునాకళ్యాణి—ఆది

ప॥ పాండవ జనన కథవినుడు శ్రుతి-పర్వముగావినుపింతునేడుకురు।పా

అ॥ప॥ పుండరీకాక్షుబావమరందులు-భండనపండితులగ్ని తేజులా॥పా

చ ర ణ ము

కామినీ భోగరసలాలసుడై-కాశీరాజతనూజలం దగిలి

కాముకేళి మితిమీరి దేలుచుం-గలసె పెద్దల విచిత్రవీర్యుడున్.

సీ. అంత సత్యవతి శో • కార్ణవ మగ్నమై

యనెనొక్కనాడు శాం • తనవుతోడ

నాయనా! గాంగేయ • నీయెఱుంగని దెద్ది

నీసోదరుల్ మర • ణించిరట్లు,

కురువంశమునకు నా • కర్రుడవే మిగిలి యు

న్నాడవు, మునిగియున్ • నోడనదియు

కువలయాప్తుడు మొద • లొక్కని నేటివఱకు వ

చ్చినవంశ మింక వి । చ్ఛిన్నమగును.

తే. గీ. తల్లిదండ్రుల నుడి జవ । దాట వెప్పుడు

మత్ప్రియంబుగ ధారుణీ । మండలంబు

నీవ చేకొని యేలుమో । యీ కుమార!

తగవివాహమ్ము గమ్ము నం । తతిని గనుము.

వ. అన విని భీష్ముండును

తోడి—త్రిపుట

ప॥ ఆడితప్పుట దోషముగుగద-అమ్మరో! నీవే యెఱుంగుదు ॥వాడి॥

అ॥ ప॥ నాడు రాజ్య పరిత్యాగమున్-బ్రహ్మచర్య వ్రతదీక్షయున్
జరుప బ్రతినయొనర్చి నేడీ-జాడ నడచిన బరిహాసింపరే ॥అ॥

చరణము

హిమకరుడు శైత్యమర్కుడు తే-జముహుతాశనుఁడుష్ణత్వమును
క్రమత విడిచిన విడుతునేనా-గైకొనినవ్రత మెన్నడేనియు॥నాడి॥

క. నాదగు శపథంబూరక
పోదు, పృథివ్యాది పంచ * భూతమ్ములు గం
ధాదిగుణమ్ముల విడువని
మాదిరి మత్కృత ప్రతిజ్ఞ * మానదు తల్లీ!

ఉ. హైహయు కారణంబున ధ * రాధిపులన్ వధియింప నెల్లరన్
బాహుపరాక్రమాంచితుడు * భార్గవరాముడు లోకమంతయున్
బాహుజశూన్యమై వెలయ * పట్టున సంతతి నిల్వ రంచితో
త్సాహ మెసర్ప బ్రాహ్మణులు * తన్మృతరాజకులాంగనాళికిన్

సీ. కావునసుత్తమ * క్షత్రియ క్షేత్రము
లందుజనించి బ్రా * హ్మణులవలన
గలరనేకులు వంశ * కరులగు క్షత్రియుల్;
మహితాత్మ్యనఘు ధ * ర్మస్వరూపు
విప్రోత్తముని జిత్ర * వీర్యక క్షేత్రము
లందు సంతతి నిల్పు * మని నిలుపుద
మనిన నాలించి స * త్యవతి పారాశర్యు
జననంబు దెల్పి భీ * ష్మునకు నమ్మ

తే. గీ. నీంద్రు డీవంశముం బ్రతి * ష్ఠించునందు
వ్యాసభట్టారకుం దలం * పగ నతండు

పింగళజటాభరంబు వె * లుంగ, నీల
విగ్రహారాళరుచులు దీ * పింపవచ్చె.

వ. వచ్చిన మానింగని

ధన్యాసి—రూపకము

ప॥ అక్క-ఆగల్గి తలంచితి-నన్నా ని న్దపసిమిన్న ।అ।

అ॥ ప॥ నిక్క-పు మానిసివి గాన - నీవగుపెంచితివి మంచి ॥అ॥

1. అవిఘ గంధర్వనిహతు-డై చనె చిత్రాంగదుండు
జీవమ్ము ల్దొరగె నా వి - చిత్రవీర్యుడున్ క్షయచే ॥న॥

2. వినవిూవంశము నేటికి * విచ్ఛిన్నము కానయ్యెను
నినుదలంచితిం గావున - నీవీకుల ముద్ధరింపు ॥మ॥

ఉ. ఆయతకీర్తి దంద్రికి బ్రి । యం బొనరింప ప్రతిజ్ఞజేసి గాం
గేయుడు పెండ్లి మానుకొనె, కే కేవల మీకురువంశ మాగి పో
నాయెను, శాస్త్రసమ్మతమె *యాగద? యంబికయందు దేవర
న్యాయమ్మై నపుత్రజన * నం బొలయించి కులంబు నిల్పుమా.

వ. అన విని వేదవ్యాసుండును.

ఉ. ఆకలముల్గ్రసించుచు వ * నాంతరభూముల దుర్మదేంద్రియో
ద్రేకము రూపుమాసి నియ * తిన్ విషయమ్ములపొంతబోకదూ
రీకృతపాపులౌ మునివ * రేణ్యుల కీతగులమ్ములేల? కాం
తాకనకాభిలాష జడ * దారులకుం గడుదూర మమ్మరో!

ఉ. తాలిమి తన్ను గన్నతలి । దంద్రులు జెప్పిన యట్లొనర్చుచో
నాలుగు వేదము ల్చదివి * నంత ఫల మ్ముచితజ్ఞ రాల వా
వేలుపుటవ్వ బోలుదువు । వెన్నెల రేని కులంబు నిల్పుదు
న్నెలలితో క్షితులం బరిగ । ణించి మనీషులు మెచ్చునట్లుగన్.

తే. గీ. అనిన విని నాటిరేయి స । త్యవతి యరిగె
ఋతుమతియు శుచిస్నాతయు । మతిమతి యగు

నంబికన్ వ్యాసుకడకు గు । లంబు నిల్పి
నగు తనూభవు గనుమంచు । నవ్వ్రతయు.

మంజరులు

మునినాథుని కపిలగడ్డమ్ము జడలును గన్నులు బరికించి
కనుంగవ మొగిచి తెలివకయుండెను – మునీంద్రున నేవగించి
దానికిం బుత్రదానంబుసేసి – తాపసి తుని సత్యవతికి
దీనికంధుడగు కొడుకుబుట్టు మా – తృకోపమున నని యులికి
మఱునాడంబాలిక నంపనాపె – వెఱచి వెల్లనై యున్న
బరికించి పాండురోగి పుట్టునని – పలికె నత్తపసిచిన్న
అంబికకున్ ధృతరాష్ట్రుడుదయించె – నంధుడై మహాబలుడై
యంబాలికకుం బాండురాజుదయ – మయ్యె బాండుదేహుండై
క. అన సత్యవతి మనమ్మున
వనర పరాశరతనూజు । బ్రార్థించి సుల
క్షణయుక్తుడైన పుత్రుని
గనుమని నియమించె నంబి । కను తా మరలన్
క. రోసి మునీంద్రుని నవ్వీక్షణ । రూపము నారసి నెమ్మనమ్మునన్
దాసి నలంకరించి జడ । దారికడవ్ శయనింప బంచెనన్
వ్యాసున కిష్టభోగము ల । వారిగ గూరిచి దాసి తృప్తునిన్
జేసి తనూజు నొక్కని గ । నెన్ విదురున్ సమవర్తిసన్నిభున్.
వ. అంత ధృతరాష్ట్ర పాండుకుమారులు భీష్మాభిరక్షితులై పెరుగుచు
నుపనయనానంతరంబున నధ్యయనంబానరించి సర్వవిద్యాపరిపూ
ర్ణులై యున్నంత గాంగేయుం డంబికేయుని రాజ్యాభిషిక్తుం
గావించి, విల్లును విదురుబుద్ధియును సహాయంబుగా రాజ్యంబు
రక్షించుచున్నంత హస్తిపురంబు రాజధానిగా ధృతరాష్ట్రుండు
రాజ్యంబుసేయుచు నారాధయానమండగు నంత శాంతనవుం

డతనికి గాంధారపతియగు సుబలుకూతు గాంధారియను సుందరీ
మణిం బరిణయంబు గావింప నా గాంధారియుం బరపురుష సంద
ర్శనంబు పరిహరించి నేత్రపట్టంబు గట్టుకొనియుండె నంతనాంబి
కేయుండు శ్యాలకుండగు శకునిసహితంబుగ గరినగరంబున కరు
దెంచి యేకలగ్నంబుననధికసంతానంబునుగనసద్వ్రతమున్నగు
మారదండ్రం బసుండ్రను మఱియు నూర్గురు కన్నియలను వివా
హంబయ్యెనింతలో యాదవవిభుండగు శూరుం డనువాడు తనపెద్ద
కూతురగు వసుదేవు చెలియలిం బృథయనుదాని నపుత్రకుండగు
కుంతిభోజునకుఁగూతుగా నొసంగ నాపెయుదండ్రింటికరుదెంచు
నతిథిజనులకు మృష్టాన్నంబు బెట్టుచు నొక్కనాటతిథియైవచ్చిన
దుర్వాసునకు గోరిన యాహారంబు పెట్టిన నమ్మునియు దృప్తుండై
యొక్క మంత్రం బుపదేశించి యా మంత్రంబున నే వేల్పు
నారాధింతు వా వేల్పు నీకోరినపుత్రుల నిచ్చునని యెఱింగించి
యథేచ్ఛం జనియెనంత నాకన్యయు తన్మంత్రశక్తి యెఱుంగదలచి
యొక్కనాడేకాంతంబున గంగకడకుజనిమంత్రపఠనంబొనర్చుచు
నాదిత్యుంబోలు కుమారుంగన దలంచుచు భాస్కరునకర్ఘ్యమెత్తి
యిట్లు వినుతింపదొడగె.

జంఝూటి—చతురశ్రగతి

ప॥ దేవ దేవ శరణాగతరక్షణ–దీనపోషణపూషా నమో నమో॥ దేవ॥
అ॥ప॥ సేవితాశేష దేవనికరరా–జీవబాంధవప్రభో నమో నమో॥ దేవ॥
1. ఆదిదేవ సకలాగమసన్నుత–వేదవేద్య పరమాత్మా నమో నమో
మోదితాఖిలచరాచరభూతప–ముదాయదినేశా నమో నమో ॥ దేవ॥
2 సూర్యచణ్డకరఛాయామనోహర–సుప్రసన్న పరంజ్యోతి నమో నమో
ఘోరపాతకవిరాళ భక్తజన–పారిజాత భవమారణ నమో నమో ॥ దేవ॥

క. అని ప్రార్థించిన కుంతీ
వనజాయితనేత్రికడకు । వచ్చె నినుండున్
గని ఘనలజ్జాభయము లు
బెనగొన గేల్మోడ్చిపలికె । పృథ భానునితోన్.

చ. నిలువు మొకింతదూరముగ । నీకిది ధర్మముగాదు, బాల్యచా
పలమున ముందు రానగు న । పాయము మెఱుంగక మంత్రపున్ బిగిం
దెలియ నినున్ స్మరించితిం । తేకువమాలి, దయామయుండ వీ
యలజడిమాన్పు మెంతపని । యయ్యె మహాత్మ్య! క్షమింపుమా ననున్.

ఉ. మాటికి 'కుంతిభోజుని కొ । మారిత పెండిలిగాకమున్నె తా
జేటును బాపెఱుంగక యి । సీ! చెడుదారి జరించె నంచు గ
న్నాటుగ నమ్మలక్కలుబ । జారున జెప్పుకొనంగ జాతు రీ
లాటివి' నూరునోము లొక । టంకువఁ బోవుగదా దివాకరా!

ఉ. చాలి నిజానిజమ్ములవి । చారణసేయగలారులేరు, క
ల్లోలము దెంచి తప్పనుచె । లోకులనైజము; గడ్డిపోచకుం
బోలనివారు సైతమును । ముందున కీడ్తురు కాలుద్రువ్వి క
య్యాలకు, నాడువాండ్ర జెగ । వంచరు దిద్దగ పెద్దలేజుమీ.

గీ. ఇంతయేటికి లోకులే । మేమొ కూడి
పోసుకొందు రటంచు వా । పోవనేల?
గంగలోఁ దానమాడగ । గదలివచ్చి
యింటికిం జంక బిడ్డతో । నెట్లుపోదు?

భూపాల—రూపకము

ప॥ ఏమానవజాతి దాన-నీవో బృందారకుండ
అ। ప। యీమాదిరి తగులంబెం । దేనిగలదె సర్వజ్ఞుడ ॥నే॥
1. సకలజగంబులకు నీవ-సాక్షీభూతుడవుగాన
ప్రకటనకన్యకావ్రతమ్ము । భంగింతువె యీవిధమ్ము ॥యే॥

2. నాయపరాధము సైపుము–నాకీయలజడి బాపుము
నీయంతటివాని కెట్టు – నేరుతు నీతి విధింపగ ॥నా॥

తే. గీ. తానయై తలనిడుకొని । కానిమాట
కన్నవారికి దలవంపు । గాఁ జిరమ్ము
బ్రతుకుకన్నను నభిమాన । వతియటన్న
పేరువడి యొక్క పూట జీ । వింప మేలు.

వ. అనవిని భానుండును,

సీ. పొలతి రమ్మన వచ్చి । పొమ్మన బోవ నీ
యింటిబంటని యను । కొంటివేమొ?
యూరకే బోవు న । న్నారసి దేవతల్
పరిహసింపరొ? మంత్ర । పటిమ చెడదొ!
దేవమానవుల కెం । దేనిట్టి సంబంధ
మున్నట్టు దృష్టాంత । ములును గలవు
కను మహల్యాశచీ । కాంతులకూటము
కన్యకాత్వమ్ము భం । గమ్ముగాదు.

తే. గీ దాశకన్యకతోడ బ । రాశరుండు
తగులొనర్పడె? తెలియ కుం । డంగ నొరుల
కీరహస్యమ్ము గాపాడు । భారమెల్ల
నాయదియె, సంశయింపకు । తోయజాక్షి.

క. అనిపల్కి కన్యకాత్వం
బనపాయస్థితి వహించు । నట్లు వరం బి
చ్చి నవాంభోజహితుండు
న్వతనజాయచారులోచ । నం గరుణించెన్.

కళ్యాణి—ఆది

ప॥ సద్యోగర్భంబునబుత్రుడొకడు_జననమయ్యెగుంతీవనితామణికి॥స॥
అ॥ప॥ఖద్యోతసమాన తేజముసహజ–కవచకుండలయుగమ్ము దీపింప॥స

చరణము

వెన్నమీరు నెమ్మోము నొంపైన-కనుదోయి బంగారు మైచాయయు
పున్నమవెన్నెలనేలు ననుపాల-బుగ్గలున్ సన్ననౌ శ్రానుగల్గి ॥న॥

క. అంతనొకంతకు గుంతియు
సంతోషమ్మును విచార - సంభ్రమభయముల్
వింతగ దన్నలముకొనన్
గొంతవడికి బాలునెత్తు - కొని తలపోయన్

సీ. శిశువు నెత్తుకయిల్లు - జేరుదునా? తల్లి
దండ్రులు నన్నన్య - ధాతలంతు
రీ తనూజాతునిం - దే డించిపోదునా?
కర మటు సేయుగా - గాళ్ళురావు
మంత్రప్రభావసం - భవుడీతడందునా?
నామాట లెవ్వరు - నమ్మబోరు
మఱి యీ రహస్యమె - ల్లరెఱింగిరా యవి
వాహితనై యుండ - వలసివచ్చు

తే. గీ. మాని నాకేటి కీపాడు - మంత్రమిచ్చె
నిచ్చెబో దీని నేఁ బరీ - క్షింపనేల?
కనులు దెఱవని చిఱుతపా - పని ద్యజించి
యకట ! నే గుండెరాయి జే - సుకొనవలసె.

ఉ. కాంతలకేటి కీతగవు - గాని యనర్థములీ రజస్వలా
నంతరపున్ వివాహములు - యౌవనదుర్మదమీ రహస్యపున్
సంతతిగూర్చు పెద్దికలు - మప్రదమై మరణప్రదమ్మునై
యంతయు సేయు వంగడము - లంగజుఘాటి వశంబె సైపగన్.

వ. ఇట్లు విచారించుచు గావుకావని యేడ్చుకొమరుంగని

ఉ. ఏడుచు బోకు మూరడిలు - మేడువ కేడ్వకు మోయి తండ్రి! నే
చూడగలేను, కోపమున - జుట్టములు న్నను కొట్టి తిట్టి రా
పాడగనిమ్ము, పట్టి సరి - వారలు నవ్వేలి బెట్టనిమ్ము ని
న్నీడ త్యజించి పోవను జు - మీ నినువంటి కుమారు డబ్బునే

వ. ఇట్లారడించుచు నెద్దియుం బాలుపోక వగచుచుండ నం
తలో నాదిత్య ప్రేరితంబయి యొక్క పేటిక నదీప్రవాహ వేగమ్మున
దనయొద్దకువచ్చిన నందు తనపట్టిం బెట్టి యిట్లు సంతాపింప దొడంగె

నాదనామక్రియ—త్రిపుట

ప॥ కటకటరక్కసికన్న కుంతియె - కఠినురాలుగదా తలంపగ ॥కట॥

అ॥ప॥ చిటుకపాపని గంగకప్పిం - చితివి నిను నాచేతులారగ ॥కట॥

1. మగలనిను బరికించు పున్నెము - దొరకునో దొరకదో గావున
కొటకటదీటగ బాలు ప్రాపుము - కొడుకనాయుడు కేట్లుదీటునో ॥కట

తే. గీ. కమలహిత సుధాకరులు గం । గా భవాని
భూమిదేవియు వాత్రి పంచ । భూతములును
నాగమమ్ములు దిక్పాలు । రాదరించి
కరుణజూతురు నిన్నసి । గందనీక.

తే. గీ. అనుచు దీవించి పేటిక । నంబుమధ్య
మున విడన్ సూతుడొక్కండు । గని, కొనిచని
పత్నియగు రాధకిచ్చె నీ । పగిది గర్ణు
డలరుచుండెను సూత గృ । హంబునందు.

శా. అంతం గొన్నిదినంబులేగునెడ న । య్యాంబాలికేయుండునుం
గుంతీమాద్రుల బెండ్లియాడి నిఖిల । క్షోణీశులం గెల్చి ని
శ్చింతం జేసె శతాశ్వమేధిగ సము । త్సేకంబుతో నగ్రజున్
అంతర్వాణులు సన్నుతింప నఖిలా । శాధీశ సన్మాన్యుడై.

మంజరులు

పాండురాజొక్కనాడు వేటకై-వనికేగి సతీయుతుడై
చండాంబకహతి మృగమిధునంబు-జంపె దైవోపహతుడై
మృగరూపధరుండగు కిందముడను-ఋషివరేణ్యుడు శపించె
జగతీశ ! ప్రియాసంగమమున బం-చత్వముం బొందు మంచు
మనుజాధిపు డయ్యది కర్మఫలం-బని తలచి బిట్టువగచి
కొనకు విరాగం బంది శతశృంగ-మున దపము సేయదలచి
చని సర్వసంగ పరిత్యాగియై-సర్వభూతసము డగుచు
ఘనతపోనియతినుండ యొక్కనా-డనె సతులతో వగచుచు.

శుభపంతువరాళి—త్రిపుట

ప॥ అనుభవింపక తీర దేరికి-వనితలారా ! చేసినకర్మ ॥అను॥
అ॥ప॥కనుగొనన్ సుఖదుఃఖములకున్ । గర్తలెవ్వరు? కర్మవశమగు
1. శూలపాణి కపాలి యగుటయు-సోముడటు క్షయరోగియగుటయు
కాలకర్మవశములుగావే-చాలునీదైహికసుఖంబులు ॥అను॥
చ. రమణులపొందు పెద్దపులి । లాగున భీతికి హేతువయ్యె, కా
మము నడివేసవిన్ జలముపొందిరితగ్గె, విరాగమే శర
ణ్యము మరణించు రోగి కక । టా ! హరిసంస్మరణంబువోలె,బం
ధమువడి కాలకర్మవశ । తన్ బ్రతుకిట్టుల మారె నేటికిన్.
ఉ. ఇంతకు దైవసూత్రమున । కెవ్వరు గర్తలుగారు, పాండు భూ
కాంతునియౌవనం బడవిఁ । గాచిన వెన్నెల చందమాయె, నీ
వంతునఁ దప్పరాని బల । వంతపు సన్యసనంబు వచ్చె నిం
కెంతని సంతసింతుఁ దుద । కెందులకుం గొఱగానివాడనై.
వ. ఇట్లు విచారించుచు గులసతు లూరడింప నూరడిల్లి కొనకు శత
శృంగంబున నుత్తరభాగమునఁ దపంబు సేయుచు నొక్కనాడు
బ్రహ్మలోకంబున కేగు మహర్షులం గని యనపత్యుండగుటవే

వారలతో భోనేరమికిఁగడుంగడు జింతించి, దూర్వాసప్రసాదిత మంత్రప్రభావంబున సంతానంబు వడయుగలుగునని కుంధివలన నెఱింగి ధర్మదేవత నారాధించి క్షేత్రజుం బడయుమని కుంతికి నియోగింప నామెయు మంత్రంబు విధిమంత్రంబు జేసి ధర్ముని నారాధించి గర్భంబు దాల్చి సంవత్సరంబు పరిపూర్ణంబైన.

తే. గీ. సకల శాస్త్రవిజయ తే । జమున నిఖల
దిశలు వెలుగంగ భాస్కరా । ద్రిగ్రహమ్ము
లొప్ప మేలుగ నాభిజి । తోదయమమున
గురుకులవిభూషణున్ యుధి । ష్ఠిరుని గనియె.

సీ. ఆవార్త దెలిసి తా । సహసమ్మునను గాం
ధారియు నుదరసం । తాడనమున
గర్భపాతంబును । గావించుకొన వ్యాసు
డెఱిగి చయ్యన నట । కరుగుదెంచి
యొగి మాంసపేశి నే । కోత్తర శతఖండ
ములుగా విభాగించి । పోయెనంత
పాండుభూపతిగంధ । వహునంశమున నొక్క
తనయుని గలిగింపు । మనిన గుంతి

తే. గీ. యనిలదేవు నారాధించి । యతులవీర్య
విక్రమాసూను గనియె నా । భీమసేను
నాదినమ్మున గాంధారి । క్రగనంద
నుండు కంపురి దుర్యోధ । నుండు పుట్టె.

రాగు—చతురశ్రగతి

ప॥కలియంశంబునదుర్యోధనుడా-గాంధారికిసుతుడై జనింౘెను ।కలి।
అ।ప।జలదమ్ములుపిడుగులజడిగుత్తియగ-జలజహితుడు తేజోహీనతగన

చరణము

కాక ఘూక జంబుక రాసభగణ-క్రవ్యాదా రవములు పిక్కటిల్ల
భూకంపముగా నాది శేషుండు-చీకాకున భీతిలి సొమ్మసిల్ల ॥గలి॥

తే. గీ అటజనించె వైశ్యాపుత్రుఁ • డగు యుయుత్సుఁ
డొక్కొక్క దినమ్ము వారగా • నుద్భవించి
రంధనృపతికి దుశ్శాస • నాది సుతులు
శతము,నొక్క పుత్రికయు దు • స్సల యనంగ.

వ. అంత నొక్కనాఁ డాంబికేయుకడకుభీష్మవిదురాది బంధుజనంబు
లరుదెంచి.

కాఫీ—చతురశ్ర

ప॥ దుర్యోధనుజన్మంబున బెక్కులు-దుర్నిమిత్తములతో చెంగావునదు

అప॥ ఆర్యసమ్మతంబతనిదూషించి-యనపాయస్థితినినుండుటెల్లరకును

చరణము

కులమునకు జగమ్మునకపాయమ్ము-సలుపుపూరుసాధమునిదూషించి
కులముజగము నెటులేనిగాపాడు-కొంటయేధర్మముగుకురునాథా।దు।

చ. అనవిని పుత్రమోహమున । నాధృతరాష్ట్రుడు మిన్నకుండె, కా
ననమున బాండురాజొక ది । నమ్మున వాసవుబోలుపుత్రకున్
గనుమనఁ గుంతియున్ దివిజ । నాథుదలంచి మునీంద్రదత్తమం
త్రనియతి ద।త్ప్రసాదమున । దాగనె నర్జునుఁ బాపవర్జనుణ్.

తే. గీ. ఇంద్రునోడించి ఖాండవ మేచియేర్చు.
రాజసూయిగా జేయు న । గ్రజుని, రిపుల
గెలుచు సురలచే దివ్యాస్త్ర । ములగ్రహించి
వాసవిఞుటంచు నాకాశ । వాణిపలికె.

వ. ఇట్లుపాండు నరపతి పుత్రత్రితయంబు వడసిత్రిభువన రాజ్యమ్ము
వడసినంతగ సంతసిల్లి కుమారులతోడి వినోదంబుల దగిలి
యున్నంత నొక్కనాడు మాద్రి యేకాంతముగనిట్లనియె.

సావేరి—త్రిపుట

ప॥ బ్రతికి సార్థకమేమి యీగతి - ప్రాణనాథ యపుత్రవతినై ॥బ్ర॥
అ॥ప॥ క్షితికి బరువుగ నిహపరములకు - జెడితంబునిరర్థకంబుగ ॥బ్ర॥

చరణము

కనియెముప్పురఁగుంతి, నూర్వురఁ-గనియెనా గాంధారిపుత్రుల
కనుగొనన్ గొడ్రాలిపుట్టుకకే - కన్నదురితము లేదు సతులకు ॥బ్ర॥
కొడుకుల ముప్పురఁగనియె । కుంతిమహత్తర మంత్రశక్తి పెం
పడర యమానిలేంద్రుల కృ । పాపరిలబ్ధ్యత ధర్మపద్ధతిన్
గడగి తదీయ మంత్రమును । కంప వహించి యనుగ్రహించుచో
గొడుకుల గాంచగల్గుదు న । కుంతిత ధర్మపద ప్రవిష్టనై.


ద్విపద

ఆనవిని పాండురా-జట్లుసేయింప
వనిత వేవేగ మా-ద్రీనుల్వదలంప
జననమైరి నకుల - సహదేవులనగ
తనయులు కవలవా - రిన తేజులనగ
వినివసుదేవుడ - వ్విధ మెల్ల కడకు
తన పురోహితు గశ్య - పుని బంపెనటకు
చౌలోపనయనముల్ - సలిపి యధ్యయన
లోలురం జేసె బా-లుర గశ్యపుండు.



మహాభారతము

కురుపాండవాభ్యుదయము



ఆనందభైరవి—ఖండగతి

ప॥ కురుపాండవాభ్యుదయ - చరిత మాకర్ణించి
నిరుపమానందవిమలవా - ర్నిధిం దేలుడు తరింపుడు ॥కురు॥

అ॥ ప॥ పరమాస్త్ర శస్త్ర సం - పన్నులా ధృతరాష్ట్ర
పాండురాజకుమారులు - వీరులు నగధీరులు ॥కురు॥

చరణము

కాంతారమున పాండు - డొకనాడు మాద్రితో
గలసి పంచత్వమందె - ముని శాపము దలపక
కాంతుతో మాద్రి సహ - గమనముం జేసె తన
సంతాన మా కుంతికి - నప్పగించి ధృతిమీరి

సీ. అచటి మానులు కుంతి - నాపె పుత్రకుల నా
రార్చి గొంపోయి శా - హస్తిపురికి
దివిజసన్నిభుల శాం - డవుల నా ధార్తరా
ష్ట్రశతంబు విదుర భీష్మ ప్రభృతులు
గాంచి యెంతయు బ్రమో - దించి రొక్క తపస్వి
జరిగిన వృత్తాంత - మెఱుకపఱచి
మునుల నెల్లరను దో । డ్కొని చనె, నంత సా
త్యవతేయ ముఖ్యుల । యనుమతమున

తే. గీ నెలమిఁ బరలోకపథముఁ జే । యించె బాండు
విభున కాధర్మవిదుఁడగు । విదురుఁడట్టి
డన్నియుం దీఱునంత నే । కాంతముగను
వ్యాస భగవానుఁ డనియె స । త్యవతితోడ

చ. తనువులు బుద్బుదంబుల వి । ధాన సదాక్షణభంగురంబు లెం
దును సిరులెండమావు లటు । మర్త్యముగొల్పు దురంతదుఃఖ భా
జనమగు ఘోర సంసరణ । సాగరనిస్తరణంబు బోర మీ
రినయది పాప మెల్లెడఁ । జేపటికన్నను నేడె మేలగున్.

మ. దురితారంభు లధర్మ మార్గచరు లీ । దుర్యోధనాదుల్ ప్రియం
బఱి గాఱింతురు పాండవేయుల నసూ । యాగ్రస్తులై, యంధరా
జు రయం బింకిట తత్ఫలం బనుభ విం । చున్ మీరలీదారుణం
బరయంబోక తపోవనంబు సనుడ । మ్మా' నేడె మున్ముందుగన్

వ. అనిన విని సత్యవతి యంబికాంబాలికల దోడ్కొనివనం
బునకుం జని ఘోరతపం బొనర్చి కొండొక కాలంబునకు శరీరమ్ము
విడిచి పుణ్యగతికిం బోయెనిట పాండవులుధృతరాష్ట్రు నెయ్యంబునం
గురుకుమారులతో పాటు పెరుగుచు. నొక్కనాడు క్రీడారతులై
యున్నెడ నాగాయుతబలుండగు భీముండు కురుకుమారులం దఱికొని

సీ. ఆటలో నరటిపం । డని మీదబడి పిండి
పిండిగా నెముకలు । విఱుగఁగొట్టు
నదయుడై పెక్కండ్రఁ । నవనిపై బడద్రోసి
యొక్క పెట్టుగ వీపు । లొలియ నీడ్చు
భుజముపై నిడుకొని । పోయి కనుద్దేల
నైవ నీట ముంచి । లేవ నెత్తు
తరువులం బట్టి మొ । దళ్ళ గదల్చ పై
నున్న బాలకుల పం । డ్లూడి పడగ.

తే. గీ. డసి కఱువలిపట్టి దు - శ్శాసనాది
కురుకుమారుల కిట్టు లె - గ్గులు సలుపగ
గని సహింపక కౌరవా - గ్రజుడు దుస్స
సేన సౌబలముఖ్యులు - తో ననె నిటు

పూర్వకళ్యాణి—మిశ్రగతి

ప॥ నేలంనాల్గుచెఱంగు లిమ్ముగ-నేలువాడ నపాండవమ్ముగ ।నేల।
అ॥ప॥ కూళ నాకొంతేయమధ్యము-గూలనేసిబిరానతథ్యము ॥నేల।

చరణము

రిపులవలె ధర్మజార్జున మా-ద్రేయులం జెఱసాలలో నిడి
యెపుడు దేవేంద్ర వైభవముగ-నిభపురంబిది రాజధానిగ।నేల।

తే. గీ. అని వితర్కించి యొక్క నా - డనిలజాతు
నిద్రితుం దాట బంధించి - నీటఁ ద్రోయ
నతడు మేల్కని నీల్గు డ - య్యువియు ద్రెస్సె
మత్తకరిభంగి నతఁడేగె - మడుపు వెడలి.

తే. గీ. పన్నగంబులఁ గఱపించె - నన్నమందు
విషము బెట్టించె కోఱలు - విఱిగె ఫణుల,
కమృతమై జీర్ణమయ్యె న - య్యన్న మిట్లు
నిష్ఫలములయ్యె జేతల - న్నియు జివరకు.

వ. మఱియు నాదుర్యోధనుండు వెండియుం బాండవుల కపా యంబుసేయు నుపాయంబు జింతించుచుండెనంత భీష్మనియోగంబున గురుపాండవులు కృపద్రోణులకడ విలువిద్య గఱచుచుండిరి. మఱియు సూతపుత్రుండగు రాధేయుండును. ధనుర్విద్యాకౌశలంబున నర్జుననితోడమచ్ఛరించుచుదుర్యోధనాభిమానియై యుండె. శిష్యులం దెల్లర నర్జునుం డస్త్రశస్త్రవిద్యాధికుండై భారద్వాజున కనుగ్రహ పాత్రుండయ్యె. నయ్యర్జునుతోడి విద్యామత్సరంబున జీకటి నాతం

డేయనేరికయుండ నట్లు సేయ ద్రోణపుత్రుం డగు నశ్వత్థామ రహస్యం బుగ నన్నసాధకుం బిలిచి నరున కెన్నఁడు నంధకారంబున గుడువ బెట్టకు మని సెప్ప నతండు నట్లుచేయుచుండ నొక్కనాటి రాత్రియం దింద్రనందనుం డన్నంబుదినునెడ గాలితాఁకున దీపంబువోవ నభ్యాస వశంబునం గుడిచి యిట్టులే విద్యలన్నియు సాధింపనగునని నిశ్చ యించి నాటిరేయి జీకటియం దమ్ముల నేయ నభ్యసించుచున్నంత వింటినారిసడి విని ద్రోణుం డయ్యెడ కరుదెంచి యర్జునుం గౌగ లించుకొని.

కేదారగౌళ—ఖండగతి

ప॥ నీకన్న విలుకాండ్రు - లేకుండ జేతు నా
 గైకొన్న శపథ మిదె - నాకు దగు శిష్యుడవు ॥నీ॥

అ॥ప॥ నాకసమునగాని - లోకమునగాని లో
 కైక వీరాగ్రణీ - దేవమానవులలో ॥నీకన్న॥

చ ర ణ ము

అరయనీవిలువిద్య-నభ్యసించితివినే-నగ్ని వేశునిజామదగ్నినారాధించి చరితార్థమయ్యెనా - శరవిద్యనీకిడుట - సరివత్తువా రామచంద్రునకు వేయేల

ఉ. కన్నకుమారు నందయినఁ - గల్గగ నీవయిఁ గల్గు కూర్మి నా
 కన్న ధనుర్ధరుండ వను - ఖ్యాతివహింతువు, చల్లనయ్యె నా
 కన్నులు, దానపాత్రుడవు - గావున నిన్నఖిలాస్త్రశస్త్ర సం
 పన్నుని జేసి నాపడిన - బన్నము వాయుదు నింద్రనందనా!

క. అని పల్కి కుంభసంభవు
 డనిమిషరాట్తనయునకు బ్రి - యమ్మున నేతెరిగిం
 చెను సంగ్రామమ్ముల తె
 న్నును వివిధ వ్యూహభేద - నోపాయములున్

మంజరులు

కురుపాండవు లొకనాడు వేటకై - యరిగి మహారణ్యమున
దిరుగుచో దారితప్పి వారికు - క్కురం బా సమీపమున
శరము వేయు నేకలవ్యుడను నొక - యెఱుకుంగనుగొని మొఱుగ
జరికించి దానిముఖమునం దేడు - బాణము ల్లక్షజముగ
నేయ నాసారమేయముం బాఱి - వీక్షించి రాకొమరులు
రోయుచున్ వచ్చి బోయనిగని రా - ద్రోణశిష్యులెల్లరును
గురు డెవ్వం డెవ్వనివాడననగ - గురుడు నాకు ద్రోణుండు
హిరణ్యధన్వుండను వాడు తండ్రి - కిరాతాధినాథుండు

క. అనిన విని కురుకుమారులు
వనము విడిచి మగిడివచ్చి। భారద్వాజున్
గని యయ్యది తెల్పిరి, య
ర్జునుఁ డేకాంతమునఁగ నిట్లు। ద్రోణున కనియెన్.

శ్రీరంజని—ఖండగతి

ప॥ నేటితో దీఱెకుం - తీపుత్రు డర్జునుడు
మేటి విలుకాడన్న - మాట మన్నాటికీని ॥నే॥
అ॥ప॥ బూటకముగా దొక వ - నాటు గనుగొంటి ఘో
రాటవిం ద్రిజగ దే - కధనుష్మద్గ్రణిని ॥నే॥

చరణము

నాకన్న మీకన్న - నధికుండు చేత విలు
గైకొన్న వారిలో - గణనీయుడాతడే
నాకబ్బురముగొల్పె - నతని శరలాఘవం
బేకలవ్యుండంట - మీకు శిష్యుండంట
తే. గీ. ధనువు చేకొన్నవారిలో - న నను మేటి
జేతునందు ప్రతిజ్ఞ - జేసితివి, వితథ

మయ్యె సత్య ప్రతిజ్ఞుండ - పలఘుచరిత !
ధరణీదేవాగ్రగణ్య ! ప - ద్గుణవరేణ్య !

చ. అనవిని కుంభసంభవుడు - నాతని జూతమటంచు నర్జునుం
గొని చని యేకలవ్యు*డ - కున్ దనకుం బ్రణమిల్లిన శిష్యుడం
బనివడ నభ్యసించితి భ ♦ వత్కృప నీయిషువిద్యనన్న యా
తనిగని యట్టులేని గురు ♦ దక్షిణ యిమ్మన బోయడిట్లనెన్.

ధ్యమావతి—ఆది

ప॥ భళిభళీ! సుదినమయ్యెనేడునా-భాగ్యమేమందు మిముజూడగంటి
అ॥ప॥ తలపమూర్తిత్రయస్వరూపులెంత-యునీమ్రుగురువర్యులుగావున

చ ర ణ ము

ఇదె నా దేహంబిదె నాయర్థం - బిదియే నాపరిజనసమూహంబు
పరయామీకిందేది కావలయుతెసమ్ముదమునగై కొనుడొసంగెదన్

తే. గీ. గురుడు కుడిచేతి పెనవ్రేలు ♦ గోసియిమ్మ
టన్న నయ్యేకలవ్యుండు ♦ నట్లొసంగె
వాని కద్దాన బాణసం ♦ ధానలాఘ
వమ్ము చెడె, పార్థునకు మనో • వ్యాధి యుడగె

వ. ఇట్లుకుంభసంభవుండు జంభారినందనుదద్వితీయధనుర్ధరుం డను యశంబు సార్థకపరచి మఱియు మహాస్త్రములెన్నియేని యుప దేశించి యొకనాడు కృతాస్త్రశస్త్రులయిన కురుకుమారులవిద్యా కౌశలంబు వ్యాసగాంగేయ విదురశల్య శకుని సోమదత్త ధృతరా ష్ట్రాదుల సమక్షంబునం జూప సమకట్టి ప్రేక్షా గారంబున సుందరీ బృందం బధివసించియుండ, గాంధారిప్రక్కన కుంతీదేవి గూర్చుండి యుండ, బ్రాహ్మణ బృందం బొక్కెడ, భీష్మాదికురువృద్ధు లొక వంక, మంత్రిసామంతాదులొక చక్కి, కవి గాయక వైతాళిక ప్రకర బొక్క యెడ బరివేష్టించియుండ నాచార్యుండుధర్మజప్రముఖ

శిష్యులు ధనుర్ధరులై వెన్నంటి శుక్లాంబరధరుండై రంగమధ్యంబునం బ్రవేశించి విద్యాప్రదర్శనం బొనర్ప శిష్యుల కాజ్ఞాపించి యొక్కెడ నాసీనుండై యుండఁగౌరవ పాండవులు వివిధాయుధ విద్యాపరిశ్రమలం జూపుచు. గజాశ్వరథారూఢ దక్షతం జూప కొంతవడికి భీమదుర్యోధనులు గదాధరులై రంగమధ్యంబుం బ్రవేశించి,

శా. ఉత్తుంగాచలయుగ్మము - బలె మహా • హుంకారశబ్దమ్ములా
యత్తంబౌ పదఘట్టనధ్వనులు భూ • మ్యాకాశముల్ నింప, శే
కొత్తన్ స్వీయజయాభిలాష పటుశ • క్తింబోరుచో. సభ్యులున్
చిత్తస్థైర్యము దక్కి భ్రమనొందిరి న • ష్టీభూత చైతన్యులై.

తే. గీ. ద్రోణతనయుండు భీమదు • ర్యోధనుల నొ
కంత కీర్వుర వారించె • నస్త్రగురుడు
కనుడు నాప్రియశిష్యుడ • ర్జును డితండు
ఘనధనుఃకౌశలంబు జూ • పు ననునంత.

ఉ. పోడిమి నస్త్రవిద్య కడ • ముట్టగ నేర్చినదిట్ట, కుంతికిన్
మూడవకాన్పు, ధర్మజుని • ముద్దులతమ్ముడు, శిష్యులందరన్
వాడిమగండు. నొజ్జకెన • వచ్చుధనుర్ధరుఁ డందగాడు, నా
క్రీడిదిక్పతులెల్లరు భ• ళీ! యని మెచ్చగ నిల్చి యయ్యెడన్.

సీ. అగ్ని గల్పించెఁదా • నాగ్నేయ శరమున
నమరించె వారుణా • స్త్రమున జలము
ననిల బాణమ్మున • నలరించె ననిలంబు
మేఘాస్త్రమున నిల్పె • మేఘచయము
శైలరూపముఁదాల్చె • శైలబాణమున, న
దృశ్యాస్త్ర మేసి య • దృశ్యుడయ్యె
నాశ్చర్యమొదవింప • హ్రస్వుడౌ నంతలో
నతిదీర్ఘుడగు సూక్ష్మ • డగు రయమున

తే. గీ. నర్జునుండిట్టు లస్త్రవి । ద్యావిశేష
మెల్లరకు జూపఁ జూచి స । హింపజాల
కనియు కర్ణుడు రంగమ । ధ్యమున నిలిచి
డంబుమీఱ భుజాస్ఫాల । నం బొనర్చి

బేగడ—చతురశ్రగతి

ప॥ ఇంతమాత్రమున కెంతయు నేర్పరి-వీవేయనిపొంగిమినుముట్టకుమి॥
అప॥కుంతికొడుక నీ సేయుపను లేనుగూడ సేయువాడనల్వురు సెబాసనగ

చ ర ణ ము

ఉర్విలో నొకరిమించు వారలొక-రుందురనీకేలా దురభిమానంబు
గర్వమేరికిం గారాదర్జున-ఘనుడ వసుకొంటివా కర్ణునెఱుంగవ।ఇం।

క. అనిపల్కి యర్జునుడు చూ
పిన విద్దియలెల్ల జూపి । పిలిచెం గయ్యా
మ్మున కింద్రతనయు గురుభ్రా
తృనియోగమ్మున నతు పార్థు డెదురై నిలిచెన్.

మ. రవిపుత్రుం డమరేంద్రపుత్రుపయి బ । ర్జన్యాస్త్రమేయన్ దద
స్త్రవిశేషమ్మున ఖాండవేయు జలద । వ్రాతంబు గప్పెన్వడిన్
బవనాస్త్రంబున తత్పయోధరములన్ । వారించె విన్వీచ్చు డా
హవరంగంబున నిల్చి యంతట గృపుం । డాకర్ణుతో నిట్లనెన్.

క. వియ్యంబును నెయ్యంబును
కయ్యంబు సమానులకు జ । గంబున దగు నీ
యయ్యంబెవ్వొని వంశం
బెయ్యది వివరించి పోరు । మీతని తోడన్.

వ. అనవిని రాధేయుండు సిగ్గుపడి తలవాంచి యూరకున్నం
జూచి దుర్యోధనుండు కృపున కిట్లనియె.

చ. కులముగలాడు శౌర్యము న । కుంఠితసేనగలారు మువ్వు రీ
యిలపయి రాజనామము వ । హింపగ నర్హులు కారయేని మీ

రలు గన నంగరాజ్య పదవి • రాజుగ జేసెద నేడె చూడుడి
య్యలఘుపరాక్రమము న • య్యాము సుయోధను డ్లానర్చినన్.

తే.గీ. భూరిమణిమయమకుటకే • యూరకాంతిఖ్యాతి
భూషణాలంకృతాసనక • మూర్తి కనుచు
దీనికేమి ప్రత్యుపకార • మొసఁగ
ననిన గర్ణుడు కోరె • ఖ్యాతి గురుపతి.

వ అంతఁ గౌమరుని రాజ్యాభిషేకోత్సవంబు సూచి యానందపరవశుండై సూతుండు రథంబు డిగ్గి పరుగునఁ జని కౌఁగిలించుకొని తదీయ మూర్ధాఘ్రాణం బొనర్చి యోధిమునుం గర్ణుని సూతకులసంభవుంగా నెఱింగి యొకసక్కెముగ నిట్లనియె.

సారంగ—మిశ్రగతి

ప। చాలుజాలింక నీబోటికి – నరపతిమేటికి పొమ్మావాటికి ।చా।
అ। ప। మేలైన గుఱ్ఱాలతో రథ–కోలగొని మరదమ్మునోలుము।చా।
1. జాతికొలది దలంప కేగతి – క్షత్రియులతోడనా జగడము పాతకీ! తగుదునని సభకి–వచ్చితివి సిగ్గుపడిపోవక ।చా।
2. అర్హమగు నెటుమంత్రపూతంబగు పురోడాశము దిక్కుకుక్కకు ।చా।

తే.గీ. అనినఁ గర్ణుండు వెలవెల్ల • నై వివర్ణ
వదనుడై యుండఁ గురుపతి • వసుముడి కనె
పుట్టునే లేడికడుపున • పులి? పొడమునె
యధమకులమున నిట్టి తే • జోధికుండు!

సీ. అమరేంద్రుచేతి నా • ఱచుల బాకు
నిక్కముగ దధీచి వె • న్నెముకగాదె?
తారకాంతకుఁడౌ కు • మారుండు జేజేల
దళవాయి శరజన్మ • సంభవుడుగాడె?
సర్వజ్ఞుడీకృపా చార్యుండు లోక
మాన్యుడు. శరస్తంభ జ • న్ముండుగాదె?
యరయ భారద్వాజు • డఖిలాస్త్రశాస్త్రమ
ర్మవిదుండు కుంభ సం • భవుడుగాడె

తే. గీ. మఱియు మీజన్మములతీరు - మరచినావె ?
లలిత సర్వాంగలక్షణ లక్షితుండు
పుట్టు కవచంబు కుండల - ములు గలాడు
సూతజుడుగాడు కర్ణుడో - వాతజాత !

తే. గీ. అని సుయోధనుం డాదిత్యుం - డస్తమింప
గర్ణుండోడ్కొనిచనియె; నా - ఘటభవుండు
తెల్లవారిన శిష్యుల - నెల్లంబిలిచి
సంభృతోత్సాహుడగుచు నీ - సరణి బలికె.

కమాచి—ఆది

ప॥ గురుదక్షిణగా ద్రుపదు బంధించి
కొనిరం డియ్యెడికు - ప్రాణమ్ములతో ॥గు॥

అ॥ప॥ కరము రాజ్యగర్వాంధ కారమున
కన్నుగాన కతడు ననుపరాభవించెను ॥గు॥
అతడు నేను బాల్యమున విలువిద్య
నభ్యసించినాము - ఒకగురువునొద్ద ॥గు॥
కతిపయదినముల కా ద్రుపదుడు పాం
చాలపతియయ్యెను - జనకుని పరోక్షమున ॥గు॥

సీ. నేనంత విద్యచూ - ని, వివాహమై, తనూ
భవుగాంచి ధేనువుం - బాలకొఱకు
ద్రుపదుని బాల్య మి - త్రునిగోర నాతండు
ప్రబల రాజ్యాంధకా - రమున కన్ను
గానక చాలుపొ - మ్మను మూర్ఖాభిషి
క్తుడ నీవు పేదపా - ఱుడవు మనకు
మైత్రియేరీతి సం - భవమౌ నటంచు న
న్నవమానపరచెనో - యన్నలార !

తే.గీ. తత్పరాభవ మూర్ఛలో - దలచి మిమ్ము
వివిధశస్త్రాస్త్ర మర్మలో - విదుల జేసి

నాడ గావున గురుదక్షి • ణగ రయంబ
గదలి ద్రుపదక్షితీంద్రుని • గట్టి తెండు
చ. అనవిని ధార్తరాష్ట్రికత • మాద్రుపదక్షితినాథుఁగెల్వగా
జని పెనుబీరముల్పలికి • సంగరరంగమునందు నిల్చి త
జ్జనపతి నొంపలేక రిపు • సంతతిపై బడ గాందిశీకులై
వనరుచునెల్లరు న్మగిడి • వచ్చిరి వచ్చినజూచి పార్థుడున్
సీ. సత్యసంకల్పుడౌ • సమవర్తి తనయు నా
నతియె రథాబంధ • నమ్ముగాగ
గురుకటాక్షమున గై • కొన్న దివ్యాస్త్ర సం
తానమే విజయసా • ధనముగాగ
నుత్సాహజనక వా • యుకుమార గంధసిం
ధుర విహారంబె చే • దోడుగాగ
మహితపరాక్రముల్ • మాద్రీకుమారులే
సవ్యాపసవ్య భు • జములుగాగ
తే. గీ. గదలి పాంచాల విభుని సం • గ్రామసీమ
నెదిరి సింగమ్మువోలె లం • ఘించి యొడిసి
పట్టి తనరథమున కంట • గట్టి తెచ్చి
ద్రోణు ముంగటబెట్టె నా • ద్రుపదు గ్రీడి.
వ. అంత ద్రోణుం డర్జున పరాక్రమంబునకు వెఱగంది ద్రుపదుంజూచి నగుచు నిట్లనియె.

కేదారగౌళ—ఖండగతి

ప॥ పేదపాఱుండెవడో - పెద్ద రాజెవ్వడో
యేదీ వచింపు మిపు - డ, సరిగా కనుదెఱచి ॥పే॥
అ॥ప॥ నీదురాజ్య మదాంధ - కారమ్ము వారింప
నేను నాశిష్యుచేత - నీకంజన మేయించితి ॥పే॥

ఊరకేపోదు మానవుడు బ్రాణమూన్పకే
దారుణావేతుల్యమై బ్రాహ్మణావమానంబు ॥పే॥
కోరి నీవే తెచ్చుకొన్నావ వీ ముప్పు
కొనకు నీవింకనైన – బుద్ధిగలిగి వర్తింపుము ॥పే॥

ఉ. సింగపు గద్దెపై నిలిచి * చెల్లని కూతలు గూసి పట్టి నీ
పొంగడగెన్ పృథాతనయు * పోటరిచేతులలోల వోయె; నా
భంగపు బాటుదీరె; గహనం బి సెల్లయ చిన్ననాటి నా
సంగడికాడవౌట విడ * జాలదలంచితి పొమ్మువీటికిన్.

వ. అని పల్కి యజ్ఞసేనుం గని

తే. గీ మానవంతున కిల నొక్క * మాట చాలు
దీర్ఘవైరంబు తగదు ధా * త్రీసుతునకు
మిగుల జచ్చినపాము నే * మీటి కొట్ట
విడువు మీ తనిబంధము * విప్పి పార్థ !

సీ. వసుడంత ద్రుపదుం బం । ధవిముక్తు జేయు నే
గితి ప్రతీకారంబు । గడగి సేతు
వని తలంచుచునేగె । నతడు; ద్రోణాచార్యు
డింద్రనందను మెచ్చి । యిచ్చె బ్రహ్మ
శిరమను నొక దివ్య । శరముతో సప్రయో
గ నివర్తనంబు లా । గ; ధృతరాష్ట్రు
డా ధర్మనందను । యౌవరాజ్యాభిషి
క్తుని జేసె గాంగేయు । ననుమతమున

తే. గీ. నలుగడలగెల్చి బలిమిందె । మ్మలుల నలువురు
బరనృపాల తనూజ ద । ర్పం బడంచి
సకల సద్వస్తువాహన । ప్రకర మొసగ
వరలెను యుధిష్ఠిరుడు సార్వ । భౌముడనగ.

శ్రీమహాభారతము



పాండవపర్యటనము

బిలహరి - రూపకము

వ॥ ఆలింపుడు పాండవ ప । ర్యటన కథా విశేషమ్ము ॥నా॥

అ॥ప॥ తూలింపుడు నిఖిలపాప । జాలమ్ముల మోక్షప్రద ॥మా॥

1. కౌంతేయుల వైభవబల । సౌభాగ్య విద్యాసక్తత
   లెంతయు జూచి సహింపక । చింతిల్లు దుర్యోధనుడెపు ॥డా॥

2. కణికుండను వాడొక నా । డినసుతి సౌబల దుశ్శా
   సన దుర్యోధన ముఖ్యుల । కొనర దెల్పె నృపనీతి ॥నా॥

సీ. అపకారియని తోచె । నా సుతుండగు గాక
తిన్నగా శాసించి । తీరవలయు
నేరి నే నమ్మక । యే పొద్దు నాత్మర
క్షాపరుండై వాడ । చూపవలయు
బలహీనులై యున్న । పట్టున రిపుల నే
రూపునన్ రూపు । మాపవలయు
దగు సామదాన భే । దముల నమ్మించి వం
చించి శాత్రవుల సా । ధించవలయు

తే. గీ. సమయమగునంతదనుక నే । స్తము నటించి
పగర దక్షిమైన జెఱుంగా । వలె నృపుండు
శత్రుమారణ కార్యమ్ము । క్షత్రియులకు
నాచరణయోగ్యమగుచేత । యండ్రు బుధులు

వ. అని విని దుర్యోధనుండు పాండుకుమారుల ధూరస్థులం
జేసి సాధింప నుద్యోగించి యొక్కనాడంధరాజున కిట్లనియె.

ముఖారి—ఆది

ప॥ ఊరు పేరు లేకుండ జీవించి-యుండవలసెనీకొమరులమై మే॥మూరు॥

అ॥ప॥ వీరులై పాండవేయులు సకలో। ర్వీవలయంబేలగా వీక్షించు॥ చూ

1. యౌవరాజ్యమిడినాడవా పాండ। వాగ్రజునకుముందు వెన్నలరయుక

శాపునంబొరులింక మమ్ము రాజు। ల్కనగా జూతురు వారిగొండాడి। యూ

ఉ. పాయక నీసమక్షమున । బాండునృపాలుడు రాజ్యమేలె, నా॥

పై యమనందనుండె పరి । పాలన సేయ విధించితీవు, ని

ల్లే యవనీపతిత్వమున । కింతట వారును వారివంశజుల్

దాయలుగాగ; తప్పగల । దా మను పాండవదాసు లంటకున్

తే. గీ. కుంతికొడుకులు మాకింత కూడొసంగ

బ్రతుక నేమంతవచ్చె మా బాగుగోరు

వాడవగు దేని పాండు భూ పాలతనయు

లందు నీకున్న దయ విడ నాడుమయ్య

చ. పనుపుము వారణావతము పాండుకుమారుల గుంతితోడ నా

కనువుగ గొన్ని యేండ్లవర । కచ్చటనుందురు దాన జేసి భూ

జనులకు ధర్మజాదుల దె । సంగల ప్రేముడిపోవు, నాకు ధా

రుణిసకల మ్మధీన మగు । ఔమ్మన జేయుడి నిద్రవోవుదున్.

క. అనవిని యంధమహీపతి

వనరి తనూజాతు నెట్లు । వారించిన దా

వినకున్న గొసకు తమ్మని

తనయుల రావించి యనియె । దారుణభంగిన్.

తోడి—త్రిపుట

ప॥ కన్నకొమరుడ కన్న మీయెడ। గలదు ప్రేముడి నాకు మిన్నగ॥ గన్న॥

అ॥ప॥ అన్నలారా! నాయాజ్ఞ మీరలు। నెన్నడును జవదాటి యెఱుగరు॥ క

చ ర ణ ము

1. వారణావతనగరమందున-పరమపుణ్యస్థానమందున
మీరుగుంతియుగొంత కాలము-మెలగిరందుసుఖాలవాలము॥కన్న॥

చ. తలపగ విశ్వనాథునకు ♦ తన్నగరమ్మె నివాసభూమి ని
ర్మల దివిషన్నదీతట ♦ విరాజితమయ్యెదిగాన మీర లా
వలనికి బోయి సల్పు డొగి ♦ పాండుహితమ్ముగ సత్క్రమమ్ముగా
విలసిత దానధర్మములు ♦ విశ్రుతభూసుర తర్పణమ్ములున్.

వ. అని పంచిన వల్లెయని పాండవులు భీష్మ ద్రోణవిదురకృపాదులకు మ్రొక్కి దీవనలంది జననీసహితముగ వారణావతమ్మునకు గమనోన్ముఖులయిన, పాపనిశ్చయుండగుదుర్యోధనుండుపురోచను డనువానిం బిలిపించి రహస్యమ్ముగ వాని కిట్లనియె.

సీ. నాతండ్రి నేడు పాం ♦ డవుల నేవుర వార
ణావత మంపుచు ♦ న్నాడు నాకు
నీవాంతరంగిక ♦ హితుడవు గావున
సాయమొం డీవెడ ♦ సలుపవలయును
మునుముందు ♦ చని వారు నివసింప
నిలయముల్ రచియింపు ♦ నేర్పుమీఱ
సరగలాక్షాసర్జ । కరసమిశ్రిత ఘృత
తైలార్ద్ర మృత్తి కాం । తారవిశాల

తే. గీ. తరచతుశ్శాల బాండునం । దనుల నునిచి
యొరు లెరుగకుండ వార లే । మఱిన తఱిని
తద్గృహద్వారమందున । దహనముంచి
వారి పంచత్వమెఱిగి రా । వలయు నీవు

తే. గీ. అని పంచిన జనియె బురో
చనుడున్ బాండవులు విడిచి । సామజపురమున్

జననీ సహితమ్ముగఁ బో
వునెడన్ విదురుఁడు ధర్మ । పుత్రుని కనియెన్.

(శివరంజని—రూపకము)

ప॥ మాయయు మర్మమెఱుంగరు—నాయనా! మీరమాయకులు ॥మా॥
అ॥ప॥ శ్రేయతనంబున నెప్పుడో—కురుపతి మీకెగ్గుసేయు ॥మా॥
1. శకుని కర్ణదుశ్శాసన సారథ్యమ్మునఁ జాపపు—శకటము దోలఁగ
నున్నాఁ—డిక కౌరవరాజుడు
2. కార్యాకార్యము లెఱుఁగరు—కార్యులు గాంధారేయులు
దుర్యోధను జేగుచుండు—తోవం జను అంధరాజు ॥మా॥

తే. గీ. కురువిహాగ్నులవలన నే । మఱక మెలఁగుఁ
డ పమాదులరై వార । లాచరించు
దారుణమ్ములు దప్పించి । కారములును
జెప్పి పంపుదు నెప్పటి । కప్పు డేను.

చ. అన విని సంతసించి యెసఁ । వందియు నాతనియొద్ద ధర్మజుం
డనుజసమేతుఁడై చనుఁ । మై చని ఫాల్గునశుక్లమందు రో
హిణిదగు నష్టమీతిథి న । హీన ముదమ్మున వారణావత
మ్మున కరుదెంచి వైభవ స । మున్నతి జేసె గృహప్రవేశమున్

క. ఆయింటి వైకరిం గని
మాయోపాయ ప్రయోగ । మర్మవిదుడు కౌం
తేయప్రథముం డిట్లనె
వాయుతనూజాతు నకు న । భంగురలీలన్

మ. ఇది లాక్షాగృహ మిందు పాండవముసే • యింపం దలంపూని దు
ర్మదులై కాపుర ముంచిరిట్లు దురిత ప్రారంభు లాకౌరవుల్
విదురుం డాడినమాట నిక్కమగు నే । వేళం బ్రమాదంబు గూ
ర్చెదరో, కావున జాగరూకత బ్రవ । ర్తింపందగుం దమ్ముడాణి

వ. అని పల్కి ధర్మజుం డనుజజననీసహితమ్ముగ నాయింట నాఁగునెలల ప్రమోదస్థితినుండు నంత నిజకరిపురంబున విదురుండు దుర్యోధనుడు దుర్మంత్రం బెఱింగి యొక్క ఖనకు నతికుశలుం బాండవులపాలికిం బుత్తెంచిన వాడును రహస్యంబునం బాండవు లంగని రానున్న కృష్ణచతుర్దశి నాటి రాత్రి పురోచనుండు లక్క యిల్లు గాల్చునని యెఱింగించి యొకయెఱుంగకుండ నొక్కబిలమ్ము గావించె, కృష్ణచతుర్దశినాఁడు కుంతియు దేవపూజఁ గావించి పుణ్యాంగనలకెల్ల నిష్టాన్నంబుల దృప్తిజేయఁ బురోచనుం డంపినయొక్క నిషాదాంగన యేవురుకొడుకులుం దానును నాటి రేయి లక్కయింట నిదురించుచుండ భీముండు మేల్కని కల్లిని వన్నదమ్ముల నును బిలంబు లోని కనిచి.

కాం-- త్రిశగతి

1 అగ్గిపెట్టె లక్కయింటి - కయ్యెడ వాయుతనూజుం ॥డ॥
ప॥ భగ్గునమండి నిలువెల్ల - భస్మరాశియై కూలఁగ ॥న॥
అ॥ ప॥ కొడుకులేవురుం దానును - మడియ నానిషాదాంగన
నడిగాకుండ పురోచన - శయనగృహ ద్వారమ్మున ॥న॥
భీముండు బిలము వెలువడి యేవుర వెలువరించి

సీ. నిదురపాటున కాలు - గదుపలేకున్న కుం
తిని బలితంపు మూ - పున నిడుకొని
తలమమైకమున నై - మఱచి నిద్రించు ధ
ర్మతనూజు బాహుమూ - లమున నుంచి
యెప్పాట గందోయి - విప్పి చూడగలేని
శక్రనందను నొక్క - చంకబెట్టి
యెత్తియుత్సంగమ్ము - నెక్కించి మాద్రీ కు
మారుల భుజముల - జేర్చి చి

తే. గీ. నడకవడి దరులెల్ల జా * ల్వడుచు మ్రొగ్గ
చరణసంఘట్టమున ఱా ♦ ల్మఱుముగాఁగ
బవలు సనినట్లు రేయెల్ల । బఱవదొడఁగె
ననిలసూనుడు ముఁడ్లుగం । డ్లనక తెరలి

తే.గీ. ఇట్లు చని చని, గంగ దా ♦ టించి మివుల
నాకటఁ దపించువారి సా • యాహ్నమునకు
నొక్క-వటభూరుహచ్ఛాయ • నుంచి నిదుర
బోవు తల్లిని నన్నద * మ్ములను జూచి

ఉ. చింతిలుచో హిడింబుడనఁ జెంగటనున్న నిశాటవీరుఁ డ
ల్లంతనజూచి చెల్లెలి ర ♦ యమ్మున వారి వధించి తెమ్మనన్
గాంత హిడింబ రూపజిత ♦ కాముని భీమునిగాంచి మెచ్చుచుం
జెంతకు జేరి వాఁగొనియె । చేకొని మానవరూప మంతలోన్.

కాఫి—ఆది

ప॥ వలసివచ్చితి నేలుకోరా । వన్నెకాడ నన్నో యెకిమీడా ॥వలసి॥
అ॥ప॥ చులకనగా ననుఁజూడకు మొకపరి
పలుక వేమిసుధ — లొలుక నాసామి ॥వలచి॥

చరణము

మూడుజగముల నీ సరి సొగసరి లేడు ముమ్మాటికి మగవాడ
నేడునీతోడ గూడకున్న నాయీడుపుట్టువు నిరర్థకమే నిను॥వలచి॥

ఉ. దానవి నే హిడింబయను । దాన హిడింబునకేను సోదరిన్
వానిజయింప లేరమర । వర్యులుసైతము నాకు భర్తవై
ప్రాణముగాచుకొమ్మతడు । బావయగు నిన్ను ముట్టబోల దె
వ్వానికి, ముజ్జగమ్ములకు । బట్టముగట్టు నినున్ మనోహరా.

ఉ. మానవమాంసమే ప్రియత । మం బసురాలికి నాలపించినన్
దానయి వచ్చుమీకడను । దప్పదతం డిటురాకమున్నె నీ
యాన నిమేషమాత్రమున । నందర నెత్తుకపోయి డాతు నెం
దైనను నిద్రమేల్కొలుపు । మా, తడవైనను కార్యభంగమా.

వ. అనవిని భీమసేనుఁడు,

శా. క్షుద్రామర్త్యవిరోధినొక్కని మహో। గ్రుండంచుగొండాడకా
రుద్రుండే యగుగాక భీకర సము। ద్రుండే యగుంగాక; ని
ర్నిద్రోత్సాహుఁడ నేభయంపడను రా। నిమ్మాహిడింబాసురున్
నిద్రాభంగము సేయు వీరల కిదే। నిక్కంబు దైత్యాంగనా।

వ. అని పల్కునంతలో రక్కసుం డయ్యెడ కరుదెంచి భీముం గని.

అఠాణా - ఖండగతి

ప॥ ఎందుఁబోయెదవు నీ - వింక మానిసిపోత
అ॥ప॥ యిందేల వచ్చితివి - మందగా నాచేత ॥నెందు॥

1. బంటులగు రక్కసుల - బౌరుషహీను లను
కొంటివా; వంటింటి - కుందేటివైతివీ ॥వెందు॥

2. నన్నెఱుగవా, నరాం - తకుఁడను హిడింబుఁడను
తిన్నగానానోరు - దెఱువనొక ముద్దగా ॥వెం॥

సీ. అని పల్కు మానుషా • శనుఁడాకి వారికూ
ర్కునకు భంగమ్ము సే • కూరకుండ
బాహుమూలంబునం • బట్టి నక్తంచర
వీరు భీముడు కొంత • దూర మీడ్చి
మల్లయుద్ధమ్మున • మార్కొని పోరుచో
నలిగి తద్దానవుం • డౌడుగఱచి
కుంతియున్ సుతులు మే • ల్కాన నొక్కపెను బొబ్బ
పెట్టగా నర్జున • ప్రేరణమున

ఆ. వె. గాలికొడుకు వాని * కడగాలు చేనఁది
విడక నూఱు మార్లు • వీచివీచి

కొనకు నేలబెట్టి • కోలెమ్ము నీఱిచి రా
కాసిఁ గత జీవుఁ జేసి వచ్చె.

తే. గీ. అంతలోఁ గుంతియును ధర్మ • జాదు లా ని
శాచరసతీవిధానమ్ము । సకలమెఱిగి
దానిఁ గైకొను మని భీమ । సేనున కన
సమ్మతింపమి రక్కసి । చాన యనియె.

మంజరులు

కామశరవిద్ధనైతి జుట్టప – క్కముల విడనాడుకొంటి
కామరూపిణిల్ గాలజ్ఞురాలఁ । గాన వన్నేలు మంటి
అన విని సుతజన్మమగునంత కి – య్యకొనె నతడు సత్వరము
జననీసహితమ్ముగఁ బాండవులున్ – శాలిహోత్రునాశ్రమము
చని యొక్క సరోవరమునన్ గృత – స్నానులై విశ్రమించి
వనస్థితిన్ సుఖమున్న వ్యాసుఁడ – వ్వారికడ కేగుదెంచి
యేకచక్రపురి విప్రభావమున – నుండుడని తెల్పెచనియె
రాకాసిహిడింబ పవనతనయు వ – లనన్ ఘటోత్కచుగనియె

వ. అంత నాఘటోత్కచుండు రాక్షస పిశాచ బలపరివృతుండై 'పనిగల్గిన నన్నుదలంపు డప్పుడె వత్తు' నని పల్కి యథేచ్ఛం జనియె. పాండు కుమారు లయ్యాశ్రమంబు వదలి కతిపయ ప్రయాణంబుల నేకచక్రపురమ్మున్ జేరి బ్రాహ్మణవేష ధారులై యొక్క విప్రగృహమ్మునందుండి మధుకర వృత్తిన్ జీవించుచు నొక్కనాడు తాామున్న విప్రగృహంబున నొక్క పెట్ట యార్తధ్వని వినవచ్చినవిని దుఃఖకారణమెఱింగి రమ్మని కుంతినంప నామెయు లోనికిం జని బ్రాహ్మణింగని,

చక్రవాకము—త్రిపుట

ప॥ ఇంతయాకస్మిక విచారం – బేమివచ్చె నెఱింగి పుమిపు ॥డింత॥
అ॥ ప॥ చింతిలకుమారడిలు సుమ్మా – చేతనగుసాయముం జేసెద ॥నింత

చరణము

భూతలమునఁ బరోపకారి - మ్మనఁగ మించినపున్నె మున్నె
పూతచారిత్రులస మానులు-పుణ్యశ్లోకపతులకయ్యో మీ॥రింత॥

సీ. అనిన నాలించి బ్రా - హ్మణి కుంతికిట్లనె
మానుషంబున దీర - రానికష్ట
మియ్యది, దైన మీ - కెఱిఁగింతు నిచటి కా
మడ మేర బకుడను - మానుషాదుఁ
డొక్కండు కాపుర - మున్న వాఁడతనికి
నిత్యంబు నొక్క - నా - నిసివి మఱియు
రెండెనుబోతుల - బండియన్న మొసంగ
పురవాసులెల్ల రే - ర్పఱచుకొనిరి

తే. గీ. యిల్వరుస మాకువచ్చె నే - డేకపుత్రు
సీతనూజాతు రక్కసు - వాతబెట్ట
నేరకుంటి మిదె విచార - కారణంబ
టన్న నాపెక్కుగూర్తి యి - ట్లనియెఁ బ్రీతి.

ఉ. గారముమీరఁ బెంచి సరి - గా మురిపెచ్చులు నారసట్టి చి
న్నారి యనుంగుబిడ్డ జను - నా పెనురక్కసి పొట్టబెట్టుటల్?
దారుణ మింతకన్న గల - దా? ఇఱి నాకుఁగుమారు లేవు రు
న్నారుగదమ్మ! యొంకొకనిఁ - బంపుదుగావున నూరడిల్లుమా.

వ. అనవిని ద్విజమేధిని యిట్లనియె.

చ. కొమరులు నీవు చేదవడి - కూటికి గుడ్డకు మోమువాచి జో
లెముఁగొని బిచ్చమెత్తుకొని - లేమిడిఁ గుందుచునుండఁ బుత్రశో
కము పయి పెచ్చు మీ కొకటి - కల్పన సేతునె? యింతకన్న బా
పము గలదే! అనాథులప - పై దయ యేరికినే సమానమే

వ. అనినఁ గుంతియు,

తే. గీ. నాకుఁ బుత్త్రులపైఁ బ్రేమ • లేక గాదు
యసుర నోర్వంగ జాలిన • యట్టివాఁడు
లేవు రున్నారుఁ బకుని జం • పించి నేఁడు
నగరి కుపకృతి సేయుటే • నా తలంపు.

క. అగిన విని విప్రదంపతు
లనుపమమోదాబ్ధి దేలి • రావృత్తాంతం
బును సర్వ మనిలసుతునకు
వినిపించిన కుంతి, యతడు • ప్రియమున బలికెన్.

సారంగ — ఖండగతి

ప॥ మంచిపని జేసితివి • మాయమ్మ, బకునిఁ బరి
మార్తు నే బోయి నే • డే, వీరమాతవు కాన ॥మంచి॥
అ॥ప॥ మించిసాధువుల గా • చించు క్రూరుల విదా
రించుటే ధర్మమనుగుని యుత్తమక్షత్రియుల కెందును ॥మంచి॥

చరణము

పిండివంటల కోడ — బండె డన్నము నాకు
బెట్టింపుమా దైత్యుని — బిండిపిండిగా గొట్టెద ॥పిండి॥
నిండు నా కడు పౌక్క — నిముసమునఁ బాపలకు
నీచదానవ బాధ — నిర్మూలంబై పోవును ॥పిండి॥

క. అని పల్కు నంతలో యమ
తనయుండట కరుగు దెంచి • తద్వృత్తాంతం
బును సకల మెఱిగి భయమున
జననికి వాకొనియె నిట్లు • సాంజలి యగుచున్.

సీ. పాండవాన్వయమును • ల్పాగ భద్రగతి వజ్ర
పంజరం బెవ్వాని • బాహుయుగము
లాక్షాగృహమ్ము వె • ల్వడ జేసి ప్రాణ దాన
మొనర్చె నెవని వి • క్రమ విహార

మడవి హిడింబుడా * హరింపకుంట ర
క్షించె నాఁడెవ్వాని * చేతిలావు
తలపువచ్చిన మాత్ర * ధార్తరాష్ట్రులకు సిం
హస్వప్న మెవని రూ * పాతిశయము

తే. గీ. సామజారాతి బలుఁడట్టి భీమసేను
బ్రాహ్మణార్థమ్ముగా నిట్లు * బంపఁ దగునె!
ధరణి సురునకు సాయమ్ము * తప్పదేని
బకున కాహారముగ నన్ను * బనుపరాదె

వ. అనిన విని కుంతియు

ఉ. ఇంచుక పీనిశక్తి బరి * కించక మించుగ సాహసించి నే
పంచినదానగా నితడు । బాల్యమునం దొకనాడు నాడు చే
యంచుపజాతి క్రిందపడు । నంతఁ దనుక్షితి పెంపునన్ శిలా
సంచయమెల్ల జూర్ణమయె । జంపగలాఁడితఁడా నిశాచరున్.

గీ. అని సమాధానముం జెప్ప । నంతలోన
నా వృకోదరు డిష్టాన్న । మారగించి
చనిబకస్థానమున కొక్క । శకట మెక్కి
కూడు దినుచుండ రక్కసుం । డొడు గలచి,

కన్నడ—రూపకము

ప। ఎవ్వడ వోరోరి బడుగ । యింత సాహసించితి వీ ॥ఎ॥

అ॥ప। క్రొవ్వున నాకై తెచ్చిన । కూడు దిందువా పిడుగా ॥ఎ॥

చరణము

ఉండుము నీమేని కండ । లొలిచెద రక్తము ద్రావెద
బండ బెట్టి నీయెముకలు । పిండిపిండిగా గొట్టెద ॥ఎవ్వ॥

క. అని చేసత్తువకొలదిగ
దను జరిచిన సుంతయేని * బెదరక భీముం
డును దనుగానటు లన్నియు
దినుచుండ నిశాచరుండ । తి క్రుద్ధుండై

క. తరు వొండు బెఱికి చేఁగొని
బిరబిరఁ జనుదెంచుచుండ * భీముడు వడి నో
గిర మెల్ల గుడిచి కోప
స్ఫురితారుణనేత్రుడై క * పోలము లదరన్.

ఉ. సాలమహీజ మొండుగొని * చయ్యన దుష్టనిశాటుఁడేయ దాఁ
గేలగట్టి వృక్షమునఁ * గెవ్వున నార్చుచు దైత్యు డేసె, నీ
లీల నొకింతపోరి బలు * లిర్వురు చేసిరి హుంకృతుల్ భుజా
స్ఫాలననిస్వనంబులు ది * వంబును ముట్టగ మల్లయుద్ధమున్.

ఆ. వె. గాలికొడుకు దనుజు కటికంఠదేశముల్
బట్టి జానుదండ * ఘట్టనమున
వెన్ను విఱుగ బొడిచె * బిశితంబుతో నవ
ద్వారములను రుధిర ధార లొలుక.

వ. ఇట్లు భీమసేనుండు బకాసురుం గెడపి తత్కళేబరంబీడ్చు
కొనివచ్చి నగరద్వారసమీపంబున వైచి తద్వృత్తాంతమ్ము జననీ
సోదరుల కెఱిగించి యేకచక్రపురవాసులకు నాటినుండి రాక్షసోప
ద్రవంబుడిపె.



మహాభారతము

ద్రౌపదీస్వయంవరము

కాంభోజి—రూపకము

ప॥ ద్రౌపదీ స్వయంవర క-థా-సుధారసము ॥ద్రౌ॥
అ॥ ప॥ ప్రాపిత భవరోగములౌ - తాపంబులు గావించు ॥ద్రౌ॥

చరణము

కలకాలము గష్టంబులు - కాపుర మొకచో నుండవు
వెలయగ జీకటిబోయిన - వెన్నెల వచ్చుట సహజము ॥ద్రౌ॥

సీ. ద్రుపద మహీనేత * ద్రోణుచేత బరాభ
వంబంది కుంభ సం * భవు వధింప
జాలు తనూజాతు * శక్రనందనునకు
దేవి గాదగిన పు * త్రికను బడయ
యాజమునీంద్రుని * యాజకత్వమ్మున
వరకోకిలాదేవి * పత్నిగాఁగ
బుత్రకామేష్టి స * ల్పెడు కరవాలతో
దండవర్మ కిరీట * ధారుడగుచు

తే. గీ. యగ్నినుండి ధృష్టద్యుమ్నుఁ * డను సుతుండుఁ
గృష్ణయను కౌశల్యసు * జ * న్నిర్గమించి రంతఁ
బరిణయ వయస్కయై యున్న * బాలనుగని
సచివముఖ్యులకనియెఁ బాంచాల విభుడు.

ఉ. వీరలు పాండవేయులు త్రి • విష్టపమాన్యులు నాడు దగ్ధులై
నారని లక్కయింటను ని * నంబడు లోకవదంతి; యందు దు
ర్వార పరాక్రమక్రముడు • పార్థుడు వానికొసంగగంటి నీ
వారిజనేత్రి నిల్లు * పెర వానికొసంగుదుగ బుత్రి నక్కటా!

చ. అసినం బురోహితుండనెడ ధ• రాధిప చూచితినే నుపశ్రుతిన్
జననుత పాండవుల్ సుఖులు • చాటగబంపు స్వయంవరంబనన్
విని నరపాలుడట్లుసలి * పెన్ వడి, పాండవులందు సేరగా
జననిని వెంటబెట్టుకొని * సాగిరి కాల్నడకం బ్రయాణమై

వ. ఇట్లు బయలు వెడలి రేబవళ్ళనక పోవుచునొక్కనాడర్ధరాత్రం
బున సోమశ్రవంబను తీర్థంబున గంగాస్నానార్థులై యర్జునుండొ
క్క కొఱవింజేకొని దారిసూపనడచునెడ యువతీ సహితంబుగ
నందు జలక్రీడలాడుచున్న యంగారపర్ణుండను గంధర్వుండు పాం
డవుల యలికిడి విని ధనుర్ధరుండై వారికిట్లనియె.

హిం॥ తోడి—చతురశ్రగతి

ప॥ ఎవరావచ్చెది మానవులిట గ్రుమ్మరరాదు నడురేయి ॥నె॥
అ॥ప॥ దివిజయక్షగంధర్వరాక్షసులు-తిరుగు వేళందిటునిర్భయులై ॥ఎ॥

మంజరులు

దూరముండు డీవనమునుగంగా-తీరంబులు నా యవియే గావున
వీరభోజ్య మీపుణ్యభూమి, కు-బేరసఖుడ నంగారపర్ణుడను ॥ఎవ॥

తే. గీ. అర్ధరాత్రిమ్ము మనన్నడ * యాకువారి
నెంతవారల నేని గ్ర • హింతు మేము
ప్రాణముల నాసయున్న బాంధవుల కనిన
ననియె నిటు భయవర్జనుం * డర్జునుండు.

చ. కడిమి గట్టి వీపలము • గావుననే యిటు వచ్చినారమీ
యడవులు బుణ్యతీర్థములు * నదులిలు సార్వజనీ సముల్గదా!

నడుగులు గట్టిపెట్టుమిక • జాలును కోటికి బుద్ధి చెప్ప కొ
మ్మిదుగక యస్త్రశస్త్రవిదు • లున్నెడ జూపకు నీ ప్రతాపముల్

మ. అనుచున్నంత నిశాతశాయకము తే • యన్ మీఱెగంధర్వు డా
య్యెన ద్రోణప్రియశిష్యుడు స్విడిచె దా•నాగ్నేయబాణమ్ము దో
డనే నేలంబడె బమ్మరిల్లి ఖచరుం • డవ్వాని గాంతేయుడుం
గొనివచ్చెన్ సమవర్తి సూనుకడకున్ • గొప్పంది పెల్లొద్చుచున్

వ. అంతలో నంగారపర్ణు మనోవల్లభయగు కుంభీనసి పాండవులను డాసి

సావేరి—ఆది

ప॥ శరణుపతిదాన మొసంగుడు — నిరుపమానకరుణానిధులారా ॥శ॥
అ॥ ప॥ శరణాగతరక్షణముకన్నను పరమధర్మ మొండున్నదె ధరలో ॥శ

చరణము

పిన్న పెద్దతారతమ్మె మెఱుగక — తెన్నుదప్పి మిమ్మేమేమోయనె
నన్నలార, నానాథు మన్నింపు—డాలుమగల నెడబాపుటధర్మమె ॥శ॥

క. అని మొఱలిడ విని ధర్మజుఁ
డనఘుడు విడిపించె వాని • ననుకంపమెయిన్
వినతుండై గంధర్వుం
డనియెం ద్రిలోకైక వీరు • డగు క్రీడి కిటుల్ .

మ. నను మన్నింపుము, దుర్మదాంధుడగు న• న్నా! కామినీగోష్ఠిచు
న్ననరుం డెంత వివేకియైన, త్రిజగ • న్మాన్యు న్నినుం గోపద
యనలాస్త్రం బిసి నాడు నావలన గా • మాశ్వంబులన్నిపుపె
కొని మిత్రుంబలెఁ జూచికొమ్మనవుడా • కుంతీసుతుండిట్లనెన్.

తే. గీ. చెలిమిఁ బాటింతు హయములన్ • వలసినపుడు
గొంత నీకడనుంచుమా • గొనుము పావ

శాస్త్రమిచ్చెద నని యిచ్చి • యచటు వాసి
చిత్రమంర భాగీరథి • నుత్తరించి

చ. చనిచని యుత్కచంబను ప్రశస్త మహత్తర పుణ్యతీర్థమం
దున దప మాచరించు విబుధోత్తము ధౌమ్యు పురోహితత్వమున్
గొని యటుపై బరాశరిత • నూజహితమ్ముగ జేరి రంత గొ
బ్బున ద్రుపదక్షితీంద్రు పుర • ము బరిశోభిత రాజవారమున్.

వ. ఇట్లు కాంపిల్యనగరంబు సొచ్చి యందొక్క కుంభకార గృహంబున విడిసి తమ్మెవ్వరు నెఱుంగకుండ బ్రాహ్మణవృత్తి నుండు నంత ద్రుపదుండును పాండవమధ్యముండగు కిరీటికి దనకూతు నీయ సమకట్టి పాండుకుమారుం జాడ గానంబడకుండుటచే నొక్క మత్స్య యంత్రంబు నిర్మించి విల్లు మోపెట్టి ద్దాని నెవ్వండేను బాణముల గొట్టు నాతనికి తనయనిచ్చి వివాహ మొనర్తునని దేశదేశమ్ములం జాటింపఁ జేసిన నానాదేశ మహీనాథులు తమతమ బిరుదు లేర్పడ వేర్వేర పగడంబు లన్ని భూమి యెక్కుడల ద్రుపదపురంబు జేరి రాజ పురస్కృతులై స్కంధావారముల విడిసిరి. పాండుకుమారులు లక్క యింట హుతాశనున కశనంబైరని సంతసించు ధార్తరాష్ట్రులగు దుర్యోధనాదులు కర్ణాశ్వత్థామ భూరిశ్రవ సోమదత్తాదులం గలిసి వచ్చిరి. అంత పాంచాలపతి మహీపతుల నెల్ల స్వయంవరరంగం బున నాసీనుల గావించి పూజించుచుండ దేశాధిపులెల్ల సభాభవన మలంకరించుచుండ, శల్యవిరాట జరాసంధాదు లొకప్రక్క, కృష్ణ బలరామ కృతవర్మాదియదు వీరులొకవంక, మఱియు శిశుపాల సైంధవభగదత్త పౌండ్రకవాసుదేవ - వీరులొకవంక బరివేష్టించి యుండ గేలమాలం గైకొని, పుష్పసాయక కుసుమేతరంబగు నాఱవసాయకంబ నసర్వాభరణ విభూషితయై తటిల్లత వోలె జూప ఱకు మిఱుమిట్లుగొల్పుచు మందగమనంబున పాంచాలిరంగమధ్యం బునఁ బ్రవేశింప వివాహోపకరణ సంభారమ్ములు సంసిద్ధముగా

పురోహితుండు గావించియుండ ద్రుపదరాజు రాజలోకము నెల్లం గనుంగొని లక్ష్యంబును జూపి యిట్లనియె

మంజరి

ఈ యంత్రముం దెగనేయు గల్యాణి - కిల్లాలగు నా పట్టి
తోయజాక్షిం గొనెడు విశేష - క్షత్త్రలి త్రాటిం జూపెట్టి
అనినన్ విని నానారాజపుత్రులు - లావున్నంత మేయు గడగి
ధనువునేని మోపెట్ట నేరకే - సరికి భీకరులుడిగి
డాయనైరి కొందఱు మఱికొందఱు - డాసి పరికించి చనిరి
తోయజభవాదులకునే సాధ్యమి - దుష్కరమని వాకొనిరి
కడకు భస్మమధ్యమ్మునుండగ్ని - కణమువోలె గన్పట్టి
పుడమిసురులు నడుమనుండి వెడలె - గడగు క్రీడి పొడగట్టి

వ. కృష్ణదేవుండు రహస్యంబు బలరామున కిట్లనియె.

చక్రవాకము—ఆది

ప॥ అతడెవడో తెలిసితివా నీ వన్నా మన మేనత్తకొడుకునిజ ॥మత॥
అ॥ ప॥ మతిమంతుడు వీరాగ్రణి పాండవ
మధ్యముండు మనముద్దుల బావమరది ॥యు॥

చరణము

పుల్లాంబుజములనేలు కన్నుగవ - మోకాళ్ళదికిజాఱు కేలుగవ
పల్లవారుణాధరమతివిశాల-వక్షస్థలమ్మిది పోల్చిచూడుమ ॥యు

తే. గీ. పాండుపుత్రులు వారణా * వతమునందు
లక్కయింటను బడి దగ్ధు * లైరటంచు
కౌరవులు సంతసించుచు * నున్నారు గాని
వారలేవురు బ్రతికి యు * న్నారు నిజము

వ. ఇట్లు పలుకుచున్నంత.

క. వెడదయురమ్మున, పిడికిట ని
ముడు కౌను, విశాలనేత్ర * ములు దీపింపన్

బుడమిసురుల నడుమను వె
ల్వడ నొక్కఁడు వానిగని స ♦ భాసదు లెల్లన్.

సీ. అవనీసురుఁడు మీన ♦ యంత్ర మేయఁగ సాహ
సించినందుఁ కేవ ♦ గించినారు
రంగమధ్యమున ని ♦ ల్చాంబడి ధనువు గ
న్నార వీక్షింపగా ♦ నవ్వినారు
తగఁ బూర్వపరిచితం * బగు చాపముంబోలె
మోపెట్ట నిర్ఘాంత ♦ బోయినారు
తెప్పపాటున వ్రేటు ♦ దప్ప కాలత్స్యంబు
గొట్ట ముక్కున వ్రేలు * బెట్టినారు
తే. గీ. పొలతి పార్థుని గళమున * బూలదండ
నెలమి వేయంగ గాంచి ల * జ్జించినారు;
శల్యరాధేయు లంత బాం * చాల విభున
కలిగి తులువతనంబున * బలికినారు.

అఠాణా—ఆది

ప॥ పేరందిన రాజు లింద రుండగ
పిల్ల నొసంగుదువా - పేదపాఱునకు ॥పిల్ల॥
ప। అ॥ కోరి నీయంత క్రొవ్వునం దెచ్చి
కొన్నాడవు ముప్పు - చేసితివి తప్పు ।పే॥

చరణము

సకల ధారుణీవరులరావించి-సభలోనీవిటులపరాభవింతువ॥సభ॥
బికరమెత్తిజీవించు బాపనయ్యకుగన్నియనిడగావీమనసెటులొప్పెను
ఉ. ప్రీతిగ పప్పుభోజనము * బెట్టుటో? శాల్వ లొసంగుటో! ధన
వ్రాతము లగ్రహారము ల * పారముగా నిడు టొప్పుఁగాకిటుల్
కూతు నొసంగఁ బోలునొకొ * కూళతనంబున బాఁపవానికిన్
ఛీ! తులువా వినింద్యమగు * సేతలు ప్రాజ్ఞులు సమ్మతింతురే!

వ. అన విని ధృష్టద్యుమ్నుండు కర్ణుంగని

ఉ. బాలనుయంత్రమేయగల • వానికొసంగుదుమంటి మందు భూ
పాలురకన్న యర్థమెటు • వచ్చును? కొట్టక పోయినాడవే
మీ? లలితాంగి నీకిడుదు * మేగద యూరక కారులాడగా
నేల? ప్రయత్నములుంచి వచి * యింపుము ముందుగ నీవు రాజవో!

వ. అని పల్కునంతలో గర్ణుని మఱియు నవమానింపదలంచి కృష్ణుడిట్లనియె.

ఉ. అమ్మన మీనయంత్రము ర * యమ్మగ గొట్టగ జాలువాడె పో
కొమ్మను బెండ్లియాడు కుల • గోత్ర విపర్యన మున్నదన్నయం
శంమ్మిటలేదు గావునను * సర్వమెఱింగియు నేటికీ వివా
దమ్ము? లతాంగి పాలునకు దక్కెడగదా యిక సూత నందనా!

క. తలపోయఁజతుర్వర్ణ
మ్ములవారి వివాహమాడ • వోలును ద్విజుడున్
దొలి బాముననే పున్నెము
సలిపెనొకో ద్రుపదుడిట్టి * జామాతకునై

వ. అనిన రాధేయుండును.

ఉ. పాలుడు నాల్గువర్ణముల * వారిగ్రమమ్ముగ బెండ్లియాడు టా
చారముగాని. ముందుగనె * క్షత్రియకన్యను బెండ్లియాడు టా
చారముగాదు, ధర్మమెడ • సల్పి కొమారిత బాపనయ్యకుం
గూరుచు భూవరున్ గెడప * కున్న నధర్మము మేరమీరచే.

వ. అనిపల్కుచు ద్రుపదునిపై కుఱుకబోవునంత ద్రుపదుడును బ్రాహ్మణుల మఱువుసొచ్చిన సచ్చాంగదసులుదిగ్గునలేచి చెలరేగి కర్ణుంగని కోపించుచు.

బాగు—చతురశ్రగతి

ప॥ చూతువేమి తెస్కు తెమ్మ సుబ్బా గధానీ
చేతగానివారమా సోగానధానీ ॥చూ॥

అ॥ప॥ మూతిమీదగొట్టి పీట మల్లుకున్న దోసమునకు
మునిగి గంగలో గాయత్రీ సేయుంగవచ్చు ॥చూ॥

2. ఆరింట తా బెట్టి పడ్డ గల్లు—రామశాస్త్రి
మారిపంపకంబు సేయు—వాల్లుభక్తి గాత్రి
పోరాదీక్షితులు మన—వారి కనరామముఖ్య
వీరుల బిల్చు కరమ్ము—గనిగూబ లెక్క—దీయ ॥చూ॥

సీ. జారిలకంగ వ * స్త్రములు మడిపైచి
మూదు నిన్న చూవారి * మోదువారు
దర్భాసనములు జే * త్రాసనములు బట్టి
కసిమీగ జనములపై * విసరువారు
మొలనున్న పొడుము కి * యందీసి యెదరిపై
గివ్వురివ్వు చేత * రువ్వువారు
ప్రతిబింబముల్ సూచి * పగతురంచని నిలువు
టద్దముల్ పగులంగ * గ్రుద్దువారు

తే. గీ. నుదకముం బుక్కిటం బట్టి * యుమియువారు
గట్టిగా దొడపాశముల్ * బెట్టువారు
నై విజృంభించు పాఋుల * నర్జునుండు
గని నివారించి సూతనం * దనున కనియె

కళ్యాణి—ఆది

ప॥ ననుజయించి పాంచాల ని గవయము
నాముంగట జూఘము గీబీరము ॥నను॥

అ॥ ప॥ తన తనయను నాకి టపరాధమ
తగవుమాలి ప్రేలెదు సూతాధమ ॥నను॥

1. మదము బట్టికన్నమినను గానవు—మదినొకింతమంచి చెడ్డలరయవు
రథముదోలి బ్రతుకందగు వానికి—రాచపాడినీ కేమిదెలియురా॥నను

సీ. రోమపాదమహీధ * వరుడు శాంతాసతి
మణి ఋష్యశృంగ స * న్మౌనికిడడె?
శర్యాతిధారుణీ * శ్వరుడు సుకన్యాల
తాంగి నా చ్యవనమ * హర్షి కిడడె?
నళమేదినీజాని * నళిని కుమారి నా
మౌద్గల్యు డను మహా * మహున కిడడె?
మణి విదర్భావనీ * వరుడు లోపాముద్ర
ననఘుండు గాయగ * స్త్యునకు నిడడె?

తే. గీ. పూర్వరాజేంద్రు లిట్లు ము * న్నెందు గాన
తమ తనూజల బ్రాహ్మణో * త్తముల కొసగు
చుండు టాచారమై వచ్చు * చున్న దనగ
నిందు ద్రుపదక్షితీంద్రున త * ప్పేమి గలదు?

తే. గీ. ధనువు మోపెట్టి యంత్రము౦ * దునుమ లేక
యువిద నాకబ్బుటం గని * యోర్వలేక
సమరమున న న్నెదుర్కొన * శక్తిలేక
ద్రుపదుపై బడజూతువా * తులువ! నీవు.

వ. అన విని రాధేయుం డబ్బురపడుచు,

ఉ. ఎట్టును మేదినీసురుల * కిట్టి పరాక్రమ మ్మెన్న డేని గ
న్పట్టదు, న న్నెదుర్కొనగ * వాసవశంకరభార్గవార్జునుల్
దొట్టి మహాధనుర్ధరుల * లో నెవడేని యొకండు గావలెన్
జెట్టివి గావుసన్ దొలుత * జెప్పుము వారల నీ వెవండవో.

వ. అందుల కర్జునుం డిట్లనియె.

తే. గీ. ఏ నెవండనో తెలియ నీ * కేల? కలన
నాయెదుర నిల్చి చేన గ * న్పడ వరాదె!
వాసవాదులవోలె దే * వ తలలో నె
వండ గా నొందునను రాజ * యుండ దచ్చు.

పం జ రు లు

అని పల్కుచు గర్ణునిపైఁ దలవడు - నంత భీమసేనుండు
తనపై గవిసిన శల్య ద్రౌణ్య నే - సె నంతక సన్నిభుండు
యింద్రసుతుం డవలీల గర్ణు నో - డించి హర్షమున జెలగి
చంద్రాననగొనిచనె గుంభకార - సదనమున గుంతి కలగి.

మ. తడవయ్యెన్ సుతు లేగి ఉత్సవము సం । దర్శింప, రారింతకున్
గడుదుర్మార్గులు కౌరవుల్ తనయులన్ । శంకించి గుర్తించి యే
చెడుగుం గూర్చిరో ? బిడ్డలెట్లుమఱులన్ । సేమంబుగా గన్నులం
బడువారో గద ! నీవదిక్కు కరుణా । పారీణ ! సర్వేశ్వరా !

క. అని కుంతి జాలిపడు నెడ
ననిలజ కృష్ణాసమేతు - డై మోదమునన్
జను దెంచి శక్రతనయుడు
జననికి గేల్మోడ్చి యనియె - చతురత మెరయున్.

భైరవి—ఆది

ప॥ భిక్ష దెచ్చితిమమ్మా - ప్రియమారనేడు ॥భి॥
అ॥ప॥ అక్షీణకటాక్షుఁ డాశ్రి తావను-డంభోజదళాక్షు సత్కరుణ ॥భి॥

చ ర ణ ము

ధరణీబృందారకచూడామణి - నిరుపమాన కోదండవిదగ్రణి
పరమపూజ్యు డాచార్యుడునగు కుం-భసంభవాశీర్వాదంబున ॥భి॥
2. అనవరతలోచనాభిరామమై - అఖిలలోక సన్నుతి భాజనమై
అనుపమానంద సంధాయకమై - యనితరజనదుర్లభమైతగు ॥భి॥

తే. గీ. అనిన విని కుంతి ముదమున - నన్నలార
యనుభవింపుడు మీ రేవు - రనుచు గ్రీడి
వెనుకఁ జ్ఞానవనతముఖ - వనజయగు వి
భీతహారిణేక్షణం గని - విస్మయపడి.

వ. ధర్మతనూజుంగని

చ. అనుజుడు భిక్ష దెచ్చితిన । టంచన నప్పటి చుట్టు లేవురున్
గొను డని యంటి నానుడుల। కుం బ్రతికూలముగల్గదెన్న దుర్
దనయులు మామకాజ్ఞ జవ। దాటరుమీరలు పెండ్లియాడ జె
ల్లునె యొకకన్య నేవురు వి। రుద్ధముగా తెరువేది? నాయనా!

ఉ. అనవిని ధర్మ నందనుడు। నర్జున! యంత్రము నేసితీవె గా
వున సతి నీవ గైకొనగ। బోలు వివాహము గమ్మన న్నరుం
డనె యవివాహితుడ నగు। నగ్రభవు న్నిను వీడి మున్నుగా
ననుజుడ పెండ్లియాడ జన। దట్లగుటం గొనుమీవె రాణిగన్

వ. అని పల్కు నవసరంబున బలరామకృష్ణులు సోదర చతు ష్కమధ్యంగతుడగు ధర్మజాతుంగన నేతెంచి యుధిష్టిరునకుం గుంతీదేవికిని మ్రొక్కి భీమార్జున నకుల సహదేవులంగని కౌగిలించు కొని,

అభోగి — రూపకము

ప॥ ఎన్నాళ్ళకు కనుగొంటిమి। కన్నులపండువుగా మి ॥మె॥
ఉన్నారాసుఖులై మీ। రుర్వి భావమరదులారా ॥యె॥

1. దుర్నీతి కౌరవ్యులు। ద్రోయు విషజ్జలధి గడచి
సర్వేశ్వరుకరుణ పున। ర్జన్మమెత్తి వచ్చిన మి ॥మె॥

2. కర్మవశమున నేదేని। కష్టము ప్రాప్తించుగాని
ధర్మాత్ములయెడ సూర్యో। దయమున తమమువలె నొలగు॥నె॥

తే. గీ. భూసురులయందె మిము గొంత। పోల్చినాడ
నవల మనయర్జునుడు మీన। యంత్ర మేసి
కర్ణు దరుముట, వడమాడి। గడగి శల్యు
దాకుటయు మీవిధమ్ము స్ప। ష్టీకరించె.

వ. అని యిట్లు సంభాషించుకొను కృష్ణకుంతీకుమారుల సంభాషణమ్ము జాటుననుండి విని ధృష్టద్యుమ్నుం డతిత్వరితముగ నేగి వారివిధం బెల్ల ద్రుపదున కెఱిగింప నతండును సంతసించి సగౌరవంబుగ బాండవుల రావించి యేవురకుం బాంచాలి నిశి

వివాహం బొనర్ప సంశయించుచున్నంతలో నయ్యెడకుం గృష్ణద్వైపాయనుం డరుదెంచి పూజితుండై యిట్లనియె.

కమాచి—ఆది

ప॥ పిల్లనొసగుము వీరలేవురకు। విధివిధానమిదియ ద్రుపదక్షితీంద్ర ॥పి॥

అ॥ప॥ తొల్లి యీమె మౌద్గల్య మహాముని ॥పి॥
కిల్లాలై బరగె నింద్రసేన యనుపేర ॥పి॥

చ ర ణ ము

పరమపతివ్రత గావున నిఱతము
పరిచర్యలుసేయు కుష్ఠురోగియగు నాగనికి ॥ప॥
వరునివలన సౌఖ్యము లవమేనియు
వడయనేరకకటా దేహము చాలించెను ॥ప॥

సీ. తనువు జాలించి యం। తట గాశిరాజను
రాజర్షి కొకట ద। నూజయగుచు
జనియించి కన్యాత్వ। మున బెద్దకాలమ్ము
గడపి నిర్వేదించి। కడకు శంభు
గుఱించి ఘోరతపమ్ము। నెఱప, యమ్మానితో
ద్రాశ్రీనుల్ దాని దే। హాంతరమున
బతినిగా గోరి, రీ। శ్వరుడు ప్రసన్నుడై
వరము వేడుమటన్న। వారిజాక్షి

తే. గీ. యేనుమారులు పతిదాన। ఇమ్మటన్న
రమణులేవురు దేహాంత। రమున నగుదు
రనిచనెన్ శూలి, యామె యీ। యాజ్ఞసేని
పాండుసుతులు యమాద్యంశ। భవులు నిజము.

క. అనవిని వేదవ్యాసుని
యనుమతమున యాజ్ఞసేని। నయ్యేవురకో
య్యన నొసగి మహావైభవ
మున బెండిలిజేసె ద్రుపద। భూవరు డంతన్.

శ్రీ

మహాభారతము

సుభద్రా పరిణయము

హిం॥ తోడి—ఆది

ప. వినుడు సుభద్రా పరిణయ సత్కథ - వినిపించెద నేడు రహిత
మనోవ్యథ॥

అ॥ప॥ తనివిసనదు భారత వీరుల చరిత్రం బెంతకు విన్న దివ్యామృతం బెన్న

చరణము

వీరులా పాండవేయు లుద్రుపదుని - వీటనుండు నంత చారుల వలన దెలిసి
కౌరవాగ్రజుడు కడు విచారించి - కడగి యొక్కనాడు తండ్రి కిట్లనియె॥

ఉ. ఏవురు లక్కయింట మర - ణించిరి పాండవు లింక నాకు ధా
త్రీవలయమ్ము సర్వము న - ధీనము గాగలదంచు నమ్మితిన్;
దైవవశమ్మునన్ బ్రతికి - ద్రౌపది గూడుక యున్న వారు మో
దావహులై వసించి ద్రుప - దక్షితినాథుని పట్టణంబునన్.

శా. రానే వచ్చెను లక్కయింటనిడి కా - ల్పం జూచినా మన్న పా
దీనా డయ్యది పోదు పొమ్మనిన, సా - ధంతున్ విరోధమ్ము. మా
మా నేస్తమ్ములు ద్వేషగర్భితములే - మాడ్కిం బ్రశాంతింప వా
పై నింజూతము గాక, పాండవుల బి - ల్వం బంపు మీ వీటికిన్.

సీ. కల్పింతు నన్యోన్య - కలహముల్ పాండుభూ
పాలతనూజ పాం - చాలురకును
సేయింతు నెడబాటు - చెలువ కారణముగా
దివిరి కౌంతేయు మా - ద్రేయులకును

పట్టింతు విముఖత్వ - ముం గృష్ణపై బాండవ
పుత్రుల వేర్వేఱ భా - ర్యలను గూర్చి
తొడరింతును విరక్తి - ద్రోవది కా పాండు
పుత్రులపై గల - మోహముడిపి

తే. గీ. తొలుత భీముని వధియించి - బలవిహీను
లగు యుధిష్ఠిర పార్థు - యముల గడపి
క్ష్మావలయ మేలుకొందు ని - ష్కంటకముగ
వారలం బిల్వబంపు స - త్వరము, తండ్రి!

వ. అది విని ధృతరాష్ట్రుండు మతిమంతులతో విచారించి చేయుదమని భీష్మ ద్రోణ విదుర కృపాశ్వత్థామ సోమదత్తాదులం బిలువం బంచి దుర్యోధను విధానం బెఱిగింప భీష్ముండు సుయోధనున కిట్లనియె.

శంకరాభరణము—ఆది

ప॥ తెలివి మాలి దాయాదుల వైరము
దెచ్చుకొనకు విను నాయుపదేశము ॥తె॥

అ॥ ప॥ బలవంతులు గుణవంతులు కౌంతే
యులు నలువురకుం దలలో నాల్కలు ॥తె॥

చరణము

కౌరవులని పాండవులని భేదము గన్పట్టదు నాకు సము లుభయులును
మీరు వారు పంచికొనుడన మేలగు 'పోగునష్టమును బొందు లాభమగు' తె

చ. భరతకులాగ్రగణ్యుల - స భాజనయోగ్యుల, పాండుపుత్రుల
న్నిరుపమధర్మతత్త్వగుల - నీ పినతండ్రికుమారులన్ మనం
బెఱియ వధింపజూడకుమి - దే కులనాశన కారణం బగుం
'జెఱుపకురా చెడే'వని వ - చింతురు గాదె బుధుల్! సుయోధనా!

సీ. అనిన నాలించి ఘనుం - ధన్వపలు దప్పించి
శ్రేయుల రావించి - విదురు నంపి,

కరిపురి నేనువ • త్సరములు దుర్యోధ
నాదులతోనుండు • నంత ధర్మ
సంభవు నర్థరా • జ్యమ్మున కభిషిక్తు
సలిపి వారికి నివా • సమ్ముగ
ఖాండవప్రస్థమ్ము • గావించి యెలమి నం
పగ ధర్మజాదు లా • వలనికి జని
తే. గీ. యమరనాథు డింద్రప్రస్థ • మనవెలుంగు
పురవరంబొందు విశ్వక • ర్మరచితమ్ము
వాసుదేవ ప్రియమ్ముగా • వారికొసగ
ధర్మజుండందు శుభముహూ • ర్తమున విడిసె.

మలయమారుతము—రూపకము

ప॥ భళిరా తత్పురవరంబు - వసుధకలంకారంబు ॥భ॥
అ॥ ప॥ తలపగ సిరికాటపట్టు - ద్వారకకదిత్ డబుట్టు ॥భ॥

చరణము

వేదవిదులు భూదేవులు - వీరవరులు ధరణీధవు
లాదిసబేరులు కుబేరులు ప్రభుభక్తివరులు పాదజులెల్లరు పాలికులు
మిం సోదరులంబలె వరపురు - షులగనుగొని నిజకులమ
ర్యాదనిలుపు బరమపతి * వ్రత లావీటి వెలందులు ॥భ॥
ఉ. లేరు దయావివర్జితులు, * లే రవివేకులు, లేరు దుండగుల్
లేరు దురన్న భక్షకులు * లేరు నిరక్షరకుక్షులున్, దురా
చారులు లేరు, లేరవ్యభి * చారులు, చోరులు లే, రసత్య వా
చారతు లప్రయోజకు ల * శాంతు లభాగ్యులు లేరు తత్పురిన్.
వ. ఇట్టి యింద్రప్రస్థపురంబున ధర్మజుండు నల్వురు తమ్ములుం దనకు విధేయులై యుండ సర్వజనానురంజకమ్ముగ ప్రజా పరిపాలనం బొనర్చు నెడనొక్కనాడు నారదమహర్షి యతని పాలికరుదెంచి

సత్కృతుండై తిలోత్తమాకారణంబున సుందోపసుందులు మరణించిన వృత్తాంతంబెఱుకపరచి ద్రోవదియొక్కొక్కనియింట నొక్కొక్క యేడుండునట్లును, ద్రోవదియున్న యింటికిఁ బెరవారు సనకుండునట్లును, చనిరేని పండ్రెండు నెలలు తీర్థసేవ సేయునట్లును సమయంబు సేయించి యథేచ్ఛఁజనియె. కొండొకకాలంబున కొక్కనాడొక విప్రుండు మ్లేచ్ఛులచేఁ దనహోమధేనువుం గోల్పడి యాక్రోశించుచుండ విజయుండది విని పాంచాలిసహితుండైయున్న ధర్మనందనుని నాయుధాగారంబు సొచ్చి ధనువుం గొని చోరులం బరిమార్చి బ్రాహ్మణునకు గోధనం బొసంగి క్రమ్మఱి వచ్చి యుధిష్ఠిరునకు మ్రొక్కి యిట్లనియె.

చక్రవాకము—ఆది

ప॥ సమయభంగముగ నరుదెంచితి నీ సదనంబున కేను-
అన్నా సుగుణసంపన్న
అ॥ ప॥ అమరమునీంద్రుని కడ నుడివినయటు - లాచరించువాడ
ద్వాదశమాసికవ్రతము ॥స॥

చ ర ణ ము

చోరులం గెడపి గోధనమును భూ • సురున కిడు తలపునన్
ధనువునకై నీయిలు జొచ్చితి
పేరందిన రాజులమై ధర్మము - మేరమీరు నెడలన్
నల్వురు మనల బరిహాసింతురు ॥స॥

తే. గీ. పలికిఁ బాండుఁ జెన్నడు మన • భరతవంశ
మందు మాదున్నకైన లే • దఖిలధర్మ
విదుడ వీ వటుగాన వే • వేగ నాకు
సెల వొసంగుము భూప్రద • క్షిణ మొనర్తు.

వ. అన విని ధర్మజుండును.

చ. కుముదహితాన్వయుల్ చరిత • గోకుల విప్రజనావన
క్రమము, లటుగాన భూప [illegible] - [illegible] దీక్షితి వట్టి నీకు పా
పము ఘటియించునే? నిను - భరింపుగా దిది రాజధర్మము
త్తమగతి నిర్వహింపుడి - [illegible]! గోబనిలేమ యాత్రకున్

వ. అనవిని యస్జగించెను.

ఉ. గోవనితాద్విజావన మ - హ హితవ్రత్యమె లేకపాపమో
దేవుడెఱుంగు, నేవురకు - దేవముపెంపు మని సన్నిధానమం
దావిధి బాసజేసి యిప్ర - వాసుకతకున్ వెలిగా జరించుచో
గోవిదలోక మాపయిని - ఖ్యాతిజుసూరుల గేలిసేయుదే?

ద్విపద

అన విని ధర్మజుం - డంగీకరించి
యనుజాతు సంస, బ్రా - హ్మణులు దీవించి
వెను వెంటరాఁ గ్రీడి - చని తీర్థసేవ
వోనరించునెడల హో - గ్యాల మహీదేవ
గణము బూజించుచు - గనె ముదంబూని,
ఘనలోక పావనిన్ - గంగాభవాని,
స్నాతుడై యున్న వా - సవసూనుజూచి
కౌతుకమ్మున నాగ - కన్య యులూచి

మోహన —రూపకము

ప॥ అందమైన నా పుప్పీ - డౌరా నా కీమవో ॥డం॥

అ॥ ప॥ ఇందిరాసతీ నందనా - గంగా డీనందగాని ॥కం॥

2. మోహ జాతికెంపునగు - కైరూపు కెళల నింపు
దేవమానముల నిలనికి - దీయవచ్చు సొగసరితే ॥డం॥

ఉ. ఈసుకుమార గాత్రు జగ దేక ధనుర్ధరు గ్రీడి గూడిసం
భాసిత ధర్మ హార్మ్యము । పరిజనాయకెవ్వ సంగరో

ల్లాసము గాంతు నంచు, జప । లాలసు నిందుకులప్రదీపు న
వ్వాసవి కన్నుఁ ద్రామిగొని । వచ్చియునిల్పె నిజాంగణంబునన్.

తే. గీ. నిలుపగా జప మెప్పటి - వలె సలుపుచు
గొంతవడికి గన్దెఱచి వా - కొనియె దరుణి!
యెవ్వతెవు నీవు? నన్నిట - కేలదెచ్చి
తీవు? చెప్పుమన బల్కెనా - తీవబోడి.

శహాన—ఆది

ప॥ ఇదిపాతాళ ములూచి యింద్రభుజ
గేంద్రుడైన కౌరవ్యుని కూతుర ॥నిది॥

అ॥ప॥ మదవతీమదన - నినుమోహించితి
మాయగావించి - నిన్నిట దెచ్చితి ॥నిది॥

చ ర ణ ము

తావకీన సత్కీర్తి మాజగతి - దవిలి వేనోళ్ళ గీర్తింపగ విని
నీవరూపాయూపములకబ్బురపడి -నేమెచ్చితిదెచ్చితిమనసిచ్చితి॥ని॥

ఉ. కామవికారమెల్లరకు - గల్గుట నైజము, గాని మూందు నా
రీమణి మోహమున్ వెలుప - రింపదు పూరుషువోలె, జేలనై
ప్రేముడి వెల్లడించి పిప - రీతగతిం బ్రతిమాలుచుంటి, నీ
కేమ తనంత గోరినని - లేని విరాగము జూప బోకుమా.

వ. అనవిని యర్జునుండును,

చ. సరి సరి దాసికేమియొక । సంగతి విన్మిటు బ్రహ్మచర్యమూ-
నెఱపుచు భూప్రదక్షిణము । నేనొనరింపగ బుణ్యతీర్థముల్
దిరుగుచు నుంటినల్పుని గ । తింగయికొన్న వ్రతమ్ము వీడి సుం
దరి! నినుగూడు నొప్పనొకో? । నాపయినిందనువైచుటొప్పనో?

వ. అనిననులూచియు.

క. ఎఱుగదు మీరా పలికిననుడి
సురముని కడ నస్త్రశాల । జొచ్చుటయూ యుధి

ష్టిరు నాదేశమ్మున నీ
వరుదెంచుట తీర్థసేవ • కై, మహానీయా !

చ. వ్రతములు, తీర్థయాత్రలు జ • పమ్ములు మానితదానధర్మముల్
సతతము బ్రాణదాన సదృ • శమ్ములుగావు, మదీప్సితం బసం
గతమగునేని బో విడుతు • గాయము నేడు మనోజవేదనన్
బతితము గట్టుకోకు, వ్రత • భంగము జేయరదో మనోహరా !

తే. గీ. పొలతివలచిన బురుషుంకు, పూరుషుంకు
వలచిన పొలంతి లోలోన । వలపు గలిగి
పైకి బింకపుసేత లే । ర్పడ నటింతు
రిదియె కాముక లక్షణం । బే నెఱుంగుదు.

వ. అని పల్కినంత నర్జునుండు దానిమనోరథంబు దీర్ప దలంచి,

కాఫీ—ఆది

ప॥ వ్రతభంగంబగుగాక సుందరీ-వశమైతిని నీకువిరహాగ్ని బడకు॥వ్ర॥
అ॥ క॥ పతితమో పుణ్యమో విచారింప- వలనుగాదు మనకు

చరణము

సమయోచితమే కర్తవ్యము ప్ర
సూనశరుని క్రొవ్వాడి కోలలకు । సుక్కుకుండ దరమా
పరమ మహర్షుల కైనను
మీనదయున వాడిదయసువారము । గాన తలప మదనెంత
వీడుమిక వలవంత ॥వ్ర॥

చ. రతనపుటందియల్ నడక । లన్ ఘలుఘల్లుమనన్, పయోధర
ద్వితయభరమ్మునైపదిగ । తిన్ పడి గొనసియాడగా, దర
స్మిత వదనారవిందయయి । చేడియ చెంతకు జేరి నిల్చినన్
వ్రతములు సాగునే ? జప త।పమ్ములు సెల్లునె ? వేయునేటికిన్.

మంజరులు

నాగసతి గనెనిరావంతుడను త । నయు సద్యోగర్భమున
వేగుజామున నింద్రసూను ని । ల్చెను గంగాతీరమున
జగతీసురులకు భుజగలోకమున । జరిగిన వృత్తాంతంబు
నగవైరిసుతుం డెఱిగించి ప్రయా । ణంబయ్యె తక్షణంబు.

సీ. హిమవన్న గేంద్రమీ । క్షించి యాపై నగ
 స్త్యవటమ్ము గనుగొని । యచటునుండి
వెడలి పూత హిరణ్య । బిందు తీర్థంబాడి
 నైమిశారణ్యమ్ము । నను నడుగిడి
తరలి ప్రయాగ కం । తట మునిశ్రేణిక
 న్గాంచి కాశీపట్ట । ణంబు జేరి
సనుదెంచెను మహేంద్ర । శైలమ్మునకును ద్రా
 క్షారామమునకును శ్రీ । శైలమునకు

తే. గీ. నవనిసురుల కయ్యెడల దా - నాదికములొ
సంగి తృప్తుల గావించి - శక్రసుతుడు
వాసిమై పదమూడవ - వాసమునను
తగ బ్రవేశించి మణిపూరు - నగర మంత.

తే. గీ. ఆ పురంబేలు చిత్రవా - హనుడతండు
తన తనూజాత చిత్రాంగ - దను దాని
పాండుతనయున కిడి మహా - వైభవంబు
దగ వివాహంబు గావించి - ధన్యుడయ్యె.

వ. ఇట్లర్జునుండు చిత్రాంగదను వివాహంబై యంగజక్రీడల నోలలాడుచు నొక్కనాడు తత్సమీపంబులను పంచతీర్థంబులం గని యందు స్నానంబొనర్చి తపస్సంపన్నుడగు నొక బ్రాహ్మణుని శాపమ్మునమహాగ్రాహమ్ములై కీట్లబడియున్నవందు, సౌరభేయి, సమీచి

బుద్బుద, లత యను వారల శాపవిముక్తలం జేసి మగిడి మణిపూరు పురమ్ము జేరి చిత్రాంగద యందు తా గను బభ్రువాహనుండను పుత్రుంబడసి యటనుండి పయనమై యనేక తీర్థముల సేవించుచు, గడకు ద్వారవతీ పురసమీపమున కరుదెంచి సుభద్ర జూమతలంపున నప్పురం బున నొరులు తన్నెఱుంగక యుండ యతివేషమున కతిభక్తి లగుటం జేసి కృతకయతి వేషమున సంచరించు పాండవమధ్యముని ప్రభాసతీర్థమ్మున శ్రీకృష్ణుండు గాంచి యతిస్నేహమున గౌగిలించుకొని యెల్ల వార్తలు నడిగి సుభద్ర యందాతడు బద్ధానురాగుం డగుట నుపలక్షించి యతనిం దోడ్కొని ద్వారకా పురంబునకు జనుదెంచి రైవతకాద్రి నుంచి యా మరునాడు రైవ తక మహోత్సవమ్ము సాటించి కొలువు తెల్లర నయ్యెడకు రావించి అతని నమస్కరింపజేసి చాతుర్మాస్యవ్రతమయ్యెడలోనర్ప బలరామాది యాదవులచే బ్రార్థింపజేసి పరిచర్యార్థంబు సుభద్రను నియోగింప

సీ. ముఖసరోజమ్ముపై * ముసరు సంభ్రమముల
గసి దోలుకొనకేశి * నసువుకొనుచు
నధరబింబమ్ముపై * తాకిందీని పైవచ్చు
శుకపాళి విడదీసి * మాకలుపడుచు
జనుగట్ల విహరింప * నానుకొని వెన్నంటు
శారికావితతి మ * త్సరము బరపి
కరపల్లవమ్ముపై । దరి జేరు పెనాగిండు
కోయిల పిండును । గూలిడుచు

తే. గీ. పదునిడిన పుష్పచాపుని । ప్రక్కమునగ
సన్నయోపతి రైవత । కాద్రిగిరిగి
యతివరేణ్యునకు స్నానము । కృత్యములొనర్చె
భయము భక్తియు వినయము । ప్రతిల బలికె.

ప॥ సామి నీకు పరిచర్యగావింప - జను దెంచితి నా పెద్దలయాన తి॥సా॥
అ॥ప॥ నీమనోరథము దీర్చి వేయేల - నే ధన్యురాల నగుదు నీలీల॥సా॥

చ ర ణ ము

కామాదుల గెలిచిన మిముగనగా - కన్నుదోయి మున్నేమినోచెనో
కామితార్థసంధాయకం బమల - కళ్యాణాత్మక మౌను మిూరాక॥

క. ముద మొదవగ గనుసన్నల
సదమలమతి బరిచరింప । జను దెంచితి నీ
వెద నింత సంశయింపక
యది యిదనక పలయుసేవ । లందుము సామిా !

వ. ఇట్లుపలికి యతివరేణ్యునకు సేవలొనర్చుచుండనతండును

సీ. వనజోడి చెలువమ్ము - గనువిచ్చి చూడంగ
వలనుగాకుంట గ - న్నులుమోడ్చు
కోమలి కైదండ - గొన నాపవడి వేగి
రము గూడదంచు దం - డము ధరించు
నెలత కెమ్మోవి తే - నియలూన పీల్గాక
యుల కమండలు జలం - బాచమించు
వగలాడి బల్కరిం - పగడంగి తగవుగా
దని పల్కు 'నారాయ - ణా' యటంచు

తే. గీ. మనసుముందునకున్ సిగ్గు - వెనుకకు దిగ
లాగ నెటు సాహసింపనే - రక, పలుమారు
నుస్సు రంచును వేడి ని - ట్టూర్పుబుచ్చు
నకట! కుహనాయతీంద్రుం డ - య్యార్జునుండు.

సీ. కనుసన్న జేసి ర - మ్మన సామి సెలవేమి
యన బూలు తెచ్చితి - వా యటంచు

ఛే వీపగ మహోను - భావ! మీయాజ్ఞ యే
మన వేగ వడ్డింపు - మా యాటంచు
చిఱునవ్వు నవ్వ మీ - చిత్తమేమన్న నీ
సేవలకున్ సంత - సిలితిపంచు
పెదవులన్ విఱువ త - ప్పిదమేమనన్ బహూ
కృతి జేతు నీకు నే - గతి నటంచు

తే.గీ. లోగలుగు గాఢతరకామ - రాగమెల్ల
బయలు సేయంగ సంకోచ - పడుచు వలయు
నితర వాంఛల వెలిబుచ్చ - నెంతయేని
కష్టసాధ్యము తొలి మాట - గలుపుకొనట.

చ. అనిమిష రాజనందను స - మంచిత రూపవయోవిలాసముల్
ఘనముగ విన్న దాట సరి - గా యతిశేఖరునందు నట్టి ల
క్షణములగాంచి యుబ్బరము - గా ననుమానపడున్ సుభద్ర, కా
దనుకొను నుండ రేయనుచు - నచ్చుగ మానిసి బోలు మానిసుల్.

వ. అని తలంచుచు నొక్కనాడు యతివర్యుంగని.

హిం — తోడి — మిశ్రగతి

ప॥ ఓయతీంద్ర దయానిధే మీ - మ్మొకటి యడుగ దలంచి యుంటిని -
నా మొదల గరుణించి తెలిపెదరా సర్వజ్ఞులున్ మహా - నీయ
మూర్తులు కాలవిదులు గదా ॥ఓయా॥

అ॥ ప॥ ఏయే దేశము లేయే తీర్థము - లేయే వనము లేయే నగేం
ద్రము లేయే నగరము లీరు జూచితిరి - యందందు గల యేయే
విశేషము లీరు గాంచితిరి ॥ఓ॥

చరణము

మీరులమరావతికిబ్రతిగా మీరు నింద్రప్రస్థమును గనులార నెంతెం
తైన జూచితిరా - తన్నగరమున ధీయుతుల గుంతీసుతుల గను

గొనిరా-వారలెల్లరు సుఖముగా - ఘోర గురు ధర్మాభిరతులై -
వారిలో వీరాగ్రగణ్యుడు బహు - సాహసు నర్జునుడు - పాపవర్జను
మీరలెఱుగుదురా ॥ఓయతీంద్ర॥

తే. గీ. అన్న యానతి తీర్థయాత్రాభిగమను
డయ్యె నర్జునుడనియింటి • నమ్మహాత్మ
మీర లెయ్యెడనైన క • న్నారలో ఇతి!
క్రమ్మతి పురంబు జేరునా • ర్తుడు దెలిసెన!
వ. అన విని కృతకయోగి గాంచియు.

క. కనుగొంటిని తన్నగరము
కనుగొంటిని పాండవుల సు • ఖమ్మున నున్నా
రనిమిష రాజతనూభవు
గనుగొన్నాడ నతడేమి • గానబడె నీకున్.
వ. అనిన నా కృష్ణసోదరియు

మోహన చతురశ్రగతి

ప॥ దైవసములు మూపట్లు నాకేకొక-దాపరికంబేటికి సుమ్మాటికి ॥దై॥
అ॥ప॥ వావికరుడు మేనత్తకొడుకుగా-వరుడు నాకు నిజము మహానుభావ॥

చరణము

కుంతినాకు మేనత్త తనకు నే-కోడలినగు నిష్టంబు జెప్పికొను
యెంతయు నాతలిదండ్రు లనుకొంటు-రింద్రసుతుడు తమ కల్లుడా
నంచు ॥దై॥

క. నరు నెందు గాంచి రిచ్చ
కరు డెంచునె? పెద్దవాం • లమకొనుమాటల్
జరుగునొకో? కరుణన్నా
కెఱిగింపుడు కాలవేత్త • లీరు మహాత్మా!
వ. అన విని.

సీ. ఏమందు నాయన • వేఁ మేముగా నుంటి
మెమ్మెయి సుగోష్ఠే • గమ్మలేక
కలిసియున్నాము గో • ష్ఠి మందిరమ్ముర
మెన్ని యేనిగనమ్ము • లింతయేల?
తెలిసి మాచేయుని • క్రీడ యాత్రలు లేవు
క్రీడి నేడిచట - నాడెనంగ
లజ్జించిపోయెదో? • లెమ్మ నెఱుంగక
యతి వేషధారియై • యలరు నిచట
తే. గీ. చెంతనేయున్న మగని పో • ల్చికొన లేవు
దాచనేటి కర్జనుడ నే • తరుణి ! పురుషు
లంగనల పొందు రోసి స • న్న్యాసులగుదు
రంగనను గోరి నేను స • న్న్యాసి నైతి.
క. అని జేజే రాకొమరుడు
వన జేక్షణ పాణి పల్ల • వము బట్టుకొనన్
మునుసిగ్గు దొంతరల నె
మ్మనమున నారాట మొదవ । మానిని పలికెన్
ఆ. వె. పెద్ద లెఱిగి మనకు । పెండ్లి గావింతురు
వేగిరమ్ము తగదు । విడువు మంచు
జనె సుభద్ర పురికి । జలజనాభుం డిది
యెఱిగి సతులకెల్ల । నెఱుంగ జేసె
సీ. తోబుట్టువు నొసంగి । దుర్యోధనునకు బెం
డిలిసేయ దనయన్న । తలచు టెఱిగి
నగధరుడంత నం । తర్ద్వీపమం దింద్ర
ధరునకు శివు ? కు । త్సవము సేయు
జాటి యాదవుల న । చ్చటికి గొంపోయి సం
బరము తీఱిన వెనక । మగిడివచ్చి
బల దేవముఖ్యుల । నిలి తర్ద్వీపమం
దంగనాజనము వె । న్నంటి రాగ

తే. గీ. పాండునందను రావించి । ద్వారవతిని
తోడరి వాచస్పతి పురోహి । తుండుగాఁగ
నమరపతి సంతసిల వైభ । వమున పరిణ
యమ్ము గావించె నా సుభ । ద్రార్జునులకు

వ. ఇట్లు సంకల్పసిద్ధుండగు నగధరుండు సంప్రాప్త మనోరథుం డయిన పార్థున కక్షీణబాణ తూణీర బాణాసన సనాథంబగు నొక్కరథంబిచ్చి సుభద్రందోడ్కొని యింద్రప్రస్థపురమ్మునకరుగుమని పంచి యంతర్ద్వీపమ్మునకరుగ విజయుండు సుభద్రందోడ్కొని చను చున్నంత పృథుశ్రవసుడాది గాఁగల మహావీరులగు పురరక్షకు లెల్లరు బురందరసూనున కడ్డమై తాకిన నప్పాండవేయుం డలిగి వారలపై శరపరంపరలం గురియించుచుండ.

కళ్యాణి— చతురశ్రగతి

ప॥ రథమునడపెపెండ్లి బావకయ్యోడ రణరంగసహాయముగా సుభద్ర॥
అ॥ప॥ కుదురుగా ఘల్లుమని కరకంకణ-మ్మృదుమధు రారావమ్ములుప్పతిల్ల

చరణము.

తెలుగుబంగారుచీర ముంగొంగు-లలవరించి వింతగా గోచిబెట్టి
కలువతేనిదులకించు మోమునన్-లలితవీరరసము కాంతవిరపగ॥ర

తే. గీ. సమరమున బాసవార్ధార । కొమరుడు జయ
మందితోడ్కొని చనియె బ । ర్వేందువదన
నయ్యదియెఱింగి బలదేవు । డాగ్రహించి
సేయునది లేక మందలిం । చెను హరినిటు

సరస్వతి— ఆది

ప॥ మాయలమారివి తమ్ముడా నీదు
మాటనమ్మరాదు-నీ నైజమ్ముపోదు ॥మా॥
అ॥ప॥ తోయజాక్షి నాక్రీడి కిది పెండ్లి-సేయదలచిగాదే-
నన్నంతర్ద్వీపము మంచితివి- ॥మా॥

చ ర ణ ము

ఎటుజేసిన నటు సాగదా నీ - కీద్వారకలోన
విన్నన్న జెప్పినది వేదము
కటకటా ! తెలియనైతి నీతలపు - కపటివిరా నీ
నోరుమాటాడ - నోసలు వెక్కిరించును. ॥ఎటు॥

చ. ఘనులు జితేంద్రియుల్ విగత - కల్మషులంచు వచించి,శంకనం
దనునకు నెయ్యపుంబను లొ - నర్ప సహోదరి నొప్పగించి నే
ర్పున నిటుపెండ్లి జేసితి వ - యుంగమి కార్యము తప్పవచ్చు నే
మనుకొని యేమి లాభమిందు - దన్నియు దీఱినవెన్క తమ్ముడా!

వ. అన విని జగన్నాటకసూత్రధారుండగు కృష్ణుం డిట్లనియె

క. నీకింత తెలియకున్నె ? త్రి
లోకైక మహాధనుర్ధ - రుడు విజయుం డా
పాకారితనూభవునకు
గాక మఱొక్కనికి దగునె - కన్నియ నిడగన్ ?

వ. అని సమాధానపరచె నటనర్జునుండు సుభద్రాసమేతుండై యింద్రప్రస్థపురమ్ము జేరి యెల్లవారి మన్ననలంబడసె నంత వాసుదేవుండును వసుదేవ బలదేవ సాత్యకి ప్రద్యుమ్నాది యాదవులం గలిసి యింద్రప్రస్థపురమ్ము సొచ్చి పాండవ సత్కృతుండై యమూల్య దివ్యాభరణమ్ము లెన్నియేని సుభద్రకిడియె బలదేవాది యాదవులు సుభద్రార్జునులం గని సంతసించి ద్వారవతికిం జనిరి. కృష్ణుండింద్ర నందనుతోడియిష్టవినోదంబులనింద్రప్రస్థమ్మునను౦డెనంత సుభద్రార్జునులకు గులదీపకుండై యభిమన్యుండుదయించి ధౌమ్యకృత జాతకర్మచౌలోపనయనుండై పెరుగుచు దండ్రికడ ధనుర్వేద మభ్యసించుచుండె, ద్రుపదనందనయు బాండుకుమారులవలన బ్రతివింధ్య శ్రుత సోమ శ్రుతకీర్తి శతానీక శ్రుతసేను లనువారి బంచోపపాండవులను బడసె నిట్లు పాండునందనులు పుత్రవంతులై సుఖముగ రాజ్యపాలనం బొనర్చుచుండిరి.



మహాభారతము

పాండవ రాజసూయము

కళ్యాణి — మిశ్రగతి

ప॥ వినుడు పాండవ రాజసూయము - విబుధగేయము కర్ణపేయము ॥వి

అ॥ ప॥ కనుడు దీనసమస్త క్లేశము - లనుపమభవతరణోపాయము ॥వి॥

చరణము

తన్నునమ్మిన ధర్మపరులకు - దైవ మెల్లప్పుడును దోడ్పడు
తెన్నుదప్పిన మానసులకెంతే వపజయముగల్గునిక్కము ॥వినుడు

సీ. దహనుండు మున్ను శ్వే - తకియను రాజర్షి
గావించు సత్రయా - గమున నాజ్య
మెక్కుడుగా ద్రావె - నక్కతమ్మున నగ్ని
మాంద్యమ్ము వొడమ దా - మరసగర్భు
నా దేశమునను దివ్యౌషధీయుక్త ఖాం
డవము దహింప గ - డంగి యింద్ర
వారితుండై కృష్ణ - పార్థుల జేరి గాం
డీవాక్షయ శరతూ - ణీరములు బ్ర

తే. గీ. ధాత్మజునకు, కౌమోదకి — యను గదయును
మఱి సుదర్శన చక్రంబు - మాధవునకు
వరుణుచేత నిప్పించి వే - గిరమ ఖాండ
వము దహించు కర్జమున కు - పక్రమించె.

క. శివిరి హుతాశను డా ఖాం
డవము దహించు నెడ మయుండ - నందగు నొకడా

నవ విశ్వకర్మ వెలువడి
యువశూరుడై నందనంద । నార్జునులఁగనెన్

హి॥ భైరవి—చతురశ్ర

ప॥ త్రిజగన్మాన్యులుదీనశరణ్యులు-కృష్ణార్జునులారారక్షింపుడు । త్రి।
అ॥ప॥ సుజనావనతత్పరులు దయాపరు
- లజరామరణకరుల్ - మహాత్ములు ॥ త్రి॥

చ ర ణ ము

వినుడీ దానవ విశ్వకర్మనో - వీరాగ్రణులారా, మయుండను ॥వి॥
జనకసమానులు సకలా శ్రితజన-సంరక్షణ చణుసత్పుణ్యులు॥ త్రి॥
అనివేడు మయుని కృ - ష్ణార్జునులెలమి
వనముననుండి కా - పాడిరి చెలిమి
బనితోఁ సెలవంది - చనె శ్రావకుండు
వనజాక్షు ననుమత - మ్మున నా మయుండు

సీ॥ పవడంపు గంబాల - పై మేలిసీడల
కలిమి కిమ్మగు పైడి - కప్పు నిలిపి
నెలమానికంపు గో- డలకు నున్నెంపు నీ
లాలచువ్వల కిటి - కీల జొన్పి
క్రొత్త మేల్రతనాల - కత్తళా త్తైవ నం
చెలదరి నీటి తా - వ్రల నమర్చి
మొగసాలఫళికి-ము - త్రిగజాలచే దళ
త్తళలీను నిల్వోట - ద్దారిదార్చి

తే. గీ. చిఱునగవుపల్కు- లొల్కించు - చిత్తరువుల
నందచందమ్ము లమర నం - దంద వ్రాసి
సేతనేరుపు వెల్లడి - సేయ మయుఁడు
కుంతికాన్పుఁ కిడె గొల్వు - కూటమొండు.

తే.గీ. గాలికొమరున గొక శత్రు - ఘాతిని యను
గదయు, దేవదత్తము శం - ఖము సురేంద్ర
తనయున కొసంగిచన; నంత - ద్వారవతికి
బోయె బనిలేదు గతన నా - రాయణుండు.

పం చ ప ది

నారదముని యొకనాడు ధర్మనం - దనుపాలికరుగు దెంచి
చారుతరవిశ్వకర్మదత్తస - భ్యభావిశేషముగాంచి
మెరగాపు దీని గా దిగీశసభ - లేని యన ధర్మజుండు
వినిపింపు తత్సభావిశేషము - లన విని నారదుండు

నవరోజు—ఆది

ప॥ వినుము సురేంద్ర సభావిశేషముల - వినిపించెద
రాజా రవితేజ - శ్రితకల్పభూజ ॥విను॥
అ॥ప॥ అనవరత కుసుమఫలభరిత-భూరు
హానీకంబై - కామగమనమై ॥విను॥
చి॥ అనుపమాన విభవాభిరామమై-ఘనతరానంద సంధాయకమై
కనుపండువుగావించు నచ్చోట-గనరావటశీతాతపబాధలు ॥వి

చ ర ణ ము

ఆకలిగొనివచ్చిన నిరుపేదల కన్నమిడువారు సూనృతవ్రతులు
ప్రాకటముగ వర్ణాశ్రమాచార-పద్ధతి విడక నడచుగృహమేధులు
చి॥ సాకల్యయజ్ఞకర్తలును ఘోర-సమరాంగణనిహతులు ధీమంతులు
పాకరింగూడి వినోదింతురు-శోకజరారుజమృత్యువు లేకుండగ ॥వి

వ. మఱియు నరకవాసుల తెఱంగెఱింగింతు వినుము.

సీ. నిగమోక్తవిధుల మా । నినవారు, పరమాప
కులు, దముదా మెన్న । కొనెడివారు
పరులయున్నతి కేవ । పడువారు వర్ణసం
కరులు, పేసినములు । మఱచువారు

గరదులుం సుజనాప - కారులు, మెట్టవై
దాంతులు, కృతఘ్నుండ్ర - నమ్మువారు,
లంచగొండులు, సువ - ర్ణ స్తేయు, లన్యకాం
తారతుల్, సంగ్రామ - భీరువులును

తే. గీ. గలిగి కన్పట్టు నతిభయం - కరముగాగ
కాలు నిండోలగం బందు - గలదు నేడు
పాండునరపతి నీతం డి - భవ్యమూర్తి
తామరసమిత్రనిభ తేజ! - ధర్మరాజ!

తే. గీ. రాజసూయమ్ము నొనరింప - నీజనకుడు
త్రిదివమున కేగు. నిను ప్రబో - ధింపఁబంపెఁ
బాండునరపతి నను, తద - ధ్వర మొనర్చి
కన్నతండ్రికి గూర్పు నా - కమున నునికి.

క. అని పలికి దేవముని చన
జనపతి రావించి కృష్ణు సవినయమున వా
నినిశ్చయాగం బంతయు వా
కొన, దేవకి కొడుకు కుంతి - కొడుకున కనియెన్!

పూర్వీకళ్యాణి—ఆది

ప॥ సేయుమా రాజసూయముగుణ-గేయ గాంతేయ కీర్తనీయము॥ సే॥

అ॥ప॥ నీ తమ్ముజులు భువనైకవీరులై-సాయపడగ నీకిది నిరపాయము సే

చరణము

చ॥ లేదు జగము లెత్తివచ్చిన జ-యింపజాలు మగలుని - తమ్ములు
వీరమాత యీ యత్తకుంతికురు - వీరులార దేవసములు మీరలు॥ సే॥

మ. సకలోర్వీశుల గెల్చి సేయవలెనీ! జన్నంబు కౌంతేయ! ద్వా
రకలో నుంచు సముద్రమధ్యమున నే-రాజన్యు నోడింపనే
రక యమ్మాగధు నెట్టులే నతని దో - ర్బలం గూలనేయించి త
ప్పక సేయింతును రాజసూయమును బా - వా! లోకమగ్గింపగన్.

వ. అనిపల్కు నందనందను పలుకులకనుగుణమ్ముగ భీమసేనుం డిట్లనివా

ఉ. శౌరికటాక్షము న్నరుని । వాయుసుతుం గని బృహద్రథాత్మజున్
భూరిబలాఢ్యు యజ్ఞపశు । పుంబలె నే బలియింతు గాన న
న్నా! రచియింపు మాసవన; । మస్మద వానువు; కన్నతండ్రికిం
గూరిమిమీర సద్గతుల । గూర్చు తనూజుడె పో తనూజుడౌ.

వ. అన విని రాజసూయనిర్వాహణంబునకుత్సహించి కార్యసిద్ధి యయ్యెడు నరుగుండని పంపిన పాండవాగ్రజు వీడ్కొని,

సీ. ప్రియమారగా గృష్ణ । భీమార్జునులు కృత
స్నానులై మగధదే । శంబు సొచ్చి
చైత్యకాచలశృంగ । సామీప్యముకె బిట్టు
ధ్వనియించు భేరులం । బగుల మోది
యద్వారమున జొచ్చి । యాగిరి వ్రజమందు
బలిమిమై గంధపు । ష్పముల దాల్చి
కేసరిత్రయము గో । వాసమ్ము సొచ్చుమా
దిరి జరాసంధు మం । దిరము సొచ్చి
తే. గీ. నిలువ నభ్యాగతుల వోలె । నృపవరేణ్యు
డెదురు సని మధుపర్కము । లీయగొనక
సాభిలాషేక్షణమ్ముల । నరయ ముగుర
గాంచి యనుమాన మంది మా । గధుడు పల్కె.

బేగడ—ఆది

ప॥ ఎవరుమీరు నడురేయి జనుదెంచిరిటులభ్యాగత వేషధారులై ।ఎ।
అ। ప॥ వివరింపుడు నాయిడు మధుపర్కము — లవమతిగొనక నిరాకరించు కతమ్మిద్ది

చ ర ణ ము

పూలు చందనము బలిమిమీరగ్ — కోలు ధర్మమగునె స్నాతకులకు
ప్రోలుచొలనగునె అద్వారమ్మున — జాలమేల కలరూపు వచియింపుడె

మ. అవనీదేవపదాంబుజాతభజన - వ్యాసైకచిత్తుండ, భై
రవపూజాపరతంత్రుఁడన్, [illegible] - ర్మాపరబ్రహ్మవిజ్ఞాత, నే
నవమానమ్ము ఘటించు[illegible]హా - మూర్ఖాగ్రస్తుఁడంగాను న
న్నవలోకింపకుఁడన్యథా, [illegible] - కృష్ణా! మీయుదంతమ్ములన్

వ. అని విని కృష్ణుఁ డిట్లనియె.

దర్బారు—రూపకము

ప॥ తెలియక మమ్మడిగెదవో - తెలిపెద నాకర్ణింపుము ॥తె॥
అ॥ ప॥ సంలలిత పరతంత్రియు - జాతస్నాతకుల మేము ॥తె॥

1. కుసుమచందనములంగూడ - వసియించు సతిం బిందిర
వసుమతీశ! యటుగావున - బలిమిమీర గైకొంటిమి ॥తె॥
ద్వారమ్మున మిత్రులు న - ద్వారమ్మున శాత్రవు లా
గారముఁజొచ్చుటధర్మము - గా[illegible]సె నీమర్మము ॥తె॥

ఉ. ఏ యపచారమున్ [illegible] - నేర[illegible] వచింతువేల, నో
ర్మాయము నవ్వగా[illegible] - లో[illegible] భైరవపూజయంచు భూ
నాయకులన్ వధించుట ఘు - నం[illegible]కొంటివా? కండగించి నీ
సేయని పాపము గ్గలవె - ఛీ! తు[illegible] నిను గాచుకొమ్మికన్.

సీ. వరగిరి వ్రజ వనాం ♦ తరవాసియగు జరా
సంధనామకగంధ ♦ సింధురంబు
కఠిన కారాగార ♦ కాసారగత సమ
స్తావనీనాథ రా ♦ జీవతతిని
కరవాల కరముచే ♦ [illegible]ంచు చేసమ్ము
[illegible]నాప హుం[illegible] ♦ జ్ఞానవముల
కృష్ణభీమార్జున ♦ కే[illegible]తితియమ్ము
యమ తనూజాతాం[illegible] ♦ కాఙ్క్ష నంది

తే. గీ. రాజితోద్దండ విక్రమ • క్రమ మెలర్ప
నఖిలశస్త్రాస్త్ర శాతన • ఖాగవితతి
ప్రథిత మస్తిష్కయుక్తకుం • భస్థలమ్ము
జీల్చి శుభవార్త కెక్కె • జిమ్మవచ్చె.

ఉ. వాయుసుతుం డితండు నగ * వైరిసుతుం డితఁ డేను కృష్ణుడన్
వేయునికేల? భూవిభుల • వేగ విముక్తుల జేయ మిద్దు రే
దా? యనిసేయు మీముగురి • యందున నెవ్వరితోడ నేని నీ
యాయువు నేటితో సరి సహాయులతో జను డెమ్ము పోరికిన్.

వ. అనిన విని జరాసంధుండు సభాసము త్పాటన కుపితకుంజర వైరియుంబోలె గడు నలిగి.

కన్నడ — ఖండగతి

ప॥ పుట్టినది నేరాచ — పుట్టు వేగాద
అ॥ప॥ పట్టిపల్లార్తు భయ — పడుదునే రణమున నకు ॥పు॥

1. నాకుసరి జోడనిల — నందనుండేగాన
నా కుమతినే బంపు — మాలమున కు బిరాన ॥పు॥

2. వలదు నాకొకనితో — డల నీలకంఠుడే
కలదు నాకుందోడు — కంసదాసకుమార ॥పు॥

తే. గీ. నాకు మున్నోడి మున్నీట — నగరి గట్టి
బన్నముందప్పి కాపుర • మున్నయట్టి
పనికిమాలిన గొల్లబో * యనికి నీకు
గలుకెనే? భీమపార్థుల కే తోడు నేడు.

తే. గీ. తలకి యిందులకా? నాడు • త్రాగుబోతు
నకు దెలియకుండ నొంగన • న్యాసి కట్టు
చెలియలి నొసంగి పెండ్లిజే • సి ప్రియ మార
గలుపుకొంటివి చుట్టరి — కమ్ము కృష్ణ!

అని పలుకుచు జరాసంధుండు భీమునితో మల్లయుద్ధంబు సేయ నిశ్చయించి నిజనందనుడు సహదేవు రాజ్యాభిషిక్తుం గావించి యుద్ధావనిన్ బ్రతిఘటించి కార్తికశుద్ధ ప్రతిపత్తిథియందు భీమసేను నెదుర్కొని నిలువ నా వృకోదర జరాసంధు లొండొరుల జుల్కనల దాకునంత నన్యోన్యదోర్దండప్రహారసంజనితధ్వానంబు బ్రహ్మాండభాండం బెల్ల నిండ, పదపరాగంబు భూమ్యాకాశంబులు గప్పికొననాహవహర్షంబున బరస్పరాకర్షణసంకర్షణాపకర్షణముల జెవగి వ్యాయామకర్కశదేహులై పరిమాయిత కఠినతరభుజాదండదారుణాఘాతమ్ముల నతిభయానకమ్ములైతోప మహాయుద్ధంబు సేయుచో చతుర్దశినాటి రేయి జరాసంధుం డతిక్షీణబలుండగుట యుపలక్షించి యధోక్షజప్రేరణంబున నప్పావని మాగధు బట్టి యెత్తి నాసికాకర్ణరంధ్రమ్ముల రక్తధార లొలుక వీచివీచి యెమ్ముల న్విఱిచి వధించి తత్కళేబరమును తదీయ గృహద్వారతోరణసమీపంబున వైచె నంత వాసుదేవుండును యుదయంబున మాగధుల కభయంబిచ్చి పృథివీపతుల కారాగార విముక్తుం జేసి భీమపార్థ సహితంబుగ రథారోహితుండై వైనతేయునారథ్యమ్మున వాయువేగమ్మున నింద్రప్రస్థపురమ్ముం జేరె నంత ధర్మజుండును నలుగురు తమ్ముల నాల్గుదిక్కులకుం బంపి యపరిమిత రత్నాభరణద్రవ్యములంది భాండాగారమ్ము సమృద్ధమ్మగా కృష్ణునియోగమ్మున నానాదేశాధిపుల నెల్ల బంధుగుల నాహ్వానించిన ధౌమ్యుండు హోతగా, యాజ్ఞవల్క్యుండధ్వర్యుండుగా ద్వైపాయనుండు బ్రహ్మగా, సుసాముం డుద్గాతగా, నారదాదిబ్రహ్మర్షులు సదస్యులుగా, భీష్మాదిరాజర్షులు సహాయులుగా జగన్నాథరక్షితమ్ముగ జన్నంబొనర్చి భీష్మనియోగంబున బ్రథమతాంబూలమ్ము వాసుదేవున కిడునంత సహింపక శిశుపాలుండుపాలంభనపరుండయి ధర్మజున కిట్లనియె.

[illegible]

ప॥ పాడుగొల్లనికిత్తాంబూల[illegible]కొన్నాడవుజన్మము॥ పా
అ॥ నేడుముదిసినచేమతి [illegible] భీష్ముని చెప్పుడుమాటలువిని॥
1. కులహీనుడు గుణహీనుడు [illegible] గోహత్యా స్త్రీహత్యాపాతకి
తలయుగడ్డమున్న [illegible] నుండుటకేనియు॥పా

సీ. అఁటసి వయోధికు [illegible] గౌరవంపనూ
హింతువా, [illegible] * డిచట లేడె?
ఆచార్యుడంచు [illegible] • [illegible] దలకొంటి
వేని, భారద్వాజు * డిచట లేడె
చుట్టమ్ము మేనవం • చు [illegible] పూజించు
నెడ, ద్రుపదోర్వీశు • డిచట లేడె?
యఖిల లోకైక వీ • [illegible] సత్క
రింతువా, [illegible] • డిచట లేడె?

తే గీ. మానసీయులలోన నె • వ్వాని బోలు
సీత డనుకొని తాంబూల • మిచ్చినావు?
కడకు నేడు నశించె నీ • [illegible]మున
రాజసూ యాధ్వరం[illegible] గా • దవము గూడ.

చ. పొలతుల చీరలెత్తుకొని * పోయి [illegible] దొంగ సా
ముల నధికుం డటంచు దల * చెదవొ? వెన్నల రేల గోపికా
జలరుహనేత్రలం గలసి • సై[illegible] నాడు జాణ రా
యుల గడుమిన్న యంచనియొ? • [illegible] ధర్మజా!

ఉ. వావి కతంబు భావమున, • వానికి నేను మఱంది నౌదు, నీ
కైవడి బాంధవమ్ము చెం • గన్, నను బెండిలియాడనున్న రా
జీవదళాక్షి రుక్మిణియు * చెల్లెలగుం గద! పెండ్లియాడె నీ
కావలెఁ డిట్టి శిష్టజన • గర్హితు సర్చితు జేయు టొప్పునే?

వ. అనుచు గృష్ణు నధిక్షేపించు శిశుపాలున కలిగి సహదేవుండు.

తే.గీ. యజ్ఞపూరుషు నఖిలదే వాగ్రగణ్యు
నాదినారాయణు ననంతు నప్రమేయు
బతితపావను నిందించు పాపి శిరము
వామపాదంబునం దన్ను వాడ నిప్పుడె.

వ. అని పలుకుచు గోపావేశంబున నైన్యుపై నుఱుకు సహదేవు ధర్మజుండు వారించునంతలో నొకపాలు సేనాపతి సువీధుండను వాడు రాజానుమతమ్మున సైన్యమెల్లమ్మగ యుద్ధసన్నద్ధుడై నిలువం గని భయసంభ్రమాక్రాంత హృదయుండై యమనందనుండు గంగానందనున కిట్లనియె.

ధన్యాసి—రూపకము

ప॥ ఊరకుందువేల తాత । వారింపవెలా యనిసేత ॥ఊ॥

అ॥ ప॥ కూరిమి నీరాజన్యుల – కోపగ్నిం జల్లార్చుము ॥ఊ॥

చరణము

జన్మము సెడకుండ జన – క్షయము సంభవింపకుండ
మన్నీలకు జిత్తశాంతి – మానుగ గూర్చుమయ్య ॥యూ॥

చ. నగధరు గారవించు కత – నన్ శిశుపాలుడు తెచ్చిపెట్టె నీ
జగడము; కార్యవాదులము – శాంతివహించుట పాడియౌ దలం
పగ మన మాతిథేయులము – పరమిసుల్; కలహించుకొన్నచో
నగుదురు లోకులెల్లు సవ – నంబు సమాప్తము జెందునో కదా!

వ. అన విని భీష్ముండు ధర్మరాజుం గని.

ఉ. మాటలచేత జగ్గబడు – మానసిగా డిత డల్లె ప్రేలెడు
నోటికి వచ్చినట్టులంగ –నుంగొను మొందొక కారణమ్మునన్
జేటు దలంప డీతనికి – శ్రీహరి కాలము చేరువయ్యె మ
మ్మాటికి నేటితో మఖస – మాప్తికి భీతిలకోయి ధర్మజా!

వ అనిన శిశుపాలు డాగ్రహించి – మొకసక్కెముగ.

బిలహరి — ఆది

ప॥ తాత చెప్పుటకు మాకును లాలించిన - తలలూపగ
సరివారమె భీష్మాచారి ॥తాత॥

అ॥ పాలసలిలతల్పశయను పర్వతమెత్తిన గొల్లని నగధరుడని॥ తాత

చరణము

గారవించుచు శంతనసుతు భీష్ము - గాంగేయుడు సెప్పిన జెప్పగాక
కోరి నీవెల్ల విశ్వసించి రిదిగ యాగులు - యోగులు బ్రహ్మవేత్తలని॥ తా॥

ఉ. తానొక బ్రహ్మచారి యని తజ్ఞులసన్నిధి బైసిమాలి యెం
తే మతియున్ గలోపములు * నివ్వె రెఱుంగరు పండుడంచు, వి
జ్ఞానివలె న్నటించె కథ సమ్ముగ వాకొనజూచు నల్వురన్,
కాముని భిత్తులే పసుల కాపరి కింపుల బెద్దజేయుచున్ !

క. గాంగేయు కృష్ణులన్ బహు
భంగుల నిందించు చైద్యు * పైవడి గద కే
లం గొని యురవడి సమీర సు
తుంగ గని భాగీరథీసు * తుం డిట్లనియెన్.

ఉ. శాంతివహింపు మొక్కలిమి * సమ్మె సమీరకుమార శౌరియే
యంతకు సన్నిధానమున * కంపగిలా డితనిన్ దదన్యుచే
నంతము నందఁ జేతు నవ * యంతము నందిన గాని జన్మ మూ
సాంతముగాను సర్వము స * మాప్తము గాగలదీక్షణమ్మునన్

సీ. తొలుత నీతులున చ * తుర్భుజుండును త్రిలో
చనుడునై పుట్టి రా * సభము వోలె
నార్చినఁ దలిదండ్రు * లడలు మన్నడల వీ
డెవ్వని యుత్సంగ * మెక్కనంత
మిక్కిలి చేతులున్ * మిక్కిలి కన్నుఁబో
వు నతండె యంతకుం * డని మొవీని

శంబరవాణి; నా ♦ రాయణుం డత్రికో
నుడు చేతులుం గన్న ♦ నడగె నులికి

తే. గీ. సాత్వతియు వీని యపరాధ శతము సైప
మనుచు గృష్ణుని వేడ నియ్యకొనె శౌరి
నిండె నయ్యపరాధముల్ ♦ నేటితోడ
వికలమగు సుదర్శనమున ♦ వీనిశిరము.

వ. అనిపలుకునంత జక్రధరుం డఖిలరాజచక్రంబు విన నిట్లనియె.

శ్రీరాగము—రూపకము

ప॥ అపరాధశతమ్ముసైపుమా - యని మాయత్త గోరె ॥నప॥
అ॥ప॥ ఇపుడు నూటికెక్కుడయ్యె - నీమూర్ఖుని దుండగమ్ము ॥అప॥

చరణము


తెన్నుదప్పి వసుదేవుని జన్నపుతత్తడి హరించె - జెన్నటివై ద్వారక
గాల్చె నెన్నో యపకృతు లొనర్చె ॥నప॥

చ. ననుగని దూర్త్యజాలనిత ♦ నమ్మున దిట్టుట కేమిగాని య
త్యనఘుని భీష్మునంతటి మ ♦ హామహు సైతము ధిక్కరించె నీ
చెనటి, క్షమింపరాదితని ♦ శీఘ్రము ద్రుంతుగ నుండిదే సుధ
ర్శనమున నీక్షణమ్మున ది ♦ రమ్ముగ భూమి భరమ్ము దీరగన్.

వ. అని పల్కుచు దనుజాంతక చక్రంబగు సుదర్శన చక్రమ్మును స్మరించి చేనంది ప్రయోగింప నయ్యది శిసుపాల శిరంబు నుత్తరించి నిజాధామముం జేరె చైద్యుని దేహమ్మునుండి యొక్క తేజం బంబరంబెల్ల వెలుంగుచువచ్చి వాసుదేవునందు సొచ్చె నిట్లు రాజసూయంబు జగన్నాథ రక్షితంబై పరిసమాప్తంబగు నంత నానాదేశాగతులయిన రాజన్యులును నెల్లబంధుగులును ధర్మరాజుం గొనియాడి వీడ్కొని రంత నారాయణుండును పాండుసుతులు తన్ను పాదచారులై యనుప రథారోహియైచనె. కౌరవాగ్రజుడు శకుని యుందానును మయసభావిభవంబుం జూచువేడ్క గొన్ని దినంబులందుండెను.



మహాభారతము



ద్రౌపదీ మానసంరక్షణము

కాంభోజి—ఆది

ప॥ ఆకర్ణింపుడు పంచమవేద-మఖిలధర్మయుతము మహాభారత॥మా॥

అ॥ప॥ శ్రీకృష్ణుడు పాంచాలికి ఘోరా-పదలో సంగిన కథ విన్పించెద॥నా

చరణము

శకుని మేనల్లుడొక్కనాడు మయ-సభావిశేషము లరయ

ప్రకటమ్ముగ నందు జొచ్చి భ్రమ-పడియె నెమ్మనంబెఱియ ।నా

సీ. బాగా వెలిచిన - ద్వారమ్ము మూసిన

దానిగా దలపోసి - లోనజొరడు

సంవృతద్వారదే - శము వివృతమ్ముగా

దలపోసిపోయి ఘూ - తగను నుదుట

చదునుగల్గిన ప్రదే - శంబున న్నతంబని

యొక్కుట నూహించి - యెక్కగడకు

నీలాలు తాపిన - నేల జలాశయం

బని పరిధానమె - త్తి నడయాడు

తే. గీ. తగ జలాశయమున్ మహీ - తలమటంచు

వడివడిం జని పుట్టంబు - దడియ జొచ్చె

తారుమారుగ దోచెను - తయము దాన

లజ్జితుం డయ్యె నయ్యంధ - రాజుకొడుకు

క. అడిగని ద్రౌపదినవ్వఁగ
నది కూళముఖ్యులైనవారిఁ గనుగతిరోషా
భ్యుదయుండై కరిపురిపతి
హృదయము రిగులఁగ బలుకు * నీకిధి నంతన్

కేదారగౌళ—ఖండగతి

ప॥ అభి మానధనుడనై – యుడుక నావశ కితినా ॥య॥
అ॥ప॥ ఇభపురాధిపుడ నుడ – కీటులాడుదానిచే ॥నభి॥

చరణము

చేడెకారణముగా – జేఱతు రా పాండవుల
కూడుగుడ్డలకు దూర – గుఱి జేసుకుందునా ॥యభి॥

తే. గీ. త్రొక్కఁబడిన పెంపూఁరి తో * ద్రోవలేచి
నెత్తిపై నెక్కఁ ద్రొక్కదే? * నృపవరేణ్య
మౌళిమకుట మణీఘృణీ * మహితపదరు
సేశయుండను నేనేమి * సేయరాదు?

సీ. ననుగాంచి పరిహసిం । చిన బంధకీ ప్రచ్ఛ
కీడిపించి పరాభ । వించు దనుక
మూరూరదిరుగాడు । బైరాగుఁగం జేసి
పంచపాండవులుగా । ఱించుదనుక
పూజనీయ చతుస్స । ముద్రవేలావల
యితరాజ్యలక్ష్మిఁ గ । హించుదనుక
భువనవిఖ్యాత పాం । డవ యశోడిండిమం
బింతంతలుఁగ ద్రొక్క । లించుదనుక

తే. గీ. డంబముల దొడ్డకొండ పాం । డవులయండ
మైన గోపాలు దుర్గర్వ । మణగుదనుక
బ్రాయకముగ జల్లాఱిక । పరిభవాగ్ని

వ. అని రోషించుచు నతికర్తవ్యతాహీనుండై.

చ. అడలుచు వేసవిం దఱుగు । నల్పజలాశయముం బలెం గడుం
గడుపరితాపభారమున । గాయముకంది వివర్ణమంది! కీ
డ్వడుచు సుఖోపభోగముల । బాసికృశించునరేంద్రుడాసి సం
గడిలన మేన్వడన్ శకుని । గ్రన్నన సర్వ మెఱింగి యిట్లనెన్.

నాటకురంజి—ఆది

ప॥ తెలుపవైతి విదియా విచారము – కలత
విడువమయ్యా భాగినేయ ॥తె॥

అ॥ప॥ చలముమీఱ పాండవేయులను నీ
చరణాక్రాంతులుగా నొనరించెద ॥తెలు॥

చ ర ణ ము

నీవెఱుగుదువుగదా నాకున్న – నేరుపు మాయాదురోదరమ్మున
భూవలయమ్మఖిలమ్మనీకిడుదు–మోసగించియమపుత్రునోడించి॥

తే. గీ. తండ్రి నెటులేని యొప్పించి । ధర్మతనయు
నిటకురావించి జూదమా । డింపు మతని
గెలిచి సర్వ స్వంబు సహా । వలయుమునకు
సార్వభౌమునిగా నిన్ను । సల్పువాడ.

క. అనిపల్కి భాగినేయునిం
గొని యంధనృపాలుకడకు । గొబ్బున జని
ల్పిన ధృతరాష్ట్రిండయ్యది
వినిపింపగ నీతివిదుడు । విదుగుండనిమెన్.

చ. సరి! సరి! యన్నదమ్ములకు । సైతము వైరము సంఘటించి కా
పురములుగంగలోగలుపు. । బోలని దుర్వ్యసనమ్ముగాదె! పు
ష్కరుడు నలుండు జూదపుసె । పమ్మున నెట్టివిరోధమందిరో
మఱచితె! పెద్దవాడవిది । మాన్పుము పుణ్యమపూరుపార్థమా!

తే. గీ కలిత కురువంశనామక ✦ కల్పకుజము
వెడగు జూదమ్ము పేరింటి ✦ వేసు పురువు
జేరి చివరకు మొదలంట ✦ జెఱచివేయు
నన్న దూరమాలోచింప ✦ మాంబికేయ !

వ. అని కల్లునర్థానర్థవిదుండగు విదురుని ధర్మవచనమ్ము లాలించియు బుత్రమోహమ్ము వీడనేరక ధర్మనందనుం దోడ్తెమ్మని విదురునింద్రప్రస్థపురమ్మునకుం బనిచిన నతండు నవిలంఘనీయమ్మగు ధృతరాష్ట్రనియోగమ్మును వహించి యింద్రప్రస్థమునొచ్చి యమాతన యునిచేనభ్యర్చితుండై సేమంబడిగి నిజాగమన కారణంబెఱింగించిన ధర్మజుండును ద్యూతక్రీడ యార్యసమ్మతమ్ముగాదని పగచుచు గడకు విధివియుక్తుండై యనుజన్ములును ద్రోవదియు ధౌమ్యుండాదిగాగల విద్వజ్జనులును దోడగా విదురునితో నిభపురమ్మున కరిగి రుకు, గురు వృద్ధజనులకతివినయమ్మన మ్రొక్కియాశీస్సు నందియాదినమ్ము గడపి మరునాటి యుదయమ్మున కనకఖచిత స్తంభ సహస్రంబులు. విచిత్ర ద్వారశతంబులు వేపురు కల్పాచార్యులచే నతిరమ్యంబుగ నిర్మింప జేసి ధృతరాష్ట్రుండుదుర్యోధనున కొసంగినసభాభవనము జూచు తలంపున నందునొచ్చి మెచ్చుచు నెల్లరు సుఖాసీనులై యున్నంత నొకంతకు కౌరవాగ్రజుండు పాండవాగ్రజున కిట్లనియె.

తోడి—రూపకము

ప॥ అనఘా నేడిందు జూద - మాడి వినోదింతము మన ॥మనఘా॥

అ॥ ప॥ జననాయకులకు దూత్యము-సహజధర్మమగుగావున ॥నన॥

చ ర ణ ము

నె త్తమాడుటయందు నీవు - నేర్పరివని విందు జాల
యుత్తరి నీ చతురత గను - దిదికాలక్షేపముగా ॥ననఘా॥

క. సాటియగు నక్షవిద్యా
పాటవమున నీకు శకుని ✦ ప్రతిపక్షియై నా
యాట యితఁ డాడు నీతం
డోటువడిన నెల్ల నేన ✦ యోడఁగుదు నీకున్.

వ. అనవిని ధర్మజుం డిట్లనియె.

ఉ. క్షత్రియధర్మమే యగును ✦ గాక, వినోదమె యౌనుగాక, సు
క్షత్రియు లీదురోదరము * జాక్షకశోగరు, పాపవృత్తియై
శత్రువులం బొనర్చు నను ✦ జప్యంబైతమా దుస్తరంబె? యీ
మాత్రపు నింద్యకర్మమును * మానుటకున్ మనకో సుయోధనా!

క. ఒకనికిఁ బ్రతినిధియై వే
ఱొకఁ డాడుట, యోడినది మ * ఱొకఁ డొసగ జీ
టికిమాటి కొప్పుచుంటయు
బ్రకటసుహృద్ద్యూతధర్మ ✦ పక్ష దూరమగున్.

వ. అనవిని కర్ణుడు ధర్మతనయుఁ గని,

ఉ. సందియ మేల యోడినది * సర్వము సౌబలుఁడే యొసంగు, నీ
కుందినగార వేంద్రుఁ డొస ✦ గున్, మఱిచాలనిచో మదీయ రా
జ్యేందిర నీకొసంగుదు మ ✦ హీశ యు మ్మఖిలమ్ము గెల్చి యీ
యం దలకొంటి నే నితనికై * మఱియున్ ఋణమున్న ధర్మజా!

వ. అనఘని విదురం డేకసక్కెమున రాధేయున కిట్లనియె.

క. తనకుం దీటగు దుర్యో
ధనుకన్నను సుబలరాజ ✦ తనయుని కన్నన్
నిను మేటి జేసి ధర్మజు
డను మానముపీడి జూద ✦ మాడునె? కుమతీ!

చ. అవనిసమస్తమున్ గెలుతు ✦ నంటివి, సిగ్గటు లేదు ధర్మసం
భవు వనుజన్ములున్న సభ ✦ వారెటు వచ్చిన నట్లు ప్రేలగా

నవునో కో? ద్రౌపదీ[illegible] - యూసరమ్మున నైననీ పరా
భవము దలంచుకొమ్ము [illegible]ములు సెల్లవుసూతనందనా

వ. అనవిని దుర్యోధన[illegible]రాజు నపనయించుచు.

తే. గీ. ఇతనిమాట [illegible] - విూవు, తిన్న
యింటివాసాల [illegible] - హితదెప్రుడు
నీ వెఱుంగవె? [illegible] - డియును బాండు
తనయులన బడిచ[illegible] - [illegible]సికొడుకు.

వ. అనవిని యభిమాన[illegible] ధృతరాష్ట్రీం దగ్రనందను నిట్లు మందలించె.

బిలహరి—ఆది

ప॥ ఏమంటివి చెడిపోవు నీ[illegible]॥
మామర్యాదలుగూడ సుయోధన

అ॥ప॥ సామాన్యం డనుకొంటివ [illegible]కుని
సదమల ధర్మా[illegible]ర్మ విజ్ఞాత ॥నేమం॥

చరణము

పిన్న పెద్దతారత[illegible]మ్యమెఱుగవు—[illegible]న్నమేదో పాపమేదో తెలియవు
యెన్నడీమహాత్ము దూ[illegible]తకునీకు—నాకన్నబూజ్యుడగు।

క. అనిన సుయోధను[illegible]ని
వినని యటు నటించి పాండ - వేయుని జూద
మ్మునకుం ద్వరపెట్టగ న
య్యనఘుండును సుబలసుతున - కభిముఖుడయ్యెన్.

వ. ఇట్లభిముఖుండై [illegible]బులును సువర్ణరత్న భాండాగారమ్ములును యసంఖ్యా[illegible]యుయూధ గంధసింధురసందోహమ్ములును శతసహస్ర పరిచారి[illegible] పరిచారకులను క్రమముగ నొడ్డి యోడుచు బద్ధమత్సరుండై దేవ బ్రాహ్మణ క్షేత్రములు దక్క తక్కిన ధరావలయుంబంతయు నొడ్డి యోటువడి మఱియు నశ్వర

తుండై పహ దేవునొక్కి యోగినకులునొక్కి యోటువడి యావేళంబున సౌబలున కిట్లనియె.

సీ. అలరు ఁ నెన్నంప్ర టిం - తుల మేలుబంతియగా
          గంతి కాన్పుల కడ - గొట్టు కొడుకు
     కలశసంధవు నొద్ద - గఱకుటమ్ముల విద్దె
          గడముట్ట నేర్చిన - కడిమిదిట్ట
     యేను బాణమ్ముల - మీన యుంత్రము డెగ
          నడిక్కినోనడిం గొ - న్నవిలుగాడు
     కలన జేజేరేని - గెలిచి ఖాండవ వనం
          బగ్నిచే గాల్పించి - నట్టి జోదు

తే. గీ. చెలగి నను రాజసూయి జే - సిన ఘనుండు
     బవరమున వెన్నుసూపని - వాడిమగడు
     జలజనాభు నెయ్యంపు ము - ద్దుల మఱంది
     యర్జునుం డిట బన్నిదం - బగునుగాత!

వ. అట్లర్జును నొడ్డు యోటువడి

చ. కనక నగేం దమేని కర - ఘాతమువం బొడిసేయు దోర్బలుం
     డనుపమ బాహువిక్రమ స - హాయుడు ఘోరహిడింబదైత్యమ
     ర్దనుడు బకాంతకుండును ప - రంతపు డంతకసన్నిభుండు భం
     డనముల చండశాసనుడు - నాపెదతమ్ముడు పందెమయ్యెడున్

వ. భీముం గూడ నోడి వెండియు,

క. తెలిసిన మూర్ఖుండని లో
     కులునవ్వక రాజ్యమెల్ల - గోల్పడి యనుజ
     న్ముల సైత మొడ్డిన కా
     వలు డీ యమనందనుండు - పన్నిద మగుతన్.

వ. అట్లు తన్ను దాన పందెంబిడుకొని ఓటువడి శకుని ప్రేరణంబున పాంచాలింగూడ బణంబుగ నొడ్డదలచి.

ఉ. మానవతీలలామ, గుణ - మాన్య యయోనిజ, కుంతికిన్ బహిః
ప్రాణము, పాండునందనుల - పట్టపురాణి, ముకుందు చెల్లెలి
పై నిలుచుం బణమ్ముగ స - భాజనగర్హితు క్రూరకర్ము నీ
మాన విహీనునంతకును - మాకుమగండనఁ జెప్పఁగొంటచేన్.

తే. గీ. ద్రోవదియు నోడబడియె; సం - తోషమంది
తనకుఁ బాంచాలి యింకిట - దాసియయ్యె
ననుచు గౌరవపతి కృష్ణ - నటకు దోడి
తెమ్మనన్ విదురుండు గో - పమ్మున ననె.

కళ్యాణి—త్రిపుట

ప॥ దాసి యనుచిటు పరిభవింపఁగ ధర్మమేన సుయోధనా॥దాసి॥

అ॥ప॥ ఈసమస్తావనీవలయుం - బేలు ధర్మజు పట్టపురాణి ॥దాసి॥

1. సంతతము గనుసన్నచే పరి - చారికాగణము సేవింపగ
నంతిపురమున రాజభోగము-లందునాగోవింగు చెలియలు ॥దాసి

2. రవినిభుడు ధర్మజు డొనర్చిన - రాజసూయమహాధ్వరమ్మున
నవబృధస్నానమున శుచియై - నట్టి లోకైక సాధ్వీమణి ॥దాసి॥

ఉ. సంచితధర్మసంచయు న - జాతరిపుం బిలిపించి జూదమా
డించి సమస్తరాజ్యము గ్ర - హించియు బాలక యాజ్ఞసేని రా
వించి సభాస్థలిం బరిభ - వింపదలంచితి వామె కట్లుగ
ల్పించు పరాభవాగ్ని నిలు - వెల్ల దహింపకపోదు మిమ్మొగిన్

తే. గీ. అల్లదే చూడుమా భీము - ననిలతనయు
నగ్రజాజ్ఞాంకుశమ్మున - నాగెగాని
క్రూరకర్మావలంబిత - కురుకుమార
శతకనాళీకమత్తకుం - జరు డతండు.

వ. అనిపలుకు విదురునివచనంబులుసెవినిడక సూతసుతుఁడగుప్రాతి
గామియనువానింగని నీవుపోయి ద్రౌపదిం దోడ్కొనిరమ్మని

పంచిన నతండును నని [illegible] నాపద్యున్న నోడుటయు;
మఱోక్షకను నాజ్ఞయుం జె [illegible] లి యిట్లనెను.

[illegible]

ప॥ లేరో, జూదరులు–సతినో [illegible] నేయుగముల॥ లే॥
అ॥ ప॥ మేరమీఱి సమవర్తి [illegible] గఁ సిజూదమెట్లాడె॥ లే॥

చ [illegible]

గెలుచు గాక తనునేని [illegible] లుఁ [illegible]
వెలది నీడ్చి తెమ్మనుట [illegible] ॥ గె॥
వలదుడుగుము పాప [illegible] ని
వారించు పెద్దలా సభ లేరో ॥ లేరో॥

తే. గీ. మున్ను తనోడి యోడెనో * నన్ను లేక
నన్ను మునోడి యోడెనో * [illegible] సభకు
నరిగి యొకపరి ధర్మజు * నడిగిరమ్ము
అవసరంబని తోచిన [illegible] వత్తు

చ. అనిని ప్రాతిగామి ద్రుప – [illegible] ర్మజ పల్కినదెల్ల ధర్మపు
త్రున కెఱిగించియుయ్యెడని– [illegible] నిలువన్ సుయోధనుం
డనె సభలోన నీవడుగు – [illegible] భృత్యులు దీర్తురంచు బో
మ్మన నతడట్లు సేయవెఱ – [illegible] గమలాయతాక్షియున్

సీ. బలితంపు చన్దోయి – పై జాఱుకంటెనీ
రొగ్గిపైట చెఱగున – నొత్తుకొనుచు
నవమాన మేమిరా – నగునో యటంచు ని
ట్టూర్పులు సెలగ లో – నుస్సురంచు
దొంటి పుట్టంబుతో – న [illegible] డి కొల్పున కేగఁ
బదములాడక తొట్రు – పాటుగనుచు
నోలగంబున పెద్ద – లున్న ఘరు దైవము
న్నాడని వెఱపు వో – నాడుకొనుచు

తే. గీ సభకుజను దెంచి తలజూచి । జాల కొంకట
తలలువాంచిన పాండునం । దనుల గాంచి
వనరుహ సంభవసవృద్ధుల । వెనుక నిలిచె
రమకు దీప్తైన వాంఛాల । రాజతనయ.

క. నిలిచిన పాండవపతి శ్రీ
వలయం జెమ్మంచు గాంచ । వస్త్రభంజనన, కా
వలుడు చెదలమ్మ కుజన
లలనామణి "నేరజస్వ । లందొంలను" మనెన్.

రాగః—త్రిశ్రగతి

ప॥ తక్కులు చాలింపుమోసి-దాసీ! దుశ్శాసనుకడ ॥త॥
అ॥ ప॥ ఎక్కడికేగెదవు మా యధీనవైతివి నీవిక ॥త॥
1. కులటవుగావునను కట్టుకొన్నా వేవుకు మగలను
భళి! భళి! యత్తకు దగుకోడలివగుదువు రమ్మ రమ్మ ॥త॥
2 ఏకవస్త్రవైననేమి - నీకీయెడ సిగ్గేమి
వేకదలుము విడువను నిను - విగతవస్త్రవైనగాని ॥త॥

తే. గీ. అని యడలు రాజసూ । యావభృథము
నందు శుచియా శిరోజను । లందిపట్టి
యెట్ట కేలకు ద్రోవది । నీడ్చి తెచ్చె
సభకు దుశ్శాసనుండు దు । శ్శాసనుండు

వ. అట్లు భీష్మద్రోణాది కురువృద్ధులున్న కొలువుకూటమునకుంబాంచాలి నీడ్చుచో భీముండు కోపవిచారమ్ము లొక్కుమ్మడి ముప్పిరిగొన ధర్మజు నుద్దేశించి,

ఉ. పాడిదొలంగి జూదమున నేమ్మన దమ్ముల, రాజ్యమెల్ల దా
నోడిన నోడుగాక; సతి । నొడ్డి పణమ్ముగ జూదమాడు కొ
న్నాడిటు పాండవాన్వయము । నం జెడబుట్టె నితండు; వీనికిన్
వీడక బాహువు ల్దగుల బెట్టె । దీరదు నాదె కోపమున్ ?

వ. అనిపల్కు భీముని వారించు యర్జునుండిట్లనియె.

తే. గీ. ఆసినది జూచి మందెల్లు । వాడివోచు?
నితడు ధర్మముతప్పి చ । రింప డెపుడు
తగునొకో? దైవవై పరీ । త్యమున కిటుల
తిక్రమించి నావిడుట శాం । తింపు మన్న

వ. ఇట్లు దైవప్రాతికూల్యమునకు వగచు భీమార్జునులను సభాంతరమ్మున కీడ్వంబడిన ద్రౌపదిని జూచి వికర్ణుం డిట్లనియె,

చ. తలలును గడ్డముల్నెరసి । తావళము ల్జెడద్రిప్పు పెద్దలై
లలనయొకర్తు కొల్వునకు । లాగబడం గనులొప్పగించి బొ
మ్మలవలెజూచుటొప్పునే? స।మర్థత లేమయిపోయె? మానవుగా
వలదొకొ? యాడువాండ్రుగల । వారలుగారొకొ మీరలందఱున్

వ. అని పల్కు వికర్ణుంగని కర్ణుం డిట్లనియె

తే. గీ. వీరు నీమాత్ర మెరుగని । వారుగారు
పిన్ననోటికి జెల్ల । నీ పెద్దమాట
లూరకుండుము నీ కేల । నోయి! నడుమ
కులటయెడ బని లేదు నీ ।తులు వచింప.

వ. అనుచు బ్రత్యాఖ్యానంబు సేయునంతలో దుర్యోధనుండు దుశ్శాసనుం బిలిచి వీరెల్లరి వస్త్రంబు లపహరింపుమన బాండునందనులు పై పుట్టంబులందీసి యవ్వెడం బెట్ట దుశ్శాసనుండు ద్రౌపది పైటచెఱంగు బట్టదివుర బాంచాలి యొక్కింత తొలగి వెంటనంటి దుస్ససేనుండు పుట్టంబొలుచుచుండ మనమ్మున నీశ్వరసన్నిధానముం గల్పించుకొని బాహ్యప్రపంచము న్మఱచి శ్రీకృష్ణునుద్దేశించి.

భూపాల—చతురశ్రగతి

ప॥ సకలచరాచర సృష్టికరణా - సామి
బ్రోవరావా - సర్వాంతర్యామి బ్రోవరావా ॥స॥

అ॥ ప॥ ప్రకటదీన మందారమానిజన
పారిజాతభువనైక విఖ్యాత ॥ల ॥సక

చరణము

హా! కృష్ణా వసుదేవనందన - ఆర్తావనలోలా కాంచనచేలా
దయాలవాల శ్రీకాంతా హృద - యాంబుజబంభర శేష
శయన శౌరీ విశ్వంభర ॥సకల॥

మ. కురువృద్ధుల్ గురువృద్ధులున్నసభలో । గొంకేమియున్ లేక, పా
పరతుల్ గౌరవు లిట్లు నన్నవిధవిం । పం జూచి దీనావన
త్వరుడీ వయ్యును మిన్నకుంటి వకటా! । ధర్మంబొకో? అన్యథా
శరణం నాస్తిత్వమేవ దేవ మమకృష్ణా । దీనసంరక్షకా ?

మ. ధరణీనాథున కెల్లరు న్మొరచి పై । ద్దల్మిన్నకున్నారు. తా
మును బాహాబల శాలురయ్యు దటి గా । కుంటన్దలల్వంచియుం
డి రిట న్నాపతు లేవు రాయడుకులా । లింపంగదే । అన్యథా
శరణంనాస్తిత్వమేవ దేవ మమ కృష్ణా! దీనసంరక్షకా

వ. ఇట్లు మొరవెట్టుచు శ్రీహరికటాక్షముననక్షయవస్త్రయగు ద్రోవదింగని సభ్యులెల్ల నాశ్చర్యమందిరి. పాంచాలినట్లు పరాభవించిన దుశ్శాసను వక్షస్థలమ్ముం బగిలించి రక్తముల ద్రావుదునని భీమసేనుండు ప్రతిజ్ఞ జేసె. చీరలరాసులు పర్వత ప్రాయములగుటచే విసువెత్తి చేయునది లేక దుశ్శాసనుండు మిన్నకుండె నట్టియెడ రాధేయుండు ద్రోవదింగని.

ఉ. ఉమ్మడిగొడ్డు చందమున । నోమగువా! మగ లేవురుంటచే
నిమ్మెయి గష్టములుడిచి । తీ వొక పూరుషునిగట్టు కొమ్మనన్
రమ్మని సన్న జేసితొడ । లం గనుపర్చె సుయోధనుండు? కో
పమ్మున భీము డూరువుల । భగ్న మొనర్తు ననెన్మహోగ్రుడై.

వ. అట్టియెడ ద్రౌపదీపరాభవమ్మంతయు గాంధారి ధృతరాష్ట్రుని కెఱింగిప నతండును దుర్యోధను మందలించి పాంచాలిని రావించి యిట్లనియె.

హిం॥ ముఖారి—చతురశ్రగతి

ప॥ తలమానిక మువిదలకు నీ వుభయ
కులపావని వమ్మా - కోడలా ॥కుల॥

అ॥ ప॥ తులువలై నాకుమారులొనర్చిన
దుండగములపై ఘుమా - కోడలా ॥తల॥

చ ర ణ ము

ఇచ్చవచ్చినటు వేడుమా వరంబెద్దియైనగాని-కోడలా ॥యెద్ది॥
పచ్చచిత్రవంతయును నాకుదు-స్సా యొక్కటియును నీ వొక్కటియా!

వ. అంత ద్రౌపదియు,

సీ. ధర్మతనూభవు । దాస్య విముక్తు నొ
నర్పుమా యనఁగ, రెం । డవ వరమ్ము
నభిలషింపుమన శ । స్త్రాస్త్ర సాధనముల
తో దదీయానుజుల్ । దొలఁగిదాస్య
ముం బాయునటుగోరె । మూడవ వరము వే
డుమటన్న క్షత్రియ । రమణికింత
కన్నమిటి వాంఛింప । గూడదన న్నంత
సిలినెత్తమున యుధి । ష్ఠిరనృపాలు

తే. గీ. డోటువడిన సర్వస్వమ్ము । నొసగి యంధ
నృపతి వారి నింద్రప్రస్థ । మేగ ననిపె
నది గని సుయోధనుండు ప । యత్న మెల్ల
విఫలమగుటకు జింతించి । శకుని వేఁడెంగి.

వ. ధృతరాష్ట్రు నొప్పించి మఱలద్యూతార్థంబు ప్రాతిగామి
నంపి ధర్మనందను సపరివారమ్ముగ రావించి జూదమ్మున నోడిన వార
జిన వల్కల ధారులై పండ్రెండేండ్లు వనవాసమ్ము జేసి యాపైనొక్క
యేడు జనపదంబున నజ్ఞాతవాసంబు జేసి యందెఱుంగబడి రేని
మరల వనవాస్యజ్ఞాత వాసమ్ములు చేయునట్లు పన్నిదము నిర్ణయించి
శకునిచే జూదమాడించి యోడింప ధర్మజుండు విధినియోగమ్మునకు
వగచుచు వనంబునకు బోవ సమకట్టి యెల్లరికడ సెలవంది విదురు
నింట గుంతీదేవి నుంచి యెల్లవారి యాశీస్సులంది పరిత్యక్త విభ
వుండై యనుజ ద్రౌపదీ ధౌమ్యపరివార సహితమ్ముగ దంతి పురము



మహాభారతము

పాశుపతసంసిద్ధి

మోహన — ఆది

ప॥ వినుడు పాశుపతసిద్ధి-కిరీటుడా-భిమతార్థ సంసిద్ధి ॥వినుడు॥

అ॥ప॥ అనిమిష రాజ తనూభవ ప్రకటంబుగ

రుద్రార్థ మాలి పోరాడిన సత్ఫల ॥వినుడు॥

చరణము

అనఘులౌ పాండుసుతులేవురు ధౌమ్యాదిభూమిసురులనుగాములుగా

వనితామణి పాంచాలింగొని వన-వాసార్థము వెడలిరి కరిపురివిడి॥

తే. గీ. తమ్మివలయు మెల్ల గోప్పుచు - కతన బాడము

వనట గనువిప్పి తేఱిచూ - చిన జగమ్ము

భస్మమగునందు ధర్మ సం - భవుడు చేల

మున ముఖాంబుజముం గప్పి - కొనుచు నేగె.

క. ఆహవరంగమ్మున నిజ

బాహాబలదర్పమెసగ - పరిపంథుల ను

త్సాహమున గూల్తునంచు గ

బాహువుల న్జాచియేగె - పావని వనికిన్.

క. సుర రాజసూను డింకి

దఱచుగ బాణమ్ములేసి పరోద్ధతి సం

గరమున నరివీరుల వే

సరగ జెఱతునంచు నిసుము - జల్లుచు నేగెన్.

తే. గీ. ఇనుమ తెత్తెన్ని గుములవ బా - ల్పడిన తనువు
సుందరాకారముంగాంచి - కుందకుండ
జనసమూహమ్ము ఘూర్ణిల్ల - సరిత దేహు
డగుచు శల్యుని పెద్ద మే - నల్లు డేగె.

క. ఘనదుఃఖభాజనమ్మగ
వని కేగు తదీయ దీనవక్త్రమ్మును జూ
చిన నరికెల్ల నెగ్గగు
ననుచు న్సహదేవుడేగె - నవనతముఖుడై.

తే. గీ. కనమున జచ్చినమగల - కైవల వల
యేడ్చుచిటు కౌరవాంగన - లేగుదురన
తలవిరియబోసి తడిసిన - వలువగట్టి
దుఃఖభారంబునం జనె - ద్రుపదపుత్రి.

వ. మఱియు భారతరణమ్మునంజచ్చు శూరుల పరలోక విధులస్సూచించు ధౌమ్యుండు రౌద్రయామ్య సామగాన ముఖరితాస్యుండగుచు జనియె నట్లు ధర్మనందనుండు మహారణ్యమ్ములు గడచిపోవుచు ధౌమ్యోపదేశమ్మున సూర్యు నారాధించి యరణ్యముననుండంగలపండ్రెండు సంవత్సరములును వన్యఫలమూలకంబులు పాకస్థానంబున ద్రోవది చేత సాధితంబులై యక్షయంబులగు చతుర్విధాహారంబులగునని వరంబందె. కతిపయ ప్రయాణములఁ గామ్యకవనంబు సొచ్చుచుండ నొక్కనాటి యర్ధరాత్రమ్మున గిమ్మీరుండను రాక్షసుండు మార్గనిరోధియై వారిం బాండుకుమారులని తెలిసి యట్టహాసమ్మున నిట్లనియె.

అఠాణా—ఖండగతి

ప॥ వెదుకబోయిన తీవ పదములకు దగిలినటు
భీముడే యగుపించెనా—నాయన్నను జంపిన

అ॥ ప॥ సుదినమీవేళనా - సోదరుని ఋణము దీ
ర్చుటకు దఱియయ్యెనా - రానేబకాసురునితమ్ముడ ॥వె॥

చరణము

మీకు గాలముతీఱి - నాకడకువచ్చితిరి
పోకార్తు గాచుకొనుడీ - పాండుకుమారులారా ॥పో॥
పాకారికేనినను - బవరమున డీకొనగ
వశముగాదని తెలియుడీ - నేకిమ్మీరుడ ॥వె॥

సీ. అని పల్కుచు సమీర - తనయుపై గవియుదా
రుణభంగి నతని పా - వనియుదాకె
భూరుహమ్ములగొని - పోరి రాపై శిలా
సంగర మొక్కింత - సల్పిరంత
మానుషాశను భీమ - సేనుండు పరిహీన
బలునిగా గుర్తించి - బాహుదండ
ముఱ బటుం గూల్చిన - పోల్కి వానికటికం
ఠప్రదేశమ్ముల - నప్పటినేల
ఆ. వె. బెట్టి దేహయష్టి - విఱిచి కాలుని పురి
గనిపె ధర్మజాదు - లభినుతింప
గరము సంతసించి - కామ్యకవనమున
బాండవులు వసించి - యుండునంత.

వ. అట్లు కామ్యకవనంబున మునివృత్తినున్న బాండవులం బరామర్శింప శ్రీకృష్ణుడు పాంచాలయాదవ ప్రముఖుల న్వెంటనిడుకొని తద్వనమ్ముసొచ్చిపాండవేయులంగనిజాలిపడుచుధార్తరాష్ట్రుల కలిగి.

కేదారగౌడ—రూపకము

ప॥ అవమతులై సౌబలేయు - లడవులపాల్జేసిరాహు ।మా।
అ॥ ప॥ అపనీతలమంతయు మా - యాదురోదమునగెల్చి ।యు।

చ ...

యువతీమణి నావిధి ని ... ... కీడ్చిరా
శివ శివ ! పుట్టమ్ములాలి ... ... కరశాన్వయంబు ।వన॥

సీ. రణభూమి గౌరవ – రక్త ...
మేలులై ... తీపకున్న
కన్నీట దేలించి • గాంధారి ...
విధవలంజేసి ... • క్ష్పింపకున్న
జీతివిధి కేనొక్క • ... ... తే
చీకుజేని దమ ... • సే ... న్న
విఖ్యాత పాండవ • ...
మెల్లదిక్కులను ... • గింపకున్న

తే. గీ. ధౌమ్యుడభిషే చనంబు ... • ... తాలు సదువ
నెగడు జయజయ శబ్దనాల్ – నింగిముట్ట
సార్వభౌమ మహీం – ...
సూను గావింపకున్న ... – ష్ణు ... గాను.

వ. అని పల్కునంతలో ద్రౌపది గోపాలుంగని.

క. అన్నా నీయెఱుంగని దే
మున్నది సభకీడ్చి వలువ – లొలిపించిరి ము
న్నెన్నడు నాపడిన గతి
న్బన్నమువడిరే కులాంగ – నలు త్రిజగములన్.

సీ. సిరికాల వాలమా – ... శాన్వయమున జ
న్మించినా ... – నించినారు
మొగి ధనుర్వేదమా – ... లాగ్రహాముగ నభ్య
సించి నా ... – గాంచినారు
గాండీవమాదిగా – ... నాయుధము లా
ర్జించినా ... – ... ంచినారు

రాజసూయ మహాధ్వ ♦ రం బన్నచేత జే
యించినారు యశమ్ము ♦ బెంచినారు

తే.గీ. బాహు బలమేటికి భీమ * పార్థులకును
ఒచ్చ కీడ్పించి నన్నుబ * రాభవింప
దమకు గాదని జూచి రిం ♦ దరును గలిగి
దిక్కుమాలినదాన్నై ♦ తిసిగదన్న

వ. అనుచుం దన పరిభవమ్ము సెప్పికొని దుఃఖించు ద్రోవది నూరార్చి వాసుదేవుండు సుభద్రాభిమన్యులం దోడ్కొని ద్వారవతి కరిగె. ధృష్టద్యుమ్నుండు ద్రౌపదేయులం దోడ్కొని కాంపిల్యమ్ము నకుంజనియె నంత ధర్మజాదు లచ్చోటువీడి ద్వైతవనంబు సొచ్చి మార్కండేయ బకదాల్భ్యాదిమహర్షుల యాశీస్సులంది నివాసంబు లేర్పరచుకొని యుండునంత నొక్కనాడు పాంచాలి ధర్మజున కిట్లనియె.

మాంఢ్ —ఆది

ప॥అడవులకంపిసహోదరాత్మజుల.ననుభవించుచున్నాడెభోగముల॥వ
అ॥ప॥చెడుగులంచనక కొడుకులంగలసిచీకుజేడుపాషాణహృదయుడై
1. నృపకిరీటమాణిక్యకాంతిచే నిజ్జునైన భవదీయ పదయుగము
యిపుడు కఠినంపురానేలనడువ నెజ్జనయ్యెనకటా!యెంతవచ్చె॥వ
2క్షమయు తేజమునుగాలోచితముగగల్పింపవలయుక్షత్రియుండెపుడు
క్షమారమణ గాంధారేయులపై శాంతిజూపుటేలాయీలీల ॥యు॥

చ. సెలవిడి పంపుమా కదన * సీమకు నీవిపుడైన భీమపా
ర్థుల నవలీల నొక్కత్రుటి * లోపల దాయలగూల్చివత్తురీ
యలజడివోవు ఘోరవిపి * నాంతర భూముల నెంతకాల మీ
సిలుగుల కాస్పదంబుగ వసించి కృశించుట రాచవారికిన్.

వ. అన విని ధర్మజుం డిట్లనియె.

ఉ. క్రోధమునం బాపములు * కం గనుగూర్రై చెఱచు న్వివేకమున్
క్రోధమె యొకింత కష్టము నె * ఱుంగ నవధ్యులనైన గూల్చు నెం
తేడగు నాత్మఘాత మొన * రించుకొనన్; క్షమగల్గువానికా
మోదముఖ ప్రసన్నవిజయసౌఖ్యముంగలుగున్ క్షమి కాటలెన్నయా

వ. అనిపల్కు ధర్మజునకు భీమసేనుం డిట్లనియె.

క. పితృపితామహాముగ నీ
క్షితియంతయు నొరుల కప్ప * గించి యడవులన్
వ్రతములు ధర్మములను నీ
గతి గాలముగడుప నగునె * క్షత్రియులకెటన్

ఉ. సింగముపాలియామిషము * చేకొను నక్కవిధాన రాజ్యల
క్ష్మింగొని దాయలిట్లు మన * చేఁ జరియింతురు రాజనీతి పా
రంగతులై; తలంతుమె పరాక్రమహీనులు పాండవేయులం
చుంగడుచుల్కనన్వనము సొచ్చియిటుల్ మునివృత్తినున్నచోన్

ఉ. పాచికలాడి రాజ్య మెడ * బాపిరి దాయలు మోసగించి, ధ
ర్మాచరణంబు శత్రు విజ - యంబున కెంతయు సాధనంబుగా
దీచదువేల యాజ్ఞయిడు - మేనునుతమ్ముల నేగి వారలం
బీచమడంచి నిన్ను పృథి - వీపతుసేం బొనరింతు మగ్రజా!

వ. అనవిని ధర్మరాజిట్లనియె.

తోడి—రూపకము

ప॥ కయ్యమాడుటకు సమయము - గాదు తమ్ముడా ॥కయ్య॥
అ॥ప॥ వెయ్యేటికి నీవాడిన - విధము ధర్మమగుంగాక ॥కయ్య॥
1. వనమున బన్నిదెండేండ్లును - జనపదమున నెఱుగకుండ
పనివడి వత్సరముగడుప - ప్రతిన జేసినారముగద ॥కయ్య॥

తే. గీ. చంచలంబగులక్ష్మికా - సపడినరుడు
సత్యధర్మంబులెడపగా - జనదుగావ

రాజ్యకాంక్ష చే సమీర * ప్రతినపీడి
కడచ మొనరింప వచ్చునె * కదు మానంబు

వ. అనిన భీమసేనుం డిట్లనియె.

తే. గీ. మరణమేరికి నియతంబు * మరణమునకు
గుఱ్ఱ వైరంబు దీర్చుకో * బోనివాని
జీవితము వ్యర్థమగుగాన , జావమైన
వైరులందొత్తి, పదపు మా * న్యైని ప్రతిన.

క. శ్రీపడి యెటులో పవా
సముసేయుగ వచ్చుగాక * సాధ్యమె యజ్ఞా
త మొనర్ప, మేరుగిరి నూ
ధము సేయుటగాదె మన * డాచుకొనుటయున్.

వ. అనుచు యుద్ధమే కర్తవ్యంబని పలుకు భీమసేనునకు ధర్మజుం డిట్లనియె.

శా. సామాన్యం బనుకొంటివో? కలన భీ * ష్మ ద్రోణశారద్వతు
ల్ధీమంతు లురుకురాజపక్షమున వా * రిన్ గెల్వకే శాత్రవ
స్తోమంబుం గనువిచ్చి చూడనగునే! * దుర్యోధనార్థంబు నా
నామర్త్యేశులు ప్రాణముల్విడువను , న్నారెందఱో సిద్ధమై.

తే. గీ. వినుము రాధాకుమారుండ * ఛేద్యకవచుఁ
డస్త్రశస్త్రవిద్యాధరహ * సజ్జుఁ డతడు
కర్ణుపలుకనేర్పు బాహు వి * క్రమముఁ దలచు
కొన్ననాడు నాకుండదు * కన్ను మూత.

వ. ఇట్లు ధర్మజుండు దుర్యోధను నిర్జింప లేమని విచారించు సమయంబున కృష్ణద్వైపాయనుం డయ్యెడ కరుదెంచి పూజితుండై ప్రతిస్మృతియను విద్యను ధర్మజున కుపదేశించి నాయనా! దీనిని నీ వర్జునున కుపదేశింపుడు. తపోవీర్య విభవుండై యర్జునుం డింద్రాది

దికాల్పకులను ఈశ్వరుని బ్రత్యక్షంబు సేసికొని దివ్యాస్త్రలాభం బంది శత్రువుల జయించుమని పలికి మీరొండు వనంబున కరుగునది యని చెప్పి యమ్మునివరుం డరిగిన బాండవు లచ్చోటువాసి బ్రాహ్మ ణులతో గామ్యక వనంబున సరస్వతీ తీరమ్మున నివసించుచుండ డొక్కనా డర్జునుం డన్నకడ బ్రతిస్మృతి నుపదేశమంది కవచ కార్ము కాస్త్రధరుండై భూసురాశీర్వాదమ్ము వడసి పూర్వోత్తర దిశాభి ముఖుడై యరిగి యింద్రకీలనగమ్మున నింద్రుం గని నుతించి యాతని యనుమతమ్మున హిమశైల శిఖరంబున కరిగి యూర్ధ్వబాహుండై యేకపాదాంగుష్ఠాగ్రంబున నిలిచి వాయుభక్షణాంబు సేయుచు బర మేశ్వరు నుద్దేశించి యిట్లుకీర్తించుచు ఘోరతపంబు సేయదొడంగె.

పూర్వకళ్యాణి—సంకీర్ణ జాతి త్రిపుట

ప॥ హరహరహర మహాదేవశంభో పుర-హర గంగాధర ॥హర॥

అ॥ ప॥ సురవరనుత కోమలపద-సరసీరుహ కరిచర్మాంబర ॥హర॥

చ॥ ధరణీధరచాప నిరతాశ్రితజనావనాటోప, యుపశమిత సమస్త పాప - దయాభరణ దానవసంహరణ - గరళకంధర ధరాధర తనయారమణ చంద్రధర సృష్టిస్థితిలయకారణ దురితాపహారణ భుజగాభరణా ॥హర॥

తే. గీ. ఇట్లు తప మొనరించు దే • వేంద్రతనయు
భక్తినిష్ఠ కెంతయును నా • పార్వతీశుఁ
డలరిపాశుపతాస్త్ర మీ • యందలంచి
బలము చలము బరీక్షింప • దలపుగొనుచు

సీ. ఎఱుకతయై వెంట • గిరికుమారిచరింప
బంగరుమైచాయ • పరిఢవిల్ల

వెఱపింపగల కొమ్ము * విల్లొందు జేబూని
కురాగ్రకపమ్ముల * పొది చెలంగ
చింకితలఱు ... చిపలు మిడిగ్రుడ్లు
గాని ఘోరకములెఱు * కులటుదనర
పులులు సైతము మూకలై * మూకలై పాఱుచు
చీకాకుపడ బాలి * కేకలిడుచు

తే.గీ. నెఱకురాలైపుడారి డక్కగఱుచు మూక
వైదెత్యగిటి జేసి విజయుపై * దవుల నరుడు
దాని దవ్వులఁగని కూఁ * ధ్వని యొనర్చి
నిలువ నెఱుకులఱేడు కౌం * తేయున కనె.

రాగు—చతురశ్రగతి

ప॥ దాళు తాళు మొక్కెంత సాహసము గూలనే యుగడగితి వెవ్వండవు॥

అ॥ప॥ మేలు మేమి? చెప్పిన నాలింపవు కాలమాసన్నమాయెనే నీకు॥

చరణము

శరవిద్యాపాటవమునీకున్న - సంగతి తెలియును లే, చాలింపుము
మరియాదకు జూచిననీగనువము మానకుంటివిదిగో పాగయూడ్చెద

క. అన గ్రీడి లెక్కసేయక
శునిశితబాణమున నేసె * సూకరమును దో
డనె హరుడేసెను దానిం
గొన కిరవ్వారి బాణములు ద * గొల్పానె కిటికిన్

క. శరము లిరు దెశల దాకిన
కిరియును శరఘాతకిలన గిరగిర దిరిగెన్
శరవిద్ధుండై నక్తం
చరుడుం గిటిరూపమొటుట * జాలించిచనెన్.

వ. అర్జునుండుకిస్మితుండై ముంగటజాలగడు నెఱుకురాజుంగని.

కమాచి—ఆది

ప॥ ఏమేమో పేలితి వింతకుము-న్నెవ్వండవు చెప్పుమా సరిగావినలేదే

అ॥ప॥ కామినీయుతుడవై తిరుగనేటికీ మహారణ్య మధ్యంబుననీ॥ వే

చ ర ణ ము

ఏలచేసితివినాయేసినకిటినేసిమూర్ఖుండవైమృగయాధర్మవిరోధంబిపు
డే చాలు తెలిసెనీవడతనానిశిత-సాయకాగ్ని పాశ్రితుగాచుకో ॥ మే

వ. అనిన నెఱుకుడేడిట్లనియె.

ఉ. ప్రాణమువాసె మూమక శ * రాహతి జేసి వరాహమట్లు, నీ
బాణముదాకి కూలెనని • పల్కెదు సిగ్గటులేదు? నిన్ను నీ
వే నుతియించుకొందువిటు • లెంతయు జెప్పను లేని శౌర్యమున్
మానక బీరమున్న నిలు * మా, యికనీపస గానన య్యెడున్.

చ. అనుచు బినాకి తాకె నరు, * నర్జునుడున్ శరవృష్టి ముంచె న
య్యనఘు శరమ్ములన్నియును * వ్యర్థములై చనియెం, గిరాతుడే
సిన విశిఖమ్ములింద్రసుతు * చిన్నశరీరు నొనర్చె మాయ మ
య్యెనపయి పెచ్చు వాయుసఖు * డిచ్చినయక్షయసాయకమ్ములున్

వ. అట్లగుట కర్జునుండు విస్మయపడి

నీలాంబరి—చతురశ్రగతి

ప॥ ఘనకిరాతవేషమున వచ్చిన-గంగాధరుండో యీతడు ॥ఘన॥

అ॥ప॥ రణముననాశరధాకిర్చిబీరమ్ముసెడకమూర్ఛిల్లకుండునే॥ ఘ

చ ర ణ ము

మాయమయ్యెనగ్ని దేవుడొసగిన-సాయకమ్ములక్షయశరనిధితో మా॥
యేయుపాయమున వీనిగెల్తునే-డేలవచ్చె గిటికై పోరాటము ॥ఘన॥

మ. అనిగాండీవమునెత్తి యాటవికునే * యన్ వ్యర్థమైపోయె, గో
పనుడై చేసె గృపాణపాతమదియున్ * వమ్మయ్యె. బాహుదండటన్

ఘనవృక్షమ్ములు వ్రాలునై వ్రాలెడగెన్ - గౌంతేయు డాపై రణం
బానరించెం దెగి ముష్టిఘాతముల శౌ - ర్యోద్రేకవిస్తారుడై.

క. బుడుత నెలతాలు పాక
వ్వాడి బిడికిటబొడువ గ్రీడి - వడిమూర్ఛవడెన్
వడముడితమ్ముడు సూపిన
కడిమింగని సంతసించి - గంగాధరుడున్

సీ. జడలమిన్నేటితో - సామేని గౌరితో
బాలుపారు జాబిల్లి - పూవుతోడ
చిలువ సూడిగములతో - పులితోలు శాల్వతో
వన్నైన ముమ్మొన - వాలుతోడ
డాకకంపుటబోతు - జక్కితో వెలిమిడి
పూతతో జిలునవ్వు - మోముతోడ
రాణించు పునుకస - రాలతో విసపుకు
త్తుకతోడ నొసటిచూ - సికనుతోడ

తే. గీ. హరుడు సాక్షాత్కరించి తె - మ్మర్జునా! త్వ
దీయధైర్యమ్మునకు మెచ్చి - తిని వరమ్ము
వేడుమన నింద్రసూనుండు - విశ్వనాథు
గాంచి కేల్దోయి మొగిచి ను - తించె నిట్లు.

కేదారగౌళ—మిశ్రజాతి త్రిపుట

ప|| శరణు శరణు గంగాధరగిరి - జామనోహరా ||శరణు||

అ|| ప|| పరమపురుష భక్తపోష - ధరపరిభూషా

చ|| కరధృతధరణీధర పురహర హర వరకరుణాకర శుభకర- గరళ
కంధరా తరుణేందుధరా-శరణాగతపురందరపరాత్పరపరబ్రహ్మ
రజతాచల - సదన మదనదమన వృషభగమనా ||శర||

క. ఎఱుకసెడి నిన్నెఱుఁగక
యెఱుకు దొరంబలె దలంచి - యేసితి నాయీ
మఱువక సైరించి దయా
పరత బ్రసాదింపు మభవ - పాతకంబున్.

వ. అని వేడు పురందరనందనుం గని గిరిజాసుందరుఁ డర్జునా అతిమానుషంబైన నీపరాక్రమంబునకు మెచ్చితిని. నీ గాండీవ మక్షయ శరధితోడ మదీయమాయాకల్పితంబయ్యె. మఱల నిచ్చితిం గొనుమని యిచ్చి పార్థుఁ గరుణించి సంప్రీతుండై జపహోమపూర్వకంబుగా సంధానమోక్షణ సంహారసహితంబుగా బాశుపతాస్త్రం బిచ్చి యీదివ్యాస్త్రంబున నీవెల్లలోకంబులు జయింతువని వరం బిచ్చి పురాంతకుండంతర్ధానమయ్యె. అంత నింద్ర యమ వరుణ కుబేరాది దిక్పాలకులు విజయునికడ కనుదెంచిరి, వారిలో యముండు దండంబును, వరుణుండు పాశంబును, కుబేరుండు కౌబేరికాస్త్రంబు నర్జునకు విధియుక్తంగా నిచ్చి చనుఁగ, నంత దేవేంద్రుం డర్జును నమరావతికిం దోడ్కొని రమ్మని రథంబిడి మాతలి ననుప బాండవమధ్యముం డద్దివ్యరథం బెక్కి యింద్రలోకమ్ము సొచ్చిన శతమఖుం డభిముఖుండై తనయుం గౌఁగిలించుకొని ప్రియమ్మున నర్ధసింహాసనాసీనుం గావించె.



మహాభారతము

ఘోషయాత్రి

హంసధ్వని—ఆది

ప॥ వినుడీదుర్యోధనుఘోషయాత్ర-వీనులపండువుగా ... విన్పించెద॥వి

అ॥ప॥ వినవిన నత్యద్భుతమీ భారత-వీరవరులసత్పుణ్యచరితము ॥వి॥

చరణము

దేవగంధర్వ విద్యాధర పరి-సేవింతుడై సురరాజతనూజుడు
దేవలోకముననుండునంతజను-దెంచెనతనికడకూర్వశి॥వి॥

సీ. బలితంపుజందోయి * పై జందనములంది
వలిపమ్ము రింగులు * వారగట్టి
సురతరుసూనము * ల్దుఱుమునందుఱిమి సిం
గారించిమేలి బం * గారు నగలు
చెలువంపుటలకమ్ము * లలరించి ముద్దులు
గులుక ఫాలమ్మున * దిలకముంచి
నాణెంపురవలయొ * డ్డాణమ్ము గై సేసి
మంచిముత్యాల కర్మ్మలు ధరించి

తే. గీ. రత్నమంజు మంజీర ఝు-ళంఝుళలును
కంకణాంచిత ఝణ-త్కారములును
పాకపురిసూనునకు దన-రాక దెలుప
వచ్చె నూర్వశి మెచ్చి వి-వేచ్చు కడకు

క. రాగని ప్రేమమిష్టిగ నెల
రాగముననె నీకేదేల - నాయము వినుమా
భోగప్రజానను మనసిజ
రాగముగొని వచ్చితిని భా - రతకుల దీపా?

వ. అన విని యర్జునుండుచు చెవులు మూసికొని

చ. హరిహరి. యెంతమాట విన - నయ్యె బిడౌజుడు తండ్రినాకు నీ
వరయగ దల్లివౌదువు. మ - దన్వయ సంభవుడా పురూరవుం
బరిణయమైతి వక్కతన - వానికి నవ్వవు పూజ్యురాల వీ
వరుస వచింతువే? వరుని - వావులు సైతమువీడ బాడియే?

వ. అన విని యూర్వశియు

ఉ. వావులతోడ నేమిపని - వారవధూటికి? భార్య యే కదా
ద్రోవది మీకు? తల్లి యని - తోచదా నీకు ప్రొడన్న భార్య? యీ
వావులు లేవా కో యచట - భ్రాతృసతీమణి తల్లిగాక నీ
కేవిధి దల్లియా జనకు - డేలిన భోగము చాన యర్జునా!

తే. గీ. అరయ దేశాటనము, సుధీ - వరుల మైత్రి,
రాజసభ మెలంగుట, శాస్త్ర - రస మెరుగుట,
వెలవెలది పొందు నీమైదు - గలుగువాడు
చతురుడగు గాన నాపరి - చయము గొనుము.

వ. అనిన అర్జునుండు.

జంఝూటి—త్రిశ్రగతి

ప॥ నానులకు సమాధానము-సరిగ నెవ్వరు చెప్పగలరు ॥నా॥
అ॥ మానవయువ నరుడను నీతో నాకీ తగులమేల ॥నాను॥

1. వ్యాసుననుమతమున మాతృ - శాసనమున ద్రోవదినటు
మాసోదరు లేవురము గ్ర - మముగ బెండ్లాడవలసె ॥నాను

తే. గీ. వావివరుసలు లేకపో - వచ్చుగాక
యిచటి యాచారముం బట్టి, - యేనరుండ

నీవు దేవవేశ్యవు మాన * కిప్పారకును
సంగమమునుపాడితి దిరి * జనులు నేగ.
వ. అనినవిని యూర్వశియు.

క. నరనారాయణులిన్నను
నరుఁడనిరి, తిరోగాలు స * నాతనమును లా
నరనారాయణు రధికులు
పరికింపగ సురలు న్న * బాంధుకుమారా !

క. నారాయణముని నను తన
యూరువున సృజించెదాన * నూర్వశినైతిన్
వీరాగ్రగణ్య ! నీవీ
కారణమున సురలలో నొ * కండవుగావే ?
వ. అన నర్జునుం డిట్లనియె,

తే. గీ. అన్నదమ్ములు నరుడు నా * రాయణుండు
వారిజాక్షి ! నారాయణు * నూరుభాగ
మున జనించిననీవు నా * తనయవైతి
పట్టి నిను కూడ నగునె కా * మాంధుడనయి ?
వ. అనిన నా దేవ వేశ్యయు.

తే. గీ. అన్నదమ్ములె నరుడు నా * రాయణుండు
సురవిభుండునారాయణు * సోదరుండు
మఱదివైతివి సంశయింప * బనిలేదు
వావియును సరిపెట్టు కో * వచ్చుదీన.

వ. అని పల్కుచు ...లున గాగిలింపబోవ నర్జును డొక్కింత తొలంగి సమ్మతిం జూపకుండుటచే నూర్వశియు గోపించి చుఱచుఱం జూచుచు.

హిం॥ తోడి—త్రిశ్రగతి

ప॥ లేనిది లేకయుండ సరి - లేమలు నగుదురు ననుగని ॥లేని॥

॥అ ప॥ తానయి వచ్చుటకన్నను-తప్పుగలదె వేశ్యాంగనకు ॥లేని॥

1. తొలుత నీమనం బెఱుగక * వెలిబుచ్చితి నామనంబు
కలదే యింతకు మించిన * కష్టము పరిభవముసతులకు ॥లేనిది॥
2. యువకుడవై నన్నిగతి * నుసురు కొట్టితివి గావున
యువతీజనమధ్యంబున * నుండుమా నపుంసకుడవై ॥లేనిది॥
చ. అనికపియించివేల్పువెల * యాలుచనెన్; దివిజేంద్రుడుంగుమా
రునికడ కేగుదెంచి మును * లున్నరిరారు జితేంద్రియత్వమం
దునవొగి నీకటంచు విను * తుల్ బొనరించుచు శాపమింకనీ
కనుభవమా నొకింత వెర * వై పదుమూడవ వత్సరమ్మునన్.

వ. అని పల్కుచు దివ్యాస్త్రమ్ము లెన్నియో నుపదేశించి, కుమారునై దేండ్లు తనకడ నుంచుకొని, పార్థుని కుశలవార్తయు, దివ్యాస్త్రసంసిద్ధియు ధర్మజున కెఱింగింప రోమశసంబంప నమ్మహా మునియు బృహదశ్వ మహామునిచే సకల కలికల్మష నాశనకరంబగు నలోపాఖ్యానంబువిని గాండీవిరాక కోరుచున్న ధర్మజుని కడకుం జని పార్థునిక్షేమం బెఱిగించి ధర్మజాదుల నెల్లరం దోడ్కొని సమస్త పుణ్యతీర్థంబులు సేవింపజేసి గంధమాదన పర్వతంబునకు జేర్చె నందొక్కనాడు పాంచాలీ భీమసేనులు విహరించుచో సమీరవిధూతంబై యొక్క సౌగంధిక కమలంబు భూమిపయింబడజూచి ద్రౌపది భీమసేనున కిట్లనియె.

శ్రీరంజని — ఆది

ప॥ అతిమనోజ్ఞమీ యరవిందముగను – మనుప
మాన మిదియ.....................సుమజాతికెల్ల ॥నతి॥
అ॥ ప॥ కుతుకమ్మున దీనిని సృజియించిన –
చతురాననుం చతురస్తవనీయుం ॥అతి॥

చ ర ణ ము

ఈసమీపమునవిట్టికుసుమంబు– లెందేనిగల్గుచో దెచ్చియిమ్మునాథా
ఊసారథ రామణీయకము భువి–నేసూనములకుమమ్మాటికి లే ॥అతి॥

క. అనిపల్కి లతాంతము గొని
చనియెం బాంచాలి ధర్మ * జాతునికడకున్
ధనువుం బాణాళులుం గొని
యనిలతనూజుండు నయన * మై సుమమునకై.
సీ. కదళీవనంబు జొచ్చిన * గాడ్పునకభిముఖుం
డై చని మార్గమ * ధ్యమున నెదిరి
పైవచ్చు మృగముల * సంహరించుచుం బద
ఘట్టనమ్మున బృధు * క్ష్మాధరేంద్ర
మద్రువ వేగంబున * నదుకుచుం గడకు ముం
గట నొక సరమొందు * గాంచి యందు
గాడ్పుపట్టి కృతావ * గాహుడై వెలువడి
సంభృతోత్సాహుడై * శంఖ మొత్తె
తే. గీ. శంఖనిస్వనమున గుహా * శయనుడైన
హనుమలేచి మార్గమ్మున * కడ్డముగ బ
రుండి మృగములు బెదరి ప * ర్వులిడ జేసె
సత్త్వమేపార లాంగూల * చాలనంబు
వ. తద్ధ్వని విని భీముసేనుండు విస్మితుండై సమీపించి యోగనిద్ర నున్న హనుమంతుం గనిని గర్జిలు సింహనాదంబొనర్ప నాంజనేయుం డును మేల్కని భీము ననాదరంబున జూచుచు నిట్లనియె.

వరోజు—ఖండగతి

ప॥ నన్నేల మేల్కొలిపి - నాడ వీవెవ్వడవు
కన్నులకుపడ కేండ్లు - గడచి వృద్ధుడనైన ॥నన్నే॥
అ॥ప॥ ఉన్న బలమంతయును - సన్నగిలి కదలలే
కున్నాడ నిదురించు * చున్నాడ వానరుడ ॥నన్నే॥
వెలిపింప నాబోటి - పేదమృగముల నిట్టు
లురక గర్జింప నగు - నేధర్మమెఱుగకిటు ॥నన్నే॥

నరమాత్రులిచ్చోట - డరుగ పీల్గాదు క్ర
మ్మఱుము నామాటవిని - సువదలంచితి నేని ॥నన్నెం॥

తే. గీ. అనిలవిని భీము డనె త త్తి • యాన్వయుండ
పాండుతనయుండ విఖ్యాత • బాహుబలుడ
వాయువరమున గొంతి గ • ర్భంబునందు
బుట్టినట్టివాడ నను భీ • ముడనియండ్రు.

క. తెరువిమ్మునాకు లేదా
శరనిధి లంఘించి చనిన * సామీరిగతిన్
ధరణీధరము న్మిన్నను
బరువడి లఘించి పోవు, వాడ నటన్నన్.

తే. గీ. అంతపనియేమిందులకు వృద్ధ • నైతి లేవ
జాల బోయెద వేని నా • వాల మీావు
బాయద్రోలి పొమ్మను నంత • బాండుసుతుడు
వామకరమున నెత్తగా • వశముగాక
కరయుగమ్మున నెత్తి క్రమ్మ • గ్గతిలబడియె.

శా. లాంగులమ్ముగదల్పనోపక కడున్, లజ్జించి కేల్మోడ్చి ని
ల్వంగాం తేయునకిట్లనె న్హనుమ పా • రావారమున్ దాటి సీ
తంగన్గొన్న సమీరసూనుడను పా • ర్థా! నేనె పాటింప కీ
భంగం బిర్వుర మన్నదమ్ములము నీ • పై ప్రేమగన్పించితిన్.

తే. గీ. సమరమున నర్జును రథ ధ్వ • జమ్మునందు
నిలిచి మీామీపరాక్రమం • బులను జూతు
గాకయని భీముడేగు మా • ర్గమ్ముసూపి
హనుమ డంతర్హి తుండయ్యె • నాక్షణంబ

మంజరులు

ఆమార్గంబున నేగి – కొలను గని యందలి సలిలము గ్రోలి
భీమసేనుడుం గోసెనాపై డి ♦ తామరపూవుల నోలి
అదిగని కాపున్న యక్షరాక్షసు • లలిగి భీముపై బడగ
సదమదంబుగావించి యెల్లరన్ • సమీరతనయుడు వడిగ
తనకెదురువచ్చు ధర్మజాదు లం ♦ గని మొక్కి ప్రమోదింప
తనతెచ్చిన కమలంబు కృష్ణకిడె ♦ దన్నెల్లరభినుతింప
నాసమీపమున పాండుతనయులు ని ♦ వాసముగ నుండునంత
భూసుర వేషమున వారిగలసి జ ♦ టాసురుండుండె నంత.

సీ. ఒకనాడు వేటకై – బకవైరి వని కేక
బలలాశి వికృత రూ – పమ్ముదాల్చి
ద్రౌపదీనకుల ధ – ర్మజులనెత్తికొని జ
వమ్మున బఱచె దా – పలు భయపడ
రక్కసుం గరము భ – రమ్ముగానదిమె నా
కుంతీసుతాగ్రజుం – డంతలోన
సహదేవు పిలుపున – సామీరి సనుదెంచి
తనవారి విడిపించి – దనుజు దాకి

తే. గీ. ఘోరయుద్ధంబు గావించి * క్రూరదైత్యు
గెడపె ధౌమ్యాదు లెల్ల ర * గ్గింప నట యు
ధిష్ఠిరుడు వృషపర్వు నా * దేశమునను
విడిసె నట మాల్యవద్గిరి * విపినసీమ.

వ. అందు విహరించుచో నొక్క నాడు మారుతానీతంబై పంచవర్ణ సురభీకుసుమం బొండు తమముంగటం బడిన విస్మయం బంది ద్రోవది యేకాంతమ్మున భీమసేనున కిట్లనియె.

కన్నడ—ఆది

ప॥ పంచవర్ణ సురభిప్రసూనమిది–| ప్రాణనాథ లోచనపర్వంబగు ॥పం॥

అ॥ప॥ మంచితావులలరించుతొంటితా-మరపూవుకన్నమనినుమడిగా

చ ర ణ ము

ఈయపూర్వరమణీయప్రసవమ్ము -లెన్నదేనొ [illegible] యెఱుంగను
నాయభీష్టమిదేర్పుసుమము-లేయెడ [illegible] తెచ్చియిచ్చి॥ప॥

చ. అనవిని వేగ ద్రోవది మ - [illegible] జా
వనిగిరిశృంగ మెక్కి- నలు - వ [illegible] శంఖ మొత్తె త
ద్ధ్వనివిని యక్ష రాక్షసులు - [illegible] ఘోర మ
య్యెను మణిమంతుడాదిగ స - [illegible] ము [illegible].

వ. ధర్మజుండు భీము నన్వేషి [illegible] యొద్దకు జనియె నటకుగుబేరుండుసనుదెంచిపాండవసత్కృతుండై భీమసేనుసాహసంబు వారింపుమని ధర్మజుని వేడుకొనిపోవ పాండుకుమారులు కుబేరా దేశంబున నార్ష్టి షేణాశ్రమంబున నుండునంత జలధిమధ్యలో డాగి యెల్లలం గాటించు నివాతకవచులను [illegible] కేయులను పాశుప తాస్త్రప్రయోగమ్మున వధించి మహేం[illegible]నిచే [illegible] కవచమ్మును మణికిరీటంబును పడసి మాతలిప్రయుక్తంబగు రథంబెక్కి నాగ లోకంబుననుండి యర్జునుండు సనుదెంచి యెల్లరకుం గనుపండువు సేసె అంత పాండవులు బదరీవనంబాదిగాగల పెక్కు చోటులం దిరుగుచుండ నొక్క నాడు భీముండు హిమవన్నగశృంగపరిసరా రణ్యంబున నొక్క యజగరమ్ము చేతబట్టువడ, భీముంగానక వెద కుచు ధర్మజుం డయ్యెడకకు దెంచి చూచి యాశ్చర్యపడి భీమసేను వదలుమని వేడ నయ్యజగరం బిట్లనియె.

సారంగ—ఖండగతి

ప॥ వినుమయ్య నహుషుడను - జననాథుడ నేను ॥విను॥

అ॥ ప॥ పౌనరమీ పూర్వులకు - పూర్వజుడ నోయనఘ ॥విను॥

1. శతమఖంబు లొనర్చి - శక్రత్వ మందితిన్
ధృతసురులు మోయునా - క్షితిని బ్రహ్మరథంబు ॥విను॥

12. ద్విజుల నవమానించి తి నటంచు శపియించె
నజగరము గమ్మంచు - నలిగి కలశభవుండు ॥విను॥-

తే. గీ. పాండవాగ్రజ! నాచేయు - ప్రశ్నములకు
నుత్తరంబిడ శాపాంత - మొదవునాకు
దమ్ముని విడిపించుకో - దలచితేని
వడి సమాధానమిమ్ము నా । ప్రశ్నములకు

వ. అనిన నియ్యకొని ధర్మజుంగని యేగుణంబులుగలవాడు బ్రాహ్మణుండు? అతం డెఱుంగదగిన వస్తువెయ్యది? యని ప్రశ్నింప.

తే. గీ. సత్యదాన క్షమా తప • శ్శౌచ శమ ద
యాగుణమ్ములు గలుగు వా • డవనిసురుడు
సుఖము దుఃఖము సమముగా • జూచుకొంట
వాని కెఱుంగ దగినట్టి • వస్తువగును.

వ. అనిన నోధర్మజా! చెప్పిన సత్యక్షమాది గుణంబులు శూద్రునందున్న శూద్రుండు బ్రాహ్మణుం డగునే యని ప్రశ్నింప.

తే. గీ. శూద్రు డాయాగుణముల స - చ్ఛూద్రుడగును.
గాక బ్రాహ్మణుడెన్నడు • గాడతండు
దాన సత్యాది గుణములు • లేని బ్రాహ్మ
ణుండు సైతము ధరణి శూ - ద్రుండనబడు.

వ. ఇట్లు సమాధానమ్ములు చెప్పి యనుజు విడిపించుకొని ధర్మజుండు వృకోదరుం డోడ్కొని తమ్ములంగలసి యవ్వనంబున సుఖంబుండిమార్కండేయువలనసమస్తధర్మాధర్మంబులెఱింగియనంతరంబు ద్వైతవన సరోవర సామీప్యంబునందు నద్యస్కందం బను యజ్ఞంబు సేయుచుండ నిట హస్తినాపురంబున.

సీ. రాజ్యభోగములగో • ల్పడి యరణ్యముల న
ల్లాడు పాండవులగ • న్నారగాంచు

తలఁపున ఘోషయా * త్రావ్యాజమున నంధ
వసుధేశు నొప్పఁగో * ల్పడసి కౌర
వాగ్రజుం డనుజక * న్యాకులం గలసి ద్వై
తవనంబు సొచ్చి గం * ధర్వ విభుని
చిత్రసేనుం దాక * జెలఁగి గంధర్వులు
రణమున గర్ణాదు * లన్జయించి

తే. గీ. కురునృపాలుని జిక్కులు * విఱిచికట్టి
కొనకు గొంపోవు చుండ * గ్గోలుపడుచు
సైనికులు దిక్కుసెడి ధర్మ * జాతుకడకు
సత్వరమ పోయి మొరలిడ * సాగిరిట్లు.

శుభపంతువరాళి—చతురశ్ర

ప॥ శరణాగతరక్షణ బిరుదముగల-దొరవు ధర్మ రాజా౦రక్షింపుము॥శ
అ॥ప॥ కురుకులేంద్రు పరివారముతో - గొనిపోవుచుండిరయ్యయో గంధర్వులు॥

చరణము

తలప గారణాంతరమున వైరము - గలిగెగాని కౌరవామీ రనుజులు
చెలిమిమీఱి విడిపింపుమా వీరి - గలవెనీకు తెలియనిధర్మంబులు॥శ॥

తే. గీ. అనినవినిధర్మ భూపతి । యనుజులగని
కౌరవేంద్రబంధవిముక్తు । గానొనర్చి
సత్వరము రండన నొకింత । సమ్మతింప
కా వృకోదరు డిట్లనె । నగ్రజునకు.

క. అంధనృపాలసుతులు గ
ర్వాంధులు నీకేమి వెట్టి । యా విడిపింపన్
బంధము గాగలకార్యము
గంధర్వులె దీర్ప మన కికన్ । శ్రమతొలఁగన్.

క. అడవులపాలై యిడుములు
గుడుచు మనలఁగాంచి నవ్వఁ • గోరివచ్చిన యా
వెడగు సుయోధనుగర్వం
బడగెన్ పయిదలపనేటికి • కన్నా ! మనకున్

వ. అనవిని ధర్మజుం డిట్లనియె.

చ. కలహము లుండుగాక మన • కన్యులతో మనకెన్ని యేని, య
న్యుల వలనం బరాభవము * నొందుచెడన్ మన మూరకుంట కే
వలమును లోకనింద్యమగు, • గాదెగదా శరణాగతావనం
బిల? నటుగావునం గురుకు • లేంద్రుని బంధవిముక్తి జేయుడీ.

వ. అనిన విని భీమసేనుం డిట్లనియె

సీ. నిదురించు ననుఁగట్టి * నీట ద్రోయించి గా
టించి పాముల గర * పించినారు
వెస నన్న మందున • విసము గల్పించి పె
ట్టించి చంపింప నూ • హించినారు
మొగి వారణావత • మ్మున లక్కయింటిలో
నుంచి నమ్మించి కా • ల్పించినారు
జూదమం దోడించి * సుదతికి జీర లో
ల్పించి కాఱడవికం బంపించినారు

తే. గీ. తివిరి వారెగ్గు సేయని • దినము కలదె?
వారిచేత లెవ్వియు దలం • పవుగదన్న
యొక్కనిముస మోపికపట్టి • యుండు మట్లు
గానిచో గార్యహానియౌ * గాదె? మనకు.

వ. అనవిని యజాతశత్రుండు సాంత్వనపూర్వకముగా నిట్లనియె.

చ. శరణనివేడుచో రిపుని - సైతము బ్రోచుట శూరధర్మ, మా
కురుపతి తన్ను బాండవులు - గొబ్బున గాతురటన్న యాశతో

నరయును, పోదమన్న జెడు - నధ్వరదీక్షయు నన్నుజూచి మీ
రరిగిసుయోధనున్ మనుప - రయ్య! యశంబును బున్నె మబ్బెడున్

వ. అనిపల్కు ధర్మనందను పలుకు లతిక్రమింప నేరక భీమార్జున నకుల సహదేవులు తక్షణంబ గంధర్వులం దగిలి ఘోరయిద్ధం బొనర్చి సైన్యసమేతమ్ముగ చిత్రసేను నోడించి యెల్లర నగ్రజునొద్దకు దోడ్తెచ్చిన, ధర్మజుండును సంతసించిబంధ మోక్షణంబుగావించి యనుప దుర్యోధనుండును లజ్జితుండై సెదరిన సేనలం గూడుకొని కొంత దవ్వరిగి యొక్క చోటబటమందిరమ్ము వేయించి తల్పంబు పయింబడి చింతాపరుండై యిట్లు విషాదమందె.

ధన్యాసి—రూపకము

ప॥ ఎంతటియవమానము ఘటి - యించె నేటికి ॥నాకెం॥

అ॥ప॥ కాంతాజనసహితముగా - గంధర్వులు బంధించి ॥రెంత॥

చ ర ణ ము

పాండవేయులే ననుగా - పాడవలసి వచ్చెనా
మొండినై జగానబ్రతికి - యుండవలసి వచ్చెనా? ॥ఎం॥

సీ. జనకుడు వలదన్న - వినక కా వనమ్మున
కేగెడుబుద్ధి నా - కేలగలిగె?
గలిగెబో సురనాథు - కొలనిగట్టున నట్లు
క్రీడాగృహముల ని - ర్మింపనేల?
నిర్మించితినిబో, వి - నీతి బాసి వియచ్చ
రాళిపై గవిసి పో - రాడనేల?
పోరాడితినిబో, వి ముక్త-జీవుడగాక
యేటికి తక్కువ - బాటువడితి?

తే. గీ. నకట! పోడిమిసెడి లోకు - లపహసింప
నే మొగమ్మున బురమున - కేగువాడ

బలుమరు పరాభవమునకాస్పదముగాఁగ
రాచకొలమున నొగి బుట్ట * రాదు గాదె?

వ. ఇట్లు విషాదవివర్ణుండై యున్న దుర్యోధనుకడకు గర్ణుండు సేరి యిట్లనియె.

చ. అలసట సుంతయేని గన • వాఖచరాధిపు నెట్లుపోరిలో
గెలిచితు వోయి! చేయదగు • కృత్యము సుంతయు దోచకుంటచే
దొలగితి నేనుసైతము న • దుర్నగజాలక చిత్రసేను, దీ
బలము బరాక్రమంబు గురు • వల్లభ! వెల్లడియయ్యె నేటికిన్,

వ. అనినం గురుపతి లజ్జితుండగుచు రాధేయున కిట్లనియె.


చ. అగుతజయించి వచ్చితి న • టంచు దలంచి నుతించుచుంటి నీ
వెఱుఁగక నేడు నాపడిన • హీనపుబాటు, నిజాంగనా సహో
దర సహితమ్ముగా ఖచర • తండము నన్గొనిపోవుచుండ స
త్వరమరుదెంచి బంధమెడ • బాపిరి నన్గరుణించి పాండవుల్.

వ. ఇట్టి కురవస్థకుం బాలైన నేను ప్రాయోపవేశమ్మున ప్రాణత్యాగం బొనర్తుననుచు గర్ణాదులు వలదని బ్రతిమాలినను వినకున్న నాటి రేయి దుర్యోధనునొక్క కృత్య పాతాళంబునకుం గొనిపోవ నచటి దైత్యులు వానిం గౌగలించుకొని సంభావించి ధైర్యమ్ము సెప్పి మఱల గృత్యచే నెప్పటిచోట నిలువ బ్రభాతం బగుడు ప్రాయోపవేశముఁ మాని యెల్లరం గలసి కురుపతి కరిపురంబున కేగె.

—o—

శ్రీ

మహాభారతము



సైంధవ పరాభవము

భైరవి — ఆది

ప॥ వినుడు సైంధవపరాభవచరితము–వినిపించెద నేడు–వీనులవిందుగ

అ॥ప॥ కనుడుసంసారవార్ధిదింగడచి–యనుమానకైవల్యానందము॥వి॥

చరణము

దురితమునకుపర కాంతారతులై–చరియించినమానవులకుసతతము పరి
భవమ్ము దుర్యశముగల్గు దప్పదు సైంధవుడే సాక్షీభూతుడు ॥వి॥

సీ. పాండుపుత్రులు ద్వైత • వనమును వీడి కా
మ్యకమున దృణబిందు • నాశ్రమమున
వసియించు డొకనాడు • పాంచాలి కా ధౌమ్యు
సాయముంచి వనంబు • సనిరి వేట
కా ద్విజుండు సమిత్కు • శార్థమై యందంద
సంచరించుచునున్న • సమయమందు
సైంధవోర్వీపతి • సాల్వకన్యను బెండ్లి
యాడ వైభవమున • నరుగు నచట

తే. గీ. నాశ్రమద్వారమున గృష్ణ • నరసి మోహ
పడ సమీపించి కుశలమ్ము • లడిగి బంధు
భావమున నాదరించు రా • జీవనేత్రి
కిట్టు లనియెను కామితం • బెఱుకపడగ

శహన—ఆది

ప॥ చాలుజాలుపైపైయుపచారము లేలనే? తనివిననునామనసు॥ చా
అ॥ ప॥ వాలుగంటియొంటిగనిన్గంటకు-వీలుగంటిగన్గొంటినిసాగసు॥ చా

చరణము

అనుపమాన సౌధాంతరసీమల-నఖిల భోగభాగ్యము లందు నీ
వనదలం గట్టుకొని కాఱడవుల-నల్లాడగనేలా? యీలీల ॥జాలు॥

ఉ. జూదరియై కళత్రమును । సోదరుల న్నిజరాజ్య మెల్ల దా
యాదుల కోడి ఘోరవిపి । నాంతరభూముల సంచరించు ను
న్మాదుల గూడి గాసి వడు । నంత యనాంతర మేమివచ్చె? భా
గ్యోదయ మబ్బు రాణివగు । మొందు దలంపక నాడు ద్రోవదీ!

ఉ మామకు నచ్చజెప్పి ప్రథ । మంబున మాయకురోదరంబున
న్నీ మగ లోడినట్టి ధర । నీవలయుం బఖిలంబు నేన సు
మ్మీ మగుడం బ్రియంబలర । మీకిడ కేసితి, మీనిమిత్తమై
భామిని! నాడు నేపడిన । పాటులు దైవ మెఱుంగు నన్నియున్.

క. నీ వెఱుగ నీ రహస్యము
దైవ మెఱుగు దానికేమి? తడవేల? యిదే
నా వెంట రమ్ము మసలిన
చో వీల్గాదేమొ మగలు । జూతురు గానన్ !

వ. అనినం బాంచాలి ప్రకంపితచిత్తయై యొక్కింత దొలగి నెమ్మనంబున దనపతుల రాక గోరుచుగొంతకాలయాపనంబు సేయం దలంచి వాని కిట్లనియె

బిలహరి—రూపకము

ప॥ తోడబుట్టు వగుదు నీకు-దుస్సల పెనిమిటివి గాన ॥దో॥
అ॥ ప॥ పాడిదప్పి యీ తెన్నున-బలుకదగునె? నీకో యన్నా ॥తో॥

చరణము

అరయగ ధర్మాధర్మము-లెఱిగిన వాడవుగదా నీ
వెఱిగియు నా హృదయమును శో-ధింప దలచితే యీగతి ॥తోడ॥

ఉ. ఒండు తలంపు వీడి వని - నుండి మఱంగాలు వచ్చుదనక యిం
దుండి కురంగమాంసముల - నొప్పుగ భోజనముం బొనర్చి యా
పుండవుగాన వీడ్కొలుప - బొమ్ము జయద్రథ! గౌరవమ్ముగా
పాండవసాయకాగ్ని శల - భంబవుగాకు మకారణమ్ముగన్.

వ. అనవిని సైంధవుండును.

చ. వనితలపట్ల రాజులకు • వావులతో బనిలేదు. కాముకుం
డనుగద! విందులేమిటికి • నాకు దలోదరి! మోవిపానకం
బనువుగ నిచ్చి నన్బనుపు • మావిధి జూదపుగొల్వునాడు నీ
వనటమెఱింగి యూరకొను • వారలెకా? నెఱపింతు వీ గతిన్.

ఉ. రూపవతుల్ సతుల్త్రిలుత • లోననురాగము గల్గి బింకము
లూన్పుదు రట్టి కూటమియె । సొంపగు జాగిక సేయుబోకుమా
నీ పతు లడ్డగింతు రని । నీవొక వేళను సంశయింతువే
మో, పురవైరియు న్నిలువ । నోపడు నాకెదురై తలోదరీ !

క. అని పల్కుచు వేగిరపడి
వనితామణి చీరచెరగు । బట్ట గడగి తో
డన వెల్లకిలంబడ గో
పనమై సైంధవున కనియె । బాంచాలి యిటుల్

అఠాణా—ఆది

ప॥ వీరపత్నినై వీరమాతనై -వీరసహోదరినై వెఱతునె ॥వీర॥
అ॥ప॥ చేరువయ్యెనోగికాలమునీకో-చెనటీ, యీనాటికేము మ్మాటికి॥

చ ర ణ ము

ఏది వీరుండవై నిల్వుమొ - కింతసేపు పాపాత్మా! రూపఱెదు
సీదర్ప మెల్ల నేలగలియదా - నిన్నునీవె వర్ణించుకొందువా ॥నీ॥

సీ. హిమవన్నగప్రాంత-సమదశుండాలమ్ము
నెదురుటయీధర్మ । నృపునెదురుట

గిరి గుహాంతర సుప్త - హరి కేసరము లూప
వెరియుండు నాయువని - దను దరియుట
క్రకచకరాళదం - ష్ట్రాగ్రపటువ్యాఘ్ర
ముం గవియుట కిరి - కిం గవియుట
దండతాడితసము - ద్దండసర్పములపై
సునుకోట కపలపై - నొగి నడుచుటలు
తే.గీ. నిరుపమపరాక్రమక్రమా - న్వితుల శాంతు
తనయుల నెదిర్చి పఱచి పా - తాళమందు
దాగినను నీకు మృత్యువు - తప్పదింక
నొసటి వ్రాత దప్పింపఁగా - వశమె? నీకు
తే.గీ. కర్కటియు వృశ్చికము దెగు - కాలమునకు
చూలుగాలుచు గతి పొందు - సుతుల కాలి
నైన నా దెస ద్రోహుండ - వైతి విదియ
కొనకు నీవు నశింపగా - గుఱుతుగాదె!
క. అనిపల్కుచు ధౌమ్యుం బే
ర్కొని యాక్రోశించుచున్న - కోమలి వరద
మ్మున నిడుకొని సైంధవుడుం
జనునెడ బాంచాలి యిట్లు - సాగె మొఱలిడన్.

హిం॥ భైరవి — చతురశ్రగతి

ప॥ భరతలోక వీరాగ్రణులారా - పాండవేయు
లారా - నాప్రాణనాథులారా ॥భర॥
అ॥ప॥ దురితకర్మ సైంధవు బారినుండి - తొల
గింపరె నన్ను - దూషితగాకమున్న

చరణము

చే టెఱుంగక కిటు సింహాగారము- జేరువృకమువోలె మనయా

క్రమ-మం కితికి ప్రాత - కేకకో వీని కాయువు సరిపుగు-
నిముసమాలసించక - సేలాంచి [illegible] ॥౪౨॥

చ. అని మొఱవెట్టు పాంచజని • కగ్రజ సౌమ్యుడు చేరి మాదలిం
చిన వినతుండు వెంబడి • చెచ్చెర సైంధవుతోడ బాండునం
దను లరుదెంచి యాశ్రమము • కంత దొలంగ బరిచారికాముఖ
మ్మున గలసర్వము దెలిసి • పోయి సముద్రధు డేగువంకకున్.

వ. సౌమ్యాంగవి సమూర్కించి యొక్కచో నిలిపి సైంధవసేన పయింబడి సింహనాదంబులు సేయునెడ సింధుపతి ద్రోవదింగని "వీరా నీమగలు? వీరిలో నెవ్వడెవ్వ డేవిధము వాడో చెప్పు"మని యెక సక్కెముగ బలుక బాంచాలి యిట్లనియె.

సీ. బంగరుమైచాయ • వాడు ధర్మసుతుండు
శరణాగతత్రాణ • బిరుదు డతడు
దళనోద్ధపీడనం • బెట్టువా డనిలజుం
డతని కోపాగ్ని స • ల్లాఱ దెపుడు
ధనువు చేగొని వచ్చు • ఘను డాతడే సవ్య
సాచి దుష్టుంగన్న • సైప డతడు
రూపనిర్జిత పంచ • రోపుండు నకులుండ
వ్వాడు సజ్జన బాంధ • వ ప్రియుండు
తే.గీ. దేవసన్నిభు డా సహ • దేవు డిప్పు
డెఱిగి యేమి? యెఱుగకున్న • నేమి? వనధి
నుగ్ర మకరాహతంబగు • నోడవలె న
శింతు వీ వింక వీరిచే • సేనతోడ.

మంజరులు

అని పల్కుచు నున్నంత - బాండునం-దనులు సేనం దలపడి
వినిశిత బాణము లేయ గడంగిన-గినిసి సైంధవు డురువడి

బీరమున త్రిగర్త [illegible] శిఖాదులు [illegible] ప్రతిక్షిప్తులై
ఘోరాహవమున [illegible] [illegible] [illegible] కోప్రేక్షితులై
తుముల మధ్యమ [illegible] — [illegible] సంరంభమగుచు
సమరాంగణ [illegible] — సమరా భయానకమగుచు
వెలిచి జయ దసుకు [illegible] — [illegible] కలము గెలుకొని
పలిచెనంత భీమార్జును [illegible] — [illegible] వెనుకొని

చ. వెనుకొని వచ్చు [illegible] । [illegible] [illegible] డి
గ్గ నుఱికి గుర్రమాత్మమున । [illegible] మూఱుట గాంచి [illegible] డొ
య్యన [illegible] పట్టి యీడ్చి [illegible] కూడుగా
నొనరిచి ధర్మనందనుని । [illegible] దెచ్చిన నాతడిట్లనెన్.

అభోగి—రూపకము

ప॥ చెల్లెలి నెల్లంటకలం చితి వో [illegible] ॥చె॥
అ॥ ప॥ అల్లుడవై భరతాన్వయ — మగ్గిన గల్పితివ [illegible] ॥చె॥

చరణము

నీదెస గణించవలసె — [illegible] గము సూచి
ఛీ! దురితమతీ, పాపము — సేయకు నిను జూచు కొలది ॥చె॥

సీ. మాయలమారి కౌం । తులు ముంచు పాగలు
తోడబుట్టువు చెల్లి । [illegible] నొకటి
యొరుల యున్నతి జూచి । యోర్వజాలని
కొడుకుల మాత్సర్యం । బడయు టొకటి
విడరాది నీతికో । వికులాను పలుకు తె
పృట్టునం బెడచెవి । బెట్టు టొకటి
పశుసమానునకు ని । ర్భాగ్యునకు నీకు
గూతునాలిగ నొసం । గుటయు నొకటి

తే.గీ. కారణములయ్యె నీనాఁడు - గజపురీశు
డన్యాయము మాపుకొన దన - యంత దాన
తప్పదు స్వయం కృతాపరా - ధముల ఫలము
లనుభవింప కెన్నటి - యంధనృపతి.

వ. అనిపల్కుచు దమ్ములంగని 'చేజిక్కిన శత్రువువధ్యుండు గాడు గావున వీనికెద్దియేనిశిక్ష యూహింపు' డనసహదేవుడిట్లనియె

క. తెగి తెగని కత్తితోఁజు
ట్టుగొఱిగి తుదకై దుకూ - టుల విడిచి విరూ
పుగ జేసి దారిబడి తి
న్నగ బొమ్మని పంపు - డిదియే మతమన్నా!

వ. అన విని భీముం డట్లొనర్చి సైంధవుం గని.

మ. ఎవరైన న్నిను నీ వెవండవన నీ - వేమందు వీమీఁద పాం
డవదాసుండనిపల్కు పొమ్మనుచు నె - ట్టన్ సింధుమాధవుం
డవమానంబు భరింపలేక వని పా - దాంగుష్ఠ మాత్రంబుగా
భువిపై నిల్చి తపంబొనర్చె నొగిశం - భుంగూర్చి ఘోరమ్ముగన్

తే.గీ. హరుడు ప్రత్యక్షమై వర - మడుగ మనగ
పాండవుల గెల్చుశక్తిగా - వలయు నన, బొ
సంగదు జయింతు వొకనాటి - సంగరమున
చనుము విజయుని దక్క ద - క్కిన నలువుర.

వ. అని వరంబిచ్చి హరుండంతర్హితుండయ్యె నిట పాండవులు వనంబున పండ్రెండవ వత్సరము గడపుచో పాండవ హితకారియై వాసవుండు కర్ణుని కవచ కుండలముల హరింపదలచియుండెనది యెంతయు సూర్యభగవానుండు రాధేయున కెఱింగించి బ్రాహ్మణ వేషమున నీకడకువచ్చి యాచించు శక్రునకు నీకవచ కుండలమ్ము లీయవలదని బోధించి కర్ణుం డియ్యకొనకుండుటచేత - "వత్సా! వాసవునొద్దం గలశక్తి బాణమ్ము నీవు గైకొను" మని చెప్పి చనె నంత నొకనాటి మధ్యాహ్న సమయంబున గర్ణుడు సూర్యో

పాస్తి సేయుచుండ నింద్రుడు బ్రాహ్మణరూపంబున సని భిక్షాం
దేహి యని వేడిన సంతసించి కర్ణుం డిట్లనియె.

శ్రీరాగము—ఖండగతి

ప॥ ఏమి నాభాగ్యమో - భూమిదేవాగ్రణీ ॥యేమి॥
అ॥ప॥ కామితము వేడుమా - కాదనా కేదేనిడుదు ॥నేమి॥

చరణము

పరమపావనులు భూ - సురులు భవమోచనులు
చరితార్థమయ్యె నా - జన్మ నీరాకచే

క. మణులో, విలసిత యువతీ
మణులో, వర వాహనములో క్ష్మాన్యంబులో, గో
గణమో, కోరుము సంగెద
నణుమాత్రము సంశయింప , కవనీదేవా!

వ. అన విని కృతక భూసురుండును.

క. ఒండేమి వలదు కవచము
గుండలము లొసంగుమయ్య • గొని చనియెద దృ
ప్తుండ నయి నీ యశము బ్ర
హ్మాండంబున దాన శౌండు • డని నిందుకొనన్.

క. అన విని కానీనుం డనె
వనభూ! సురపతివి నీవ • టం చెఱుగుదు నై
న నొసం గెద నీకడ గల
ఘనశక్తిని నాకొసంగి * వైకొను వీనిన్.

వ. అని పల్కుచు కవచకుండలమ్ము లొలిచి యిచ్చిన సంత
సించి వాసవుండును కర్ణుశరీరంబు సూర్యదీప్తిం జెలువొందునట్లనుగ్ర
హించి తన యమోఘశక్తి నొసంగి దీని నాపత్కాలంబున దుర్జ
యుండగు నొక్క శత్రునిపై బ్రయోగింపు మతని వధించి నన్ను

జేయుమని చెప్పి స్వర్లోకమ్మునకేగె. నది యెఱింగి కౌరవులు విచా రించిరి. పాండుకుమారులు సంతోసించి మఱల ద్వైతవనంబున కరిగి యుందుండ నొక్కనా డొక్క బ్రాహ్మణుని యరణినొక మృగమ్ము కొమ్మునందగిల్చుకొని పఱవ నద్విప్రుం డది ధర్మజున కెఱింగింప దమ్ములుం దానును చాపహస్తులై తన్మృగము న్వెన్నంటి పెందవ్వు వెడలి యొకచో నాహారింపం బికృశ్వాంబైన విషాదమందుచు నతి శ్రాంతులై యొక్క వటవృక్షంబు క్రీడ విశ్రమించి యత్యంత పిపా సితులై జలంబులు దెమ్మని నకులు నంప, నతండును ముందట నొక తటాకముంగని యందలిజలంబులు ద్రావబోవ నొక్కయశరీరభూతం బిట్లనియె.

మోహన—రూపకము

ప॥ ఆ సరోవరము నాయది - యందలి సలిలము గ్రోలకు ॥మా॥

అ॥ ప॥ నా సంప్రశ్నములకు సరిగా - సమాధాన మిడుమఱి ॥కా॥

చ ర ణ ము

బలిమిం జొచ్చిన వారలు - ప్రాణంబులు గోల్పోదురు
వల దీ సాహసము నీకు - వచ్చిన దారింబొమ్మిక ॥యా॥

చ. అన విని యాదరింపకయె * యా సలిలమ్ముల గ్రోలితీర మం
దున బడె జేతసత్వమఱి * తోడనె ధర్మసుతుండు పిన్న త
మ్మునను పనాతడయ్యెడకు * బోయి సహోదరుజూచిగుందుచుం
బనివడి నీరు ద్రావి ధర * పై నొఱగెన్ శిహజన్మపోలికన్.

ఆ. వె. మాద్రికొడుకు లట్లు * మసలుట వింతగా
వింప ధర్మసుతుడు - విజయునునుప
వాడు పోయి తొంటి * వైఖరి నీర్ద్రావి
పుడమి నొఱగె గవలు * వడినచోట,

క. కవలుం గవ్వడి మసలుట
బవమానతనూజు ననుప * వాడఱిగి మహా

జవమున జలముల గ్రోలియు
వివశుండై పడిమె నా - నృకుధువోలెన్.

క. తమ్ములు మసలుటకుం గత
మెమ్మెయి గనలేక ధర్మ - నృపుండును జని తీ
రమ్మున బడియున్నం గని
బమ్మెరవడి సూచి కొంత ♦ పలికెను వగచెన్.

సావేరి—త్రిపుట

ప॥ కటకటా! నాతమ్ములిటుబడ-గారణం బేమొకో తెలియదు ॥క॥
అ॥ప॥ కటిలకర్ములుధార్తరాష్ట్రుల-ఘోరమే మేని సేయరుగద॥కట
చ॥ తమ్ములేరి యని కుంతి యడుగ-దాని కేమి సమాధానమిడుదు
నిమ్మహాటవి కప్పగించితి-నిల్లు చివరకు దమ్ముగుజ్జల ॥కట॥

ఉ. వాడవు వీరిమోములు ర ♦ వంతయు వైరులతోడగూడి పో
రాడిన జాడ గానబడ - దక్షతము ల్పకలాంగకమ్ము లీ
కీడౌనగూడ చేడు పరి - కింపగ హేతువుదోచ దెంతయుం
జూడగ నీజలమ్ము పరి ♦ శుద్ధముగాక విషాన్వితం బౌనో!

వ. అని వగచి దప్పిగొన్న నీర్ద్రాగ యత్నింప నయ్యశరీర భూతంబు బకరూపంబు ధరించి తా నొక యక్షుండ నని పల్కుచు వారట్లు పడుటకుం గత మెఱింగించి తన ప్రశ్నంబుల కుత్తరంబు సెప్పుమన ధర్మజుం డొడంబడె నంత వారియువురకునిట్లు ప్రశ్నోత్తరంబులు జరిగె.

సీ. నలినాప్తు నెయ్యది ♦ నడపును? బ్రహ్మంబు
రవి గ్రాల్చి తిరుగుడు * రెవరు? సురలు
తపను నస్తమయ మె ♦ ద్దాన? ధర్మమున, భా
స్కరుని కెయ్యది మూతి? - సత్యనిరతి
శ్రోత్రియుం డగు బుధు * ఘుం డెట్లు? శ్రుతమున,
మెలగును మహామనే ♦ మిటి? తపమున

నలినికి సాయమె * య్యెడి? ధృతి, నతఁ డెట్లు
బుద్ధిమంతుండగు? బుధులసేవ

తే. గీ. ద్విజున కమరత్వ మిడు నెద్ది? - వేదపఠన
మతని నెది సాధువుం జేయు? - వ్రత నియమము.
తెఱి నసాధు వెట్లగును? త - న్నియతి లేక
మానుషుం డెట్లగును? శౌచ - మార్గ మెడలి

సీ. ఎవఁడు జీవన్మృతుం? డిల - దేవ పితృభృత్య
కోటికిం బెట్టక ♦ కుడుచు నతఁడు
పృథివికన్నను భార - మెది? తల్లి, యాకస
మ్మునకన్న నెయ్యది - పొడవు? తండ్రి,
గాడ్పుకంటెను వడి - గలదెయ్యది? మనస్సు,
కడు దట్టమెది పూరి - కన్న? చింత
కనుమూయకే నిద్ర - గను నెద్ది? మీను, జ
న్మించి ప్రాణము లేని - దెద్ది? గ్రుడ్డు,

తే. గీ. హృదయరహిత మెయ్యది రూప - మొనసి? రాయి
వేగమున బొందు నెయ్యది - వృద్ధి? యేఱు,
తిరుగు నెల్లప్పు డెవ్వఁ డొం - టరిగ? నినుఁడు,
మాటిమాటి కెవ్వఁడు బుట్టు? మరునిమామ.

సీ. పథికున కాప్తు లె - వ్వరు? వర్తకులగుంపు,
గృహమేధి కెవ్వాఁడు - మిత్రుం డతిథి
రోగి కెవ్వాఁడు మి - త్రుండగు, వెజ్జు, మి
త్రం బెద్ది మృతునకు - ధర్మగుణము,
కుదురు ధర్మమున కె - య్యది? దయ, కీర్తి కా
ధార మెయ్యది యగు? - దానగుణము
సురలోకమున కెద్ది - తెరువు? సత్యంబు, క
ల్పించు సుఖం బెద్ది - మంచినడత

తే. గీ. మానవున కాత్మ యెవఁడు? కు ♦ మారుఁ డతని
బ్రతుకు తెరువెట్లు సెల్లు? ప ♦ ర్జన్యుఁ డతన
ననఘ! యుత్తమధర్మ మె ♦ య్యది? యహింస,
యుండు నెది పండి మెచ్చునను? – యోగమదియు

సీ. ఆశ్చర్య మెయ్యది • యగును? చచ్చినవారి
గని తాము సుస్థిరు ♦ లను తలచుట
వర్తించు పురుష శ ♦ బ్దం బెవ్వనికిఁ గీర్తి
యినుమిట్టి భువిని నిం ♦ డిన యతనికి
ముదమంద మానవుం ♦ డెది విడి యగును స
ర్వజన ప్రియుండు? గ * ర్వంబు విడి
తగు నెవ్వనికి సర్వ * ధనియన? సుఖదుఃఖ
ములపట్ల సమబుద్ధి * గలుగువాని

తే. గీ. జగతి కెయ్యది దిక్కు? స * జ్జనులు సూవె
యంబు వెయ్యెడ నుదయించు? • నాకసమున
నన్న మెయ్యెడ నుదయించు? * నవనియందు
విషమనందగు నెయ్యది? ♦ విప్రధనము.

వ. అనిన చెప్పిన విని యక్షుండు ధర్మజుంగని.

కేదారి — ఖండగతి

ప॥ భళి, భళీ, రాజేంద్ర – భవ్యగుణ గణసాంద్ర॥భ॥
అ॥ ప॥ అలినీసమాధాన – ములు మెచ్చవచ్చె మే॥భళి॥

చరణము

చచ్చిపడియున్న నీ – సహజన్ములం దొకని
సచ్చరిత బ్రతికించి – యిచ్చెద న్వేడుమా ॥భళి॥

తే. గీ. అనిన విని ధర్మసంభవుం ♦ డట్టులైన
నకులు బ్రతికింపుమని వేడి * నం గరంబు

సంతసించి [illegible] కాలురైన

[illegible]

క. అ[illegible]

ఉ. ఆవల [illegible] కావ్యమఖాత్ర్య లందు కుం
తీనలినాక్షి, [illegible] యుంటిని పెద్దవాడ ని
క్కె [illegible] చనియుండగ మాద్రికన్న సం
తానము [illegible] నామనమెన్న డేనియుఁ.

చ. అనవిని [illegible] ధర్మబుద్ధికిన్
ఘనత [illegible] తమ్ములు లబ్ధజీవులై
మనుమని, [illegible] పదుమూఁడగు నేట నేడనుం
డిన [illegible] న్నినుఁజూడవచ్చితిన్.

వ. అని పల్కుచు [illegible] యంత
స్థానుండై [illegible] భీమార్జున
నకుల సహదేవులు [illegible] సంతసించి సోదర సహి
తుండై చని [illegible] పరమేశ్వర కటాక్షమ్మున
గష్టసముద్రము [illegible] దీక్షం బూర్తిగావించి
యజ్ఞాంత [illegible] వెంటనున్నధౌమ్యాదిభూసు
రోత్తముల [illegible] సుఖమ్మున నుండె.

శ్రీ

మహాభారతము

[illegible]

విరాటపర్వము

పూర్వకథ్యా[illegible]—ఆది

ప॥ కీచకవధా [illegible] బిడు॥కీ॥

అ॥ప॥ ఆచపలుడు వాంచాలి [illegible] — [illegible] చె।కీ

చరణము

పాండవేయు లజ్ఞాతమొనర్ప — [illegible] విరాటపురమునకు

చండాయుధములన్నిటినినొ[illegible] — శమీవృక్షమున వేలంగట్టిరి ॥కీ॥

తే. గీ. నరునకును ధర్మ[illegible] — [illegible]
నొరులకు భయంక[illegible]గ — [illegible]
యట్టులగుపట్టి నవిమ — [illegible]మునను
యమతనూజుండు శాసించె — నాయుధములు.

వ. అంత ద్రౌపదీసహితమ్ముగ [illegible] దేశమ్ముసొచ్చి యయ్యెడం బ్రవర్తింపదగిన విధాన[illegible] తెలిసి[illegible]గొని విరటుపురంబు బ్రవేశించి [illegible] మెలంగదలంచి

సీ. యతివేషమున కంకు — డను పేర ధర్మభూ
విభుడు విరటు సేవింప దొడగె
వలల నామమున బా । వని సూపకారుడై
కుదిరె మత్స్యాధీశు — కొలువు సేయ

నలరె బృహన్నలా - ఖ్యంగ్రీడి పేడియై
యచటి కన్నియలకు - నాటగఱప
తనరె దామగ్రంధి - యన నకులుండు భూ
నాథు తురంగ శా - లాధిపతిగ

తే. గీ. నాలకాపరిగానుండె - నచటమాద్రి
చిన్నకొడుకు తంత్రీపాలు - డన్న పేర
రాణికడ మాలిని యనం జె - లంగె కృష్ణ
యొరు లెరుగకుండ సమవ ర్తి - వరబలమున.

సీ. సర్వసర్వంసహా - చక్రరక్షణము సే
యందగు ఱేడు స - న్యాసియయ్యె
కరఘాతమున మేరు - గిరినే నుఱుముసేయ
గల దోర్బలుడు సూప - కారుడయ్యె
శీతాంశుమాళి గె - ల్చినజోదు బుగ్గపై
వ్రేలిడుకొని యాడు - పేడియయ్యె
మహనీయ శతకోటి - మదన సౌందర్య వి
గ్రహు డట్లు గుర్రాల - రాయడయ్యె

తే. గీ. తలచి కలనేని శీలముం - దప్పబోని
పుణ్యవర్తను డటు - గొల్లబోయడయ్యె
వాసిగాంచిన దొరసాని - దాసి యయ్యె
గటగటా! యేమనగ వచ్చు - కాలమహిమ!

క. పాండుకుమారులు విరటుని
దండ నుచితవృత్తి మెలగు - తరినొకనాడు
ద్దండ బలశాలి యగు మ
ల్లుం డొక డరుదెంచె భూవ - రుం గని పలికెన్.

కన్నడ—జంపె

మల్లయుద్ధమున నను - మార్కొని జయింపగల
ప॥ మగవాడు లేడెందున - యీభూమండలమున ॥మ॥

అ॥ ప॥ కల్లగా జెండజటినో - మల్లుల జయించి నే
వైగొంటి బిరుదు తె - న్నెని భూవల్లభా ॥మ॥

చ ర ణ ము

నీకొలువునందు న - న్నాదరగలవా డున్న
నిలుపు మీతుణమునందు - లిర్మ్మాల కొనర్చెద ॥నీ॥
లేకున్న జయపత్ర - మిచ్చి న న్బంపు మా
లేరు లేరంచు ము - మ్మారు వాకొని వేగ ॥మ॥

క. అని పల్కు వాని యాకృతి
ఘనతరవక్షమ్ము, మేని ♦ కండల బిగువుం
గని నివ్వెఅపడు జనిం
గనుగొని ధైర్యమున నిట్లు ♦ కంకుం డనియెన్.

చ. కలడుగదా నృపా! విదిత ♦ కాయుడు మీకడబానిసీడుగా
వలలుడు వాడు పీనిగెలు, వంగల, దాతని దోర్బలమ్మునే
దెలిసితి ధర్మసూనుకడ ♦ దెల్లముగా నొకనాడు, కావునం
బిలువగ బంపుమా బలియు ♦ వేగ జయింపగలాడు మల్లునిన్.

వ. అనిన విని భూపతి వానిం బిలువనంప వలలుండును సను
దెంచి రాజాజ్ఞం గొని మల్లున కెదురై నిలిచి భుజాస్ఫాలనంబొనర్చి
కలియంబడి యెక్కింత బోరాడి కడకు గాసెంబట్టి కాళ్ళేతులు
వ్రేలంబడునట్లు ముష్టిబలంబున నెత్తివైవ నార్చుచు ముక్కున నెత్తు
రొలుక నేలంబడి యమ్మల్లుండును డిల్లపడి చరణాక్రాంతుడై బీరమ్ము
సెడి రాజసభనుండి తొలంగి సనియె. విరాటుండును వలలుని బలంబు
నకు మెచ్చి యగ్గించుచు నిజ నివాసంబునకుం జనియె. పాండు
నందను లట్లు కొన్నిదినంబులు కొఱతగా వత్సరకాలంబు కడపునంత
నొక్కనాడు రాజశ్యాలకుండగు కీచకుండు తన యక్క సుధేష్ణకు

గ్రొక్కం జనుదెంచి, నిదురించు నాపెకు సమీపమున నున్న ద్రౌపదిం గని మోహపరవశుండై.

మోహన—రూపకము

ప॥ కలరే లోకమున నిట్టి - చెలువముగల పూబోడులు ॥క॥

అ॥ ప॥ వలపుల వర్షించెడి యీ - కులుకులాడి యెవ్వతయో ॥కల॥

చారు జలధరాచ్ఛాదిత - చంద్రరేఖ వైఖరి నీ

నారీమణి కడు మూసిన - చీర గట్టి హేతు వేమొ ॥క॥

సీ. కనుగీటి చూచెనా! ♦ కాముఁడే యగుగాక

మతిమాలి తా బ్రతి ♦ మాలకున్నె

చిఱునవ్వు నవ్వెనా ! కరిముఖుం డౌ గాక

యిక బెండ్లికై తత్త ♦ రింపకున్నె ?

చెఱగు దాకించెనా ! పరమహంసయె గాక

యుంగలార్చుచు శివా ♦ లాడకున్నె ?

నిలిచి మాటాడెనా ! ♦ నలువయైనను సరే

సృష్టి యేమఱి చిందు ♦ లేయకున్నె ?

తే. గీ. తలిరు విల్కాని వాడి పూ ♦ ములుకు లైదు

ముద్దగా జేసి కరగించి ♦ పోతబోసి

యమృతముం జిల్కి స్త్రీ రూప ♦ మమరజేసె

గానిచో నిట్టి యువతి జ ♦ గావ గలదె.

క. అని మెచ్చి నెమ్మనంబున

మనసిజ రాగమున నొకట ♦ మైమరచుచు మె

ల్లన నయ్యగ్గలి కడకుం

జని యభిమతి మెఱుకపఱుక ♦ సైరంధ్రియునెన్.

క. సిరులెల్ల దఱుగు, గలుగును

పరిభవ, మాయువు న ♦ శించు వైరము లెసగున్.

పరకాంతాసము జేకురు

పరకాంతల గవయుటన్న ♦ పాపముగాదే ?

తే. గీ. తల విరియబోసి శివశ_క్తి - వలె నగుపడి
చెలువ మెడబాసి - మాసిన వలువగట్టి
దాసి నగునన్న ప్రేమింప - దగునె నీకు?
వ్రతము చెడ్డను ఫలమైన - బడయ వలదె.
వ. అనవిని సింహబలుండును,

తే. గీ. పరసతీ సంగమమున సం - ప్రాప్తమైన
పాపమున కోరుతును గాని - పచ్చవిలుతు
వాడితూపుల తాకు నో - ర్వంగజాల
ననుచు దరికొన-సైరంధ్రి - యనెనదల్చి.

బిలహరి—మిశ్రగతి

ప॥ ననుముట్టకు పతివ్రతను - చెనటీ! దూరముగా నుండుము ॥నను॥
అ॥ ప॥ అనఘుడవై మనరా నీ - కాడుబుట్టువులు లేరా ॥నను॥

చ ర ణ ము

అందని పెనుమ్రాకుల పం-డ్లాసించిన లాభమేమి
మ్రందరె పరసతుల గోరి- రావణాదు లెందరెందరో ॥నను॥

మ. అతులారాతి మదద్విపప్రకరహ - ర్యక్షాభదోర్విక్రమా
ప్రతిమామానసముజ్వలామలయశః - ప్రాకట్యసచ్చంద్రికా
తతసంపూరిత దిగ్దిగంతరులు గం - ధర్వుల్సుమా మత్పతు
ల్నతలోకత్రయు లేవురుం గినియుమా - నప్రాణము ల్దక్కనే!

క. అనిపల్క చివాలున నే
గిన సేయున దేమిలేక - కీచకుడట మే
ల్కనియున్న యక్క చెంతకు
జని సుమశరతాప మోర్వ - జాలక పలికెన్.

తోడి—రూపకము

ప॥ అక్కా! యాచిన్నది యెవ - రక్కటా దీర్పకయెపోయెనక్కా॥
అ॥ ప॥ చక్కెరవిల్కాని నిశిత - శరములపాల్జేసి చనియె ॥నక్కా॥

చరణము

యే నెంతగ వేడుకొన్న - నించుకయును దయజూపదు
నేనీతమ్ముడ గావున - నీవైనం జెప్పిచూడుమ ||అక్కా||

క. అనిన విని సుధేష్ణయు త
మ్ముని మూర్ఖతమాన్ప - దలచి! బుద్ధులు సెప్పన్
వినకున్న గడకుచా వె
ట్లును వీనికి తప్పదంచు - రూఢిగబలికెన్.

తే. గీ. ఎంత జెప్పిన వినవు ర - వంతయేని
నీకు దప్పదుచావు కా - నిమ్ము నేను
మధురసమ్ము దెమ్మంచు నీ - మందిరమున
కంపుదును దానిదీర్చుకొ - మ్మభిమతమ్ము.

వ. అనిన విని కీచకుడు సంతసించినిజసదనంబునకుంజనినానా విధ మధురసంబు లొనరించి తానున్నప్రదేశంబునువిజనంబుగావించి పాంచాలి రాక కెదురుచూచుచు విరహతాపంబున జిత్తంబుత్తల పడ నేమియుందోచక కాముందిట్టుచు, సోముం దెగడుచు, మల యానిలు నిరసించుచు బడరాని వేదనం బొఱలుచు, నడుమ నడుమ జీమచిటుక్కుమన్న సైరంధ్రివచ్చెనని పరిభ్రమించుచు బహువిధ ప్రలాపంబులం బ్రొద్దుబుచ్చుచున్నంత సుధేష్ణా ప్రేరితయై కట్ట కడకు రాక తప్పనిసరియై యొక్కకాంచన చెషకంబుం బుచ్చు కొని, కనుదమ్ముల నశ్రులు వెల్లిగొల్ప, విపన్నివారణమ్ముగ హరి స్మరణం బొనర్చుచు భగవత్కటాక్షమున దన్నుంగానక నదృశ్యా కారుండై యొక్క రక్కసుండు వెన్నంటిరా జని చని బెబ్బులి యున్న పొదంజొచ్చు లేడి చందంబున ద్రోవది సింహబలు మందిరంబు సొచ్చి నిజాగమన కారణం బెఱింగించి మదిర వోయింపు మన నాతండప్పలుకు పెడ చెవిం బెట్టి బలాత్కా

మ్మున పయింబడి తన్నంటి యుత్తిలించుచుండ, దన్గావ వచ్చిన దనుజ సహాయమ్మున విడల్చి యాజ్ఞ సేని విరాటుని కొల్వుకూటమ్మువంకకు బరువిడుచున్నంత గీచకుండును విశాలంబు శాలశాలికమై బడువడు వున పాంచాలిపై బడి తలనొడిచిపట్టి తన్నా, నిచీ రశుకుండై రాక్షసు నిచే డొల్ల ద్రోయబడి యొకంతకు లేచి విస్మయుపడి కోపంబుగదుర నక్కాంత న్వెన్నంటి కొల్వుకూటమ్ము వంకకు వచ్చుచున్నంత నయ్యది చూచి పవసుతసయుం డంతకాకారుండై కోపాటోపమ్మున నాచేరువనున్న యొక్క యున్నతవృక్షమ్మును జూసి ధర్మజుడెసం జూచుచున్నంత యుధిష్ఠిరుండును కన్నుసన్న న్వారించి యిట్లనియె.

మ. వల దా వేగిరిపాటు తీరునగు మే * ల్పెంట్లిచ్చి శాఖోపశా
ఖలు నల్దిక్కుల విస్తరించి ఘనమా * ర్గాక్రాంతి జేకూర్చుబాం
ధులకావృతుము; వంటకట్టియుల కెం * దు న్వాబజము న్లేవాకో!
వలలా ! నీబల మూ కుజమ్ముపయి జూ * పంబాడిగా దాగుమా!

క. అని పల్కి ధర్మనందను
డనిలజుకోపమ్ము సెడిచె * నాలోనన కొ
ల్వున కేగుదెంచి ద్రోవది
జనవిభుడుం బతులు వినగ * జయ్యన బలికెన్.

సావేరి—ఆది

ప॥ కంటిరే సభికులారా నన్ను వెన్నంటివచ్చుతుంటరినీకీచకు ॥గం॥
అ॥ప॥ కొంటెతనముమూన్పకీకరణిమీావంటివారలూరకుంటధర్మమె॥

చ ర ణ ము

నానావిధశస్త్రాస్త్రవిదులుల గం - ధర్వులేవుచున్నారు నామగలం
కానరైరి నాదిక్కు తమకు-గానియటు లూరకున్నారిందఱు ॥గం॥

ఉ. పాయక ధర్మభంగమగు - పట్టున సక్రమబుద్ధి గల్గు భూ
నాయకు లెందు దండనము-నం గలుషాత్ముల నొంచుటల్ నృప
న్యాయపథంబు; కీచకు దు - రాగత మియ్యెడ మాన్పకున్న చో
నాయుసురంటదా మనుజ - నాథునకుం బ్రళయాగ్నితుల్యమై ?

వ. అన విని విరాటుండు కటకటంబడి కీచకు మంచిమాటల ననునయించి యంపె నయ్యెడ ధర్మజుండు రోషించి ద్రౌపదిం గని.

ఉ. ఈసభవారు నీదు తెఱఁ - గెల్ల నెఱింగిరి చేరుమా సుధే
ష్ణాసదనంబు, నీమగలు - చాలకగా దిట గోపగింప రెం
తేసమయంబుగా కునికి, - యేటికదూఱెద వాత్మనాథులన్ ?
దాసతి బన్నముం బడక - తమ్మున నాథుని ధిక్కరించునే ?

తే. గీ. రాజసభలందు తడవు ని - ల్వనగునే ? కు
లాంగనకు నిన్నువోలె, నా - ట్యమ్ముసూపు
పొలుపునం బలుపోకల - బోవనేల ?
యాలసింపక పొమ్ము మ - ర్యాదగాదు.

వ. అన విని పాంచాలి రోషించి.

ఉ. నట్టువకాడు నామగడు - నట్టువురాలను నేను నాపతిం
బట్టియె కంకుభట్టు ! యెటు - వచ్చును వేటొక విద్య క్రొత్తగా
బుట్టి నటుండెగాడు కిత - వుండును నామగ డట్టి జూదరిం
గట్టుక లేనిగౌరవము - కావలె నన్నను నేడు వచ్చునే !

వ. అని పల్కి యచ్చోటు వాసి సుధేష్ణామందిరమ్మున కేగి నాటిరేయి మహానస గృహంబున నిద్రవోవు భీమసేనుకడకు జని మేల్కొలిపి కీచకు దురాగతం బెల్ల కడముట్ట నెఱిగించి.

భూపాల — ఖండగతి

ప॥ కన్నార నాపడిన - బన్నమును గాంచి యీ
తెన్నున న్నిదురించు - చున్నాడవా నాథ ॥౪॥

అ॥ప॥ నన్నోమువారలు - న్నారె మీరలు గాక
నాయెడ నదయమాలి - నాయ మాచరియింప ॥క॥

చరణము

అరయ నాజన్మ న - క్షత్ర మేమో గాని
పరిభవములే గంటి - నే నాటి కానాడె
దరికొన్న రోసమున - ధర్మజుని సైతమును
నిరసించినా నట్లు నిర్భాగ్యురాలనై ॥కన్నా॥

సీ. నృపతి కోటీర మ - ణీఘృణివెష్టి తాం
ఘ్రితలుండు ధర్మజో - ర్వీవిభుండు
వెడ గూడు జీరయు - నిడి తన్ను పోషింప
నొదిగి యొక్కనిపంచ - నుంచవలసె
నీరేడులోకమ్ము - లెత్తివచ్చిన జయిం
పగజాలు శౌర్య సం - పన్నులైన
నీవు నీతమ్ములు - నేటికి నీచంపు
వృత్తుల తోడ జీ - వింపవలసె

తే. గీ. గుండె నీరగు మిము జూచు - కొలది నాకు,
రాణికిం జందనము మేన - రాచి రాచి
నలుగు పెట్టుట నట్టు ము - న్వారలునాడు
కరతలమ్ములు కాయలు - గాచె జూడు.

ఉ॥ పట్టము లొల్చపట్టునని - పోదగు ప్రాణము సింధురాజుచే
నట్టుల బన్నమొందుటకు - నై నిలిచెన్ మఱి యింత బోవ కీ
చెట్టకు గీచకాధముని - చే నవమానమునంద నిల్చె నా
యట్టి యభాగ్యదేవతకు - నక్కట! మృత్యువుగూడ వచ్చునే!

తే. గీ. అనుచు నశ్రుజలమ్మున - మునిఁగియున్న
చెలియమోము వక్షమ్మున - జేర్చి హృదయ

మలమటం బొంద వనిత నూ - రార్చి కొంత
వడికి గోపమ్ము గదుర నా - వడముడి యనె.

కాఫీ—ఆది

ప॥ నేవధింతు గామాంధు సింహబలు-నీరజాక్షి నీవ్వారడిల్లుమా ॥నే॥
అ॥ప॥ భూవరుం డడ్డమైన-భయమ్మునబోయి పాతాళమందు డాగినను

చ ర ణ ము

సమయభంగమగు నంచు ధర్మజుడు
జన దియ్యది యని నను వారించిన
రమణి నీవె కరుణించి యొకవేళ
క్షమియింపు మనుచు వాకొనిన గాని ॥నే॥

ఉ. వానికి నీవొడంబడిన - వైఖరిగా నటియించి నేర్పున
న్మానక రేయి రమ్మనుము - నర్తనశాలకు నిన్నువోలె
నేను పరుండియుండు, జను - దెంచు నతండును, లిప్తలో గత
ప్రాణనొనర్తు గీచకున - భంగురశాహుబలమ్ము పెంపునన్.

క. అని పల్కిన విని ద్రోవది
చని నిద్దురవోయి వేగు - జామున నే మే
ల్కాపి సముచిత రీతిం దన
పనులొనరుచుచుండ సింహ - బలు డయ్యెడకున్.

సీ, చనుదెంచి దుర్విలా - సంబులు సేయుచో
పాంచాలియును మెత్త - బడినయట్లు
నటియించుచును రేయి - నర్తనశాల కొ
క్కరుడవ రమ్మన - గరము సంత
సించి కీచకు డేగ - చెలువ యయ్యది కాలి
కొడుకున కెఱిగింప - క్రుద్ధుడగుచు
నాటిరేయి నిజాంగన - న్వెంట నిడుకొని
నర్తనాగారమ్ము - నకును జేరి

తే. గీ. రమణి నొక్కెడ నునిచి ప * ర్యాంకమందు
ద్రోవదిం బలె శయనింప * భావభవ వి
కారుడై కీచకుం డందు * జేరి భీము
సేనుపై గేలుసాచి సూ * చి తలయూచి

బాగు—ఆది

ప॥ కుందరదన రాకేందువదన యర-విందనయన జగదేకసుందరి॥కుం
అ॥ప॥ ముందెనీవునాకై వచ్చితివా - మోసగింతువేమో
యనుకొంటిని ॥కుం

చరణము

కలరునాకు పెక్కండ్రు కామినులు-వలచియెదురు లంచమ్ములీయగా
నెలత నీదు కాల్గోటికిం బోల - నేర వట్టినిర్భాగ్యదేవతలు ॥కుం

చ. తనిసితి నీదు వాగమృత - ధారలు కర్ణరసాయనంబులై
తనరినకారణమ్మున ల * తాంగి! భవన్మధురాధరామృత
మ్మును మనసార * గ్రోలి సుర భోగము లందినవానిగా దలం
తును తడవేల లెమ్ము మద * నుం డదయుండు గదా తలోదరి!

వ. అన విని సమయోచితముగ భీముండును.

సీ. పడయనేరవు నిక్క * వముగ నన్వేషించి
వైన నామాదిరి * యాడుదాని
పనిలేదు నన్ను ము * ట్టిన వెన్క నీకింక
గరితలతోడి సం * గతికి బోవ
తెలియగాగలవు నా - దేహమ్ము చేర్చిన
యంత నీదేహ మె * ట్లగునొ యిపుడు
పొందజాలుదువు నా * పొందు కారణముగా
పొలుపార సురలోక * భోగములను

తే. గీ. నాకు ముదమేమిగలదు ని * న్గలియకన్న
తగినజోడు నాకీనాడె * తారసిల్లె
నిన్న వీల్గామికి క్షమింపు * నేడు దీర్తు
నాకొఱంతయు గూడ నో * యందగాడ !

తే. గీ. అనిచివాలున లేచి సిం * హబలునట్టె
సందిటం బట్టి యెత్తి రో * షమున భూమి
తలమునం బడవేయు గం * ధర్వు డనుచు
లేచి భీము నెదుర్కొనె * గీచకుండు.

తే. గీ. తన్నొరులు జూతురేమో య - టన్న భయము
సింహబలున కజ్ఞాతమ్ము - చెడునటన్న
జంకువడముడికిం గల్గి చప్పుడించు
కేనియును సేయకయే ప్రహా । రించుకొనిరి.

వ. ఇట్లు పెద్దయుం బ్రొద్దుపోరాడి కడకు భీమసేనుండు కీచకుంగూల్చి తన్ను మెచ్చుకున్న ద్రోవదిం దడవుసేయక పొమ్మని పలికి తాను మహానసమ్మందిరమ్మున కరిగె నియ్యెడ బాంచాలియు నాట్యశాల వెలువడి తన పతులగు గంధర్వులచే సింహబలుండు మృతినొందెనని కావలివారలకుం జెప్పిన వారును కీచకానుజన్ములగు నుపకీచకుల కయ్యది యెఱిగింప నుపకీచకులెల్లరు బలవించుచుం జనుదెంచి బిట్టువగచి సైరంధ్రికారణమున నీతని కీచావువచ్చెనని కోపించి ద్రోవదిం బెడగేఁవట్టి యగ్రజుశవంబుతో నంటగట్టిపితృవనమ్ము దెసకుం జనుచుండ యాజ్ఞసేనియు నతిరావమ్ముగా నాక్రందన మొనర్చుచో నయ్యెలుంగు విని భీమసేనుండు రోషసంభ్రముండై పరువునం బోయి యున్నతంబగు నొక వృక్షముం బెల్లగించి వారి పయింబడి యుపకీచకుల నూట నూటయేవుర నుక్కడంచి పాంచాలీ బంధమోక్షణమ్ము గావించి యవ్వేలందిని సుధేష్ణామందిరమ్మున కనిపి తాను మహానసగృహమ్మున కరిగె.



మహాభారతము

గోగ్రహణము

హరికాంభోజి—ఆది

ప॥ ఘనగోగ్రహణకథావిశేషమును వినుపించెద వినుడి సభాసదులార॥

అ॥ప॥ వినుతయశోధను గాండీవి భీష్మాదివీరవరుల నెల్లర నోడించిన ॥ఘన॥

చరణము

కీచకుడొకగంధర్వునిచె గ్రూని గెడకెనన్న-వార్తవినిసుయోధనుడు
యోచించి పాండవేయు లావిటనున్నారని-సమకట్టె గుర్తింప ॥ఘన॥

సీ. కౌరవాగ్రజుడు త్రి - గర్తేశుని సుశర్మ
యనువాని విరటు గో - గణముబట్ట
నియమింప ఘనవాహి - నీసమన్వితముగా
నరిగి దక్షిణగోగ్ర - హణ మొనర్ప
మత్స్యభూజాని ధ - ర్మజముఖ్యుల సహాయ
మున త్రిగర్తేశు నొ - య్యన జయించె
మఱునాడు నిజయోధ - వరులతో వెడలి కౌ
రవులుత్తరమున ధే - నువులబట్ట

తే. గీ. నచట గోపాలకులు పురి - కరుగుదెంచి
రాజపుత్రున కెఱిగింప - రాజసమున
సమరకౌతుక మేపార - సతుల చెంత
రిత్తబీరమ్ము సూపుచు - నుత్తరుండు.

చక్రవాకము—రూపకము

ప॥ సమయమబ్బినందుకు తగు సారథి లేడాయె నాకు ॥సమ॥

అ॥ప॥ సమరముననిలిచి కౌరవ – సైన్యమెల్ల రూపుమాపు ॥సమ॥

1. జంకుదు రా మున్మూర్తులు – సైతము నాపేరు విన్న
టంకారమ్మాలించిన – కావుల్దప్పి చరింపరె ॥స॥

2. సరిగా నా సామర్థ్యము – శాంతనవాదు లెఱుంగరో !
పురమున లే ననుకొనిరో – దురమున నేమని తలచిరో ॥స॥

తే. గీ. అనిన విని చెంతనేయున్న – యాజ్ఞసేని
"నడుపజాలును మన బృహ – న్నల యరదము
పనిగలిగిగాన నతని దో – డ్కొని చను" మన
నృపతనూభవు డిట్లనె – నేవగించి.

చ. సరిసరి! పేడినా? గొనుట – సారథిగా గతిలేక వింటిప
ట్టెఱుం గడు సుంతయేని యత – డెన్నడు వీణియ పట్టెకాని, యీ
గురుతరనాట్యశాల యను – కొంటివొ ! సంగరభూమియన్న, న
ల్వురు నను గేలిసేయరొకో – లోకులు చుల్కనజూచి, మాలినీ !

క. అన విని ద్రౌపది క్రీడికి
మును ఖాండవదహనసమయ – మున సారథ్య
మ్మొనరించె నత డనుచు వా
య్యన దెల్పిన నుత్తరుడు బృ – హన్నల కనియెన్.

చ. బవరము గల్గె నాకు బల – వత్తరమై కురు సేనతోడ నీ
యువతి వచించె సారథిగ – నొయ్యన నిన్గొని పొమ్మటంచు ఖాం
డవదహనమ్ముపట్టున ధ–నంజయు సారథివైతివంట నీ
వవసరమబ్బెజూచి ముద – మందగ నీరథచోదకత్వమున్.

వ. అన విని కిరీటి వైరాటి కిట్లనియె.

తే. గీ. ఖాండవ మ్మేర్చునప్పుడు – కవ్వడికి ర
థమ్మునడపిన మాట వా – స్తవమెగాని

నీరక్షము బోలుచున్నదం * పిఱుదు దోచె
నైన వస్తు దప్పని సరి * యయ్యెగాన

మం జ రు లు

అని పల్కుచు భూమింజయునకు దే రాయితమ్ముగా గావింప
జనపాలు నందనుడు రథమెక్కె - నను చేడియ లగ్గింత
ఉపపీఠుల పాగల దెండపక్ష - ల్కనబొమ్మపాత్రికలకు
గరిత లెల్ల, నట్లే యని చని యు - త్తరుడు క్రీడితో బలుకు
ఆ కురుసేనం గని పాఱిపోకు - మా! నిలిచి మధ్యలోన
నీకు వచ్చినభయమ్ము లేదు పై - నేనున్నాను సరేన
యని పల్కుచు జని చని కౌరవ సై - న్యంబెల్ల దేఱిపాఱ
గనుగొని వైరాటి కిరీటి కనియె - దనదు మేను గరుపాఱ

మ. సరిలే! కౌరవసేన యన్న నిదియా! చాల్జాలు నీపాటి కీ
యరదమ్మున్ మరలింపు! మీసరికి సై * న్యప్రాంతముం జేరుచే
పొరపాటయ్యె దలంప బ్రాణములు తీ * పుల్గావె! వేయేల నీ
తరమా, నాతరమా, కృపాది నిఖిలా * స్త్రజ్ఞావళిం గెల్వగన్.

వ. అని పల్కి భూమింజయునకు ధనంజయుం డిట్లనియె.

చ. కురుబలము జయింతువని * కోతలు గోసితి వింటిమొద్ద సం
గర మొనరింప కే రిపుల * గన్గొని భీతిలనేల నవ్వరే
గరితలు సైత మిట్టి నిను * గాంచినచో, పశుల న్మరల్పకే
పురమున కేమొగమ్మునను * పోయెదవోయి నృపాలనందనా!

తే. గీ. ఇట్లు పల్కుచు తేరువో * నిచ్చుచుండ
నీపసులు పాడుగాను పో * నిమ్ము చుర
థమ్ము పైనుండి యుఱికి ప * త్తనముదెసకు
బాఱిపోవాడగెం బిక్క * బలముకొలది.

వ. అట్లు పఱచిపోవుచున్న యుత్తరుం గని విజయుడు పగ్గంబులు నొగలముడిచి రథంబుఱికి వెన్నంటి పదశతమాత్రప్రదేశమ్మున నిలువరించి రాజపుత్రు బట్టుకొని "నీవు సారథివై రథమ్ము నడుపుము. నేనా కౌరవులం గెల్తు" నన నయ్యుత్తరుండును.

కేదారగౌళ—జంపె

ప॥ నిను సారథిం జేసి - కొని వచ్చినందులకె
నేఖేదపడుచు ని - న్నే ... రథికునిగా జేతునె :నిను॥

అ॥ ప॥ కొనకు నినునమ్మికొని కురుసేన నెదురుదునె
కుక్కతోకను బట్టి గోదావరీదినట్లు

చ ర ణ ము

సారథినిజంపిరే - చంపుదురు రథికునట
సమరధర్మ మెఱుంగవో - నీవో బృహన్నలా ॥సా॥
పోరాడుమా నీవె - పోయి శత్రువులతో
చేరువయ్యె న్నిక - చేటుకాలము నేడు ॥నిను॥

మ. అరులంగెల్చుటయన్న చో నభినయం బౌ!నాట్యమా!గానమా!
దురమన్న న్వనుదీయుచుండు మొకచో* దుర్వార తేజోబల
స్ఫురణమ్ము ల్గల మేము; క్లీబుడవు నీ * వున్ మాటలేగాని పో
టరివెట్లౌదువు! రమ్మికం బెనగులా * డం జెల్లునే ప్రజ్ఞకై!

వ. అని పల్కు నుత్తరు బలాత్కారమ్మున రథం బెక్కించి నిత్రింశాయుధంబైన శమ్మికడ జేర్చి ధైర్యమ్ము సెప్పుచు నావృక్షమ్ముపై రాజపుత్రు నెక్కించి యాయుధబంధం బందుకొని గాండీవముం బుచ్చుకొని యెప్పటియట్ల నాయుధబంధ మందు బెట్టింప నుత్తరుం డట్లొనర్చి వృక్షమ్ము దిగివచ్చి యయ్యావి పాండవుల యాయుధమ్ములని బృహన్నలచే నెఱిగి మహాత్మా! పాండవులిప్పు డెందుండిరని యడుగ నర్జునుం డిట్లనియె.

సీ. ధర్మాత్ముఁడైన నీ - తండ్రికి మిత్రస
త్తముఁడైన కంకుఁడే ♦ ధర్మసుతుఁడు
వలలనామమున మీ ♦ బానసీఁడా కీచ
కుని గూల్చినతఁడె వృ ♦ కోదరుండు
వారువమ్ములమీఁది ♦ పారుపత్తెమ్మున
నెసఁగు దామగ్రంధి ♦ యే నకులుఁడు
గోపాలురకు నాయ ♦ కుండై చరించు తం
త్రీపాలుఁడే సహ * దేవుఁ డరయ

తే. గీ. నర్జునుఁడ నేను మాలిని - యాజ్ఞసేని
యూర్వశి శపింప జేసినై - యుంటి నిచట
గడిపితిమి మీపురమునన - జ్ఞాతదీక్ష
వత్సరంబిటు మత్స్యభూ - పాల తనయ

వ. అన విని యుత్తరుండు సంతోషవిస్మయంబులుం ముప్పిరి గొన మహాత్మా! నీవర్జునుఁడవేయగుచో నతనికిగల పదిప్రసిద్ధనామములం బేర్కొని. యాయానామంబు లెట్లు గల్గినవో చెప్పుమన.

సీ. అవదాతవర్ణుండ । నగుట నర్జునుఁడ, ఫ
ల్గునితారబొడమి ఫ - ల్గునుఁడ నైతి
పృథకుబుట్టుట బార్థు - డేనైతి హరిసమ
ర్పితకిరీటుఁడనై కి - రీటినైతి
వెలిగుర్రము ల్గల్గి - శ్వేతవాహను డైతి
భయపెట్టి కలన భీ - భత్సుడైతి
విమతకోటిజయించి - విజయుండ నేనైతి
సురలనోడించి జి - ష్ణుండనైతి

తే. గీ. శరము లిరుగేల విడి సవ్య ♦ సాచినైతి
రాజసూయార్థమై గెల్చి - రాజవరుల

సంగ్రహించి ధనం - జయుఁడనైతి
నాకు నీపది సార్థక - నామములగు.

వ. అని చెప్పిన విని యుత్తరుండు క్రీడికి నమస్కరించిచేతులు మొగిచి

శ్రీరాగము—ఆది

ప॥ శరణు శరణు రిపుమర్దన విక్రమ - పరమ
పురుష రారా - పాండవముఖ్యమ ॥శ॥

అ॥ ప॥ నరుఁడ నీవని మ - నంబున నెఱుఁగక
నాపల్కిన మాటలు మన్నింపుము ॥శర॥

చ ర ణ ము

లేదు భయమునాకింక భీష్మాది - యోధులున్న జగదేకధనుర్ధర
నీదయాలభ్యముగ సారథినై - నీయరదముఁదోలెదనొగలెక్కఁద॥

చ. అనిన గిరీటి సాధనము - లన్నియుఁ గైకొని తేరిపై గుణ
ధ్వని యొనరించి వానర ప - తాకము నిల్పియు శంఖమొత్తఁద
ధ్వని విని కుంభసంభవుఁడు - పల్కు సుయోధనుతోడ చూచితే
మనుజవరేణ్య! పార్థుఁడు సు-మా! యరుదెంచునదే మహోగ్రుఁడై

చ. అనిమొన దేవదానవుల - కైన నజేయుఁ డతండు, ఫాలలో
చనునిజయించి, పాశుపత - శాయకముం గొనె ధర్మమూర్తిగా
వున సమయమ్ముదీర్చి వెలి - వోని పరాక్రమ మొప్పవచ్చెడు
నమ్మనల జయింపఁబోని, యను - మానములేదిత డంతవాఁడయా.

వ. అనుచు నెద్దియో చెప్పఁబోవుద్రోణుంగని సుయోధనుండు

ఉ. పాండవపక్షపాతమున - బల్కెద వంతియెగాని క్రీడి యొ
క్కండెటు గెల్వఁజాలు నురు - కార్ముకదక్షులనిండఁగన్ మహో
ద్దండపరాక్రమక్రము డ - తండని వంది విధాన శాత్రవుం
గొండొక బెద్దగా నుడువ - గూడునొకో మిముబోటివారికిన్.

వ. అన విని కృపుండు దుర్యోధనుం గాంచి;

మ. విలుచేతంగల వారికెల్లరకు సం వేద్యంబు నిక్కంబుగా
బలభిత్సూనుని పరాక్రమం బతడు పో - వం డెన్నడున్ వట్టి మా
టలతో గావున జాగరూకులయి - యుండంజెల్లునం చాడు నీ
యలఘుం బాండవపక్షపాతి యన నా - యంబానిదుర్యోధనా

వ. అన విని రాధేయుండుసక్రోధుడై సుయోధనున కిట్లనియె.

పూర్వకళ్యాణి—ఆది

ప॥ తిన్నయింటి వాసాలలెక్కించు - తీరుతోచె
నీబాపలనైజము ॥తిన్న॥

అ॥ప॥ ఎన్నదగిన శస్త్రాస్త్రవిదులంచు - మన్నించ
పగ కండాలో బడి తిని ॥తిన్న॥

చ ర ణ ము

వెంట నీరిగాని పోరికి వచ్చుట - పిల్లినిగాని పెండ్లియిల్లు సేరుట
వోయుట వంటిదే యగును గానిచో దగునె । బవరమందు
పిఱికిమందు.

2. కల్లగాదు "తాజెడ్డగోతి వన-మెల్లజెఱిచె" నన్నట్టి సామెతయు
నెల్లసైనికుల కీత్సాహ మూడ్చు - టేల? తమవల్ల గాకున్న
మానె ॥తిన్న॥

ఉ. బాపలసాయమేమిటికి - పార్థివసత్తమ! నీకు సంగరా
టోపమువిూఱ నేనొకడ - డుల్చెద పార్థుని శిక్ష మత్త్ర వి
ద్యాపటిమంబు తేటపడ - నందఱు సూచుచునుండు డాభవా
నీపతి యడ్డగించినను - నేడు కిరీటికి సావు దప్పునే!

వ॥ అన విని అశ్వత్థామ కర్ణున కిట్లనియె

ఉ. గొల్లల నడ్డగించుటను । కౌంటివా! సంగరమందు భైరవీ
వల్లభుసైతము న్గెలిచి । వచ్చు కిరీటి నెదిర్చి నిల్చుటల్

జెల్లవు పొల్లుమాటలిక - చేరువకుం జనుదెంచుచున్న వా
డల్లదె క్రీడి కౌరవకు - లాటవి గాల్ప గృశానుతుల్యుడై.

తే. గీ. ప్రబల దుర్మద ధార్త్రరా - ష్ట్రికులధూమ
కేతువన దోచెరా కపి - కేతు వదిగొ?
శకుని దుర్మంత తంత్రము - ల్యాగ వింక
యెల్లరుం గూడి పోరి కా - యితముగండు.

వ॥ అనిపల్కు నశ్వత్థామాదుల వారించి యర్జునుడు సమీపంగతు
డగుటచే భీష్ముండు తాలధ్వజం బెత్తించి సైన్యమ్ము దీర్చియు
న్నంత విజయుం డద్దెసకు దేరుపోవంబనిచి గురుకృప గాంగేయు
లకు బదసమీపస్థలంబులం బడ రెండును, గర్ణాభ్యర్ణప్రదేశంబు
లంజన రెండునుంగా నమ్ములేసిన క్రీడింగని ద్రోణుండు సంతసించి

కళ్యాణి—ఆది

ప॥ భళిరా! శిష్యుడవన నీ - వగదా యో పృథాతనయ ॥భళి॥
అ॥ప॥అలరితి నీగురుభక్తికి - నారాధించితివ నన్ను ॥భళి॥

చ ర ణ ము

ఇలగురువకు బంగనాము - మిడు శిష్యులు నూర్గురేల
పలలితముగ నొకడేనియు - జాలడా నినుబోలువాడు ॥భళి॥

చ. పదయుగళిం ప్రణామముల - వైఖరినేసి శరద్వయమ్ము స
మ్మదమున సేమమాయనెడి - పోల్కి శరద్వితయమ్ము వీనులం
బదపడి సోకిసోకని - క్రమమ్మననేసి భళీ! కృతజ్ఞత
న్విదితము జేసికొంటివి త్రి - విష్టపమాన్యుడవోయి నాయనా!

తే. గీ. అనుచు నగ్గించు నంతలో - నర్జునుండు
చిత్రగతి నెట్టులో కురు - సేనజొచ్చి
గోవుల మఱల్చు నంత శ - కుని జయద్ర
థాదు లొకమొగిపై బడ - నతిరయమున

సీ. మండలీభూతమా - గాండీవరేఖయే
వరలు సురేంద్ర చా - పమ్ముగాగ

కర్ణముల్ వ్రయ్యలు - గావించు తద్గుణ
క్వణమే మహాఘోర గర్జగాగ
శకుని సైంధవముఖ్య - శత్రువీరపరాక్ర
మందే నిదాఘకా - లంబుగాగ
కోదండ నిర్ముక్త - గురుతరోత్కటశరా
సారమే తతవర్ష - ధారగాగ

తే. గీ. విజయజలధర మల్లెడ - విస్తరింప
గాల్వలై పాఱెరక్తమ్ము - కదన భూమి
బెగడిచేష్టలు దక్కిరి - వీరులెల్ల
పట్టిచోదాకె వాసవి - నర్కసుతుడు.

వ. అట్లు తన్నెదిరిన కర్ణుం గని

దర్బారు—రూపకము

ప॥ శరముపందువయ్యెనాకు - కర్ణా నిలు పాఱి పోకు ॥శ॥
అ॥ ప॥ సరి నాకెవ్వరు లేరని - సభలం బల్కుచు వీవట ॥శ॥

చరణము

పలుక వచ్చుగా కెన్నియొ - పలికినయటు చేయుదరమె
తలపగ కార్యవిదూరులు - తులువా! వాచాశూరులు ॥శర॥

క. అనిపల్కి ధనంజయుపై
దినమణిసూనుండు గురిసె - తీవ్రశరంబుల్
తనుజుట్టుముట్ట సేనలు
కినిసి నిశాతాంబకముల - క్రీడియు నేసెన్.

ఉ. అంచిత విక్రమాతిశయు - మల్లన సూపుచు సైన్యముంబటా
పంచలు జేసి చేతివిలు - భగ్నమొనర్చి తదంగకమ్మున
న్నించి శరమ్ము లంగ ధర - ణీవిభు బోరుతలంగ జేసి పూ
రించెను దేవదత్తమును - క్రీడి విరాటతనూజు డుబ్బగన్.

వ. అట్లుకర్ణుండుకర్యంబువిడిచిపాతినంతననూనుషవిక్రముం డగు ద్రోణుం డప్పార్థుండాని నేతెంచిన నరుండు గురున కిట్లనియె.

తే. గీ. పదియు రెండేడు లడవులం • బడి యిడుమలు
గుడిచి వచ్చిన యట్టి శి ష్యుడగు క్రీడి
మీరు పెట్టిన దీపము • మీపవిత్ర
పదములకు సేయు నిదె యభి - వాదనంబు.

తే. గీ. పతిని డీకొను సుతుగన్న • పడతి, గురు నె
దుర్కొను నెటన్ననూ ప్తవి । ద్యుండటన్న
సామెతగ మీకడ న్విద్య • సంగ్రహించి
మిమ్మెదుర జూచు నన్ను క్ష • మింపుడనఘ!

ఉ. చేతులురావునాకుగురు - శేఖర! మీపయి దొ త్తసాయక
వ్రాతము వేయ నాపయిని • ప్రప్రథ మంబున మీర లేయుడీ
భీతిదొలంగు నాకు, నిది - విన్నను నాయెడ నింక ధర్మసం
జాతుడు కోపగింపడు, ని - జమ్మున కయ్యది ధర్మమే యగున్.

వ. అని పల్కిన యర్జును ధనురాచార్యుండిరువది బాణముల నేసిన వానినన్నింటిని గవ్వడి తుత్తునియ లొనర్చి పోరువో గౌరవ సైన్యంబు క్రీడి కడ్డంబు సొచ్చిన వివ్వచ్చుండసంఖ్యాక బాణపాతం బున సైన్యంబును దైన్యంబు నొందించుచు ద్రోణుండేయు బాణం బుల దునియలు గావించుచున్నంజూచి విస్మయుపడి గురుండు,

మోహన—ఆది

ప॥ నిన్నాహవమున నిలువరింపగా - నేరడ ఫాలనేత్రుండైనను ॥ని॥

అ॥ప॥ఎన్నదగినవిలు కాడవౌదువో-అన్నా।వినునాకన్నఘనుండవు॥ని

చ ర ణ ము

దేవదానవుల గెలిచ్చినిన్నుం - దేటిచూడ పశమా మానవులకు
నీవంటి శిష్యునకువిద్యగరపి - నేగృతకృత్యుడనైతి నర్జునా ॥ని॥

మ. అనుచున్నంత మహేంద్రపుత్రుఁడు ద్రో-ణాచార్యుపై నించిమా
ర్గణపాళి దివ్యమం జాచర్య వత తీ - వ్రక్రోధులై శాకర
జ్జను ద్రోణ యువియుం గృపుండు నరుడున్ - రోషించివారిన్మహా
స్త్రనికాయమ్ముల ఠాఅరోలి మాటియుం - దాకెన్వడిన్భీష్మునిన్.

క. హరినొప్పిచిన వొక్క్రడు
హరునొప్పిసనా ... ంపు - నాయుష్యాను సం
గర ... వరించు ఖేవర
వరసన్నుతి పాత్రులైరి - భారతవీరుల్.

తే. గీ. కొనకుగ్రిడి మందాకి నీ - తనయు చేతి
విలుదునిమి వక్షమును శర - మ్ముల నినుపగ
సోలె రథకూబరమ్మున - సూతుడంత
నరదమును దోలుకొనిపోయె - నచోటువాసి.

వ. విజయుండును యుద్ధమ్మున దనివిసనక గుంపులుకట్టియున్న కురు
సైన్యంబుపైబడి యేట్లాడుచు కడకు దుర్యోధనుపై జూఆకుటమ్ముల
నేయ నయ్యెరగ కేతనుండు యుద్ధభూమినుండి తొలంగి చను
చుండం గని కవ్వడి సుయోధను లిట్లుపాలంభించె.

కన్నడ—ఆది

ప॥ కయ్యమన్న జూదంబనుకొంటివి-కాబోలును పాపముదుర్యోధన॥క॥
అ॥ప॥ అయ్యవారిముంగట నేచూపితి-వౌరనీపాఋబోతుతనంబిటు॥క॥

చరణము

ప్రతిన జేసెచిన్నన్నమిము నూర్వ్యరం-గూల్చెదననిఘోరాహవము।న।
బ్రతికిపోతి వద్దాన నేడిసి! పాఱిపొమ్మ-కౌరవకులపాంసన ॥క॥

సీ. అనిన రోషించి పా - ర్థునిపయి గురుపతి
కవియు భీష్మద్రోణ - కర్ణముఖ్యు
వీరు లెల్లరు నొక్క - పెట్టున వచ్చి తా
కిన విజయుండు మో - హనశరమ్ము

విడువ నాయుధములు - విడిచి యెల్లరు నేల
నొఱగిరి నిద్రించు - చున్న యట్టు
లర్జున ప్రేరితుం - డై యుత్తరుడు శాంత
నవుడున్న వంకకు - న్జనక తక్క

తే. గీ. యోధవరుల యుష్ణీషమ్ము - లూకట గోసి
తెచ్చి రథ మెక్కి - వెనుకకుం దేరుపోవ
నిచ్చుటయు గౌరవులును ల - జ్జించి భీష్ము
నానతిం దారిబట్టిరి - హస్తిపురికి.

వ. అంత నర్జునుండు తిరిగి జమ్మికడకు సేరి గాండీవాదిసాధనమ్ముల పూర్వప్రకారమ్మున నిక్షేపింప జేసి, దేవదత్తకిరీటాది పరికరమ్ము లంతర్ధానమ్ము సేయించి, కురుబలమ్ము గెల్చి యుత్తరుడు వచ్చుచున్నట్లుసాటింపుడనిగోపాలురపురంబునకనుపన వ్వారునుసని భూమింజయువిజయమ్ము విరటునకు దెల్పి చనిర య్యెడవిరటుండుకంకునితో జూదమాడుచు దనకుమారు విజయంబునకెంతయుఁబ్రమోదించుచు బొగడుచున్న నయ్యది బృహన్నల జయంబని ధర్మజుండన గోపించి భూపతి సారెగొని ధర్మపుత్రు నేయ గంటుపడి రక్తమ్ము స్రవించుచో తత్క్షణంబ తచ్ఛోణితమ్ముం దనయుత్తరీయమ్మున నొత్తుసైరంధ్రిం గని మత్స్యమహీవల్లభుండు నీ వీశోణితంబుపై జేరంబట్టుటకు గారణం బేమన సైరంధ్రి యిట్లనియె.

చ. కులమును శీలముం గలుగు - కోవిదమాన్యుడు కంకుడట్టి యీ
యలఘుచరిత్రు రక్తము ధ - రాధిప ! ధారుణిపైన యెన్ని చు
క్కలుపడు నన్నివర్షములు - గల్గును కాటక మిందుగాన నే
నిలుగును నీకు నిక్కతన - జేకురకుండ నిట్లు జేసితిన్.

తే గీ. అంతలో నుత్తరుండట - కరుగు దెంచి
సర్వము నెఱింగి "కౌరవ-సైన్య మెట్లు
గెలిచి వచ్చితి" వంచు న - గ్గించి పలుకు
తండ్రి కిట్లనె నెంతయు - దత్తరమున.

సరస్వతి—ఖండగతి

ప॥ ఎంతపని జేసినా - పీయునఘు నాకెరిగోని
యేసి పాపముగొంటివా - యితం డెవ డనుకొంటి

అ॥ ప॥ సంతతామలసత్య - సంధుడా పాండుభూ
కాంతు వత్రసుతుండు వరధర్మ భూనేత

చరణము

వలలుడే భీముడు, బృహన్నల యె విజయుండు
వారువమ్ముల నేలు నా - దామగ్రంధియె నకులుండు ॥వ॥
అలరు తంత్రీపాలు - డరయ సహదేవుండు
చెలువ సైరంధ్రియే క్షితినాథ! పాంచాలి యెం॥

తే.గీ. ధార్తరాష్ట్రుల కట్లు జూ - దమున నోడి
పదియు రెండేండ్లు పాండు భూ - పాలసుతులు
సలిపి వనవాస మంత న - జ్ఞాతదీక్ష
గడపి నారలు మనవీట - కాలవశత.

వ.అనవినివిరాటుండద్భుతా మోదమ్ములుముప్పిరిగొనవినయ మ్మున ధర్మజునకు మొక్కి తత్క్షణం బుత్తర నమ్మేడకు రావించి "యిమ్ముద్దియ నర్జునున కిడి పెండ్లిచేయ దలంచితి" నన నర్జును డక్కన్నియం గోడలిగా గైగొందు నన విరటుండు సంతసించిసుము హూర్త నిరూపణంబు సేయించి యాదవపాంచాలాది బంధుజనుల నెల్ల బెండ్లికిం బిలువంబంచెనంత పాండుకుమారులు జమ్మిపై నిడిన యాయుధమ్ముల బూజాపూర్వకముగా దెచ్చికొనియువప్లావ్యంబున వసించియుండ నమ్మేడకు సపరివారమ్ముగ సుభద్రాభి మన్యుల దోడ్కొని బలరామకృష్ణు లరుదెంచి కుశలంబెఱింగి యభి మన్యుని భద్రగజారూఢుం జేసి విరటుపురంబున మంగళతూర్య నాదంబులు సెలంగ మహావైభవమ్మున నుత్తరాభిమన్యులచే వివాహమహోత్స వంబు గాలించిరి.

—o—



మహాభారతము

పాండవ సందేశము

యమునాకల్యాణి—ఆది

ప॥ వినుడి పాండవసందేశ కథన్ - వినిపించెద నేడు శుభంబగు॥విను॥

అ॥ ప॥ వననిధివోలె ప్రతిపర్వ రసోదయ - భాసుర మగునీభారత చరితము ॥విను॥

చరణము

ఉత్తరాభిమన్యుల వివాహ మహోత్సవానంతరమున పాండవులు చిత్తము లలర నుపప్లావ్యమునం - జేరి రెల్ల రానందభరితులై॥ వినుడీ.

సీ. కౌరవాగ్రజుడు సం - గ్రామమందున కృత-
నిశ్చయుండై సని - నీరజాక్షు
సాయమర్థించి నా - రాయణుండును పవ
ళింప నాతనితల - యంపి వైపు
నాసీనుడై యుండ నర్జునుండరిగి కా
ల్కడ దయొద్ద జేరి ని - ల్వబడియుండె
నంతలో మేల్కని - హరి పార్థుc జూచి సం
తసమున నెల్లరి - కుశలమడిగి

తే. గీ. వెనుకనున్న సుయోధనుం - గని సగౌర
వమ్ముగా సేమమరసి స - ర్వజ్ఞుడయ్యు

నేమెఱుంగని యట్టుల నటించి తావ
వాగమన కారణంబేమి? * యన నతండు.

తోడి—రూపకము

ప॥ కౌరవ పాండవులు నెపుడు - కాలము చేరువయయ్యెను
అ॥ ప॥ కోరగవచ్చితి రణమున - గోపాలా! నీసాయము

చరణము

సరసిజాక్ష శాంధనమున - సములము నీకుభయులము
కర మనుకూలుడవు గమ్మ - కయ్యమ్మున నాకియ్యెడ ॥కౌ॥

ఉ. నేనరుదెంచితిం దొలుత * నీకడకున్ నినుబోటి సజ్జను
ల్మానుగ ముందు వెన్కల గ్రగ * మమ్మగ నారసిగాదె కార్యసం
ధానము సేయుచుందురు జ * నార్దన! కావున నాకునీవు నీ
సేనయు దోడుగావలయు * జెప్పగ నాడన నీకు ధర్మముల్!

వ. అన విని వాసుదేవుండిట్లనియె.

శా. ముందేవచ్చితివీవు, చూచితిని ము * న్నర్జునున్నాకు, మీ
యందెంతేని విభేద మేర్పడదు, నా * యం బిర్వురుం గోరుటే
చందం బారయధర్మమేయగును; నా * సైన్యమ్ము భాగింతు, మీ
రం దెవ్వారల కేది యిష్టమగునో * యద్దానిం గైకొండికన్.

ఉ. వీరలు నన్ను బోలు పది * వేవురు గోపకులున్న వారలు
వ్వారొకవైపు, సేయుదురు * భండన; మే నొకవైపు, సుంతయుం
బోరొనరింప; సేయుదును * బుద్ధికిదోచిన సాయ, మిందులం
గోరు డభీష్ట మెయ్యదియొ * కోరగజెల్లును ముందు క్రీడికిన్

వ. అన విని యర్జునుండును

శ్రీరంజని—రూపకము

ప॥ సారథివై రథమెక్కుము-చాలునాకు గోపాలా ॥సారథి॥
అ॥ప॥ నీ రణమేరికివలయును - నీకటాక్షమున్నజాలు ॥సారథి॥

నీవే యుద్ధ మొనర్చిన - నెటువచ్చును పేరు మాకు
బావా ! నీ దయయున్నెడ - పగతుర గెల్చుటెంత పని ॥సారథి॥

క. అన విని సుయోధనుడు నె
మ్మనమున సంతోషమంది ♦ మాధవ ! నే ద
క్కిన దానిగొందు ననుచుం
జనె నంతట శౌరి సవ్య ♦ సాచి కనె నిటుల్.

తే. గీ. విక్రమోపేతు లాహవ ♦ వీరులైన
గోపకుల పదివేవురం * గొనక విడిచి
యాయుధము నైన ముట్టని ♦ యట్టి వెఱ్ఱి
గొల్లబోయని నను గోరు * కొంటి వేల !

వ. అనిన కిరీటియు.

ఉ. నీ కెదురైరణమ్మునను * నిల్చిన నీ పదునాల్గులోకముల్
మాకు సహాయమైన నిను * మారొకజాల మనంగ, గోపకా
నీకము గోరి నిన్నెకుర నేర్తుమె ♦ నా రథమందు నిల్వు మ
య్యా ! కురుసేన గాదు త్రిపు * రాంతకునైన జయింతుఁగేశవా

సీ. పరమేష్ఠినోట వె * ల్వడిన వేదమ్ముల
సారమ్ము శౌరియే ♦ సారథియట
పాశుపతాస్త్రమై ♦ బవరమందున నుమా
రమణు గెల్చిన క్రీడి * రథికుడంట !
వరుణకుబేరవై * శ్వానరాంతక మహే
శ్వరవాసవాదు ల * స్త్రగురులంట
గాండీవమాదిగా ♦ గల సాధనమ్ములు
దేవతావళి ప్రసా * దించినవట !

తే. గీ. సంగరమ్మున నెవడాగ ♦ జాలువాడు ?
తెలిసియే కోరితిని జుమా ♦ దేవదేవ

హృదయ పరిశోధనార్థమై - యిట్టిమాట
లాడితివిగాని బావా, ఓ - హోను బావ

వ. అని పల్కి గోపాలుఁడోడ్కొని ధర్మభూపాలు కడకుం జనియెసంతట శల్యుండును పుత్రమిత్ర సైన్యసమేతుమ్మగ పాండవ సహాయార్థమై వచ్చుచుండ మార్గమధ్యమున దుర్యోధనుండెంతయుం దన్ను గౌరవింప సంతుష్టాంతరంగుఁడై గురుపతింగని 'నీకెయ్యదియి ష్టంబు కోరుమిచ్చెద' నన.

మలయమారుతము—ఆది

ప॥ కోరున దేమున్నది మద్రేశ్వర - గురు గదా
సమర ... కుశలుండవు ... సత్యసంధుడవు ॥కో॥
అ॥ ప॥ చేరినాకమాత్యుడవై కౌరవ-సేన నెల్ల నడిపింపు రణమ్మున

చ ర ణ ము

కౌరవులని పాండవులని భేదము-గలదె నీకు మామా...
యుభయులోక రూపు
వీరలోక మగ్గింప దురమ్మున - జోరాడుము నాకు
సహాయముగా ॥కోరు॥

చ. అన విని శల్యు డట్టులై సహాయ ♦ మొనర్తును గాక పాండునం
దనుల నవశ్యముం గని ప ♦ దంపడి వత్తునటంచు బల్కి తా
జని వడి వారలున్నెడకు ♦ సత్కృతుడై ధృతరాష్ట్ర సూతికిం
దనకు బొసంగుమాటల వి♦ధానము దెల్పిన? ధర్మజుండనెన్.

ఉ. కౌరవనాథు పక్షమున ♦ గయ్యమొనర్పగసమ్మతంబె; నా
కోరిక దీర్చు దొక్కటియ ♦ కోరున దేమన సూతసూతికిన్
సారథి వీవు దక్క కురు ♦ సైన్యమునం దొకరుండు లేడు మా
మా! రణమందు కర్ణు హృద ♦ యమ్మ్ముగలంచి కిరీటినేలుమా

తే. గీ. అనిన మద్రేశ్వరుం డియ్య ♦ కొని యుధిష్ఠి
రాదులను వీడుకొని జనె ♦ హస్తిపురికి
నంత సమరసహాయార్థ ♦ మై నృపాలు
రేగుదెంచుచు నుండిర ♦ య్యిరు తెగలకు

ఉ. అంతట నాంబికేయు డొగి ♦ నంపెను సంజయు ధర్మసంభవుం
శాంతుయు తాత్మ జేయుమని, ♦ సంజయుడుం జనియెల్లవారి న
త్యంత భయోరుభక్తి విన ♦ యమ్ముల జూచి నమస్కరించి తా
నెంతయు నేర్పునం బలికె ♦ నిల్లు యుధిష్ఠిరుతో డిగొల్వునన్.

ధన్యాసి—ఆది

ప॥ సంతసించుచున్నాడు మీ తండ్రి-యెంతయేని మీ సేమ మాలించి॥ సం॥
అ॥ ప॥ వంతలన్నింటి బాసి మీరు పత్న్యంబున సుఖులై యున్నారని॥ సం॥
1 మతిమాలి వార్ధక్యముకతమున మాన్పడయ్యె దుర్యోధను చెయిదము
వెతలకోర్చి ధర్మమ్ము దప్పకే ప్రతిన జెల్లించుకొంటివా యనఘ॥
2 కలహమాడి దాయాదులు మడియుటకన్న దారుణంబున్నదే? తలప
కులవినాశకరమా కార్యమునకు దప్పెట్టకు నీబోటి మహాత్ములు।

చ. అలవియె నిర్ణయింపగ జ ♦ యాపజయమ్ములు తొల్త మీరలే
కలన జయమ్ము గాంచెదరు ♦ గాక, యజాతరిపుండవంచు ని
ర్మలయశమంది తుచ్ఛమగు ♦ రాజ్యసుఖంబుల కాసజెంది దా
యల ననుకంప వీడి తెగ ♦ టార్తువె, నెత్తురుకూడు తిందువే?

తే. గీ. పాలొసగ లేదటన్న కో ♦ పమున బంధు
కోటి దెగటార్చి నెత్తురు ♦ కూడు దినుట
కన్న మేలగు నీకు భి ♦ క్షాటనమ్ము
జేసియైనను గడపుటే ♦ జీవయాత్ర.

చ. ఉరులకు బ్రింగ జేదగు మ ♦ హోగ్రహాలాహలమట్లు మ్రింగగా
హారునకు, దీవ్రశోపరస ♦ మ్మల్లన మ్రింగికొనంగ నీకునుం

వదుసగ జెల్లె; తూలికెన ♦ వచ్చు దయానిధి నీవు కాన నో
నరవర! యట్టి నీవలిగి * నన్ జగమంతయు భస్మరాసియా

వ. అనవిని ధర్మనందను డిట్లనియె.

కేదారగౌళ — ఆది

ప॥ భాగమీకుండ - శాంతిగూర్చుమని పంపెనా నిన్ను మా పెదనాయన!
అ॥ప॥ జోగులరై పాండవులట్టి కయ్యాలాడుదని యా సందేశము!

చరణము

కాకపోమతని తమ్మునికొడుకుల - పాలైపడి నిర్భాగ్యులమైనను
మాకాతనిచరితము క్రొత్తగాదు - మాన్పలేడు సుయోధనమతమును

శా. 'ఏనాఁడావిదురాదులేమిటికి నీ * కీజూదపుంగల్మియె
చోప్యనింద్యంబగుగాన నాస విడు' మం * చుం జెప్పనాలింపకో
యానాఁడే చెడె వంశగౌరవము; భీ * మాదుల్ మదీయాజ్ఞకున్
లోనై బన్నములెన్ని యోసయిచుటల్ * గుర్తింపవో! సంజయా!

సీ. తెరపిలేకుండ గాం * డీవి భండనమున
గఱకుటమ్ముల వాన * గురియునాడు
కురుకుమారుల తల * ల్దురమున గద కేల
గొని భీముఁడు పగుల * గొట్టునాడు
తఱిమి మాద్రేయ ప్ర * థముఁడు వీరుల
జిందర వందఱ * సేయునాడు
కారుచిచ్చుంబోలె * గవిసి సైన్యాటవిం
జిన్నతమ్ముఁడు బూది * సేయునాడు

తే. గీ. తమ్ముని కుమారులంచు పాం * డవులు తెలియు
నట్లు మమ్ము గాశీయాత్ర * కంపు పున్నె
మాత్మజుల ఘోషయాత్రకై * యంపు పున్నె
మనుభవింపగలాఁడిక * నంధనృపతి.

శా. నీకేలా గడనా సూతసుతుఁడా యనెనో! గా * సీ. బిచ్చపుం గూడు మే
ల్మాంగనన్ వదియించినాఁడె పరిధ - ర్మంబెట్లు! తేజోబల
ప్రాభవ్యమ్ములఁ బట్టి నాఁచెదుమటల్ - కర్తాన్నమేగాక, యే
మేక బికీర్షకుఁడౌ ప్రాప్తినా! వి-క్రీయాన్యాత్మ్యలై, సంజయా

వ. అని పలికి - ధర్మరాజు పీఠము సోచితమ్ములగు వాడిపలు
కుల కెల్లను నర్జునుండిది. అంతట, సుదేవుండు సంజయుంగని ధర్మ
రాజనుద్దేశించుచు నిట్లనియె.

భైరవి — రూపకము

ప॥ సమర మెట్లునుం దిప్పుము - సంజయ! నీకేమి వెఱ్ఱి ॥స॥
అ॥ప॥ యముడాకలి గొనియున్నా - డఖిలజనత్త సుముఁగు నిక ॥స॥
1. పరిభవపడి చేతగాని - వారింబలె నుంటకంటె
పరిపంథుల నెదుమాడుటె - భావ్యంబని తోచునాకు ॥సమ॥
2. నాగవింక మానుపతివలె - నాయిలు దుర్మంత్రంబులు
నాగపురాధిపు నంఘుని - నక్కవినయములు సెల్లవు ॥సమ॥

సీ. విసము పెట్టిరి, కర - పించిరి ఫణులచే,
గాల్పించిరట్లు లాక్షాగృహమ్ము
జూదమాడించిరి - సుదతికి గొల్వులో
గారాని యిబ్బంది - గలుగ జేసి
రఖిలరాజ్యశ్రీల - హరియించి పై పెచ్చు
కట్టుగుడ్డలతోడ - గానకంపి
రట్టి మోరకులతో - నెట్టు లీ పాండురా
జతనూభవుల కిక - సంధిపొసగు

తే. గీ. రోషమయ మహాతరువు దు - ర్యోధనుండు
స్కంధ మారయ కర్ణుండు - సౌబలుండు
కొమ్మయగు దుస్ససేనుడే - కుసుమఫలము
పొల్పు నా ధృతరాష్ట్రుడే - మూలశక్తి !

చ. తలపగ ధర్మవృక్షమగు * ధర్మసుతనరాజును. స్కంధమారయన్
బలరిపుసూతి, శాఖలగు * మాయసుతుండు వృకోదరుండు, పూ
వులును ఫలమ్ములాకవలు * భూసురులేవను నాల్గువేదముల్
విలసిత మూలపంచయము * వేయు నికేటికి నమ్ము, సంజయా!

క. కాని మొఱ్ఱోయి శరిత్సుతి
కేనే లెంతును వశింతు * హితవిశ్వైనవన్
భూనాథుడు వినినా చరి
తానున్నది పలికపోదు * తన్ వినకున్నన్.

వ. అనవిని సంజయుం డట్లు సేయుట లెస్సయనిపల్కి యెల్లరికడ సెలవంది ధర్మజాదులు తెలుప గౌరవమ్ము గబనుపనుషస్థావ్యంబు వీడ్కొని ప్రొద్దుగుంకునంతకు గరిపురమ్ము సొచ్చి ధృతరాష్ట్రుం గని పాండవుల సేమ మెఱింగించి యచ్చటిక్షేమ విశేషంబులం జెప్పె నిట ధర్మనందనుండును శ్రీకృష్ణభగవానుం గాంచి యిట్లనియె.

బిలహరి—ఆది

ప॥ సారాంశము తెల్లమయ్యెనే గరుడ!—సర్వేశు సంజయు రాయబారమున

అ॥ ప॥ బోరాటము గాకుండ కార్యమే తీరునం జక్కబడదనితోచును

చరణము

తగును కార్యసాధనకునై సామ - దాన భేద దండో పాయమ్ములు
జగడమేలనీయోపినయున్ంతకు సంధిగూర్చ యత్నించిచూడుమా॥సా
మ మమగాపాడక నిన్ను జూపిచవియెన్ * మాయమ్యాయానీకటా
క్షమునం గష్టములన్నియాం గడచెసం * గ్రామమ్ముగాకుండ ని
ల్పుమ యెల్లనియు మాకు కో భయకాల! ముమ్మల్ సంధిగావించి సా
ధ్యముగాక నెన్నడి నాసుయోధనుసహోదర్యమ్ము గూల్పింపుమా!

శా. ఐదూళ్లిచ్చిన జాలు మాకనును, సే * యంజాలడో జ్ఞాతివా
డై దుర్యోధను డింతమాత్రమును, నేలా? బాంధవశ్రేణిదా

యాపత్త్రాతము గూర్చి చేకొనెడు రా • జ్యం బీవిపద్వార్థి నెం
తే దాటింపగ గర్ణధారుడవు గ • మ్మిమ్ము మాకు దామోదరా!

వ. అనిన విని వాసుదేవుండు ధర్మజుంగని.

ఉ. ఎంతటిధర్మరాజవో! హా • రించి దురోదరమందు సంపదల్,
గాంతను గొల్వుకూటమున • గాని పరాభవముం బొనర్చి, యి
మ్మంతలు జేసియున్ వనుల • కంపిన దాయలు చత్తురంచు నీ
వంతున జాలినందెదవు శా, పురె! రాచరికంపు ధర్మమే!

శా. కాని మ్మేగుదు హస్తినాపురికి గం • గానందనాదుల్ కరం
బానందింతురు మీవిధమ్ము విని, లో • పాలోపముద్దేలు, నా
పైనిందింతురు వారి నెల్లరను, యా • వచ్ఛక్తియుం జూపి బా
వా! నాయోపినయంతబల్కుచుసభన్ • వారింపగాయుద్ధమున్.

వ. అనిపల్కి భీమసేనుం గని సంధివిషయమైన నీయభిప్రాయుం
చెమన నతండును.

పూరి — రూపకము

ప॥ అడుగుదప్పరీపాండవు - లన్నమాట కెన్నడైన ॥ప॥
అ॥ప॥ ఇడుము లెన్నియేనింతకు - నెక్కుడు ప్రాప్తించుగాక ॥అ॥

చ ర ణ ము

కొడుకులతో బాటు సరిగ - పుడమి పంచి పెట్టుమనుము
వెడగుల మాటల చెవినిడి - చెడవలదను మంధునితో ॥ప॥

శా. పాలీకున్న గదాభుజంగికి సుతా • ప్రాణాలనిమ్ముల్విడి
నాభృత్రైపోయెను వృత్తిగూర్తు దనకు • న్గాంధారికిం జేర్మి, దా
సీశై భానుమతీ ముఖాంగన లటన్ • సేవించు తే గల్గు బాం
చాలిం బట్టముగట్టు దే ననుము రా • జ్యంబెల్ల మాయన్నకున్.

వ. అనినం నర్జునుం గని నీయభిప్రాయం బెఱింగింపుమన
నతండిట్లనియె.

ఉ. సాహసవృత్తిమై ననుజ • సౌబల కర్ణసహాయుడై రణో
త్సాహమునన్ సుయోధనుడు • తానొగి సంధిపొసంగ నీనిచో

శ్యామపరాక్రమక్రమము - భాసిల నుగ్రరణమ్ములోన బూ
ర్ణాహుతి సేతు నారథికు - లంపర నేనొకడన్ శరాగ్నికిన్.

వ. అనునంతలో నకులుండిట్లనియె.

ఉ. వారిబలమ్ము వారు, మనవారి - బలమ్మును మేము మెచ్చుకొం
టారయ నైజధర్మముగు - నందునలేదు ప్రయోజనంబు గా
దే, రణమందు నాయకము - లే తెలుపంగల వీ వితర్కమే
లా, రయమేగి యోపనకొ - లంది వచింపుము సంధి గూర్పగన్.

వ. అనిపలికిన విని గోపాలుండు సహదేవుంగని నీయభి
ప్రాయం బేమన నతడిట్లనియె.

చ. అడిగితివీవుగావున ము - రాంతక! చెప్పెద నాలకింపుమా
యొడబడ డెల్లు సంధికి సు-యోధనుఁ డాలముగాకతప్పదా
చెడుగులు నూర్వురు న్వడి న-శింతురు సేనలతోడ నాజిలో
బుడమిసమస్తమున్ శమన - పుత్రుని పాలగు నేనెఱుంగుదున్.

వ. అని పలికిన సహదేవుని వాక్యమ్ములు విని సాత్యకిప్రముఖ
రథికవరులెల్లరు నభినందించి రంతలో ద్రోవది గోపాలదేవుంగని
దైన్యమ్మున నిట్లనియె.

జంఝూటి—ఆది

ప॥ అన్నా। సంధిఘటింపకుమాన-న్నంతలు జేసిన చెనటులతో ॥ నన్నా॥
అ॥ ప॥ బన్నమందిపగతుర్లకు జానకి తెన్నునంబొందు వడియనర। యన్నా
1. అవబృదమున శుచియగు వేణింగొనియట్లీడ్చినపా- పాత్ములతో॥
2. దుస్ససేను గను-వింతలింతలుగ తునియలై చెదర-గనునంతకు॥
3. కౌరవాగ్రజుని పీనుంగును గ-న్నార ధర్మజుడు నేనుజూతు ॥ మ॥

ఉ. ఓరిమి నీపరాభవము - లోర్చితి జిచ్చోడి గట్టిసట్టులే
తీరున నాఱులెన్నడును దీనికి గల్గదు తోడబుట్టువీ

వారయ కృష్ణని గ[illegible] - [illegible]గ దేకకీసుతే!
చేతో[illegible]యా[illegible] - [illegible]వ సౌఖ్యము నాకె లేని-పోన?

సీ. క్షేమముండు కరుసతి - [illegible] గు
[illegible] - ప్రద్యుమ్ను దావ,
సవ్యసాచియు న[illegible]గ - [illegible] ను సుమాడ.
న[illegible] గను[illegible]ష్ణ - ఆాడినారు.
అంతకుం చాలు [illegible]యు క్షిత్తి
[illegible] - తాత్ములగుచు
గాన నేను సుఖ[illegible] - [illegible]వ్యమున[illegible] జని
పాట లాడించి - యేపడంచి

తే. గీ. కర్ణదుర్యోధనాదు[illegible] - [illegible]ంగి
థారవోయును మిం[illegible]త - త్ఫలమునరుని
గాండివమునకు, భీముని[illegible]దకు, వారి
ప్రతినలును జెల్లు నావనో - రథముదీరు.

వ. అని పల్కు[illegible]నది సాచితవచనమ్ముల నూరార్చి యెల్ల రికడ సెలవంది జలజాక్షు[illegible] కౌటునా[illegible]డరుణోదయమ్మున శైబ్య సుగ్రీవ మేఘపుష్ప లా[illegible]బరగు తురంగములం బూన్చి వైనతేయ ధ్వజ[illegible]బెత్తి [illegible] తెచ్చిన రథమ్మున సాత్యకి సమేతమ్ముగ నె[illegible], కుంతి నంగ[illegible] నూఅడింపుమని పల్కు ధర్మ జాదుల వీడ్కొ[illegible] యొడ నారదజమదగ్ని కణ్వాది మహామునులంగ సమస్కరించి [illegible]యు బారంపువచనంబు లాకర్ణింప వచ్చిన యమ్మహర్షు[illegible] దీవ[illegible]దిసాయంసమయమునకు కుశస్థలమ్ము సేరి యయ్యెడ బట కుటీం మొత్తించి విడిసె కరినగరమ్మున నాంబికే యుందు శ్రీకృష్ణుని రా[illegible] విస విదురాదులంగలసి సంతసించుచుండె



మహాభారతము

శ్రీకృష్ణుని రాయబారము

భైరవి—ఆది

ప॥ శ్రీకృష్ణుని రాయబారచరితము-చెప్పెదనాలింపుడనఘులారా ॥శ్రీ॥

అ॥ప॥ ప్రాకట ధర్మాధర్మనిరూపిత-లౌకికజ్ఞాన సంధాయకమిా ॥శ్రీ॥

చరణము

శౌరి కుశస్థలినుండి కరిపురికే-చనుదెంచిన కృతకాష్టుని డెదురేగి

గౌరవముగా దోడ్కొని చనియర్ఘ్య పాద్యాదివిధులంబూజించెను।

సీ. అర్చించి యుచితాస - నాసీను గావించి

యెల్లరిసేమము - లెఱుగునంత

విదురునిగాంచి గో - విందు డిట్లనియె నీ

యింటికి విందున - కేనువత్తు

నామాట నలకౌర - వాగ్రజుం డాలించి

తగునే! నీతికిని శాం - తవమునకును

వెలియగు నీతగా - వింప నీకనఁ గృష్ణు

డాసుయోధనున కి - ట్లనియె నొత్తి

తే. గీ. పాండుతనయుల దూతనై వచ్చినాడ

కార్యముం దీర్చి యామీద - గారవింపు

రాయబారి ముందుగ దిన - రాదు నీవె

యుంగవే! యన ననియె దు - ర్యోధనుండు.

క. అగుగాకుండును కార్యము
నగధర నాయింట గుడిచి - నాయింటఁ జేసి
తగు కార్యం బెఱిఁగింపుము,
తగునే నీవంటి కీవి-ధమ్ముగ జేయన్.

వ. అనవిని దేవకీపట్టి గాంధారికిట్లనియె.

ఉ. పాండుకుమారు లేవురును - బ్రాణసమానులు నాకు, నీవు శ
త్రుండవు వారి కేగతి హి-తుండవు నాకును నీవు? గాన శ
త్రుండిడు నన్నముం గుడుతు-రో! యనృతమ్మునీవమ్మువోలెగా
కుండునె యంగరక్షతగ - వో, తనుఁ జిక్కి సుయోధనా!

వ. అని సమాధానమ్ము సెప్పి కృష్ణుండు కుంతీసదనమ్మున కరిగి ధర్మరాజాదుల సేమ మెఱింగించి యూఱడించి విదుర గృహమునకుం బోయిన విదురుండును సంతోషంబున నెదుర్కొని దేవోపచారంబుల నర్చించి కాంచనరత్న పాత్రమ్ముల భక్ష్య భోజ్యములు వడ్డించే కేత పూలసురటితో విసరుచుండ బుండరీకాక్షుండు సాత్యకిసమేతంబుగ విందారగించి తృప్తుండై నిత్యంబు బ్రాహ్మణ సమారాధనం బాయింట జరుగునట్లు విదురునకు వరంబిడి యారేయి యచ్చోట నిద్రించి ప్రభాతమ్మున మేల్కొని తనకై వచ్చిన దుర్యోధనాదులం గలిసి విదురహస్తంబు బోకకేలను సాత్యకిహస్తంబాక కేలను బట్టి రాజసభామధ్యంబున కరిగి తనకై యమర్చిన రత్న సింహాసనం బలంకరించి మేఘగంభీరంబగు నెలుంగొప్ప నాంబికేయున కిట్లనియె.

మోహన — రూపకము

ప॥ మానితసుచరిత్రా మా - మా, సత్యవతీపౌత్రా ॥మా॥
అ॥ ప॥ నే నీ కురుపాండవులకు నేస్తముగూర్పగ వచ్చితి

చరణము

1. తమ్ముని కొడుకులు సగపా - లిమ్మని రిమ్మపడ వేని
నెమ్మయి నైదూళ్ళనియు - నిమ్మని రేవురు వచింప ॥మా॥

2. పాలునీరుగలిసినట్లు ♦ వారువీరు గలిసి బ్రదుకు
నేలున గౌరవమ్ము పెరుగు ♦ మేలు నీకు నను లుభయులు । మా ।

ఉ. పెంచితి తండ్రి లేని పసి ♦ పిల్లల, పెద్దల జేసితీవు. నే
ర్పించితి విల్లు విద్దియల బ్రే ♦ మను జూచి బుద్ధులతోడ బాలుగా
మంచితి రాజ్యగర్వ సమమ ♦ ర్యాదవాదుల నీకు ధర్మమే ?
మంచికి జెడ్డగల్గుటకు ♦ మామము పెద్దల? నీవయేగదా ?

ఉ. వారికి వీరికెల్లరకు ♦ భారతవంశమునందు పెద్ద వి
వారయ, ధర్మమెయ్యదియొ ♦ యన్యాయమెంతొ పుణ్యపాపముల్
జేరును నిన్ను, యేరకెటు ♦ జెప్పగ నౌను జెప్పుకొమ్ము నీ
కీర్తి నిల్పుకొమ్మరగ ♦ కేతను దిప్పనిత్రోవనుండుమా.

ఉ. మంచితనంబె చూపుమ గు ♦ మారులనే విసిపించెదనో? స్వతం
త్రించెదవో! యొకించుక మె ♦ దేకొక దారికిరమ్ము, కానిచో
మించును కార్యమెట్లు నిక ♦ మీదను లేదు ప్రయోజనమ్ము చిం
తించినగాని, సంధిపొస ♦ గింపవ యేని కులక్షయమ్మగున్.

వ. మఱియు నో యాంబికేయా ! నీయెఱుంగని పనులు లేవు. వినుము, భారతాన్వయము ప్రియుంబంధ బంధుగులకు హితంబు దెల్ప వచ్చితి వినుము దుర్యోధనుండాదిగాఁగల నీతనయుల ధర్మారంభులై స్వార్థపరత్వమున వంశమర్యాదల నతిక్రమించి మొదటినుండియు నకార్యాచరణమునకు వెనుదీయకుండిరి. అట్టి మోసకులగు నీకుమారుల నీవ మందలించి జగతింగల రాజన్యులందరు నీకు పాదాక్రాంతులుగా జతుస్సముద్రవేలావలయితంబగు సీధరామండలంబేలుటొప్ప దే! ఇట్టియెడ నీ వుపేక్షించుచుండవగు నెడ గౌరవ పాండవులకేగాక భూప్రజల కెల్లం గీడు వాటించిన దురితంబు దెను. కౌరవ పాండవుల యందేరికి దుర్మరణమ్ము సంఘటిల్లినను దుఃఖానుభవమ్ము నీకు గాదే! సమాన విక్రమాఢ్యులగు వీరొండొరుల కారణమ్ముగ నిశితాశుగ

మ్ముల రూపుమాయుట సహింపదగునే! నీ ప్రాభవమ్మును నీతియు శాంతియు నెల్ల రాజులుం బొగడ నంధ కుపుత్రమ్ముల రక్షించుకొనుము నీ పనుపున పదిరెండు వత్సరమ్ములు వనవాసమ్మును. నొక్కయే డజ్ఞాతమ్మును గడిపి యెల్ల చిక్కుమ్ములు నేడుగడయు నీవయని తలంచి ధర్మముగ నర్థ రాజ్య మర్థించు పాండవుల సందేశ మాలించి కులంబు పాడిసేయకుండ గాచుకొనుము. ధర్మము పాపంబునను, సత్య మనృతంబునను నశింపనియెడ ఋషులు పేక్షించుట విలయమ్మునకు మూలము గాదే! కాన వారి తండ్రిపాలు వారికిడి నీభాగ్యము నీవు సపుత్త్ర పౌత్త్రకమ్ముగ ననుభవింపు మెల్లరకు హితంబగు. నిన్నఖిల రాజన్య వరులలో నసమాన వైభవుం జేయుతలంపున ధర్మజుండు దిగ్విజయంబు సేయు ప్రాభవంబున కోర్వంజాలక సుయోధనుండు సౌబలాదులం గూడుకొని కపటద్యూతంబు నెపంబున సర్వస్వము హరించి పై పెచ్చు సభామధ్యంబున పాంచాలి కట్టుపుట్టంబు లొలువ నద్దానికే నీ వొడంబడుట ధర్మజుండు సైరించె సత్యసంరక్షణకై భీమార్జునుల కోపాటోపమ్ములుడిపి కంటనీరొత్తుకొని వనవాసమ్మున సమస్త క్లేశమ్ము లనుభవించియు బంధునాశంబునకు వెఱచి నన్నిట కంపిన సత్యప్రతిజ్ఞుం డగు యుధిష్ఠిరుపట్ల లోభం బుడిగి సోదరసహితంబుగ ధర్మజు నిప్పుడ రావించి మీరును వారునుం బంచి కుడుచుట శ్రేయస్కరంబని పల్క శ్రీకృష్ణుని వాఙ్నైపుణిని సదస్యులెల్లరు బులకాంకితశరీరులై యౌరా! గోపాలుం డింత నెప్ప బల్కునే! యిట్టి నయకోవిదుండును. ధీరుండును నెందేనిగలడే యనుచు నచలాకృతులై యున్నెడ ధృతరాష్ట్రుండును వాసుదేవున కిట్లనియె.

ఉ. అంధుడ నౌట భూవలయ • మాతయు పాండునృపాలుడేలె, గ
ర్వాంధులు నాకుమారు లిపు • డయ్యది యేలుచునుండి, రెట్టిసం

బంధములేదు రాజ్యపది - వాసమంగున నాకికేగతిన్
సంధిమాటెంతయు ? హాతెపక్ష - పక్షిమెఱింగియు నన్ను నల్లురా

వ. అనిపలుక్క సమ్యగ్గణిలి నానాకౌటిల్యమునకు వాసుదేవుం డేవగించుకొనుచు.

కన్నడ—ఆది

ప॥ నీయోసికకొలది చెప్పేవారు లేనేదే నీకటింత విపనామము॥నీ॥
అ॥ప॥ మాయోపాయము లింప నాగదో
మానరా కార్యము బహుదుర్భరమురా నీ॥

చరణము

1 పెద్దవాడవనుచు బల్కినాను డీ - చెడచెవిబెట్టకుమాయకునులజడీ
వద్దుదీర్చివచ్చినపాండవులకు - ముద్దువచ్చినవుడె చంక కెక్కుము నీ
2. రణమో, శుశ్రూషయో పాండవు-లాచరింపగ నున్నారు నీవల్ల
వెనుకముందు లరయకున్న నీకుల-విధ్వంసము గాకుండదిప్పట్లనీ॥

ఉ. సూతుని మైత్రిచే దెగువ - సూపుచు వచ్చిరి గాదె నీతనూ
జాతులు? నాగెకందనుకి; - నాగవు కర్ణుల వేవురన్ బలా
రాతిసుతుండే గూల్చగ గ - లం, డతిమానుమ తేజుండై పురా
రాతిని సైతమం గెలిచి - లావును జూపడె యింక యేటికిన్.

వ. అనిన విని వైచిత్రవీర్యుండు సుయోధను జేరంబిలిచి.

సీ. కల్పాంతరమగు వేళ - గడలిలో వటపత్ర
శయనుడై నిద్రించు - శాశ్వతుండు
భువనంబులన్నియు - బొజ్జలో నిమిడించి
పరిపాలనముసేయు - భద్రమూర్తి
నిరత సంభవజరా - మరణదుఃఖము లెవ్వి
యెఱుగని యోగీశ్వ - రేశ్వరుండు
సనకాదిముని మనో - జలజాతముల నర్త
నముసేయు సచ్చిదా - నందమూర్తి

తే. గీ. పాలమున్నిటినా కట్టి - వలచు మగడు
కమలభవుఁ బొడ్డుతామరం - గన్నవాడు
పార్థసారథి హితుడై - వచ్చెనౌర!
చేయుపనికిఁ బనిగల్గెఁ గు - మార! నేను

క. ఇచ్చెదొ సగపాలైనా
యిచ్చెదొ? నీతోచినట్టు - లిడి పంపుము, ని
వ్వచ్చుని గెలువగలావని
మెచ్చరు మీరెన్న, సంధి - మేలు, కుమారా!

వ. అనునంతలో గాంధారియు సుయోధనుం గని యిట్లనియె.

సీ. తొలుతనుండియు మన - కులమున నిలుచు రా
జ్యంబు కనిష్టకు - టుంబమందె
వినవొ, యయాతిసం - దనులలో జ్యేష్ఠుండు
యదుడు మదోన్మత్తు - డగుట జేసి
రాజయ్యె బూరు న - రపతి, దేవాపి బా
హ్లీక శంతనులలో - మహీపుడయ్యె
శంతనుడాపై వి - శాంపతియయ్యె వి
చిత్రవీర్యుడు నదీ - పుత్రుకుండ

తే. గీ. కడగి పీడనకుని పను - తమున పాండు
నృపతి రాజ్యమ్ము సేయుటే - వెఱుగవొకొ!
ధర్మసుతుడు రాజగుటయే - తగును గాన
చెడక వారలతో సంధి - జేసికొనుము.

వ. అన విని దుర్యోధనుండు దలిదండ్రులం గని.

కాంభోజి—ఆది

ప॥ చెప్పదగిన వారలు గాపునిటు—చెప్పిరిచాలింపుడుమీ ధోరణి॥ చె
అ॥ ప॥ ఒప్పుకొంటినైదూళ్ళిడవారలు—తోడినయటులౌగా దేతలపగ॥ చె

చ ర ణ ము

1. ఎటుగలియును నేడన్యోన్యమైత్రి-యిటపరస్పరాప కారులకు మా
కటకమే గాని లోనిపగలు బ- యలి చెల్మలుగాక మాకు వారికి॥
2. ఈళ్ళయిదింటినొసంగుడంచుమా- రూపాయంబిటుపన్నిరే గాని
కల్లగాక నిజముగాదమకు బా-గంబున్నదనీగతి యాచింతురె॥చె॥
తే. గీ. తమ్మునికు హానించు శా * లిమ్మనేదవు
తమ్ముడగు పాండునరపతి, * దండధర స
మీార సక్రాశ్వినులు తమ్మ * లైరె! నీకు
చెప్పుకొనుటకు సైతము * సిగ్గుగాదె ?
చ. కలనయినం దలంపకను * కర్ణుమునన్ మము బాండవేయులే
గెలుతురటంచు, బెండ్ల మేలు * కీడ్వగజూచుచు నూరకుందురే
బలముగలట్టి వారయిన * బాపురె! వారికి మాకు సంధియా!
నలువురు నవ్వరే వినిన * నాకడ జెప్పక మిట్టిమాటలన్.
శా. ఈకంసారి వచించుమాటలకు నెం * తే జంకుచున్నారు తం
డ్రీ ! కర్ణుండును నేను నానుజులు * న్నిల్వన్ రణంబందు ము
ల్లోకమ్ముల్పయి నెత్తివచ్చినను * గెల్తున్, నమ్ము నామాట లీ
వాకౌంతేయులతోడి సంధివలద * య్యా! నాకమమ్మాటికిన్.
వ. అనవిని గాంధారి కుమారుం గని.

మ ం జ రు లు

విను జరాసంధ హిడింబ కీచక * భీమసేనులు నీన్నపున్
తనయా! యొక్క గురునికడను సహా * ధ్యాయులు మీా రేవురున్
దురమున మీారొకనిచే దక్కన * ల్వురునుం జావగలరని
గురుడు మిమ్ము శపియించెనని వింటి * మఱి వముడిచేత నని
బడ వీవొకడవె మిగిలి యున్నావు * కడకు, నామాట వినుము
దుడుకుదనముమాని పాండవేయుల * తో సంధి జేసికొనుము.

క. అనిన సుయోధను డిట్లనె
జననీ! కురుశాఖ మొదట • జనకుడనయ్యెన్
విను సంధి చేసినను శ
ప్పునొకో వా డిట్లు కలుగ • బోలునె నీకున్?

వ. అనియిట్లు సుయోధనుండు గాంధారికిం గటకటపడుచు భీష్మాది కురువృద్ధులును, ద్రోణాది గురువృద్ధులును, నారదాదిమహర్షులును సంధి కొరకు నెంతయును బోధింప వినకున్న సుయోధనుంగని మధుసూదనుం డిట్లనియె.

హంసధ్వని—ఆది

ప॥ తెలియనేరకున్నావు పాండవుల బలిమినేటి నుండి సుయోధన॥ తె॥
అ॥ ప॥ గెలువజాలు నొక్కడె వారిలో గలవని లెచపదునాల్గు లోకముల

చరణము

ఓడింపడమి మెన్నల్లర విజయం - డుత్తరగోగ్రహణమునాటొక్కడే
తోడు లేని క్రీడికాగ్ది యట్టి తోడ నేవచ్చెద నాలమున ॥ తె॥

సీ. పడగపై గల గాలి • కొడుకు చూపులకెల్ల
భయసంభ్రమంబులు • బాదుకొల్ప
పిడుగులుబడిన కై • వడి బిట్టు ధ్వనియించు
చిందమ్ము గుపడియల్ • సెదర జేయ
తెలివి లేకుండ గాం • డివము చండాంబక
కాండము ల్గురిసి చీ • కాకుపఱుప
పాశుపతాది ది • వ్యశరాగ్ని కీలలు
తవిలి సైన్యాటవిం • దగులబెట్ట

తే.గీ. తెల్లగుఱ్ఱాలు గూర్చిన • తేరినుండి
దండముంగొని నేడోలు • చుండ గ్రీడి
మొనల జెండాడుచున్న ప • ట్టున కొఱలిడి
సంధికావలె నన్నను • జక్కబడదు.

ఉ. తమ్ముని జొమ్ము జీలిచి పృ ♦ థాసుతమాక్యముఁడా బకారి ర
క్తమ్మును ద్రావునాఁడును, స ♦ దస్సకి నీతోడ లాజిలోన భ
గ్నమ్మొనరించునాఁడు నొగి ♦ గావలె నన్నను సంధిగాదు; నీ
నమ్మిన కర్ణుఁడేమియు నొ ♦ నర్పఁగజాలఁడు కౌరవేశ్వరా!

వ. అనిపల్కు మురారిం గని కోపగించుకొనుచు దుర్యోధ నుండు దుశ్శాసన కర్ణ శకునులం గలసి సభనుండి తొలంగి చని దుర్మంత్రంబునకుం జొచ్చి కృష్ణుని బంధింప దలంచి పగ్గములంగొని యొకంతకు నొలగంబునకురా భీష్మ విదురాదు లెంతయు వారింప దలకొన్నను వినక మహాకార్యమ్మున కుపక్రమింపబోవు నెడ గోవిం దుఁడును మందహాసమ్మున గాంధారీనందనున కిట్లనియె.

మోహన—ఆది

ప॥ ననుబంధించెదవా-దుర్యోధన ॥నను॥

అ॥ ప॥ ననుబంధింపగ నగు నాథ కర్తునకు, తెనటివి నీవే చేతకుఁదెగితివి

మి। నన్ను భజింప నెల్లసంసారబంధములు పటాపంచలైపోవు నన పనికిమాలినట్టి నీచేతగలరజ్జువులా నన్ను బంధించునవి ॥నను॥

చ ర ణ ము

భళిరా! యొకనిఁ జేసి నన్నిచట - బరిమార్పఁగదలపోసినాఁడవా తులువా నేఁచిక్కెదననుకొంటివ-దురితఫలంబనుభవింప నంటివ॥

మి॥ పలుగాకివి రాచపాడియెఱుఁగని-పసదాఁబవు నీతో నడువులేటికి కలవారింగూడుకొని రమ్మిఁక-గనుపర్చెదగనుమీనాతమాస ॥న॥

వ. అని పల్కుచు లీలామాత్రమ్మునఁ బట్టహాసమొనర్చె.

సీ. ఫాలస్థలంబున బ్రహ్మ, ♦ వక్షమ్మున
నంబికాపతి, ముఖం ♦ బందు వహ్ని,
పార్శ్వంబుల మహేంద్ర ♦ పౌలస్త్య యమవరు
ద్వ్యశ్వు లాదిత్యులు ♦ నశ్వినులును,

సవ్యాపసవ్యాంగ భుజ * స్కంధములనుండి వాలగాం
డీవ యుక్తులు బల * దేవ నరులు
ఏపున నాయకులై * పెంపుమై వెలుగు యు
ధిష్ఠిరక భీమ మా * ద్రీతనయులు
అఖిలాస్త్రయుతపాణు * లై రామాదులన్ యదు
వృష్ణి భోజాంధక * కౌరవులును
కరముల శంఖ చ * క్ర గదా నిశిత ఖడ్గ
శక్తి ప్రముఖ మహా * సాధనములు
శ్రోత్ర నాసా నేత్ర * సుషిరములందు ధూమ
సహిత పావక శిఖా * సంచయములు
ఘనరోమకూప మార్గములందు ప్రళయార్క
సన్నిభ సత్ప్రభా * సముదయములు

తే. గీ. కలిగి యెంతయు నొప్పారె * నట్టి యగు విశ్వ
రూపముం జూడనేరక * లోచనములు
మోడ్చి రొక్కట భయాన * నద్భుతరసాంబు
నిధి సభాస్థులెల్ల ము * నింగి రంత.

ఆ. వె. తపసి నారదాది * మునులకు సంజయ
భీష్మ కుంభజన్మ * విదురులకును
వనజనాభు డిడియె * దనవిశ్వరూపము
దేటిపాటిజూడ * దివ్యదృష్టి.

తే. గీ అమ్మహాసంకులం బెల్ల * నాంబికేయు
డెఱిగి హరి విశ్వరూప వి * జృంభణం బ
టంచు విశ్వేశుగనుగొన * నభిలషింప
దేవ దేవు డాతని కిడె * దివ్యదృష్టి

వ. అట్లు శ్రీకృష్ణ[illegible] స్తుతించి పరమేశ్వరుం జూచిన కన్నుల[illegible] దివ్యదృష్టి నుప సంహరింపుమని [illegible] తన విశ్వరూపంబు నుపసంహరించి [illegible]మ్ము సేయించి యెల్లరికడ [illegible] నాంబికే యుండు [illegible].

నాదనామక్రియ — రూపకము

ప॥ నీసంకల్పము తెలియ - నేర దేరికైన గాని ॥నీ॥

అ॥ప॥ వాసుదేవ నాకేగతి - వచ్చునోగదా నీకెఱుక ॥నీ॥

చ ర ణ ము

సుతుల నూర్వురంగాంచి — సుఖభోగములనుభవించితి
చితివిధి పాండవులచేత - జేయింతువో నాకు గతియు ॥నీ॥

ఉ. ఓపినయంతవట్టుగ న • యోక్తుల జెప్పితినాలకింప రీ
పాపులు, ముందరానగు న • వారు మొఱుంగరు, పాండవేయులా!
పైపరు వీరి, నీవయిన • సర్వము నీవాగి నిర్వహింపగ
నోపుదు వీవిపద్వనధి • నుండి మఱింకమల్కనొడ్డు జేర్పుమా!

క. అనిపల్కు నంధనృపు వి
డ్కొని సర్వం బెఱుకపరచి • కుంతికి, కర్ణు
దనయురదం బెక్కించుక
జనుచు రహస్యముగ బలికె • సంప్రతి మెయిన్.

శ్రీరాగము—ఆది

ప॥ సావధానముగ నాకర్ణింపుము - బావానీకెఱిగింతు రహస్యము ॥సా॥

అ॥ప॥ యీవుదయించితి వామార్తాండుని కృపచే
గుంతికి కన్యాప్రాయమున ॥సా॥

[illegible]

1. [illegible] గతకవాజుండవు
[illegible] – [illegible] వాదించుతురు ॥

2. కుంతి చేర [illegible] – [illegible] కౌంతేయుడవని
మొంతినోవి [illegible] మునిగానొసచ్చె ॥సా॥

సీ. అనమాన [illegible] – [illegible]
[illegible] – మరములిడగ
బలవిక్ర[illegible] – [illegible]యుసం
[illegible] – తమ్ముబట్టి
వివిధాస్త్రశస్త్రము – [illegible]కిరీటి
[illegible]నైరథా – శ్వములదోల
పాంచాలయూథప – [illegible] వేను
[illegible] – [illegible]లోనర్ప

తే.గీ. నలరి యభిమన్యు [illegible] – దభినసింప
సౌమ్య దభిషేచనంబు – [illegible]తాలుసమున
నీకు జనుగును పట్టాభి – షేక మచట
గావునన్ ధర్మ[illegible] – [illegible]రమ్ము.

క. అన్నలమిన్న, యయోనిజ,
పున్నెమ్ముల ప్రోవు, ద్రుపద – పుత్రిక యమరా
గోన్నతినై పెండిలియగు
నిన్నాఅవభర్తగాగ – నిజమిదికర్ణా!

కేదారగౌళ—ఆది

ప॥ బావాయని పిల్చినయపుడే నీ – భావ మెఱింగితి నందనందనా ॥బా॥

అ॥ప॥ నేవింటిని రవిచేరి, శచీజానికి గవచకుండలములిచ్చినాడు॥బా॥

పెంచి పెద్దజేసిన తలిదండ్రుల - వంచింపుట తగునే నాకొకటికి
కొంచెపుప్రేమాశ సిరులని [illegible] వరదే [illegible] చంద్రార్కము

ఉ. నాడగు విక్రమక్రమము [illegible] ధృతరాష్ట్రపుత్రకుం దా
యాదులలో [illegible] కెక్కువమైన [illegible] మతిమద్యు దలంపనట్టి దు
ర్యోధను వీడి శాత్రవుల [illegible] చెరుకొన్న నీచుఁడన్నా! దా
మోదర! [illegible] నీకిట్టి [illegible] ఛలించి వచించితివా ఇదో?

ఉ. నీదయచేతనే గెలుప [illegible] ఒందుదు [illegible] లాతి దు
ర్యోధనముఖ్యులన్, మఱి [illegible] నమ్మిన, ధర్మసూను దే
గాడగు దేవ, ధర్మమెటు [illegible] గ్గెనటన్ జయమ్మ, దా
మోదర! మోక్షమ్ము [illegible] సూత్రధారివై

చ. తెలుపకుమీ రహస్యము యు * ధిష్ఠిరభూపతి కీవు, కృష్ణ! య
య్యాలఘున కన్న నేమనని, యూతపెట్టెంగిన నంతరాయముల్
తెలుగును నీకు, నాకు దయ సేయుము నాకిదియే వరమ్ముగా
సెలవిడు మింతబోయెద, న * శేషజగజ్జనవంద్య! కేశవా!

వ. అనిపల్కి కర్ణుండు గోపాలుని వీడ్కొని యనుష్ఠానార్థంబు భాగీరథికిం జన నయ్యెడకుం జని కుంతి యేకాంతముగా నతని జనన వృత్తాంతం బెఱుకపఱచి ధర్మజాదులం గలిసియుండు నా కానీనుం డిట్లనియె.

సింహేంద్రమధ్యమము—రూపకము

ప॥ ఇందులకా వనిగట్టుక - యింతదూర మేతెంచితివి ॥ఇం॥

అ॥ ప॥ నందను డను ప్రేముడియుండెం జెప్పవె ? యింతదనుక ॥ని॥

చ ర ణ ము

1. రక్కసి చేత ఘటించితి-వొక్కట కన్నకుమారుని
యక్కటికములేక గంగ - కర్పించిన గొడ్డురాల ॥ఇం॥

2. జాతిచెడినెం [illegible] - సూతకర్మము ల్గాంచితి
నీతిశౌచకర్మమ్ములు [illegible] - [illegible]నేరము చాల్జ ॥౨॥

ఉ. కన్నులు [illegible]లమం[illegible] , [illegible]శక్తిలినున్న కూననో
నన్న[illegible] [illegible] , [illegible] [illegible] వచ్చితి
తెన్నన [illegible], [illegible] యెటుగని నీకు బుట్టుటన్
వన్నియు [illegible] [illegible] [illegible]మ్మరవయ్యె గర్ణుడున్!

ఉ. పాతకమేమొ? [illegible] [illegible]కు నోచని నేడు నీతనూ
జాతుల [illegible] [illegible] నోచెదనెట్లు? కర్ణుడే
జాతికి[illegible] [illegible] [illegible]మ్యాసు నీక [illegible] నా
రా! తలవంపుమాలి [illegible] మ్యాగదా రవిగన్న వానికిన్?

ఉ. కొడుకు లరణ్యము [illegible] గూటికి గుడ్డకు మోమువాచియుం
జెడి పగవారికొంపలకు * జేరిరి, వంతియెగాని చెప్ప వె
న్నడిది; యుధిష్ఠిరాదులకు - నావలనంగలనం బ్రమాద మొ
క్కడఘటియించునో యనియె-గా! యిటువచ్చితి నన్మఱల్పగన్

ఉ. దోసమటంచు సూతయును దోచక గన్న కుమారు గంగపా
ల్జేసినదానికిన్ గదన - నీదు సహోదరులన్ వధించుటల్
దోసమటంచు నీమదికి - దోచెనె, యేదెటులైనగాని సం
భాసితసద్యశమ్ము గొన - స్వామిఋణమ్మునె తీర్పనెంచితిన్.

క. విను ధర్మజు చెంతకు నా
జననరహస్యమ్ము దెలుప - జనకుము, రాధే
యుని పూతజీవితము జెఱ
చినపాపము దాన నీకు - జెందుగదమ్మా!

చ. జలముల ద్రోయగాబడి వె - సన్ జనయిత్రికిగూడ భారమై
నలువుర జుల్కనౌటకు మ - నంబున గుందను, పెంచి పెద్దగా
సలిపిన రాధ, నంగవిభు - సల్పె సదా మనసిచ్చి మిత్రుడై
యలరు సుయోధనుం బ్రమ - ద మందగ జేయుగ గుందుకై వడిన్.

వ. అని పల్కి యర్జునుం దక్క దక్కిన నీకొమరులు యుద్ధమ్మున నాచేజిక్కినను జంపనని పల్కి కుంతికి నమస్కరించి వీడ్కొని నిజనివాసమ్మున కరిగె. నట శ్రీకృష్ణుఁడును గౌరవసభా విశేషమ్ముల ధర్మజాదుల కెఱింగించి రణోత్సాహులం జేసి ధృష్టద్యుమ్నుని సేనానాయకుం బొనర్చి ద్రుపద విరాట సాత్యకి ప్రముఖుల దండనాథులుగా నొనర్చి యుద్ధభేరి మ్రోయించె నంత పాండవులు మంగళతూర్యారావమ్ము లెసఁగ నాంగికమాంగల్య సూచకంబులు సేకొనుచు సైన్యసమేతమ్ముగ గురుక్షేత్రంబుం దఱియం జొచ్చి హిరణ్వతీనదీతీరమ్మున స్కంధావారంబు లేర్పరచుకొని యందు విడిసిరి. కౌరవులును సైన్యసమేతమ్ముగ నాకురుక్షేత్రమునకుం జేరి యొక్కరమణీయ ప్రదేశమ్మున విడిసిరి.



మహాభారతము

ప[illegible]రణము

అ[illegible] — ఖండగతి

ప॥ చక్రధారణకై – [illegible]మీ [illegible]కము
జననమొందినయందుకు – [illegible]మలారా ॥చ॥

అ॥ప॥ విక్రమాసూను డమ – [illegible]సూనుడు
త్రివిక్రమ ప్రతిజ్ఞ వి– [illegible]ంగ చేసిన మహా ॥చ॥

చ ర ణ ము

గాంగేయు నాధిపత్యమున కౌరవ సేన–
కదనమేదిని నిల్చెను – యుద్ధసన్నాహమున
సంగరారంభులై సైన్యాధిపతిగ పా
ర్థదుని గావించి ని – ల్చి[illegible]వందనములు ॥చ॥

సీ. తన్నర్ధరథు జేసె – నన్న రోసమున రా
థేయుండు భాగీర – థీసుతుండు
దురమునం బనుడా – శరశరాసనముల
జేముట్టనని బాస – జేసెం గినిసి!
సమరమం దేయెడం – జరియించినం గాని
యస్త్రసంఘాతమ్ము నందకుండ
సంజయుం గరుణించి – సాత్యవతేయుండు
నిలిపె యుద్ధవిశేష – ముల దెలుపగ

తే. గీ. నాంబికేయుని పొంత, న - త్స్యాహ్వయమున
ధర్మజుం డాయుధము లి - డ్చెగాన బెట్టి
చేతులు మొగిడ్చి భీష్ము - చెంత కేగ
చుంటగని సోదరుల్ వెంట - వచ్చిరి.

బిలహరి — ఆ

ప॥ అన్నా! పోదువిదేమివిపరీతమాయు మా కెందుదేగదలంచితి॥ వన్నా॥
అ॥ ప॥ వెన్నుచూపు టెన్నడు మా కులమున
నున్నె? రాచరికంపు ధర్మమే॥ యన్నా॥

చరణము

తాతకుభీతిల్లితివో, ధన్వ - శంసలకుమాళ్ళ విఖ్యాతి కోరితివో!
గౌతమునకు వెఱచితివో! ద్రోణుని
కంపించితివో కల తెఱంగు చెప్పుమన్నా?

ఉ. కౌరవసేనగాదు త్రిజగమ్ములు పైబడుగాక పోరిలో
శూరతమై జయింపగల * జోదులు నీయనుజన్మ; లేటికిన్
ధీరత గోలుపోవ? నల * తిం గనరే? నగరే విరోధు లీ
తీరుదలంచి, శౌరికిని * దెచ్చెదవే తలవంపు, లగ్రజా!

సీ. పడరాని బన్నము * ల్పడిన పాంచాలి నిం
తటదిక్కుమాలిన * దాని జేసి
భువనమ్ములేలు త * మ్ముల బాహువీర్యసం
పదలట్టెతుదముట్ట - వమ్మొనర్చి
సాయమై వచ్చిన - సకల దేశాధీశ
పాళికెంతయు దల - వంపుగూర్చి
కడలెల్ల పేర్వాసి - గాంచిన భరతాన్వ
యపు గౌరవము మొద - లంట జెఱచి
తే. గీ. చనదవా పరిహాసభా - జనముగాగ?
పాఱుబోతుదనమ్ము సూ - ప మనయింటి

కుక్కలకు నైవలేమ. ర - మ్మక్కుమార
కమ్ము; దెగటార్పుమన్న! శా - త్రవచయమ్ము

ఉ. అనవిని మాఱుపల్కక యమాత్మజుఁడేఁగెనెసన్ మురాంతకుం
డనగను గొంటినీ మనసి - యాశయమున్ గురువృద్ధవీరుల
న్గని ప్రణమిల్లి యానతుల - గైకొనఁబోవునటంచు, ధర్మనం
దనుడును గేలుమోడ్చుచుఁ - దానుగాంగుపాలికిఁబోయి యిట్లనున్

శ్రీరాగము—ఆది

ప॥ నమోస్తుతే గాంగేయాయ, జగత్త్రితయ గేయాయ పితామహాయ
అ॥ నమోనతాంఘ్రికమలాయ త్రిలోకమద్ధ్య కాయసత్య వ్రతాయ
భవతే

చ ర ణ ము

సకలాశ్రిత రక్షణధురీణాయ-సమరనిజిత భార్గవరామాయ
ప్రకటచాపకళావిశారదాయ - భరతాన్వయదీపాయ భీష్మాయతే

చ. ప్రియమున తండ్రిలేని బసి - బిడ్డలవెంచితి నింతదనక వి
ద్దియ లెఱింగించి మన్చితివి - తిన్నగ బెద్దల జేసినాడ వ
న్వయమున బుట్టినేటికిర - ణంబుగావున నీయనుజ్ఞనే
గయికొనవచ్చినాడ నల - ఘా! నినుమార్కొనిపోరొనర్పగన్.

ఉ. తాతవు, మేముమన్మలము - తప్పకవచ్చెరణమ్ముసేత, నీ
చేతలు దీవనల్వడసి - శీఘ్రముగెల్తురిపువ్రజమ్ము నీ
వాతెలగట్టిడాను. పగవారముగాముగదా! సమాను లీ
జ్ఞాతులు, పోరిలోజయము - గాంచగదీవనలిచ్చి పంపుమా!

వ. అనవిని గాంగేయుండు ధర్మనందనుం గని

క. వచ్చితివి నీకు మేలగు
నచ్చినమనుమడవు నాయు - నా! రాకున్నం
జెచ్చెర శపించి చంపుదు
నచ్చుపు ప్రేముడిని వేడు - మావర మిత్తున్.

వ. అనిన ధర్మజుండు

చ. వలసెకి దేమి? సర్వము భ • వత్కరుణాపరతన్ లభించె, నీ
వలఘు పరాక్రమక్రమున, • నాయువునూడిన నాడెగాక ని
న్గలన నెదుర్చువా డెవడు? • గావున వేడున దేమి? పోర ని
న్గెలుచు నుపాయ మేమొ యెఱిఁగింపుము నాకిపుడో పితామహా!

వ. అనిన విని భీష్ముండు సస్మితాస్యుడగుచు ధర్మజుం గని నాయనా! నాచేత నాయుధంబున్నంతదనుక పద్మజునకేని వధింప శక్యంబుగా దిప్పటికి కేగుము, క్రమ్మఱ నేతెంతువుగాక యనుడు ధర్మపుత్రుండు ప్రణమిల్లి వీడ్కొని ద్రోణుని పాలికిం జని.

శ్రీరంజని—రూపకము

ప॥ గురువర్యా! యిదే శిష్య-పరమాణువు ప్రణమిల్లెను ॥గురు॥
అ॥ ప॥ కరుణ నాకు జయము-గల్గునట్లు దీవింపుము ॥గురు॥

చరణము

1. మీపై జూపగనాయెను - మీకడ నేర్చిన విద్యల
నైపందగు నీ చూపఁ - చాపము వీరాగ్రగణ్యా ॥గురు॥
2. సురలకేని గెల్వ దుర్వ - సుతయు సాధ్యముగాదన
నరమాత్రుల మేగతి నిలు - వరింపగలమో తెల్పుమ ॥గురు॥

చ. తనయునికన్న నెక్కుడగు • తద్దయు బ్రేముడి మమ్ము జూచి తీ
వనఘ! కృతఘ్నత న్నయిపు • మాశయెగాని నినున్ జయింప మే
మన నొకపాటివారమె? ద • యామతి నా కెరిగింపు మేగతిం
బనివడి నిన్ను గెల్వగల • వారము? లేనెడ గెల్వనేర్తుమే?

వ. అన విని శరగురుండు యానందించి.

ఉ. మంత్రివిదై మఱిందియయి • మాధవుడే పెనుప్రాపుగా. మ
మ్మింతగ వేసనేటికి? జ • యింతువు నీవ, సమస్తమేదినీ
కాంతుడవై చెలంగుదు వ • ఖండ రమావిభవమ్ము మీఱ నీ
వంతున కేర్పడెన్ జయమ • వశ్యము మేమన నెంత పోరినన్.

తే.గీ. కాదు నిటలాక్షునకును న - న్నలవ గెల్వ
వినుము! వినరానిమాటను - వింటినేని
యస్త్రసన్న్యాస మొనరింతు - నట్టిపల్కు
వాడు సత్యవతుండు గా - వలయునయ్య!

వ॥ అనవిని కౌంతేయాగ్రజుండు సంతసించి కృపుడు చిరంజీవి యగుట వధ్యుండుగామి యాతనికడ సెలవంది శల్యుని యనుజ్ఞ వడసి, కౌరవసేనం దేతెంచి పాఱజూచి నాపక్షమున యుద్ధము సేయనెంచు వారిందెవరేనియుండిన రండు, వారిని నాతమ్ములట్లం జూచుకొందు, నని పలుక నిజసేనాపమేతమ్ముగ యుయుత్సుండు ధర్మనందను బలమ్ములం గలసె నంతలో శ్రీకృష్ణుడు కర్ణునికడకుం జని.

సరస్వతి—ఆది

ప॥ పార్థపముని నిన్నాగాం గేయుం-డక్షరఘుఁ జేసినా-రాధేయా॥ పా॥
అ॥ ప॥ వ్యర్థము కోరఘుఁ జేసినీకు తల-వంపు దెచ్చే నేనిపుడు నిన్నాడ॥ పా॥

చరణము

దీన నీకు లోటేమియును లేక-గాని లోకువగుదు వెల్లరకును
మానధనుడవిదిచాలదా నీకుమార్గ మొండు తెల్పెదనాలింపుము పా

చ. అతనికి నీకు గయ్యమగు - టన్న నసంభవమౌను, జాహ్నవీ
సుతుడు గతించుదాక నిజ - సోదరతమునందు నిల్వ మీ
గతిఁగ దీర్చుకొమ్మదియు - గాక సహాయ మొనర్చినట్లగున్
హితమతిఁ బాండవేయుల కిఁ-దేగతి మాతృఋణమ్ము దీర్పగన్.

వ. అనిన విని కర్ణుండు నెమ్మనంబున

శా. ఏ నా భీష్ముని చేత గూలుటయొ! కా - దే నిన్ నదీనందనుం
డే నా చేబడుటో తటస్థముగ నె - ట్లైనిన్ సమాధానమే
యా నీ మాటలు మాని కృష్ణునకు న- న్నన్యక్తుగా నెంచెనో!
కానిమ్మాతని మాయలో బడుటకుం-గర్ణుండు మాధుండొకో!

వ. అని తలంచి వాసుదేవున కిట్లనియె.

శా. యావచ్ఛక్తియు ధారవోసితివి నన్నాపార్థులం జేర్పనా
భావం బాపని సమ్మతింప దిక బావా - కౌరవాధీశుపాల్
గావింపంబడె నా శరీర మనిలో - గాల్వెట్ట కేమున్న నా
కావం తేనియు లేదు కోపము మహా - త్మా! జాహ్నవీపుత్రుపై.

వ. అనినవిని మాధవుండును.

శా. నిన్నీ హస్తిపురాధినాథు సలుపన్ - నేఁ జేయుయత్నమ్ములీ
వన్నింటి నిష్ఫలమ్మొనర్చితివి నా - యం దేమియున్ లోటులే
దెన్నం డాఢ్యుని చేతిలో మడియు వా - రీ భీష్ములున్ ద్రోణులున్
మన్నీలుండలపోయిరీ యెవడో - కర్ణా! యంత కృష్ణుండనన్.

వ. అనిబల్కి కృష్ణుండు కౌంతేయుల జేరె నంత స్వపరిపాలి తంబగు కౌరవసైన్యంబు భీష్మునకు నగ్రమ్మునై నిలిచి సింహనాద మొనర్చి శంఖమ్ము పూరింప కృష్ణార్జునులు పాంచజన్య దేవదత్తం బుల పూరించి దెసలు చెవుడు పరచిరి. పిమ్మట యుద్ధప్రారంభసమ యంబగుటయు గపిధ్వజుడు గాండీవధారియై గుణంబు సారించి బాణ పాణియైయున్నంత హృషీకేశుండు రథం బుభయసేనా మధ్యంబు నకు గొనిచ్చి నిలిపి ప్రతివీరు లెల్లరంజూచి గుడాకేశుండు స్వజనసంహారంబునకు శంకించుచు మోహాక్రాంతుండగుచు జగన్నాథున కిట్లనియె.

భూపాల — చతురశ్ర

ప॥ బంధుజనుల బరిమార్చి దేవేంద్ర- పదవికైన రానమ్మనేనొల్ల॥బ
అ॥ప॥ బంధునాశముకన్న-వేఱొండుపాపమున్నె కృష్ణా లోకేశ్వర॥

చ ర ణ ము

తాతతండ్రులన్ మామలన్ సుతులదమ్ములనన్నగూల్చునాపంటి
పాతకునకు పరలోక సుఖమ్ములు వచ్చునెట్లుచెపుమాతమ్మికంటి
సీ. శుభయశమ్ములం - దున్న బాంధవులు స
చ్చుట కియ్యకొని లావు, సూపి చంపి

యావల మెచ్చుదురు రా - జ్య సుభోగములు కాక
గోనుకన్న బిచ్చపు - గూడు మేలు
కులనాశనము సేయు - కులధర్మములడంగు
కులధర్మహీనులే - గుదురు నరక
కూపమ్మునకు; నిట్టి - క్రూరకర్మ మొనర్ప
సమ్మతింపదు నామ - నమ్ము కృష్ణ !

తే. గీ. అని విషాదమ్ము గరుణయు, నచ్చపడగ
బాణబాణాసనమ్ముల - న్వదలి కంటి
నీరుదొరగ రథమ్మునం - గూరుచున్న
వాసవకుమారుతో శౌరి - పలికె నిట్లు

ఉ. శూరులు నవ్వరో? నిను - జూచి ధనంజయ! సద్వివేకివై
పోరి జయమ్ము గాంచి, యశ - మున్ గడియింపుము, నిత్యుడాత్మ; డె
వ్వారును జావుపుట్టుకలు - బొందవు నీవు నిమిత్తమాత్రమై
వైరుల గూల్చు మిక్కుటిక - పాపము పొందదు నిన్ను ఫల్గునా!

వ. అని పల్కుచు దత్త్వజ్ఞానోపదేశంబు సేయం దలంచి యిట్ల నియె.

ఆనందభైరవి — చతురశ్రగతి

ప॥ వినరా తెలియగ వివరించెదనీ - కాత్మబోధవార్తా పార్థా ॥వినరా॥
అ॥ తనువులు బుద్బుదములపోలి: నిత్యములుగావు నిజమాత్మ నిత్యుడు
1. చెఱుపదు చెడదీపురుషుడున్నవా - డు పోతమునకై మెఱసితును
చెఱుతువీవు చెడుదురు శాత్రవులని - చింతింపకు మోహియై ధనంజయ॥
2. రణముత్తమ ధర్మము రాజులకును - గానియుద్ధము మోక్షపదమ్మగు
అనుమానింపక లెమ్ము సంగ్రామ మొనరింపుము మేలా వీరాగ్రణివి

సీ. అవ్యక్తరూపుడ - నై పూసలందు దా
రము వోలె సకలభూ - తముల యందు
జగములన్నిటికి బీ - జము మాదియాంతము
నన్నెఱుంగుటయె జ్ఞా - నం బనబడు

నా నిర్మితము కర్మ - గాన తత్ఫలకాంక్ష
నెడసి నాయందె క - ర్తృత్వముంచి
యనహంకృతియు నిష్ప్ర - హత్వమ్ముగలిగి గె
లుప్పడుల సమబుద్ధి - నుండు వాని
తే. గీ. కే విచారమ్ము నంటదో - యీ కిరీటి!
వివిధకర్మఫలమ్ము ల - ర్పించి నాకు,
నను శరణుబొందు. మట్లేని - నిను సమస్త
పాపములనుండి తొలగించు - వాడ నెమ్ము.

వ. ఇట్లు పల్కుచు వివిధప్రకారంబుల విజయుండడిగిన వానికెల్ల సముత్తరంబు బిడి యింకను మనసు కసటువాయకున్నం గని విశ్వరూపప్రదర్శనం బొనర్ప దలచి సవ్యసాచికి దివ్యచక్షుర్దానం బొనర్చె.

సీ. తనయందు దేవగం - ధర్వాది ముఖ్యులున్
సచరాచరంబైన - జగము దోప
మకుట కేయూరాది - మహిత భూషా రాజి
తెనరఁ జక్రాద్యాయు - ధములు వెలుఁగ
రవి సోము లక్షులై - దివుర దంష్ట్రాకరా
ళంబులై మీరు ము - ఖ బులలర
నారదాదిమునీంద - వారమ్ము తగుజుట్టి
ప్రస్తుతించుచు బరా - బరులు సేయ
తే. గీ. భూ నభో దిగ్దిగంతర - స్ఫూర్తినొప్పి
పావకజ్వాల లోకట వె - ల్వడు నిజాస్య
గహ్వరమ్ముల భీష్మాకృ - తులు సొలుగ
విశ్వరూపమ్ము సూపె నా - విజయునకును.

వ. అట్లు సూపి వెఱగంది ప్రస్తుతించుచు నిలిచిన బలారికుమారునిఁగని.

శా. నే లోకత్రయకర్తనయ్యు నగునా - తీవందనా! యెల్లర
న్నాలో జేరుచుకొంచు భీష్మముఖ్యుల్ - నాచేతనే చత్తురీ
శ్రీ-నీవు నిమిత్తమాత్రుడవు నై - లెమ్మాజి గావింపు మిం
కే రా జాలము? గెల్పు నీకిఁకుట మ్మే - యీ నాతలం పర్జునా!

వ. అని పల్కి వ్యాకరయసంచలత మాన్పి విపరీతుల జ్ఞానోపదేశం బొనర్చి విశ్వరూపం బుపసంహరించి, విజయుని సమరోత్సాహుంగావించె నంత యుద్ధ ప్రారంభ మగుటయు సింహనాదంబులకు దోడు శంఖరావమ్ములు చెలంగ నుభయసైన్యంబు లతి విశదప్రాహంబులంబన్న కొని యురవడించి పోరాడునెడ సముద్ధత వేదండతుండ శౌండతుర గాలాలాజల రక్తధారాపరిసిక్తంబై సంగ్రామ ధరణీరజంబడంగ నసంఖ్యాక బాణపాతంబున సూర్యబింబంబు మఱుంగై చీకట్లు గమ్మ, ధర్మ భీమార్జున నకుల సహదేవ ధృష్టద్యుమ్న ఘటోత్కచాభిమన్యు ద్రుపద విరాటాదులును భీష్మ ద్రోణ కృపాశ్వత్థామ దుర్యోధన దుశ్శాసనాదులును తమతమ బలంబులం బురికొల్పుకొనుచు ఘోరమ్ముగ బోరాడుచుండ నుత్తరుండు మున్నగువా రెందరో లెక్కకు మిగిలి వీరస్వర్గ మలంకరించుచుండ నడుమ నడుమ భీష్ముండు విజృంభించి పాండవసైన్యంబులపై బడి కాల్చిచ్చు మచ్చు వంతగులం బెట్టుచు నేకిరం దేటి చూడరాక చిత్రగతుల యుద్ధంబు సేయుచు మూడవ నాటి యుద్ధంబున కోటిసూర్య ప్రభాసమానుండై ప్రళయరుద్రుండన నరివీరుల నిరంతర చేయుచు కృష్ణార్జునులపై బెడిదమ్ములగు వాలమ్ములం గురియించుచు చిట్టలయించు నంత దనుజాంతకుండు తలంచి నంత నాత్రమ్మున సన్నిహితంబైన సుదర్శన చక్రమ్మును దక్షిణ కరంబున నమర్చి పగ్గంబుల నొగల నాడిచి.

కళ్యాణి—ఆది

ప॥ నగధరుండు స్యందనము పై నుండి-యొగసి ధరకు గుప్పించి లంఘించె

అ॥ గగనభాగ మెల్ల నిండుకుండల-కాంతి పుంజ మెంతే నిగప్పికొన॥

1. అవనియెల్ల గంపింప–లలిత పీతాంబరం–బు చెఱఁగు మూలిసాడఁగ
సవిరళముగను శ్వేతచ్ఛన్నవర–థాంగకోచులుతుఱంగలింపగా। న

2. ప్రేగన్న లేళ్ళగమివోలె శత్రుభూమీశులు నిశ్చేష్టులై సూడ
వెలవెలబడఁ జయుండు భీష్మ కుంభీంద్ర పైనఁ ఱుకు యదుసింహుండవై

మ. నను వృద్ధుండగు జామదగ్ని యనుకొ–న్నావె మోఁ చాలింపుమె
క్కని మేషమ్మున చక్రఘాతమున జక్కం జేతువన్నన్, సుయో
ధను ద్రోణాదుల నెల్లసైనికుల నా–ధ్వత్యమ్మునన్, సుయో
ధను నేఁడే యభిషిక్తుఁ జేయుము మహేం–ద్ర ప్రాభవంబేర్పడన్

తే గీ. జనకు డొకవేళ నీకు స్వే–చ్ఛా మరణ మొ
సంగెనుగదా యటంచు లో–బొంగె దేమొ
సంతసింపకుమీ సుద–ర్శన రథాంగ
మిపుడు నీపని దీర్చు మి–న్నేటికొడుక

వ. అనిన శాంతనవుండు చేతులు జోడించి దేవా! లీలా
మానుషవిగ్రహా!

శుద్ధసావేరి—ఆది

ప॥ అంతకన్న వలసినదేమున్నదివచ్యుతానుగృహీతాస్థుని జేయు॥ మం॥
అ॥ ప॥ యెంత వారికిలభించునిట్టునీ–యంతవాని నెదిరించికడతేరు ॥ టం॥

చరణము

వీరమాతయను యశముందెను భా–గీరథీ దేవి నాతల్లి నేను
నారాయణ శంతను భూపతియెంత–గుణబు తపంతుడయ్యేనీనాడు। అ

గీతమాలిక

అట్లు జమదగ్ని నందను నాశ్రయించి
నేర్చినట్టి నా యీ ధను–ర్నిగమమెల్ల
భువన విఖ్యాతమయ్యె నా–భవము పావ
నత గనెన్; సద్యశమ్ము మి–న్నంటె కృష్ణ!

ధర్మమూలకమైన వే - ద ప్రపంచ
మంతయు తెలియుండగిన వాడ - వౌదు నీవు
విజయునకు విజయమ్ము గ - ల్పింప దలచి
సమరి మొనరింపనని ప్రతి - జ్ఞం బొనర్చి
నాడవేగాని; యుద్ధ మ్మొ - నర్చ తలపు
పరలుచో నీకు విశ్వరూ - ప ప్రదర్శ
నమ్ముతోడ భారతసంగ - రమ్ము ముగియ
వలసినది; యాని సేత కు - పక్రమించు
చింతయు మదీయశౌర్య వి - క్రాంతి కొరకట
నోహటించు ధనంజయు - బాహుబలము
వనజనాభుండు దక్క- జాం - తనవు గెలువ
జాలు విల్కాడు లేడు - ముజ్జగములంద
టన్న సద్యశమ్ముం గూర్చ - నభిమతంబా?
శిష్టరక్షణమ్మును దష్ట - శిక్షణమ్ము
నీపనులు గాన నేవవి - నీతు డైన
కౌరవేంద్రుడు పక్షమ్మున - గయ్యమాడు
కారణమ్మున దుష్టుని - గాంచి
చంప నుంకించితో సున - ర్శనము నిడిచి
రిత్తగాకుండ నాకంత - ముత్తరించి
నెమ్మి నన్ను నీలోగల్పు - కొమ్మనంత!
అవ్యయానంద! గోవింద! - హరి! ముకుంద!

వ. అట్లుపల్కుచున్న తలో నర్జునుండు రథంబుడిగ్గనుఱికి దీర్ఘ బాహువుల న్నాచివిశ్వంభరు గుచ్చిపట్టి రసావేశంబున ముందునకుం బోవ నుంకించు గోపాలు నీడిగిలంబడి నిలువం బెట్టె యిట్లనియె

యమునాకళ్యాణి—ఆది

ప॥ కరుణానిధి శాంతింపగదే-యీగాకయ్యమాడు సంరంభ ముడిగివడి
అ॥ప॥ హరిని వేరణ మొనరించిపచో-సాగునెయా పదునాల్గులోకములు

గీతన్నిప్పుడె [illegible] — [illegible] గాలుసేయుగదా ||గీ||
చేసి [illegible] — [illegible] త్రివిక్రమునౌల్లసేయుకము

ఉ. [illegible] — [illegible] చేసెదుకీరు నీవదే
మాతపృగా [illegible] — [illegible]! [illegible] విక్రమించుటల్
[illegible]! [illegible] — చే [illegible] కైస్తనే! యుప
[illegible] — [illegible] నమ్యతా!

చ. [illegible] — [illegible] హిమ్మత [illegible]
[illegible] — [illegible] ముగాదొకో? యంతమాత్రనే
[illegible] బూనితివి — తో యజనాథ! యదేటినాయమో
యరయుము. నాత్యకిం మనివి — నట్టిక ముందున కేగి తేనియున్.

వ. అని పల్కు సవ్యసాచి సమయజ్ఞతా పరిజ్ఞానమునకు శౌరి సంతసించి యతనికి బ్రియుమ్ముగా నిట్లనియె.

ఉ. ఆతడు నీవునున్ సములె — యందుం గేనెపు డొప్పుకొందు, నీ
తాతగదాయటన్న దయ — దాల్చెద వంతగ, నొవ్వగొట్ట ఢ
వాతడు నీవయిన్నెఅప — డక్కటిక, మ్మటుగానజక్రము౦
జేత ధరింపగా వలసె — సేయుచ దేమిక నూరకున్నచో!

వ. అన విని యజ్జనుండు.

శా. ఈయుత్రేప్షలు నే నెఱుంగనివి కా — వీబాంధవ శ్రేణితో
నేయుద్ధం బొనరింప గొంకుటయు నం — తే గీత బోధించి నీ
వా యజ్ఞానము వాపుటల్ గడ చెనా — కాలాటి కారుణ్యమే!
హోమెం దావక వివేకమస్ఫురణమే — పోల్కన్ సమర్థింతువో.

ఉ. చిన్నతనంబునందు చెయి — చేతుల నెత్తి యితండనుమ్మ మా
యన్నలదమ్ములన్ బెంచె — నందర గావున నొక్క వేళ మా
యున్నతి గోరు నీతనికి నుండిన నుండగవచ్చు బేర్మి, నా
కెన్నగలేదు భీష్మని ప • యిన్ దయ నిక్కము దాపనేటికిన్!

వ. అనిపల్కి గోపాలు నొగ లెక్కించి దేవదత్తంబొత్తి భీష్మదు లగ్గింప సవ్యసాచి సమరనైపుణిం జూపె.

శ్రీ

మహాభారతము

భీష్మపతనము

హంసధ్వని — రూపకము

ప॥ వినుము భీష్మపతన కథా – విశేష మొకింత మీకు ॥విను

అ॥ ప॥ విన విన భారత మ్మొక – పులకరింప జేయు వినుము ॥విను॥

చరణము

జనకునకై యతడు బ్రహ్మ – చర్యవ్రత మూని
తనునమ్మిన దుర్యోధను – తరఫు నయ్యమాడబూని ॥విను॥

సీ. తనదు తాటిసిడంబు * తళతళ మెఱయ నా
ల్గవనాటి రణమున – గంగకొడుకు
ద్రోణశారద్వతా – దుల గూడుకొని పార్థు
పై బడునంత సౌ – భద్రు డలిగి
తన్నడ్డి పోరు నా – దెన్నగానక కొంత
వడికి వాసవపౌత్రు – గడచి సవ్య
సాచితో డీకొని – సమరం బానర్పని
వ్వెఱపడి నూచి రె – ల్లరు నిరుదెంస

తే. గీ. ద్రౌణి భూరిశ్రవులు శల్య – [illegible]వయు చిత్ర
సేను లౌరకవెట్ట నభిమన్యు – [illegible]వి బడగ
నగుచు గురుపుత్రు నురమేసి [illegible]ఱికి చిత్ర
సేనుధనువు, భూరిశ్రవు – సి[illegible]యు ద్రుంచె.

వ. అట్లు పెక్కండ్రతో బోరాడు కుమారుం గని విజయుం డార్చి వారిపై జిలుకటమ్ములు గురియుచో గురు కృప శల్య కృతవర్మాదులైన కేయులును నాపృదేసు వేల రథమ్ములతో దిగస్త్రలును గవిసి సౌభద్రుం బొదివ నయ్యాది గని ధృష్టద్యుమ్నుడు శౌర్యోద్రేకమ్మున దీపింప గవియించి వారిం దాకిపోరుచు శల్యతనయుం గూర్చి శల్యునితో యుద్ధము చేయుచుండ నంతలో దనకు తోడువచ్చిన పిన్నతండ్రులం గలసి సౌభద్రుండండఱ కన్నిరూపులై శాతవులంగూల్చుచుండె నట్టియెడ గద సారించుచు దీవ్రకోపుండై భీమసేనుండు కురుసైన్యంబుపై బడి చంపగూడుచు కదనోత్సాహం బీనుగు పెంట గావించుచు, ధార్తరాష్ట్రుం బెక్కురం గూల్ప కురుసైన్యంబు చెల్లాచెదురై పాఱుచుండ దుర్యోధనుం డొక్కండ భీముందాకి మూర్ఛిల్లె. నంతలో నరకాసుర కుమారుండగు భగదత్తుండు తన మత్తగజమ్మును పాండవ సైన్యముపై బఱప నయ్యాది పెక్కండ్ర యోధులం జదిపె నంతలో ఘటోత్కచుం డంతకాకారుండై యుద్ధాగమన దుర్వారంబగు నొక్క వారణం బెక్కి భగదత్తుపైబడి పొదవి యాతనినింబలాయితుం జేసి యాచార్య ప్రభృతులపైబడి నొప్పించుచో భీష్ముండు వెఱచి నాటికి పోరు చాలింప నాజ్ఞాపించె. నిటు సమరం బతిఘోరంబై చూపట్ట క్రమమ్మగ తొమ్మిదవనాటి యుద్ధమ్మున భీష్ముండు ప్రళయరుద్రుని భంగి మూర్తిభవించి వివ్వచ్చు నొప్పించి పాండవసైనికుల గొఱియమందలంబోలె బోలుచుండె.

చ. పుడమి వడంక, దిక్కరులు * మ్రొగ్గతిలంబడ, జచ్చె జచ్చె భీ
ష్ముడనెడి పేరెలుంగు దివి * ముట్టగ, చక్రముచే ధరించి కృ
ష్ణుడుతికి తేరినుండి రిపు * సూదనతాభరమూని భీష్ముపై
బడునెడ సవ్యసాచి వడి * వచ్చి జనార్దనుతోడ నిట్లనున్.

కాపి — చతురశ్రగతి

ప॥ యదుకుంజర! శోకము సహించక-నార్తావనతోలాయిది మేలా॥
అ॥ప॥ ఇది మొక్కుము తాతమదీయశర-లాఘవంబు కన్నార జూడుమిక

చరణము

నీవుండగ వైరించినవారలు-నిఖిలజగము లవలీల జయింతురు
దేవదేవ! తలపంబు గూర్త్ర నే-నీవె విజయునకోదయ్యాని ఫే ॥యదు॥

చ. అనవిని తేరిపై నిలిచి • నర్గ్రజుజాతకు నంత నింద్రనం
దనుడు సురాపగాతనయు • దాకి ప్రణాంబొనరించె నంతలో
నిను దపరాబ్ధి ఘూర్ణవడె • నెంతయు జింతిలి ధర్మసూతి తా
ననుజులు దోడరా నరిమ • తాతకు పాలికి, బ్రొమొక్కియిట్లనెన్.

ఉ. ఎచ్చట దానమై మనల • నెల్లర గాల్ప దొడంగె నిట్లు కా
రిచ్చువిధాన భీష్ముడిక • సేయునదేమి? ముకుంద! యందఱుం
జచ్చినవెన్క రాజ్యము వ • శంబగుగాక, ప్రమోదమిచ్చునే?
కచ్చియమాని పోవుదము • కాననభూ దపమాచరింపగన్.

తే. గీ. మున్ను నాకారణమున నె • న్నెన్నొయిడుమ
లనుభవించిరి నాతమ్ము • లట్టివీరి
గనులజూచి యే మోహంబు • గందుగాని
చంపుమని తాత శేనప్ప • గింపజాల.

వ. అనవిని వసుదేవనందనుం డిట్లనె.

చ. మనము రహస్యవర్తనము * మై జని యొల్లర మా సురాపగా
తనయుని గాంచి మ్రొక్కి "నిను * దాకి రణమ్మున నిల్వనోపమే
యనువుప నిన్ను గూల్పనగు * నయ్యది మాకెఱిగింపు" మంచు వే
డిన నెఱిగించు నాతడు క * డింది యనుగ్రహమూని ధర్మజా!

వ. అనవిని ధర్మజుండనుజులన్వెంటనిడుకొని నాటిరేయి నిగూఢ
మ్ముగ గాంగేయుమందిరమ్ము కరిగి తత్పాదములకుం బ్రణమిల్లి నతండును

జేరుపేర నెల్లఁ సేమంబు లడిగి వచ్చినవని యేమన దీనాననుండగుచు ధర్మసూనుం డిట్లనియె.

సౌరాష్ట్ర—రూపకము

ప॥ సేమ మేవిధాన గలుగు- మీకు మాకెల్లఅను తాత ॥సేమ॥

అ॥ప॥ నీమనమ్ము కలంగ్రిలంగ - జేయకి భ్రమందుచు నుంటిమి॥సేమ॥

1. సైనికులకు నీ కేలా - నాకి వచ్చునిమరణము
   గానసైతి ముక్తిగతి - కార్యము గావింతు వంచు

2. చిచ్చుఅ కనుమూసి రెండుట - కేత్రిత్రి రాలమ్ముడాచి
   వచ్చిన ప్రుమశ శొక్కగ - వచ్చున నిన్నేరికైన

చ. అన విని జాహ్నవీతనయుం, డవ్యాపనందను గాంచిపల్కెఁ,చే
   ధనువుగలంతదన్కఁ గాని, దాకి రణమ్మున నిల్వ జాల రా
   యనిమిషులేని, కావునక • యామతి మీ కెఱిగించు వాఁడ గె
   ల్చునకగు మార్గమున్, సుకృత • ముంగయికొందుదదీయసంగతిన్.

తే. గీ. అంగనను నంగనాపూర్వు • నంగనాభి
   ధాను, దలచీక వీడిన • వాని, భ్రాతృ
   హీను, ననపత్యు నాంగాన • నెన్నడేని
   యిదె మదీయ పణోపాయ • మిద్ధచరిత!

క. తనర శిఖండిని మున్నిడు
   కొని వాసవసూతి వచ్చి • గూల్పగల డనిన్
   నను గెల్చినచో గౌరవు
   లను గూల్పగ మీకికిన్ సు • లభ మగుగాదే!

వ. అని పల్కిన దేవవ్రతుచే ధర్మజాదు లనుజ్ఞాతులై నమస్కరించి వీడ్కొని విడిదులకుం బోవునెడ విజయుం డచ్యుతున కిట్లనియె.

భూపాల—ఆది

ప॥ పెంచి పెద్ద జేసిన తాతనువం - చించి గూల్ప నాచేతులెట్లాడు

అ॥ప॥కొంచెపుమానిసు లీపాండవులని-కోవిదులీపై మముదూషింపరె

లోకమాన్యుడువయోపరిపక్వ్‌-జ్ఞానవృద్ధుడుగాంగేయుడు ఱిరాకిరాతకృత్యమ్మగావిం చి-యిహపరమ్ములకుదూరమగుదునే॥ పెం

సీ. స్వార్థపరిత్యాగి • సైనిక ప్రక్రియా పత్య
వతి నాటి కేళివ * బ్రహ్మచారి
మను దండ్రికేని లో * మము దీర్చియెంతయో
తాప నిర్బంధ • యాపదోధి
పలుమారు సభలలో • నాండు నందనులు ధ
ర్మాత్మున్నం చాడు య • ధార్థవాది
యస్త్రవిద్యాగమా • స్త్రము లన్నియు నా్మకు
దెలియ బోధించిన • దేశికుండు

తే. గీ. తనవధోపాయమిట్లు నా • తపులమైన
మాకెఱింగించినట్టి యు • మాయకుండు
సురనదీసూను డట్టి ధ * ర్మరతు భీష్ము
మోసగించి కూల్చుటకన్న * దోషమున్న

వ. అనిన విని కృష్ణుండును,

ఉ. పున్నము బాపమంచుదల * పోయక వైరులనెట్లు గూల్పగా
నెన్నగు నట్లు గూల్చిజగ • జీవలయు యమ్మఖిలమ్ము నేలుటే
తిన్నని రాజధర్మమగు * దీనికి నీమది సంశయింపగా
జన్నె! బలారినందన! వి • షాదము వీడి జయమ్ముగాంచుమా.

వ. అనవిని ఫల్గునుండు,

తే. గీ. ఆపగేయవధార్థమై • యా శిఖండి
జననమందెఁగదా! నదీ • తనయు నతడె
గూల్చుగాక, నే నస్త్రల * గూల్చువాడ
చేతులార దారుణమిట్లు • సేయజాల.

వ. అనిన విని కవ్వడికిం గమలనాభుం డిట్లనియె.

చ. అనితరవధ్యకాయుడు సు-మా! తటినీసుతు డీవుదక్క-య
య్యనఘుని జావనేయగల - యంకటి పీరుడు లేడు కావునన్
మనమున సంశయింప కణు-మాత్రము భీష్ముని గూల్చుమా శిఖం
డిని వడి ముందునిల్పుకొని -నిర్భయుమా మనసేన కవ్వలన్.

వ. అనవిని పార్థుం డియ్యకొనియె. నాటిరేయి గడుచునంత సూర్యోదయంబగు సైన్యంబులుం గదిసి పోరాడునెడ శిఖండిం బురస్కరించుకొని యాఖండలనందనుండు మందాకినీనందను నెదిరి పోరాడుచో నేయుటమాని భీష్ముండు కురుపతి౦గని.

దర్బారు—రూపకము

ప॥ బడలితి నిన్నాళ్ళదనుక - బవర మొనర్చి వకతమున ॥బ॥

అ॥ప॥ ఒడయడ! నీమనిచినబుణ - మొగిదీర్చితిలావుకొలది ॥బ॥

చరణము

పదివేవుర జంపుదునని - బాస జేసితిని నీకడ
వదయత శాత్రవుల దునిమి- యుబు కృతకృత్యుడనైతిని ॥బ॥

2. మానవుండ పాండవుల న - మానుష విక్రముల గూల్ప
కానిపనిగదా యైనను - కనుగొనుమా నేటికలను ॥బ॥

క. అనిపల్కుచు నిర్ధామ ద
హానుపోలికయే పాండవేయు - యాదవబల కా
ననముల దహించుచు మా
ర్కొనుటయు నపు డాహవమ్ము - ఘోరంబయ్యెన్.

సీ. అన్యోన్య శరసమూ - హ నికృత్త బాహ్వంఘ్రి
పీనకంధరు లగు - వీరభటులు
విగతహస్తంబు లౌ - వే దండములును, హ
తాంగములైన శ - తాంగములును

పరలోకనిష్ఠుఁడై – పరగ పుణ్యులు గను
ఘోరతర ప్రళయమ్మురా – [illegible]
జర్జరీభూతమౌ – శత్రుపత్రము [illegible]
సంఖ్యాతీత [illegible] – [illegible]ములు

తే. గీ. కలిసి కదనోర్వి సమయము – [illegible]
తుములమయ్యె శాత్రవ సు – తులకు శిఖండి
ముందునిడుకొని భీష్ముపై – [illegible]
సమయమున నస్త్ర[illegible] – [illegible]డు.

తే. గీ. అడ్డుపడిన దుశ్శాసను – నంతలో కి
రీటి బాణపాతమున మూ – ర్ఛితుఁ జేసి
తనకు భీమాభిమన్యు సా – త్యకులు తోడు
గాఁగ గాంగేయుపై సంప – గములు నించె.

వ. అట్టియెడ భీష్ముండు నవ్వుచు శిఖండినుద్దేశించి యిట్లనియె.

భైరవి—ఆది

ప॥ మగువనీవుమగవాడవైయిట్లు–మసలఁజనిపించితివా నాపగదీర్చుకొనఁగ
అ॥ప॥ నగరే వను నీతో పోరాడిన–నాసాటి రాచవారు శిఖండీ ॥మ॥

చరణము

పరశురాముప్రాపున మోసపోయి–పాండుతనూభవుల నాశ్రయించితివ
శరములేసి కసివాపుకొమ్మిదే–చాలింపదలంచితి నామేనిక ॥మ॥

చ. అనుచు రణమ్ము సేయుటకు నొల్లని ధర్మజు జూచి మన్మఁడా!
పనివడి వీరలెల్ల రొక – పట్టున పైబడి యేయుఁ డాలసిం
చిన చెడు కార్యమంచనఁగ – సేనలకుం బురికొల్పె ధర్మనం
దను డటుపై చెలంగి కద – నంబు భయావహమై యొకంతలో.

ఉ. తమ్ముల దక్కు వారలను – దా బురికొల్పి సుయోధనుండు ద
ర్పమ్మున నాపగేయునకు – బాసటయై నిలువన్ వృకోదరుం

తే. గీ. కడకు సమరమ్ము గావించు • కౌరవేంద్రు
ఋణము సైతముదీర్చుకొం • టిని మహేమ
గావలయు నాకు, నిశ్చింత • గా శరీర
మింక జాలింతు, గలియుగం • క నింతిరేశు.

క. అని వాలుంబలకయు జే
గొని యరదము డిగ్గి నడుమ • గొబ్బున నవి తు
త్తునియలొనర్ప నరుడు, శాం
తనవుడు బడె నంత మూర్ఛ తలగాగ వడిన్.

తే. గీ. తల్పముంబలె శరములూ • క తగ నిలుపగ
తనువు ధారుణి సోక ద • య్యెను కిరీటి
శాతకు దలాడగా శర • వ్రాత మునిచె
నట్లు శరతల్పగతుడయ్యె • న యనఘుడు.

వ. అంత మునివరులు హంసరూపంబులం జనుదెంచి గాంగే యునకు దక్షిణాయనంబగు టెఱిగించిచనిరి. ఉభయసైనికులును యుద్ధమ్ముమాని గన్నీరుగార్చుచు నమ్మహానీయున జుట్టునిలువనొకిం తకు శాంతనవుం డిట్లనియె.

నాటకురంజి—ఆది

ప॥ మనుమలారనాకొఱకువిచారము—మానుడింక దేహముచాలించెద

అ॥ ప॥ చనునింకిటసైనను మీరెల్లడి—సమరమునాపనిసంధిపడుటయేమ

చరణము

జనకుడొసంగినవరబలమునన్వ—చ్ఛందమరణంబు నాకు లభ్యమగు
నినుగొల్చుచునుత్తరాయనమువఱ—కిట్లనుండుదునంపపాన్పుపై ॥మ॥

క. నాకంతదనుక రక్షం
జేకూర్పగ వలయు ననగి • శిఘమ వారుం
బ్రాకారము గట్టింపగ
నాకనదీనందనుం డ — న • మనియెన్.

సీ. శరవేదనమున నా — సర • మెరియగ
దప్పిక బుట్టె • శాళగంగ

గావలె శరతల్ప * గతుఁడనై యున్నాఁ న
స్వర్గజలమ్ము సేవింప * నన, మనుమలు
వెఱగంది పరికింప * శి వ్యాకించిజూచి
తేజేస్తుఁడివ్వ చే * తేమ్మనంగ
క్రీడి తాతకు ప్రదక్షిణము గావించి క
ర్జన్యాస్త్రమ్రాభిమా * నామకమున
తే. గీ. ధరణి గాడంగ నేసిన * నా ప్రదేశమున
నెగయువారిధారల గ్రోలి * తృప్తినందె
శాంతనవు డెల్ల వారు వి * స్మయులుగాగ
నంతలో లోకబాంధవు * డస్తమించె,

వ. అట్లు సూర్యాస్తమయం బగుడు నెల్లరు శిబిరంబుల కరిగి, తదనంతరంబ కర్ణుండు గాంగేయుని కడకుం జని ప్రణమిల్ల, భాగీరథీసుతుడు కౌగిలించుకొని రక్షకాదిజనంబుల నవలకుల బోవ బనిచి కానీనున కిట్లనియె.

తోడి—రూపకము

ప॥ నీయెడ గౌరవమ్మునాకు – నిజముగ లేదిది నమ్ముము ॥నీ॥
అ॥ ప॥ దాయలకుం బగగొంటివటం - దగదని పల్కితినిగాని ॥నీ॥

చరణము

1. కౌంతేయుడ వీవుగాని – కావ జుమా రాధేయుడ, వెంతయు
సాత్యవతేయుం – డియ్యది నాకెఱింగించెను. ॥నీ॥

ఉ పాండుకుమారు లాహరికి, బాణసముల్ విజయుండ జేయుఁడా
ఖండల ముఖ్య నిర్జరుల * కైనను నిక్కువమట్లుగాన నీ
వాండుతలంపుదక్కి సమ * రోగ్రతరీతి సుయోధనాదులం
బాండవులన్ రణంబుడిగి * భద్రగతిం జరియింపఁ జేయుమా!
వ. అనిన విని కర్ణుం డిట్లనియె.
ఉ. కన్నియనాడు గొంతికి వి – కర్తను సత్కరుణ జ్జనించు టే
మున్న యెఱుంగుదున్ గడచి – పోయినదానికి నేడు లాభమే

మున్నిది [illegible] తప్ప దీ
యున్న [illegible] గదా !

చ. అరయ [illegible] గా
[illegible] బడు, నీ
[illegible] ?
[illegible] రికన్.

సీ. మా [illegible] యులం
[illegible] యా
నాటికి [illegible] నే
కూటికి [illegible] నే !

చ. సకల జన [illegible] కేర్పడెా,
దిశమున [illegible] దే
వకికొాడు [illegible] సేత వగాన్పగా ?
యిక [illegible] హించెదన్.

వ. అని పల్కు [illegible] దేవ వతుండిట్లనియె.

[illegible]

ప॥ నీతిమంతు డీయుగమున – [illegible] ॥నీతి॥
అ॥ ప॥ జాతిత్ోబనేమి ? తలప – [illegible] న్నదెమ్ము ॥నీతి॥

[illegible]

స్వామికార్యభారవహన – [illegible]
రామభక్తుడా హనుమ – [illegible] సాటి ॥నీతి॥

ఉ. శూరు లజేయులున్ వలయు – [illegible] పృథాకుమారు లీ
వారసియున్ సుయోధనుని – [illegible] నేత్రమునే గణించి నీ
పోరువిధంబు సర్వమును – [illegible] ననుజ్ఞ నిచ్చితిన్
వీరవరేణ్య ! హామ్మనికి – [illegible] వహింపు మెల్లెడన్.

వ. అనిపల్కు గాంగేయునకుం [illegible] కర్ణుండు నిజశిబిరం
బునకుం జనియె.



మహాభారతము

పద్మవ్యూహము

బిలహరి—రూపకము

ప॥ అభిమన్యుఁడు పద్మవ్యూహము సొచ్చిన కథ వినుఁడీ ॥అభి॥

అ॥ప॥ అథవాదులకు వెన్నుడ-పట్టికాఁడు కిరీటికొడు ॥అభి॥

చరణము

శరగురుఁడు పన్నిన మొ - గ్గరము నట్టె సించినాఁడు

అరిమర్దనత వారికి మే - నల్లుం డనిపించుకొన్నా ॥అభి॥

సీ. శరతల్పగతుఁడైన - సురనదీనందను

కొఱకు విచారించి - కురువిభుండు

కర్ణాదియోధులం - గలసి పాండవసైన్య

మునకు మార్కొనఁ దల - పోయునంత

తనసేన నడుపగా - దగిన నాయకుఁడు ద్రో

ణుఁ డని పల్క గ - ర్వుఁడు సుయోధ

నుండు కుంభజుండున్న - యెడకుంజని మహాత్మ

యఖిలసేనాధిప - త్యము నిర్వ

తే. గీ. హింపు మీవే యటంచు ప్రా - ర్థించి పావ

నోదకమ్ముల దెప్పించి - యుచితరీతి

నపుడె యభిషిక్తుఁ గానొనరింప - నస్త్రగురుఁడు

గోరు నొందిరో వరం బన - గురుపతియునె.

దర్బారు—రూపకము

ప॥ పట్టి తెమ్ము ధర్మపుత్రుని - ప్రాణమ్ములతో నాకడకు ॥ప॥

అ॥ప॥ ఇట్టియెడ నాకీవరి - యిచ్చె దేవి గురువర్యా ॥ప॥

చరణము

నీ కారుణ్య విశేషమె * నిఖిలాభీష్టముల గూర్చు
నీ కౌరవ సైనికుల - శోకాపహ శుభములింకేట

వ. అన విని ద్రోణుండు రారాజున కిట్లనియె.

చ. శమనసుతనూజు డెంతయు న - జాతరిపుండను మాటలెల్ల ని
క్కువములగు, గావు నన్నతని * గయ్యమునం దెగజూడ గోర కీ
క్రమమున బట్టి తెమ్మని తి * రమ్ముగ గోరెదవే నృపాల! ప
ల్కుమిపుడు నన్ను నీవలుల * గోరినకారణ మోసుయోధనా!

వ. అనిన దుర్యోధనుండు.

ఉ. అన్నను జంపుచో విజయు - డల్గి మమున్ సమయించు, వారినే
తెన్నునను వధించినను - దేవకిపట్టి మమున్వధించి కుం
తిన్నిలబెట్టురాణి, గయు - ధిష్ఠిరు జూదమున న్జయించి భా
గ్యోన్నతి నేలుకొందు భువి, - నుగ్రవనమ్ముల కంపి వారలన్.

వ. అనిపల్కు దుర్యోధను కౌటిల్యమునకు ధనురాచార్యుం
డేవగించుకొనుచు నిట్లనియె.

చ. సురలకు సైతమున్ గెలువ - రాన కిరీటియె నిల్చియున్న సం
గరమున నాకు మాత్రమెటు - గవ్వడి నోర్వగనౌ? ధనంజయుం
డురవడి నిల్చి యడ్డపడ - కున్నను, దా వెను సూపకున్నచో
తిరమిది, బట్టి తెచ్చెదను - ధిష్ఠిరు నీకడకున్ సుయోధనా!

తే. గీ. అనినవిని కౌరవాగ్రజుం - డలరె. గురుని
ప్రతిన చారులచే విని - పాండవాగ్ర
జుండు వెఱగందె "నాయున్న - చోట నిలిచి
సమర మొనరింపు" మన ధనం - జయుడు పలికె.

చ. నవ్వులచేటుగాక ప్రతినల్ నెఱవేర్చుకొనంగ శక్యమే?
కవ్వడిమేన బ్రాణములు గల్గిన ద్రోణుకేగ దుస్థ్థాణుడున్
దవ్వుల నిల్చితీరవలె ధర్మజరాజవశీన్ బరాభవం
బెవ్విధికల్గు? గల్గునెడ నేమముగావె? కో! సప్తవార్నిధుల్.

వ. అనిపల్కి నిజబలంబు న్వాటించుకొని రణభూమిం జొచ్చి శత్రుపుబలంబుం దాకునంత ద్రోణుండును వెలరేగి పాండవసైన్యంబుపై దివ్యాస్త్రమ్ములం గురియించుచు మధ్యందిన మార్తాండునివలె నెవరికిం దేఱిచూడరాక ముదుకండయ్యును కుమారమూర్తిగా నొప్పుచు ధనంజయ ధృష్టద్యుమ్నులతో పెద్దపెట్టుగ యుద్ధం బొనర్చునెడ నభిమన్యుండు కౌరవసైన్యంబు పైబడి నుఱుమాడుచు సైంధవ ప్రముఖులం బాఱద్రోలుచున్నంత రోషించి గదాధరుండై శల్యుండభిమన్యు నెదుర్కొను నంతలో భీమసేనుండు మద్రపతి నెదుర్కొని బలద్వయమ్ము వెఱగంద మోహరించె. నట్టియెడ ధనురాచార్యుండు తెలిపికొని ధర్మసూనుపై బడి శరవర్షంబుం గురియింప విజయుండడ్డుపడి ధర్మజుం గాచికొని సమరతలంబెల్ల మేదోమాంసపంకంబును శోణితనదీ ప్రకరమ్మునుగావించె. కమ్మఱునాడు సుశర్మాదులగు సంశప్తకు లనేకరథికముఖ్యు లర్జునుం దలపడి పోరుచున్నంత ద్రోణుండును పాంచాలురపైబడి నుఱుమాడుచు పాండవసైనికుల కందఱకు నన్నిరూపులై యేట్లాడునెడ నొకవంక భగదత్తుండు సుప్రతీకంబను తన యేన్గును పాండవసైన్యంబుపై గవియం జేసినయయ్యది దూరమున నుండికని తేరటుపోనిచ్చి భగదత్తు నెదుర్కొనునంతనా ప్రాగ్జ్యోతిషాధీశ్వరుం డింద్రనందనుపై వైష్ణవాస్త్రంబుం బ్రయోగింప వాసుదేవుండయ్యది తన యురంబున ధరించె నంత క్రీడియు దంతిని భగదత్తునిం బరియార్చె. మూడవనాడు ద్రోణుండు పద్మవ్యూహమ్ము సంఘటింప

నష్టమందు ధర్మరాజునకు [illegible] త్రిగర్త
లతో యుద్ధమ్ము సేయుమన్నంత [illegible] చక్రవ్యూహ
మును భేదింపనేరక సౌభద్రునం [illegible].

తోడి — ఆది

ప॥ కయ్యమాడ జనుదెంచి త్రిగర్తు [illegible] సేసువారలం [illegible] ॥క
అ॥ప అయ్యవారునన్నుబట్టియిత్తునని — [illegible] — ద్రోణునకు

చ [illegible]

గురునేడు [illegible] వెలుగ [illegible] మాకిమొక దోచదు
పరువులిల్లుమీపాండుకుమా [illegible] నంచువడి॥

చ. హరియును క్రీడిలేనితటి * నస్త్ర [illegible] రచించె తమ్మిమొ
గ్గర మదిమాక భేద్యమగు * గాన్పన నిన్నిలిపించినాడనే
వెరపున నొద్దసించిరిపు * [illegible] పాండుభూ
వరుని యశమ్ము నిల్పెదవొ? * [illegible] సుమ్ము నాయనా!

ఉ. అయ్యకు దీసిపోవు రణ - మందు [illegible] నీవు, గాని "మీ
కయ్యెడ బోరి కంపవల - దేను సమీపమునందు లేనిచో
నియ్యభిమన్యు" నంచు వచి - యించె ధనంజయుడొక్క నాడుమా
కయ్యది నెమ్మనమ్మునకు - నారటముం గలిగించు నాయనా!

వ. అని పల్కు నంతలో బకనైరి [illegible].

ఉ. "పొమ్ము పెగాని వెల్వడుట - సుంత యెఱుంగనికుఱ్ఱ" డంచు వా
క్రుచ్చె సుభద్ర "కూల్చెద వి - రోధుల నా పెదమ్మ డింతలో
వచ్చునటంచు" జెప్పిగొని - వచ్చితి నిన్నిట దారిసూపి సం
దిచ్చినజాలు శాత్రవుల - నేబడ గూల్తుగదా ధరుండనై.

వ. అనిన విని యభిమన్యుండును.

చక్రవాకము—ఆది

ప॥ పన్నింతగ బ్రతిమాలగా వలయు-నా యేమి మీరలో తండ్రులార
అ॥ప॥ అన్ననాన్న! యనిసేతకీ రణి-యూడు వాండ్ర దయం గీకృతివలయువ

చరణము

కలనైనఁ [illegible] నా క్రీడికొడుకునై
పులికడుపున జెడిసి [illegible] పుట్టి యిదిరా చప్పట్టు వేకదాన

చ. చనిగొని [illegible] సంఘసం
భవు [illegible] నేటినా
బవరము, [illegible] గింతురా
హవమున [illegible] బెట్టకుఁడన్.

వ. అని పలుక సౌభద్రునకు మూర్కొని ధర్మజుండును

ఉ. బాలుడవీవు, శాత్రవులు క * ధంకవంచనీతు లందు ద్రోణుతో
నాలముగాక [illegible] ము * [illegible]రియు క్రీడియు జెంతలేరు, చూ
లాలు విరాటుకూతురు శి * లాంగన, తల్లికొకండ వాడు చే
జాలక గుండె బెంకువడె * సంగరభూమికి నిన్ను బంపగన్.

వ. అనవిని సౌభద్రుండును.

సీ. కనుతెఱ్ఱజేసి మా * చిన లోకవితతి భ
స్మీకరించుమగండు * మేనమామ
పిడికిటం గొండల * పిండిసేయుగజాలు
విక్రమాటోపుండు * పెద్దతండ్రి
యిందుశేఖరుని మె * ప్పించి పాశుపతమ్ము
గైకొన్నలావరి * కన్నతండ్రి
యరివీరసమితి శా * తాక్రాంతులనొనర్చు
వీరాగ్రగణ్యులు * పిన్నతండ్రు

తే. గీ. లిట్టి నాకేమిటికి * భీతి యింతయేల
కౌరవపరమ్ముగాగ జ * క్రధర విజయు
లరుగుదెంతురుగాక, క * య్యమున నిలచి
పడయుదు జయమ్ము సెలవిడి * పంపుమయ్య

మంజరులు

అనిపల్కి ధర్మజాజ్ఞనంది కీ - మారులు తనువెన్నంట
చనుదెంచుననంత పవనశాఖ్యకి - నానిపరంబోకమంట
నడ్డపడియె పాండుకుమారులకు జ - యద్రథుండంతలోన
రొయ్యుఁ ఛేదించి సౌభద్రుడు కురు - సంచి సొచ్చెను బిరాన

సీ. శరనిధిం జిసుగు మం - దరనగమ్మువిధాన
కాననమ్మున రేగు - కారుచిచ్చు
కైవడిజగాల ప - క్వజనసమాజ సం
హారణవిక్రమసం - బాచరించు
శూలిపోలిక బహు - కేళీగతుల నొప్పి
కురుసేనపై బడి - యురవడించి
కేతువులంగూల్చి - యాతపత్రమ్ముల
నలుమాడి తేరుల - నుగ్గుచేసి

తే. గీ. గడపిహయముల సూతుల - గీటడంచి
కాల్బలమ్ముల జంపగ కౌరవాగ్ర
జుండు సౌభద్రునిం దాక - జూచి ద్రోణు
డల్లనై నికవరుల - కెగ్గలెత్తి పలికె

మోహన—రూపకము

ప॥ చూతురేమి! యభిమన్యుడు - సుయోధనున్ దాకుచుండ।చూ।
అ॥ప॥ అతడర్జునాత్మజుడగు - నర్భకుఁడనుకొంటిరేమొ ।చూ।

చరణము

పరజనమున్ భేద్యంబగు - పద్మవ్యూహంబీగతి
పరనిముసములో జించుట - యెపుడు జూడరా! యారక

చ. అని పురికొల్పుచుం గవిసె - నయ్యభిమన్యుని ద్రోణు, డంతలో
మునుకొని కర్ణశల్యకృప - ముఖ్యులు పల్వురు చుట్టుముట్టి, రా

యనిమిష రాజపౌత్రుడు స • నావని నందరి కన్నిరూపులై
తనరుచు నీరసంబడఁజెడి • తత్కురుసైనిక వీరసారముల్.
సీ. కవచమ్ము మూల్ఛ సంగముగాడిపో నేయ
తొలగె సూతసుతుండు • నిలువ లేక
వాడితూపులతాకు • వడి బిట్టులచి యట్టె
మూర్ఛిల్లె శామద్ర • భూవరుండు
విలుద్రుంచి మేనికం • వలు సెక్క నాదుస్స
సేనుండు పడె సొమ్మ • సిలి రథమున
శిరము కుండలకాంతి • జెలఁగ లక్ష్మణకుమా
రుండు నేలంబడి • రూపుమాసె
తే. గీ. పేర్వడిన యోధులెల్లరు • విరథులైరి
కదన మేదిని నత్తుటి • కాల్వలయ్యె
నంత నపరాహ్ణమగుడు తే • రశ్మిగురుని
పైకి దోలించి సరసూతి • పల్కెనిట్లు.
ఉ. పట్టియొసంగుదుం గలన • పార్థుడులేనెడ ధర్మపుత్రు నం
చొట్టిడుకొంటి వేగద! సు • యోధనుతో ఘనత గాచికొండు నే
పట్టియొసంగుదుం గురున్ప • పాలుని నా పెదతండ్రి కిప్డు నీ
యట్టి ధనుర్విదగ్రణుల • నందఱగెల్చి మహీసురోత్తమా!

వ. అని పల్కి రారాజుపయిం గవియ గురు కృప కర్ణాశ్వత్థామశల్య దుశ్శాసనాదు లెల్ల రొక్క పెట్టున సౌభద్రుపై బడ నతం డెల్లరం గాందిశీకులం గావించునంత దుర్యోధనుండు ధనురాచార్యుని పాలికిం జని.

కేదార—ఆది

ప॥ కప్పకూలత భుజగంబవై యిట్లు – కౌరవపక్షమునందు జేరితివి॥క॥
అ॥ప॥ ఎప్పుడు పాండవపక్షపాతి వే–యెఱిగి మోసపోయితిని బాపడా॥

ద్రో ణ ప ర్వ ము

శూలు జెల్లె నెమ్మొగ్గ [illegible] , [illegible] పిక్కసెఱఁచితివిగాక
సీరావు స్మరి [illegible] , గోలుపాటి కులవర్ధనుడగుసుతు॥

వ. అని పలుకు కృతవర్మను చేపగించుకొనుచు కర్ణాదులం గని ద్రోణుం డిట్లనియె.

చ. అలతుడుకోదండి [illegible] కృష్ణునకుల్యుఁడు చేత గాను మ్రకం
బలిన [illegible] శాపసక్తైన వశేయు కెట్టులో
విలు [illegible] కేసరఘుం బూనరింపు డండఱుం
దలపడి [illegible] పట్టున [illegible] దంపడి గూల్పఁగవచ్చు నీతనిన్.

చ. అనవిని కర్ణుడు [illegible] వచ్చి మహాసుగమ్ముననన్
ధనువును ద్రుంచె, [illegible] దంపడి గూల్చె [illegible], సారథిం
దునిమె గృపుండును, [illegible] ద్రోణసుతుండును శల్యుడాదిగా
దనకు మహారథుల్ [illegible] తానమునం గడునొంచిరొయ్యనన్.

వ. అంత నా కిరీటి కొడుకు వాలుం బలకయుం గొని వైన
తేయుని మాడ్కి నింగి కెగయు దశాస్యఘనమ్ముల ద్రోణరాధేయులు
తుత్తునియలుగావింప సౌభద్రుండు తన తేరిపైగల చక్రముం గొని
యుపేంద్రు ననుకరించుచు సమరావేశుండై.

సీ. కలయబూచిన కింశు • కములీల నెమ్మేని
రక్తారుణప్రభల్ • రచ్చకెక్క
చక్రరోచులు మణి • స్థగితకంకణకాంతు
లంబరవీధి మే • లంబులాడ
సింహనాదము వైరి • సేనాపయోనిధి
నల మందరాచల • మై మధింప
ప్రథితవిక్రమ విహారము రత్నహారమై
భరతమాతకు వన్నె • బాదుకొల్ప

తే. గీ. ద్రోణుపైబడి తన్నడ్డు - సైనికులను
చెంచి చెండాడుచున్ దుస్స - సేనుతనయు
తోడ బోరాడి పోరాడి - క్రీడికొడుకు
కడకు దౌశ్శాసనిం గూల్చి - పుడమి బడియె.

క. అది విని ధర్మతనూజుఁడు
హృదయము పగులంగ చేష్ట - లెడసి యొకింతన్
గుదుసువడి సుతవియోగము
నెద సైపగలేక యేడ్చె నీవిధి నంతన్.

ముఖారి—జంపె

ప॥ నిను చేతులార నే - ననికంపి జంపించుకొన నాయెనా
నేటికి - నే కిరాతుడను నాయన ।నిను।

అ॥ప॥ నినువంటి కొమరు నె - న్నెజన్మములనెత్తి
గనజాలుదునె నీకు - నూరేండ్లు నిండెనా ।నిను।

చరణము

ఎదురురాడేమి యభిమన్యు డేడియటంచు
గదిసి యడుగు కిరీటికి - నే నేమని నుడువుదు ।నే।
కదనమున ద్రోణాది - ఘనుల వెనుజూచు నీ
వదన మీనాటితో - గన నోచమైతిమా ।నిను।

చ. కులమును నిల్పగాదగిన - కుఱ్ఱ డవండని నమ్మి క్రీడి యీ
కలనొనరించునట్టి నిను - గయ్యమునం దెగజూచి తొల్తనే
బలము జలంబు జూపి పగ - వారి వధించి యికేమి బ్రాముకో
దలచి రణమ్ము చేత కిక - దాము గడంగుదు రయ్య పాండవుల్ !

చ. కొనకు సుభద్రకుం గడుపు కోత, మురారికి జింత, యుత్తరా
వనితకు దీఱరాని పెను - వంత, కిరీటికి పుత్రశోకముం

బొనరించినట్టి యీశోక - మందియు బ్రాణము వాయదేల! పా
పునకు చిరాయువన్న మునుడి వొల్లగునే! విధిసేత దప్పునే!

వ. అని పలవించు ధర్మజూనునికడకు పారాశర్యుండు సను దెంచి దుఃఖోపశమనం బొనర్చి సనునంత సాయంసమయ మగుడు పోరు చాలించి కృష్ణార్జునులు శిబిరమ్ముదెసకు వచ్చుచో నర్జునుండు గోపాలుంగని.

ధన్యాసి—ఆది

ప॥ కలగుమానసము కన్నను మొత్తములెగనన్పట్టెడునా మేను బ్రమాన్పడిదె
అ॥ప॥ తలపనిదానికేమి హేతువో - తెలియజాలబావాలోకేశ్వర ॥కల॥

చ ర ణ ము

అన్నలేమైరో శత్రుమ్మలెట్టి కూ-పన్నులై రో యాచార్యునికతమున
కన్నగవకు గానంబడు వె న్నెల-నున్నయట్లు శిబిరముగోపాలా ॥క॥

తే, గీ. రణము సాలించి నే శిబి - రమ్ము జేర
వచ్చునప్పుడెల్ల నేత్రప - ర్వమ్ముగాగ
నెదురు సనుదెంచి నను గౌగి - లించు కొడుకు
నేడు గృహతోరణమ్మున - లేడు కృష్ణ!

వ. అని పల్కుచు నడుగులు తొట్రుపడ ధర్మజు విడిదల కరిగినవారిలో నభిమన్యుడు లేమిం జూచి యిట్లనియె.

క. గురుడు రచించిన మొగ్గర
మొరులకు జొరరా దటంచు - నూహించి యుటన్
త్వరపడి సౌభద్రుని పం
పరుగాదే తెలివిమాలి - బవరము సేయన్?

క. అనిపల్కి నిరుత్తరుడై
తనయా! యనునేడ్చు ధర్మ - తనయుని యాక్రం

దన మాకర్ణించియు ని
ల్చ్వాన గూలంబడి కిరీటి • సొలుగుల దోడంగెన్.

సింహేంద్రమధ్యమము — త్రిపుట

ప॥ పుడమియంతయు వేలుపీవని—ప్రఖ్యాతి వహించి యుంటివి ॥పు॥
అ॥ ప॥ కొడుక! నీవిటు గూలినాడవ—శోకగారాజడిపించినాడవ॥పు॥

చరణము

వరలు పున్నమచందురున కెన—వచ్చు నీవదనమ్ము జూడగ
ధరసుభద్రార్జునుల కేగతి—తనుపులం బ్రాణములు నిలుచును॥పు॥

ఉ. దైవకోటికిం బ్రభుడు • తాత బిడౌజుడు కన్నతండ్రి గాం
డీవి, జగన్నియామకుడు • నీరజనాభుడు మేనమామ, నీ
వా వివిధాస్త్రసంచయ వి • దగ్రణి నీగతి దిక్కుమాలి యు
ర్వీవని గూలినావె విష • దంబుధి ముంచి మముం గుమారకా!

వ. ఇట్లు పలవించి సేయునదిలేక యమ్మెయిడం బొడమిన కోపావేశమ్మున నచటి వారింగని.

ఉ. నందను గాచియుందురని • నమ్మి త్రిగర్తుల గెల్వబోవ మీ
రందరు నాడువాండ్రవలె • నర్భకు నొంటిగ నంపి యీగతిన్
గ్రుందగ జేసి రిట్టి యస • మర్థులు మైమఱువుల్ కృపాణముల్
అందములోటు కాంచునని • యా! తగువారమటంచు దాల్చుటల్

తే. గీ. అకట! ముకుపచ్చలారని • యట్టివాని
బదియునాఱేండ్ల బాలు కుంభభవకర్ణ
ముఖ్యుల నెదిర్చి పోరాడి • యుగ్రరమ్ము
సింప బంపి చంపిన • చెనటి యెవడు?

వ. అనిపల్కు విజయుని శిబిరమ్ము వెల్వడి ధర్మజుండు సమీపించి

చ. హరియును నీవు లేనితఱి • నస్త్రగురుండు రచించినట్టి మొ
గ్గరము ప్రవేశమా వెరవు - గానక బాలకు నంపినట్టి ము

ష్కరుడు కులాంతకుండు సుత - ఘాతి వివేకవిహీనుడు శీతజే
శిరము సముత్తరింపు మొగి-చ్చెద చ్చెదపున్నముగొమ్ము నతమ్ము మా

క. అనిపల్క ధర్మనందను
వనజాక్షుం డూరడించ - వాస్తవ కననీ
తనయుని తెగుటకు హేతువు
కనుగొన సైంధవుండు; వాని - గడతేర్చుటికన్.

వ. అనిపల్కిన విని విన్వచ్చుండు పుత్రఘాతియగు శత్రుని వధంబునం గాని శోకం బుపశమింపదనితలంచి యెల్లరు విన ధర్మ సంభవునితో నిట్లనియె.

పూర్వకల్యాణి—ఆది

ప॥ చంపుదు నా సైంధవు నెల్లి యిదియ
పలుపు ప్రతినయన్నా...చీకటిపడకమున్న ॥చం॥

అ॥ప॥ చంపలేకున్న గాండీవమ్ముతో-జ్వాలనజ్వాలలభస్మమైపోదు॥చం

చరణము

నిన్ను శరణుజొచ్చుకున్న గావుమని-నీరజాక్షునొగి ప్రార్థింపకున్న
నన్నుజూచి చనకున్న సురాసుర పీను లడ్డమైవచ్చి కాచినం॥చం

తే. గీ. అనిపలికి గాండివమ్ము న - జ్యంబొనర్చి
నారి మ్రోయించి శంఖని - నాద మెల్ల
దిక్కుల న్నిండ జేయ భీ - తిగొని యిట్లు
సింధుపతి కౌరవేంద్రుతో - జెప్పుకొనియె.

ఉ. అందరుగూడి చంపిరిగ - దా యభిమన్యు. అలారిసూతిన
న్నిందగ జేతు నంచు ప్రతి నం బొనరించె నిదేమిపాపమో!
బందుగు లస్త్రకోవిదులు - పల్కుడ నన్నెటకేని పాటిపో
మ్మందురొ! రక్షసేయగల - నుందురొ! మీరెదియేనిముందుగన్.

వ. అని వెఱచు సైంధవుని భుజముతట్టుచు సుయోధనుం డిట్లనియె.

సీ. విలుకాండ్రకున్ మేటి - తలమానికంబన్న
ఖ్యాతిగాంచిన యట్టి - కర్ణుఁడుండ
బహుశాస్త్రశస్త్ర సం - పన్ను లీలసకృపా
శ్వత్థామముఖ్యులా - చార్యులుండ
నలఘువిక్రమధురీ - ణులు శల్య సుబలరా
జాత్మజ సోమద - త్తాదులుండ
బాంధవమ్మునకు నీ - బావమఱందులై
నుతిగన్న రాజులు - నూర్వురుండ

తే.గీ. పేర్వడిన వీరవరుఁడవై - విజయు ప్రతినఁ
దలచి నీవింత కుందఁగా - దగునె? చెప్పుము,
మా మఱువుసొచ్చి నిను సుర - స్తోమముల గ
డఁగి కనువిచ్చి తేఁటిచూ - డఁగ వశమె?

వ. అనిపల్కి ద్రోణుచేనభయమిప్పించి యాతని దైన్యమ్ము మాపె. నట నర్జునుండును మాధవోపదేశమ్మున నిజసదనమ్మునకరిగి పాదప్రక్షాళనమ్ముగావించుకొని దర్భశయ్యగావించి గంధపుష్పాక్షతమ్ముల నలంకరించి యాయుధమ్ము లర్చించి నాటిరేయి స్వప్నంబున శంకరుధ్యానించి కృష్ణసహితమ్ముగ గగనమ్మున కెగసి యుత్తరాభిముఖుండై సని కైలాసమ్ముఁజేరి పరమేశ్వరునభినుతించి పాశుపతం బర్థించి దానిం బ్రస్ఫుటమ్ముగా బడసి మరలనిజశిబిరంబు పొత్తెంచి నట్లుగని కొంతవడికి మేల్కాంచి సూర్యోదయమ్మునకు వేచియుండె.

శ్రీ

మహాభారతము



సైంధవవధ

మోహన—రూపకము

ప॥ వినుడు సభాసదులారా—వినిపించెద సైంధవవధ

అ॥ప॥ వినవిన జవులూరు భరత – వీరుల సచ్చారిత్రము ॥విను॥

చరణము

కేతనదోలుకొని హరిరా – నారోహించెను కిరీటి
మేరు శిఖరమున దినమణి – తీరున దా శోభిల్లుచు ॥విను॥

సీ. ధర్మజరథుణా – ర్థము సాత్యకి నిల్పి
కదల కపిధ్వజ – కాంతులీన
సంగరోత్సాహుడై – శంఖమ్ము పూరించి
ప్రకటగాండీవ గుణ – ధ్వని యొనర్చి
పైబడు యోధులం • బడనేయుచు గజాశ్వ
వితతి గూల్చుచు మహా – వీరమూర్తి
మైకురుసైనికుల్ – హరిగన్న లేళ్ళపో
లిక భీతి నల్దిక్కు – లకును జాఱ

తే. గీ. శరగురుండు రచించిన – శకటనామ
కోట్వలవ్యూహము జింప – నొడ్డుసేరి
ద్రోణు గన్గొని నిలిచి చే – తులు మొగిడ్చి
యనిమె భయభక్తులెసగ జం – బారి సుతుడు

శ్రీరాగము—ఆది

ప॥ మొగ్గరమ్ము ద్రెవ్వ నాజ్ఞయిడు-మగ్గలంపు ప్రేమ నీ గురువర్యా
అ॥ప॥ అగ్గిచూలి కేనవచ్చి పేరాని-నంతేవాసిని నీకు, గాన నీ ॥మొ॥

చరణము

వినిచితీవు నాకూర్మి శిష్యుడనయు-వనాదరించ నన్నన్ని విధమ్ముల
కనుకనా ప్రతిన చెల్లు నీవు చే-కొని రక్షింపుము మున్నింటి ప్రముఖశిష్యుని

ఉ. పాండువిభుండు, ధర్మజుడు పంకజనాభుడు, నీవుగాక యా
ఖండలసూతి కెవ్వరును గారు మఱెవ్వరు మేలుకోరు వా
డొందుడలంగ నీవు నను యోచితరీతి ననుగ్రహింపు మె
వ్వండు భవన్నిశాత శరవారము నోర్వగలాడు! కుంభజా!

చ. అనవుడు పిన్ననవ్వొలయ * నస్త్రగురుండును. నన్ను గెల్వ కే
యనువున సైంధవుం గదిసె * నంచు మురారిని గ్రీడి నమ్ములన్
మునుగగ చేయగా నదును * సుగ్రోవనించి యతి కమించి మా
ర్గాని వికలమ్మొనర్చి పర * వీరబలమ్ముల జేర్చి. క్రీడియున్.

చ. కరుల నడంచి సైనికుల * గన్నన గూల్చుచు ద్రోణుతోడి సం
గరము నిరాకరించి యెడి * క్రమ్మగ మొగ్గర, మట్టి సాచ్చివే
సనర శ్రుతాయుధ ప్రముఖ * సైనికులం దెగటార్చి నాపయిం
గురుపతి తేరు దోలుకొని * కుంభజుపాలికి జోయి యిట్లనెన్.

భైరవి—రూపకము

ప॥ తేనియపూసిన కత్తివి * తెల్లమాయె నీనడత ॥తేని॥
అ॥ ప॥ మాన వెన్నిధంగుల నీ * మత మా పాండవపక్షము ॥తేని॥

చరణము

బలరిపునందనున కోడి * ప్రాణభీతి సైంధవుండు
తలదాచుకొనె నన్నన కడ * దన్నెమో కాతు మంచు ॥తేని॥

చ. వెల వెల బాఱజొచ్చె నృప * వీరగణమ్ము కిరీటిరాక కీ
వలుగకుమయ్య నానుడుల * కార్తికమెయిం బలుమాట లాడితిం

గల పృథారికేళియును • గాదుగదా నిను మాకొఱకంగ కే
వలము దయాపరుండ వయి • పాలన సేయుఁగదే జయద్రథున్.

వ. అన విని భారద్వాజుండును.

మ. కవచంబొండు ధరింపు మెచ్చెదకురు • క్ష్మానాథ! యుద్ధాన శా
త్రవనిర్ముక్తశరాళి నీతనువునన్ • దక్ష్యమ్ముగా దాక దీ
యవకాశమ్మున కవ్వడింగెలుతువ • య్యా! యిందు నేనుండి పాం
డవ సేనంగలగింతు భద్రమగు • దీనన్ సింధుభూజానికిన్.

వ. అనిపల్కి తత్కవచమ్ము సమంత్రకమ్ముగ సుయోధనునకుం దొడిగి దీవనలిచ్చియంపి వికర్ణ వివింశతి చిత్రసేన బాహ్లీక దుశ్శాసన శల్య శకుని సోమదత్తాదులం గలసి భీమ నకుల సహదేవ ఘటోత్కచ ధృష్టద్యుమ్న సాత్యకిప్రముఖులతో బ్రచండభంగి పోరాడుచున్నంత నక్కడ గాండీవి సైంధవుండున్న దెసకుం బోవుచు విందానువిందులను మహావీరుల మ్రందించి యసంఖ్యాక రథగజ తురగపదాతిబలంబులం గూల్చుచు గురుసేనం గనుపుగొట్టి నవ్వ్య కవ్వడింగని గోపాలుండు రథాశ్వమ్ములు డప్పిగొని డస్సి యున్న వన నాసవ్యసాచియు.

తే. గీ. దివ్యశరసంహతుల ధరిత్రిం బగిల్చి
కొలనుగల్పించి యిలుగట్టి • మలుకుల గమి
హయముల నీరు ద్రావించి • యరద మెక్కి
వచ్చె రిపువీరవరులు దే • వతలు బొగడ.

చ. కలరు కృపాదియోధు లట • గాన యొకండును జేరబోవ డా
బలరిపుసూను నబ్బురము • బైకొన జూచెద రంతెగాని కే
వలము గతాసులైరి కురు • వర్యులు సైంధవుపట్ల, నంతలో
బలిమి రణావనిం బలికె • నేరుపుమై కురురాజు క్రీడికిన్.

బాగు—ఖండజాతి

ప॥ మేటివిలుకాడ వను - మాట లీనాటితో
బూటకము గావింతురా - వేల్పుఱేని కొడుకా ॥మేటి॥

అ॥ప॥ నేటిపోరాటమున - నీపసగనంబడదు
నే లేనిచోట మును - నీకు బిరుదము సెల్లె ॥మేటి॥

చరణము

సరిలేరు నాకన్న - గురుబిమానము వీడి
సమరమొనరింప రారా - మగటిమినీకున్న డ
పరువుగల పాండు - భూవరునకు జనించుచో
శరధాటికోర్చి మా - శౌర్యమగుపింపరా ॥మేటి॥

సీ. అనిపల్కిన గిరీటి - కినిసి పెక్కమ్ములం
బరగించునంత ని - ష్ఫలములౌట
గని విస్మయంబంది - కవచధారణమున
నల్లౌట గుర్తించి యమరవిభుడు
తనకు మున్నిచ్చిన - ఘనతరాస్త్రమ్మున
దానిభేదింప యు - త్నపడునంత
ద్రౌణి యుద్దాని జి - త్రముగ ద్రుంచియు వమ్ము
గావింపగా క్రీడి - కనలి తేని

తే. గీ. విరథుగావించి తఱుచుగ - గరతలముల
నారసము లెన్నియో నాట - గౌరవపతి
కటకటంబడి లేదు కం - కటమువలన
లాభమని పార్థుపైచి తో - లంగిపోయె

వ. అంత వృషసేన కర్ణ భూరిశ్రవ సైంధవ కృపాశ్వత్థామాది యోధులు పెక్కండ్రు క్రీడిపై దలపడి పోరాడుచుండి రట ధర్మజాదులు ద్రోణాదులం గలిసి పోరుచో బకునితమ్ముండగు నలంబసుడు పాండవసేనపైబడి మాయాయుద్ధంబొనర్చుచు భీమాదుల

చిక్కుపఱచుచున్నంత ఘటోత్కచుండాతనితో బెద్దతడవుపోరాడి. వానిఁబోకార్చునంత పాంచజన్య ధ్వనులు మిక్కుటముగ విన వచ్చుటచే మనంబు కలంగి పాండవాగ్రజుండు సాత్యకిం గని యిట్లనియె.

ఉ. ఎచ్చట పాంచజన్యరవ - మే కనవచ్చెను, క్రీడియేరిచే
నొచ్చెనో, యెక్కడయ్యెను క - వంచెనుమా ధరణీరజమ్మదే
నెచ్చెలియు న్గురుంజుగక - నీకు గిరీటి బిరాననేగి వి
వ్వచ్చునకై వడి గాచికొమ్ముబక - వైరియుతోడగునీకున వ్వాలన్

క. అనిపల్కిన విని సాత్యకి
చని కౌరవబలమునెల్ల - సమయించుచు ద్రో
ణుని దాకి పోరి కడకొ
య్యన లోనికి సేరఁ నేగి మ - హావీరుండై

సీ. కృతవర్మ సత్యక సుతునితో బోరాడి
వారింపగాలేక - పాఱిపోయె
జలసంధుడను ధరా - జానికై నేయునితో
సమరమ్ము గావించి - సమసిపోయె
నదరి సుదర్శనుం - డను ఱేడు సాత్యకి
తో యుద్ధమొనరించి - పోయె దివికి
శినివరతో దుస్స - సేన డాలమొనర్చి
చేవసాలక కాంది - శీకుడయ్యె

తే. గీ. విజయుపోల్కి మురాంత - కానుజుడు పెక్కు
రాథులంగెల్చి పోరాడు - చుండునంత
ధర్మజుం డంపబకవైరి - దర్పమెసగ
తరలి సేనాముఖమ్మున - గురునిగవిసె.

క. కవిసిన భారద్వాజుం
డవురా! నీవెట్లు పోదు - వసుమతి గొనకే
భవదీయానుజు డెటు సనె
నవలోకింపవొ? యటన్న - ననిలజు డనియెన్.

మోహన—ఆది

ప॥ ఎన్నడీ యేడ్చి విందు జేయించు-కొన్న రీతిమాటాడనేర్చితి ॥వా॥
అ॥ప॥ పున్నమునకుబోనిత్తువేనన్ను సన్నిన మొగ్గరమందు కేర్పడెను॥ఎ

చరణము

కాదు వీడు జేజేరాకొమరుడు-కదనసీముండు గాని
చూడమిచట గురుడనిదైవంబని-వాడియెలుంగ కపల్కెదొబాపడ ॥ఎ

క. అనిపల్కుచు గద చేకొని
పనివడి సారించివైవ - బాలుడు సటుచెన్
ఘనమధ్యమ్ములు గూలెను
వనరుచు సారథియు బ్రెల్లె - వైరులు వడన్.

ఉ. బెబ్బులిగన్న లేళ్ళగమి- పోలిక జెదర పందరై బలం
బుబ్బుసెడన్ బకారి సన నొండక-దమ్మన ద్రోణుడెక్క రా
దెబ్బున నమ్ములం గురితు - తెంపున వాయుసుతుండు చే నొగ
ల్దబ్బున బట్టిపీచెను ర - థమ్ము విరోధులు విస్మయపడన్.

ఉ. అంతకసన్నిభుం డగు బ - కారి ధనంజయుగాంచి యెంతయుం
సంతసమంది సూతసుత - జయ్యన దాకితొలంగ జేసి రా
వంతనలోక కౌరవుల - నయ్యెడ బెక్కుర గూల్చి కర్ణు న
త్యంతము గాసిపెట్టునెడ - నర్కసుతుండునురక్తనేత్రుడై

తే. గీ. అనిలజు నిరాయుధుం జేసి - యంపవాన
గురిసి కుంతి కొసంగిన - వరము దలచి
గెడపుటుడిగి నవ్వుచు వింట - గడుపు బొడిచి
పలికె నీవిధి నవమాన - పడ వలముడి

ప॥ కదనవలాదిగా గాండీవిజితిని-మిడుకకేయనికి నడచివచ్చితివ ॥క॥
అ॥ప॥ అడుగనీకెంభఖండనంబింటి-కదనయందుమాయడచిపడకయిట్టు

చ ర ణ ము

వనమునం గందమూలమ్ములుదిని-మునివై యుండక నీకేలకలను ?
అనయమురాకునను బోటితో నెపుడు-చేయులతింగని సేయుచూహవము!

తే. గీ. బడలినాడవు కాబోలు - పాప మీవు !
కలయగా నరనారాయ - ణులనని యట
నీదడీలుకొమ్మింక - చేతగాని
ఖండవనమునకు రాకుమో - తిండిపోత !

వ. అనిపల్క వృకోదరుండు విన్ననివొయిగంబుతో సవ్యసాచి కడకుం జనియె. సాత్యకియు కురుబలంబుల వేటాడుచు గడకు భూరిశ్రవునితో బెనంగిపోరునెడ నయ్యిరువురు గొంతపడికి పాదచారులై మల్లయుద్ధం బొనర్చుచో భూరిశ్రవుడు పెద్దయుం బ్రొద్దుహోరి డస్సియున్న కృష్ణార్జునులేలంబడవైచి మొగసియురంబు నిరుగాలం ద్రొక్కి కృపాణమ్మున కంఠమందునియు నేయుచున్నంత గోపాలుం డది కని వేగిరపడి యర్జునుంగాంచి.

శా. నీకుం దోడ్పడవచ్చి నాయనుజు డౌ - తే డస్సి భూరిశ్రవుం
డాకంజాలక సింద రాని దురవ - స్థంబొందుచో జూతువే
లా! కంఠం బిపుడుత్తరింప గరవా - లంబెత్తి, వేద్రుంపు మో
యీకొం డేయ! కరం, బనన్యజయుండ - ట్లేద్రుంచెత ద్బాహువున్

తే. గీ. తునిసిపడి బాహువు భుజంగ - మన జెలంగ
నతడు గాండీవికన తగు - నయ్యా! నీకు
జలజనాభుని దురుప దే - శమున జేసి
పరునితో బోరు నన్మోయు - టరయ పార్థ!

వ. అనవిని విజయుండను

ఉ. మారెదె వేలవిన్నుతుల! • కోర్వదనచ్చి భిరాన గాచితో
నేరని యూ యోధపుల • కీమగి నాఘుము. ధర్మమున్నచో
మారసమాను నట్టి ఘుడి • మాన్యుడు మాతుని కూల్తు గొల్తు! తా
ర్మారగు ధర్మముల్ మని • యాసిసురియోధను కారణమ్మునన్.

మంజరులు

ఆసీన నిష్ఠతో నుండి చెరువు దరి • తపస్సుత్కటమ్మునను
రణభూమి శిరమ్ములు పెఱచుకొనుచు బ్రాయోపవేశమునను
ప్రాణాయామపరుండై యుండ • పరికించి శినివరుండు
చేనున్న కత్తితో జేసె శిర • శ్ఛేద మమితకోపుండు

క. అదిగని రాధేయుండ
య్యాగనున శైనేయు దాక • నతి దాక్ష్యం
బదునగు నారసముల జే
ఊదవగ గొట్టంగ శాత్ర • వొంటువలసికిన్.

వ. అట్లు పలాయనుండై కౌంతవడికి కవ్వడి నెమరొల్కప నలిగి కిరీటి రాధేయున కిట్లనియె.

కాంభోజి—రూపకము

ప॥ ఏటికి భీముందూఱితి – విప్పుడు సాత్యకి గెలువడె ॥ఏ॥
అ॥ప॥ ఓటమియున్నెలుపు గలుగు – యుద్ధములో నెట్టిఘనుల ॥ఏ॥

చరణము

అలతివై బకాంతకు నీ – వాక్షేపించితివి గాని
తులువా నీకులము గుణము – దోచెంబ్రజకెల్లరకును ॥ఏ॥

ఉ. పాడిదొలంగి చేతివిలు • భగ్నమొనర్చిమదాత్మజాతు డు
న్మాడిరి నేను లేనిసమ • యమ్మున; దానికి నీవు చూడగా
పాడిమెయిన్ ద్వదాత్మభవు • భవ్యశిర మ్మొకవాడికోల దు
న్మాడుదు. నిన్ను భండనము • నన్ బలివెట్టుదు భారతాంబకున్.

వ. అని పల్కి కర్ణుం దరిమి తత్కుంగల సైనికుల పైబడి యేట్లాడు చున్నంత సుయోధనుండు రాధేయున కిట్లనియె.

చ. చలమున భీమసాత్యకులు ♦ సాయము రా విజయుండు సింధుభూ
తలపతి యున్నవంకకటు ♦ దర్పయినం జనుచున్నవాడదే
జలజహితుండు గ్రుంకుతఱి ♦ సన్నిహితం బగునంతదాక నీ
యలవు బలమ్ముఁజూపి మఘ ♦ వాత్మజు నెట్టులొ నిల్వరింపుమా.

వ. అనిన విని కర్ణుండును.

చ. వడముడి వాడితూపులకు ♦ బాల్పడి దేహముచాలనొచ్చని
య్యెడ, నగుగాక, నాతను వ ♦ ధీనము జేసితినీకు గాన క
వ్వడి నెటులో వికర్తనుడు ♦ పశ్చిమశైలము జేరునంతకుం
గడిమిదలిర్ప నిల్పుదును - కయ్యమునం దిటుపై సుయోధనా!

వ. అని పల్కి.

చ. బలరుహమిత్రనందనుడు - సైనికులం బురికొల్పి కవ్వడిం
దలపడి విక్రమంబెసగ - దారుణభంగి రణమ్మొనేయుచో
పలరిపునందనానలుడు - వైరికులాటవి గాల్చుచుండ నా
జలరుహనాభుడిట్లనియె - సంగడికానికి కూర్మి క్రీడికిన్.

ఆరభి—ఆది

ప॥ కనుగొంటివె పార్థా! సేరబోయె - దివకరు డా
యస్త్రాచలసీమకు ॥కను॥

అ॥ప॥ వెనగులాడ జన - దింక వీరితో
దునుమాడందగు - సైంధవుశిరమును ॥గను॥

చ ర ణ ము

పాశుపతమువి-టస్సంధింపరము-పార్వతీరమణు నెదధ్యానింపుము
నేపదు పాయంబొండుగల్పింతు-నీసల్పినప్రతినం జెల్లింతును ॥కను॥

చ. మరుగుపడంగ నర్క కవి - మండల మేనొక మాయజేసి చూ
పఱచె తమంబు నుం బ్రతిన - భంగము నొందె నటంచు సింధు భూ
వరుఁడును కొంచెపుబ్బురము - వాసి యథేచ్ఛగ సంచరింప నీ
వెఱవున సైంధవు దునిమి - వేగ కృతార్థుఁడ వౌదు నర్జునా!
వ. అనిపల్కి మాధవుండు మాయాతిమిరంబున తిమిరారింగప్పిన

తే. గీ. తరణి గ్రుంకె నటంచు సైం - ధవుఁడు తేరి
పైని నిలుచుండి తలయెత్తి - పడమటి దెస
జూచుచున్నంత సురరాజ - సూను డొక్క
సాయకమ్మున వాని మ - స్తకము దునిమె.
వ. అప్పుడు సత్వరుండై శ్రీహరి పార్థుంగని.

చ. ఇలబడరాదు వాని శిర - మించుక సేపట లాకసమ్మునన్
నిలువు మటన్న క్రీడియును - నేర్పున బంతి విధాన ద్రిప్పుచున్
ములుకుల మోపున న్నభము - ముట్టగ గొట్టుచు నెంతకాలమీ
నిలుపుట పల్కవే? యనిన - నీరజనాభుడు క్రీడికిట్లనెన్.

తే. గీ. ఏమఱక వీని శిరము ఖం - డింపబడు న
టంచు నశరీరవాణియు - న్నానతీయ
ధరణి బడనేయు వీని మ - స్తక మెవండు
వానిశిర మప్పుడే నూరు - పఱియలగు న
టంచు సైంధవుతండ్రి శ - పించె తపసి.

వ. కావున నావృద్ధక్షత్రుండీశమంతపంచక సమీపమున జపంబొనర్చుచుండు నీశిరంబా తపసితొడపై బడునట్లు గొట్టుమన నతండట్లుసేయ తచ్ఛిరంబాతని తొడమీద బడిన దిగ్గనలేచి త్రోచిన నది భూమిపయిం బడుటయు న త్తపస్వి శిరమ్ము సహస్ర ఖండములయ్యె నచ్యుతుండును మాయాతిమిరంబు హరింప వృద్ధార్కుండు లోచన గోచరుండయ్యె నంత క్రీడి సవిస్మయుండై గోవిందునకు సాష్టాంగపడి

కాఫీ— ఆది

ప॥ పరమపురుష గోవింద రమాధవ-పద్మనాభ శౌరి దయానిధీ ॥ప॥

అ॥ప॥ గరుడగమన క్షీరాంబుధిశయన నగధరిత మనస సరసిజనయనా ॥ప

చరణము

హరిముకుంద గోపాల పరాత్పర-ఆదిదేవ శరణాగతరక్షణ
కరివరదా విశ్వేశ మురారీ - నరసింహా కేశవ నారాయణ ॥ప॥

చ. కలశభవాదియోధులుండ - గావలియున్న బురారికేనియు
న్నలుపగ జెల్లునే పతిప - సైంధవు గూల్ప - మహానుభావ నీ
యలఘుకృపావిశేషమున - నల్లు కృతార్థుడనైతిగాక భూ
తలమున గట్టిపోటరి యగ - దల్పగ శక్తుడనే? పరాత్పరా.

వ. అనిపల్కి క్రీడిభుజము దట్టుచు జగన్నాథుం డిట్లనియె.

సీ. అతిమానుషమ్మైన - నర్ధరాత్రమున నం
గారపర్ణు జయించు - పోరు నాడు
మాయాకిరాతుని - మాఱ్కొనే తెంచిన
త్రిపురారితో బాహా - రించునాడు
వనధిమధ్యమున డా - గిన కాలకేయాది
దనుజావళింగూడి - పెనగునాడు
గోవులకై భీష్మ - కుంభసంభూత క
ర్ణాదులంగూడి పో - రాడునాడు

తే. గీ. నీకెవరు సాయమైరి లోకైకవీర!
భవ్యభవదీయశౌర్య సం - పదయెగాక.
మనకొఱకు వేచియుండు ధ - ర్మజుడు సైంధ
వుని వధించుట దెలుపబో - వుదము రమ్మ.

క. అనిపల్కి క్రీడి దోడ్కొని
వనజాక్షుడు ధర్మజునకు - బవరమ్మున న
ర్జునుడు జయద్రథునిం గూ
ల్చినవిధ మెఱిగింప ముదము-నెంచె నతండున్.

శ్రీ

మహాభారతము



ప్రచండపార్థతము

కమాచి—ఆది

ప॥ వినిపింతు ప్రచండపార్థతంబిదె। నుడుసభికులారాముదమ్మున ॥వి॥
అ॥ప॥ పనివడిపార్థతు డాకలశభవునివరమ్మున నునుమాడినచరితము

చరణము

కురువిభుడాసైంధవుని చావునకు బరితపించి మిగుల రయమ్మున
గురునికడకుసని నిందింపగనా-కుంభసంభవుం డతనికిట్లనియె ॥వి॥

మ. నను నిందించెదవేల! దేవతలకై-నన్గెల్వగాబోల ద
ర్జును; గాంగేయునివంటి వీరుడె పరా-స్తుండయ్యె, మీ కౌరవుల్
ల్మ్నరంచు నృదిదోచె; గర్వ్యమున కే-లావచ్చితీ వంచనన్
ధనురాచార్యుడనన్ను పెన్గురభిమా-నంబిట్టు లేడ్పించెదున్.

సీ. సమవర్తి నందను-శకునిలో డబ్బిబ్బు
పాచికలాడించు-ఫలితమిదియె
ద్రౌపది నేక వ-స్త్రను రచ్చ కీడ్పించి
పరిభవించిన యట్టి-ఫలితమిదియె
కూడుగుడ్డకు దూర-గుల జేసి దాయల
వనుల కంపించిన-ఫలితమిదియె
సంధిపొసంగింప జను-దెంచిన మురారి
పలుకు లాలింపని ఫలితమిదియె

తే. గీ. చేతనగునేని బవరమ్ము - సేయుమన్న
చాలకున్నెడ ధర్మజు - శరణు జొరుము
చీటికిన్మాటికి న్నెంచి - చెడ్డలరయ
కెంతయు నీవు నన్నాడి - కింతు వేల?

తే. గీ. ధర్మవర్తనులగు పాండు - తనయపంచ
కమున కంతలు చేసిన - కఠినకర్ము
లైన మీపక్షమున యుద్ధ - మాచరించు
నట్టినేను నిజముగ బ్రా - హ్మణుడగాను.

వ. అనికవలి మరల నొకంతకు శాంతించి యభిమాన వశమ్మున దుర్యోధనున కిట్లనియె.

హంసధ్వని—ఆది

ప॥ వినుదుర్యోధన పలుకులతోనిక - పనుబోటికి పనిలేదు నా ప్రతిన విను॥ వి
అ॥ ప॥ కనుము నేడు పాంచాలుర జంపక కవచంబూడుచువాడగాను నే॥ విను

చరణము

పురికొల్పుచు సైనికుల నెల్లరను - పరికింపుము నా శక్తి నీ రేయి
దురమున నా చేతికి దాటువారి బరిమార్పుమంచు బల్కుము ద్రోణికి॥ వి

చ. అనిన సుయోధనుండు సని - యంగవిభు న్మతి తక్కుయోధులం
బనివడి నిల్పె కయ్యమున - పాండుకుమారులు సేనతోడ మా
ర్కొన దుములమ్మొసాగె నట - కుంభభవుండు మహాపరాక్రమం
బెనయగ నంపవాన గురి - యించుచు నుండె విరోధిసేనపై.

వ. భీముండొకవంక కురుకుమారులతో యుద్ధమ్ము సేయుచు దుర్మద దుష్కర్ణులం జంపి ద్రోణు నెదుర్కొనసాత్యకి ధృష్టద్యుమ్న ఘటోత్కచ ప్రముఖులు కర్ణ సోమదత్తాదుల నెదుర్కొని పోరాడుచుండ ద్రౌణి ఘటోత్కచుని కొడుకగు నంజనపర్వుం గూల్ప రోపించి ఘటోత్కచు డశ్వత్థామపై బడి భీమంబుగ సంగ్రామం

బొనర్చ గురుసుతుం డద్దానవు గాంచి పాండవ సైనికులం బెక్కం
డ్రడ నగ్గాడి పాంచాలుర నేట్లాడుచున్నంత బకారియొక్కచోగురు
వృద్ధుండగు బాహ్లీకుంజారా నర్జునుండు ధృష్టద్యుమ్నాదులంగూడి
ద్రోణుపై బడ దుర్యోధన ప్రేరణమ్మున గర్ణుడు విజయుంగూల్తు
నని ప్రగల్భములాడుచునెడ గృపుండు రాధేయున కిట్లనయె,

ఉ. నవ్వుదు రెవ్వరేని విని - నం బెసరిజ్జాలు గట్టిపెట్టు మా
కవ్వడి గెల్తునంచు బలు - కిన్మతి సిగ్గటు లేకపోయె? నీ
క్రొవ్వులు ఘోషయాత్రకును - గోగ్రహణంబున కెందు బోయెనో
యెవ్వ రెఱుంగ రావిజయు? - హీనబలు న్నిను, సూతనందనా!

వ. అనవిని కర్ణుండు రోషించి,

చ. పలికినఎంతపట్టు నలు - పంగలవాడను నన్ను నీవిటు
ల్బలికిన లోపమున్నదె? నృ - పాలునిజూచియె యూరకుండగా
వలసెను కాదయేని కర - వాలమునం దెగగోయకుందునే
తలపడి నీదునాలుక? వృ - థాకలహాంబిటులాడ కెన్నడున్

తే. గీ. మామనిట్లాడ గోపతా - మ్రాక్షుడగుచు
గత్తిదూసి యశ్వత్థామ - కర్ణుని దెస
కేగునెడ నడ్డుపడికౌర - వేశ్వరుండు
ద్రోణిశారద్వతుల వేడి - దత్తరమున

సావేరి - ఆది

ప॥ నన్నుజూచిచాలింపుడు కలహమునాయమ్మానె? మనలోమనకీవిధి

అ॥ ప॥ అన్నన్నా! పగవారు చుల్కగానవలోకింతురుగాదెమనలనిక॥

చరణము

గురుడు మీారు మద్రేశ్వకర్ణులు - ధరయేలింపగ నున్నారు నన్ను
నిరుపమాన విక్రమసంపన్నులు-ధరణిసురలయ్యా! శాంతింపుడు ॥న॥

చ. అని నరపాలు డాకలహ - మాపెను, సాత్యకి సోమదత్తునిం
దునిమె, రణమ్ము ఘోరముగ - దోచెను శూలతనూజు డాకిరీటి

య్యాన సహదేవుడు న్విరథుఁడై యుధరూనఁబడెన్ ఘటోత్కచుం
డనుపమశక్తిమీర డెగ - టార్చె నలంబుసదైత్యు నుగ్రతన్

చ. అనిలజసూతి రాత్రిసమ - యంబగుట న్బలమెక్కుడై విక
ర్తనసుతుడా! పోరునెడ - ప్రాణము గామకొనంగ కర్ణుడు
న్దనకు బిడౌజు డిచ్చిన ఘనంబగుశక్తిని వైవ దానవేం
ద్రుని యురమొంబగిల్చి యసు - వుల్గొని వాసవు జేరె సద్దియున్

క. మృతుడైన హిడింబాసుతు
గతిగని పాండవులు వగవ - గమలదళాక్షుం
డతిమోదమంది వలమురి
లతిరావంబెసగ నూఁగ - నజ్జడనియెన్

శా. బావా, దేవ, మహానుభావ, బలసం, పన్నుండు హైడింబుడే
జీవమ్ముల్దొలగ న్విచారపడక! - సింహారవం బేటికో
గావింపన్మణిపాంచజన్యమిటుల - న్ఘాటించి పూరించి తే
లా! విన్పింపుము మావిచార మెటు నీ - కానందమై తోచెనో

వ. అనిన వాసుదేవుం డిట్లనియె.

చ. కవచము కుండలమ్ములను - గైకొని కర్ణునికిచ్చె శక్తి వా
సవు డది యున్నచో గెలువ - సాధ్యముగాదతనిం బురారియున్
దివిజవిభుండు కర్ణుడు, గతించెను వానికి శక్తి, నీకు మృ
త్యువుదొలగెంగదా యని కుతూహలమొందితి, శంఖమొత్తితిన్

తే. గీ. నాకు నాప్రాణములకన్న లోకపాల
వరులకన్న నెక్కుడు నీవ - సమరమందు
నిన్ను రాధేయు డిక జంప - నేర డంచు
హాయిగా నిద్రబోదునీ - రేయి, పార్థ !

వ. అని సమాధానమ్ముఁ జెప్పి హిడింబానందనుని చావునకై శోకించుచున్నవారిని వారించె నంతట మాయావియుం బోలెను కొంతవడవు యుద్ధమ్ముఁ జాలించి చంద్రోదయంబు గాంచి యంత సుఖయుద్ధ బలంబులుం డాకి పోరుచో శత్రుబలంబు జాలఁ జేసిమాదవాశ పాంచాలబలంబుం గూల్చుచు విరాట ద్రుపదుల జంపె దృష్టద్యుమ్నుండు మంపిపనుడు ద్రోణుంగూల్తునని శపథంబు చేసి ... నై నిజ సైనికుల నడుమ మాడువ సూక్ష్మోపాయుడగు ... కోదండహస్తుండై యుధిష్ఠిరుల డగ డాయ్పుచు ద్రోణుని నెదుర్కొని పోరాడుచున్నంత కవ్వడితోడ్పడి ధనురాచార్యునితో పోరాడుచున్నపుడు కమలనాభుండు పార్థున కిట్లనియె.

శంకరాభరణము—రూపకము

ప॥ చేత ధ్ధనువున్నవఱకు - జే జేలు జయింపలేరు ॥చేత॥

అ॥ ప॥ వీతభయుని నిరుపమాన - నీ కలశభవుని ॥చేత॥

చరణము

దీనికొండుపాయ మేను - తెలిపెద నాలింపు పార్థ!
వీనికి వినరానిమాట - విని చిన ధనువుం దృజించు ॥చేత॥

క. భీమునిచే బడె నశ్వ
త్థామయనంబరగు దంతి - దాని నెపముగా
నామాట జెప్పు డశ్వ
త్థామ గతించెనని యాయు - ధము త్యజియించున్.

వ. అంతటం బరిమార్పవచ్చు నని పలుక ధర్మజార్జునులొడం బడకుండిరి భీముండు సని కేకవెట్టి భారద్వాజుండు నమ్మకుండె నట వాసుదేవుండు ధర్మజుంగని సాభిప్రాయమ్ముగా గర్తవ్యమేమన నతం డిట్లనియె.

ఉ. సేయునదేమి! కుంభజుఁడు - జేయుట, పందియు మందులేదు, నే
నేమొదిరింతు నయ్యనఘు - నెట్టులనో నను బంపఁదయ్య లే
దా, యనిసేత మానుకొని - యాజరము న్గోపినాంతరమ్ములం
బోయి తపంబు సల్పఁదము - బొజ్జలు మాకు లుపన్యసింపగన్.

వ. అనినవిని కృష్ణుండు నవ్వుచు,

ఉ. అమ్మహనీయుతో దెపగ - నక్కఱలేదు కృపుండనాటచె
దమ్ములతో వనమ్ములకు - ధర్మజ! బోవలేదు, పోయిన
న్నిమ్ముగ నుపంచు రావిడుచు - నే! యడియాసమెగాని, మాటసా
యమ్మొనరింపుమీావనృత - మింత మనంబున గొంకకియ్యెడన్

భైరవి—రూపకము

ప॥ తెలిసె నీమనోభిమతము - తెల్లముగా గోపాలా ॥ తె॥

అ॥ప॥ పలుకు మందు వానితో - బిలుకుమారెనంచు ద్రౌణి ॥ తెలి॥

చరణము

కల్లలాడి గురుని జంప - కిన్నను మఱి పాపమున్నె ?
చెల్లరె! యిహపరములకుం - జెడిధర్మజు డేమౌనిక ॥ తెలి॥

ఉ. ఎన్నెసురు దయ్యరో చదువు - సందెలు నేర్చిన దేశికుండు వి
శ్వాసములేక దబ్బరలు - పల్కి గతాసుని జేయుడన్న రా
శాసులుగూడ సేయని య - కార్యము, తుచ్ఛపురాజ్యకాంక్షచే
వాసియు వన్నెయుం జెఱచి - భారతవంశము పాడొనర్తునే!

చ. వెలదిని గొల్వులో బరిభ - వింపగజూచుట, కాననాంతర
మ్ములు వసియించుటల్ విరటు - పొంతవసించి వినింద్యవృత్తులం
గొలుచుట సత్యధర్మముల - కుం జెడిపోదుమటంచుగాదె, కా
వల్తు క్షమించుకొందునొకో! - పాయక రిత్తవచింపి కేశవా!

వ. అనిన కృష్ణుండును.

ఉ. పాండవపక్షపాతమున్ గనకు - పాయము జెప్పితి నాలకింతువా
గండము దప్పె. నా పలుకు - గా; దమృతమ్ము వంచించి నీవు తు
చ్ఛుండవుగాక ద్రోణునకు - సోదరులందరి నప్పగింతువా!
చండతరాటవి న్నుదము - [illegible] తోచినయెట్లచేయుము, ఖిం
మండబనేమి [illegible] చనక - నొయ్యన ద్వారక కోయి ధర్మజా!

వ. అనిన విని ధర్మజాతుండు వాసుదేవుం గని

చ. అమృతము [illegible] - బలికెదగాని మహాత్మా! పాడునం
దనులకు దైవము గ్రహము, - తల్లియు, దండ్రియు, సర్వమీవె; నీ
వినిచినదెల్ల వీరలకు - వేదము గాన నసత్యదోష మి
య్యనువున [illegible] మాధవా!

వ. అనిపల్కిన జనార్దనుండును.

తే. గీ. అనిలసూను డశ్వత్థామ - యను గజమ్ము
నేసె, దన్నామమున నిలు - గ్రొత్తి పల్కు
మరల మ్రొక్కగ కుంజరం - బనుము దీన
నమృతదోషమ్ము రాకు కా - ర్యము ఫలించు

మంజరులు

అనిపల్క సమ్మతించి ద్రోణుకడ - కా ధర్మజు డేతెంచి
తనకుగృష్ణుడు చెప్పినవిధమున - ననకుంభజు డాలించి
తనయునకై శోకించి బ్రహ్మరం - ధ్రమ్మున బ్రాణమువాసె
గని పార్షతుండు గురునిశిరమ్ము - ఖండింపంగ వడి డాసె

వ. అట్లుడాసి ధర్మజాదులు వారించినను వినక కరవాలమ్మున ధనురాచార్యు కంఠమ్ము దెగగోయ సహింపక సాత్యకిధృష్టద్యుమ్నుంగని

సారంగ—రూపకము

ప॥ క్షత్రియ చండాలుడవై - శివకంఠము గోసినావ ॥క్షత్రి॥
అ॥ ॥ పాత్రాపాత్రము లరయక - పాంచాలకుల కళంకా ॥క్షత్రి॥

చరణము

ద్రౌపది తలవంచ నలిగె - తోడబుట్టు నీవగుటను
గావమోదిపై పాండవ - పక్షముకేను నెలచినావు ॥కృ॥

తే. గీ. కౌరవులు పాండవులు పెంచి - గారవించు
దేశికునకట్లు ద్రోహమ్ము - చేసి మొదను
బ్రతుక నేర్చిన నామరూ - పములుగలిగి!
పాండవ శ్యాలకుడనంచు - బ్రతికినావు.

వ. అనిన ధృష్టద్యుమ్నుండు సాత్యకింగని.

చ. పదులకు దెల్ప నెల్లరును - ప్రాజ్ఞులెపో! తమతప్పు లెవ్వియో
యెఱుగరు సౌమదత్తిని వ - ధించితి వేమిటు! భీష్మునేగతి
న్నరుడు జయించె! నేడు ఘట - వంచను గూల్చగ ధర్మసంభవుం
డరిగిన మార్గ మెట్టిదియో! యుండరికి న్వికటమ్ము గాదొకో!

వ. అని సమాధానముం జెప్పు వార్ష్ణేయుని చులకనం జూచుచు నర్జునుం డిట్లనియె.

ఉ. కల్లలు పల్కనేల కుల - గౌరవముం జెడగొట్టుకొంటచే
నెల్లరిలోన మేముతల - లెత్తక సిగ్గిలుచుండ నయ్యయో!
చెల్లని సాహసమ్మున ని - సీ! శరసంతముగోసి నేటి కి
వ్వల్లన నచ్చమైన మఱిప - దాన్వయము న్మలినం బొనర్చితే!

వ. అనవిని కటకటం బడుచు ద్రుపదసూనుం డర్జునున కిట్లనియె.

చ. ద్రుపదకులమ్ము నల్పపడె - ద్రౌపదినిచ్చినవాడె మీకు మా
కిపుడది క్రొత్తగాగలుగ - దేమనుకొన్నను లాభమేమి! చు
ట్టపు మరియాద నెంచి జగ - డమ్మున సాయముసేయ వచ్చుట
న్నెపమిడి బుద్ధి చెప్పితివి - నినన్నుగా బనిలేదు, వాసవీ!

చ. కలశభవు న్వధించుటకు - గా జనియించితి జన్మమందు కే
వల; మటుగాన గుంభజని - ప్రాణము వాపితి, దోసమెట్లగున్.

తలఁపుము, నీతనూభవుఁ డ - ధర్మముగా విఱుద్రుంచి పోరిలో
బలువురు చుట్టుముట్టి యటు - ప్రాణము దీయఁగ హేతు వీతఁడే

వ. అని పల్కినం గోపించి సాత్యకి.

అఠాణా—ఆది

ప॥ సిగ్గుమాలి నోర్మూసికొనక కిల్బు - చేసిన చేత సమర్థింతు వేల॥సిగ్గు
అ॥ప॥తగ్గ శాస్త్రినీకియ్యెడజనగ మిత్రాగ్రజుబోతువలెవదరుచున్నావు॥సిగ్గు

చరణము

శిరమింకను పగులదేల నాలుక - చీలికలై చనదేల? పాపాత్మ
గురుపరాభవ మహాపాతకమున-కొడిగట్టిన చండాలుఁడవీవు ॥సి॥

తే. గీ. అనుచు బల్కి కోపారుణి - తాక్షుఁడగుచు
ధరకు లంఘింప దనయుర - దమ్మునుండి
కేశవప్రేరితుండైన - కీచకారి
రయమునన్ బట్టినిలుప పా - ర్షతుడు పల్కె

శా. రానిమ్మాతని నిల్వరింపకుము వీ - రమ్మెల్ల జూపింప ని
మ్మేనుం జూతు, వివాదమేమిటికి? - పోనిమ్మంచు శాంతించుటన్
దానేమా ప్రకటించుకోదొడగె వా - గ్దర్పమ్ము భూరిశ్రవుం
గా నన్నుం దలపోసెనో - విడువు మజ్ఞానమ్ము వారించెదన్.

చ. అనవిని పాండవాగ్రజుఁడు - నంబుజనాభుఁడు వారినిర్వుర
న్బనివడి శాంతచిత్తులనొ - నర్చిరి, ద్రోణసుతుండు నయ్యెడం
గనుగవ నెఱ్ఱదామరల - కైవడి కెంపుజనింప నుగ్రకో
పనుడయి రోజుచుం బ్రళయ - భైరవుపోలిక బల్కె నీవిధిన్

పూర్వకళ్యాణి—ఖండగతి

ప॥ ఖండనము తొలగిపో - కుండు డీనాటితో
బనిదీర్తు పాపులారా - పాండునందనులారా ॥పని॥

అ॥ప॥ దండనార్హుల రీ ర - పాండవము గావించి
తండ్రియుణ మీనాడు - తప్పకే తీర్చెదన్ ॥ఖం॥

చ ర ణ ము

జనకుఁ జంపిన కోప - మున కుమారముఁ బూని
జనవిభుల దెగటార్చిన - భృగురాముని పోలిక
జనకవధ సంజాత క్రోధ - మున నీ ద్రౌణి
సాయకాగ్నికి మిమ్ము - శలభముల గావించు ||ధ||

వ. ఇట్లుపల్కె.

సీ. బ్రహ్మాండభాండంబు - బ్రద్దలై పేటెత్తి
బోరున నిర్ఘోషంబు - మ్రోతలెత్త
జవ్వాడి ధారుణీ - చక్రమ్ము గిర్గిరం
దిరుగ, మార్తాండుండు - తేజమెడల
దిక్సామజమ్ములు - తెల్వ, చుక్కలురాల,
గ్రహసమూహమ్ము చీ - కాకువడగ,
కులశైలములు గ్రక్క - దల, నేడు వారాశు
లేకమై భూభాగ - మెల్ల పొరల

తే. గీ. శస్త్రగురు తనయుండు నా - రాయణాస్త్ర
మేయగా నది పెనుమంట లెగయ వచ్చు
టరసి సైనికు లెల్లరుం - బఱవ దొడగ
వడి జనార్దను డనె నెల్ల - వారు వినగ

క. నారాయణాస్త్రమత్యుది
మీరాయుధములను విడచి - మీ వాహనముల్
బీరముడిగి డిగ్గి నమ
స్కారము గావింతురేని - కాల్పదు మిమ్మున్.

వ. అనుటయు సకలజనంబు లట్లుగావించునెడ వాయునందనుడు సైనికుల కిట్లనియె.

చ. వణికి నమస్కరింపకుడు - వాహనము ల్దిగి శస్త్రసాయక
మ్ములన కదిశాస్త్రవున్ శరణు - బొందుటయే యగు భీతిమానుడే

ననుచెద ద్రోణినాయకుండ - నవ్వుకొలలరాచపుట్టు వం
దిన మగవానికిం దగునె - తేజము వహ్నికోనంగ జూచుటల్.

మ. అని కుంతీసుతమధ్యముం డఖలు శంఖారావముం జేసి ని
ల్చిన ప్రత్యర్థిశరానలంబు వెసగా - చ్చిన్నంబులెం జుట్టుము
ట్టిని కృష్ణార్జును లాయుధమ్ములని ను - జ్జ్వలైతేరిపై నుండి చ
య్యన నాథుని డిగ్గద్రోసి ... - య్యస్త్రంబు శాంతింగనన్

వ. అంత నశ్వత్థామయు గోపావేశంబున ధృష్టద్యుమ్న సాత్యకుల మూర్ఛనుంచి కవ్వడిం దలపడె.

శంకరాభరణము — త్రిశగతి

ప॥ కూకడ విలువిద్య నేర్చి - మాకైపోలకదెదవా ।మా।
అ॥ప॥ పోకార్తు నేడు పారి - పోక నిల్వుమో క్రీడి ।మా।

చరణము

కల్లలు బల్కించి ద్రోణుం - గడతేర్పించితివి చెనటి
యిల్లలికిన బందువమ్యో - నే ద్రోణాయని లేడే ।మా।


తే. గీ. అనుచు బావక బాణమే - యం గిరీటి
సరగ బ్రహ్మాస్త్రమున దాని - సమయు జేసె
ద్రోణి విలుపాఱవైచి ర - థమ్ము డిగ్గి
యేగునెడ వ్యాసుడెదురై వ - చించె నిట్లు.

మ. నరనారాయణు లాదిమానులు జగ - న్నాథ్యు ల్సమస్తావనీ
భరముంబావగ ధర్మమెల్లెడలని - ల్పన్ జన్మముం బొంది రి
ద్ధర కృష్ణార్జుననామము ల్వడసి స - త్యప్రజ్ఞ లన్వారి ని
ర్జరులైనం బరిమార్పజాలరు యథా - ర్థంబిద్ది ద్రోణాయనీ!

వ. అనిపల్కి వ్యాసభగవానుండంతర్ధానంబునంద ద్రోణియు కురుపతి పాలికింబోవ పాండవులు సంతసమ్మున నిజశిబిరంబులకుజనిరి.

శ్రీ

మహాభారతము



కర్ణప్రతాపము

భైరవి—ఖండగతి

ప॥ వినిపింతు కర్ణప్ర - తాపసత్కథ నేను
వినుడు పుణ్యాత్ములారా! - సభాసదులార ॥వి॥

అ॥ప॥ ధనువు చేతంగొన్న - ఘనులలో మొనగాడు ॥వి॥
ననిమిషాదులకే - నజేయుండు కర్ణుండు ॥వి॥

చరణము

శరగురుండు గతింప - కురువిభుడు రాధేయు
సైన్యాధిపతిగ జేసెఁ - దూర్యారావమ్ములు మ్రోయగ ॥వి॥
నిరుపమ పరాక్రమము - నెఱిపి రిపుసైనికుల
నుఱుమాడె తొలినాటి - బవరమున నవతి

సీ॥ తగిన సారథిలేమి - తలచి దుర్యోధనుం
డంగరాజునకు మ - ద్రావనీశు
సారథ్య మొనరింప - సంప్రార్థనము చేయ
వినక తోఁచినరీతి - విచ్చలవిడి
నేనేమి పల్కిన - నిచ్చగించు నిబంధ
నమ్మున శల్యుండు - సమ్మతించె
నుభయసైనికులు రణోర్వి కేతెంచిరి
సంగర ప్రారంభ - సమయమునను

తే. గీ. అశ్వత్థామ యిట్లనుచు శల్యుఁ డెన్నుతఁ
సూతసుతమెచ్చొనలు చు మె " చెప్పనుదిరేశ
నందనుం డెంతయు నుగ్రుఁడై * నందనుండు
పలికెనిట్లు మద్రప్రభూ * వాలుఁగోల.

ఉ. సూతకులంబు నీకుఁ దగ * సుందర మనోజ్ఞమూర్తిలో, బురా
రాతికి సఖ్యవోలిక, జ * రాసుతమాతలె క్షైకసీల, మురా
రాతికిఁ గీర్తికింపగు, వ * రమ్ము ప్రధాన నక్షత్రమై
ఖ్యాతిగడించి నాకు విజ * యంబగు రాజ్యముమద్రభూవరా!

ఉ. కవ్వడిగాదు నేను కలఁ * కంబున నిల్చున నిల్చుగాక దా
దవ్వుల గాలికోలి ఘన * దర్పము దూరి విరోధివర్గముం
గ్రొవ్వడఁగించి శత్రుసుతు - గూల్చి సుయోధనునవ్వకీర్తిచేద
న్నవ్వులఁగావునానుడులు-నమ్ము మసేయుము కాలకృత్యమున్.

వ. అనిన శల్యుండును.

కేదారగౌళ—రూపకము

ప॥ కుంతీతనయుల రణమున-గూల్తునన జగమునవ్వ ॥కుం॥

అ॥ ప॥ చింతింపుము మాటలకుం - జేతలకుం జాలదవ్వ ॥కుం॥

చరణము

కవ్వడితో నీకుఁబోల్కి - కలదా? సూతకులీనా
యెవ్వరెఱుంగనిది నక్క - యేడ? నాకలోకమేడ ॥కుం॥

సీ. కులమా, ప్రసిద్ధ వీ - రుల కాలవాలమై
యలరారు నలభార - తాన్వయమ్ము
బాహువిక్రమమా, భ- వానీకళత్రబి
డౌజాది సన్నుతి - భాజనమ్ము
సాధనప్రకరమా - సర్వ సుపర్వప్ర
సాదిత దివ్యాస్త్ర - సంచయమ్ము
సారథియా, సమ - స్త జగన్నియామక
స్తవనీయదేవతా - చక్రవర్తి

తే. గీ. నిరుపమాన ప్రభావుండ - విష్ణుగీటి
యాతనికి నీవు పోల్పఁ గే - దరసి చూడ
గర్దిపోచయు గదలింప - గా సశక్తు
లగు భవాదృశులకు ప్రశ - స్త్యములు మెంగమ.

చ. భువనములెల్ల భస్మముగ - బూన్చెడి జాలెదిప్పుడె యల్లుచో
పవనసుతుండు చేతగద - బట్టి రణంబున నిల్చి వేసి వా
సవ వరుణాది దిక్పతులె - సంగ్రామముముఁ జేరినారు, రా
కవలు నిరంకుశ ప్రసర - కర్ముకు, లెవ్వరిగూల్తు వీరిలో?

వ. అనవిని రాధేయుం డిట్లనియె.

మ. సరిలే సారధి చేయనైన యుపదే - శంబిద్దియా? క్రీడిమా
దిరి నేసారగలేనా? శౌరికి రణింపదే రీవు తొలంగ లే
వా? రణోత్సాహము వాపెదేమిటికి? చా - వులు మర్మములు జెప్పి పా
పురులై యట్లు తమంత నే పడిన భీష్మద్రోణు లన్నొంటివో?

వ. అనిన శల్యుండును

తే. గీ. దేవకీతనూజాతు మా - దిరి రథమ్ము
నడుపనేర్తు నేమోకాని - నరుని వోలె
నీవు యుద్ధము గావింప - లేవు. నిజము
నీకు జయమనుమాట కుం - దేటికొమ్ము.

వ. అనిన విని కనలి రాధేయుం డిట్లనియె.

నాట—ఆది

ప॥ నోరుమూసుకొని - తెరుబోనిమ్ము కాకులాడి ప్రాణములకు జెడకుము॥
అ॥ ప॥ మేరమీరి పరుషోక్తులాడెదవు సారాద్రావితివేమొ యీనాడు.

చ ర ణ ము

నరుపవాపులుదలంపక పురుషులు వనితలంగవయ జాతురుగాదే
పరువుమాలిపలుపురకు బుట్టిన-సాహాత్మ్యలుమీరెవ్వరెఱుంగరు

తే. గీ. సర్పసాయక భార్గవా - స్త్రములు గలవు
మాధవధనంజయుల బరి - మార్చ కెట్టు

లూర కేళోప్ప నమ్మూర్ణ - తేపనపవు
మీరా నిరాత్మ్యహానసంబు - లింకమాని.

వ. అన విని శల్యుం డను.

ఉ. పాయును రాష్ట్రబంధువ్యుల - భార్యల నమ్మగ జూతు రంగ దే
శీయులు, వారికేలెక వి - శీ ఁలు ద్రావితివన్న మాత్ర నా
కీయెడ బహ్మ్యాపోవునె మ - హాగ్రక శాపమునన్ రసావని
న్నియుండ రమ్మ శుల్కనాకా - విష్ణు మేగద భార్గవాస్త్రముల్!

శా. లేవో ద్రోవడి పెంక్షినారా సమరో - ద్రోంపి తసేనుండు గాం
పోవం గౌరవనాథు నీవచటతే - వోః శేవాశా కసారతల్
గోపుల్లోలుర పోవు నాడు! కనుతే! - గుఱ్ఱింపగా నేరవు
న్నావో! పార్థులాపు? కింకళ్ళీయు - న్నాపం దేమే యుందువే!

క. అనిన న్విని రాధేయుడు
వినవినయము నటించి కృష్ణ - విజయుల జూపిం
చిన వారలకు ధన ముసా
యనముగ నిచ్చెదనటన్న - నని శల్యుండున్.

శ్రీ రాగము—రూపకము

ప॥ ఎవరుంజూపగ జనిరే - దీను పాత్రతపాన మేల ॥ఎ॥

అ॥ ప॥ విరమించుమగదా గాండీవ - విముక్తశరపరంపరమె ॥ఎ॥

చరణము

దేవదత్త పాంచజన్య - దివ్యారవములె జూపును
కావలసిన కపి కేతన - కాంతిపుంజమే సూపును

సీ. వైశ్యపుత్రకులోక్త - వాయుపంబున కెంగి
భులువెట్టి మేపగా - గ్రొవ్వుపట్టి
రత్నాకరముపొంత - రాయంచ నొకదాని
గాంచి నాతో బర్వ - గా దొడంగు
మని మింటికెగసి పా - ఱ నొకంతకాయాస
పడి యీలదఱచి యు - వ్వనధిమున్గ

నంతలో గదుసించి - హారంగయు పేర్చున
రంగరు శారమ్ము - నొత్తుసేర్చె.

తే. గీ. మగడగమాంసలెయుంగొఘుర్ - గాంచి క్రొవ్వి
కొంబడియాయుగక శారమ్ము - వలెను రాజ
హారంగయుకు వార్థనడిరించె - పక్కతమున
చేటువాటిల్లు నీకు ము - మ్మాటికిప్రడె.

చ. హరిణము కేసరిన్, శశము - హస్తిని, సర్పము గృధ్రరాజమున్
గర మెదిరించు చందమున - గవ్వడితో బెనగందలంతు వీ
కరణి, పురారికి న్వశము - కాదు కిరీటి నెదుర్కొనంగ, నీ
గరువతనం బెఱుంగనిది - గాదుగదా మముబోటివారికిన్?

వ. అనిన కర్ణుండు కటకటంబడుచు గార్యభరంబున, గోప మాపుకొని.

చ. అడిగితినే ధనంజయు బ - లాతిశయ మ్మొగ్గి జెప్పుమంచు ని
న్నడుగక శాత్రవుం బొగడు-టొప్పునె? మద్రధ చోదకుండవై
చెడుగవు మిత్రవంచనము - సేయదలంచితి వంతమాత్రనే
జడియుదునే! సుయోధనుని - సఖ్యమెదం దలపోసి సైచితిన్.

వ. అని పల్కునంతలో యుద్ధప్రారంభమగుడు సంశప్తకులు సవ్యసాచిం దలపడిరి. అశ్వత్థామయు ధృష్టద్యుమ్నాదులజంపి కాని కవచమూడ్చనని పలుకుచు ఘోరమ్ముగ బోరుచుండె భీమదుర్యోధనులొండొరులం దాకిరి. కర్ణుండు పాంచాలకుమారులం బెక్కండ్ర జంపుచు బాండవసేనం గలంచునెడ సాత్యకి ప్రముఖులు భీమసేన పురస్సరముగా సనుదెంచి రాధేయు దాకునంత కృపకృతవర్మాదులు భీమాదులు దలపడి పోరుచున్నంత భీమసేనుం డంతకాకారుండై కర్ణనందనుండగు సత్యసేనుం దునుమ రాధేయుండును గనలి పాండవసైనికుల గూల్చుచు సాత్యకి ప్రముఖుల విరథుల గావించి ధర్మజుం దాకి బిట్టలయించి సారథిం జంపి కాందిశీకుం డగుచున్న యుధిష్ఠిరు దవిలి నిలువరించి యిట్లనియె.

దేవగాంధారి—రూపకము

ప॥ ఇంత చేతగానివాని - కేమిటి కీర్తియనిచేత ॥ఇం॥

అ॥ శాంతముగనుండిపోవు - కర్ణా ! నీ నోటి వాత ॥ఇంత॥

చ ర ణ ము

ఆచారపరుడవు నీకు - యాగాగ్న్యయనములు వెల్లు
రాచరికపు ధర్మమెంచి - రణమొనరపరాక్రమము పో ॥మి॥

ఉ. వచ్చినవాడ నే యలతి - వారలతోడనా కయ్యమాడ కీ
మచ్చిన నన్ను ఖండలను మార్కొన జూచెద, వింతసిల్లునే
పిచ్చితనంబుఁ తల్లికగు - పిండువై కావలెనన్నగాని ! వి
వ్వచ్చుని చెంత కేని సని - ప్రాణములుండగ జూచుకొమ్మికన్.

మ. అన లజ్జించి యుధిష్ఠిరుండకిగెన - య్యంగాధినాథుండు తో
పనుడై పాండవసేనపై బడియెదు - ర్వారప్రతాపుండు పా
వని రాధేయునిదాకి తూపులగమి - స్పర్శింప గర్ణుండు నా
తనివతుంబు విశాతసాయకములం - దాటించి నొప్పించినన్.

చ. కనుగవ కెంపుదోప నలు - కం బవమానసుతుండు వజ్రసా
యనదగు ఘోరభల్లమున నంగనృపాలునురమ్ము సింప మూ
ర్ఛనుగని సూతసూతి వెలు - చం జని భీముడు వాని నాలుకం
దునియలు సేయగా దివురు - తోడనె శల్యుడు వానికిట్లనెన్.

సారంగ—ఖండగతి

ప॥ శాంతింపుమా భీమ - సమదశాత్రవభీమ ॥శా॥

అ॥ప॥ సుంత కరుణించి తెగ - జూడ కీతని నాల్క

చ ర ణ ము

ప్రతిన జేసె కిరీటి - రాధేయు గూల్తునని
శతమఖాత్మజు ప్రతి - జ్ఞాభంగ మగుగాన ॥శా॥

చ. అనవిని భీముడు న్విడిచి - యంగవిభున్, శ్రుతవర్మముఖ్యులం
బనివడి పెక్కురంగెడపు - పట్టున గర్ణుడుమూర్ఛదేఱి పా
వని పయి నమ్ములం గురియ వాయుసుతుండును తీవ్రకోపుడై
ధనువునుద్రుంచి నారసము - తత్క్షణ మేసె నురమ్ముగాడగన్

చ. శకుని సుశర్మాదను లిగ్గి - కంప్యాన కోపమునై మదద్విప
ప్రకరము నావృకోదరుని - కై బురిగొల్పిన కూలనేసి ఘో
టకముల మూడు వేల్గెడపి - నామెయిన్ బలివెట్టి నుత్తమా
శ్వకుల రణోర్వికి న్పరత - సింహాదు భీము డుదగ్రకోపుడై

సీ. రాధేయుడా సౌబ - లపమును బొ గూడి
పాండవో ద్రేకము - బాపదొడగె
సంశప్తకులు దనం - జయుని బట్టి బి
ట్టలయించి నిర్జి - నస్త్రవితతి
శారద్వతుండు పాం - చాలకేకయాధిపం
జక్కడె మాయసంగినట్లు
ద్రోణతనూజుండు - గుపదతనూజాత
శినివరులం దాకి - చిక్కువఱచె

తే. గీ. శరవితతి భానుబింబంబు - మఱుగు వడియె
ఖండనం బతిదారుణ - భంగినొప్పె
గొంతవడికి వాసవి నెదు రొక్కనదలంచి
యస్త్రగురుతనయుండిట్టు - లనియె నిల్చి
పూర్వకక్ష్యాని - తీక్ష్ణగతి

ప॥ బీరమున్న నయ్యోడ నిలు - మోరి రాచవాడా ॥బీ॥
అ॥ప॥ పోరుమా నాతోడ నేను - పేరందిన విలుకాడా

చ ర ణ ము

అయ్యవారిగూడకల్ల లాడి గూల్చినాడవా
కయ్యమాడు ద్రోణ తనయు-గనులువిప్పి చూడనా ॥బీ॥

చ. అని శరవృష్టిముంచె దను - జారిని బార్థుని ద్రౌణి, దాన న
య్యనిమిష రాజసూతి చటు - లాంబకము ల్గురుపుత్రు మేన నిం
పిన బొడిజేసివాని బృథి - వీసురు డుబ్బగ, గ్రీడి ద్రోణనం
దను విరథుంబొనర్చి రణ - ధారుణినుండి తొలంగ జేసినన్.

తే. గీ. ధర్మసూనుండు తన్ను రా - ధాసుతుండు
తఱిమికొట్టంగ శిబిరమ్ము - దారిపట్టె

నది మెఱింగి మహోగ్రుడై - ముక్తుఁడౌచు
గదిసి కర్ణునెదుర్కొని - కయ్యమాడి
ఉ. భాను సహస్రతేజమున - భాసిలు కర్ణునెదిర్చి నిల్చారే
తాపరుడెంతయున్నగచి - దాశ్రితుడైనను జూచి నత్తు నీ
లోన శ్రమమ్ము లెక్కనని - లోకము పోసి మకుటము గూడి తో
త్రో నరుదెంచి యున్నకు గనుంగొను గడు భక్తి నమస్కరించినన్.

తే. గీ. ధర్మసూనుండు క్రీడి తా - కాశిసూజ
గూల్చివచ్చెనటం చెంచి - సంతసమొంది
కర్ణు నీవు వధించిన - క్రమముఁ దెల్పు
మనిన "సెలవిమ్ము కర్ణు గూల్చి" నని పలుక

వ. ధర్మజుండు నొచ్చియున్నచిత్తమ్మున నలుకగదిరికవ్వడితో నిట్లనియె.

హిం॥ తోడి—రూపకము

ప॥ సేమమడుగ వచ్చితివా - చేతగానివాని నా ॥సేమ॥
అ॥ప॥ చేమోడిచి యిటుల శిబిరముచేరిన యీయాడుదాని ॥సేమ॥

చరణము

రాధేయుని కోడుదని ను - యోధనుండు మున్నె జెప్పె
యోధుడవీవని నమ్మిట - నాది తప్పు కాదే నేరము ॥సేమ॥

చ. చులకన జేసి నన్నటుల - సూతసుతుండు పరాభవించినం
దులకక విచారమూనను న - నుం జెయి నిక్కి నవాని జంప కే
యలఘుదయామతి న్వదలి - నందుల కేడ్చెద, సూతనందను
న్గలన జయింపలేకిటుల - నన్గని నీవును నేడ్వవచ్చితే!

తే. గీ. తలప నేనొకరుండ రా - ధా తనయుని
కోడితినటంచునేమి! నే - డోడితీవు
వాయుసుతుడును గవ లిది - వఱకె యోడి
రిట్లు మనతోడగూడి శ్రీ - కృష్ణుఁడోడె

చ. కరమున నున్న కార్ముకము - గాండివమంట,రథమ్ము జిందమున్
హారులు విలింపులిచ్చినవి - యంటి పయిన్రథ చోదకుండు శ్రీ

హారియుట, సూతనందనున - నావహా మం డి ములో డివచ్చితే
వరయువా లోకతెల్ల కరి - హాళ మెుకర్తొంటంచు గొంచమున్
మ. మునుముందేనను భీముడుక్ సుతులైప్తై బద్దంగప్తై మాతుయూ
వనకాంతారకుతారమై నిలిచె గ - ద్దాంజెల మాయమ్మ కం
తనె విచ్ఛిన్నముగాక యాదుడిగనై - నన్ బుట్టగా బోక యే
మని జన్మించె నప్పుంసకుండితడు! క - ర్మైకనుడై పుట్టెబో!
మెుకగానింబలె బట్టవేటికనిశం - బున్ జేత గాండీవమున్?
క. కరమున ధరియించుటచే
వరుణాగ్ను లొసంగు గాండి - వంబుంబరువున్
దురమున సారథియగుటన్
హరిమర్యాదయు నశించె - శౌరా! తుదకున్
వ. అని పల్కు ధర్మజుంగని వాసుదేవుం డిట్లనియె.

శ్రీరంజని—రూపకము

ప॥ కోప మేటికుంగని నీకు-కోపమేల తమ్మునిపై
అ॥ ప॥ నీపడినపరాభవమున-నీవిటులాడితివిగాక ॥కో॥

చ ర ణ ము

తలచినకార్యము సాధ్యమె - తతుణమ్మ నెఱవేర్పగ ॥కో॥
తలపవలదె పరులకష్ట - ములుసైతము ప్రాజ్ఞుడవై ॥కో॥
చ. తఱచుగ దాకుచుండు మము - దం డివిజంపిన కోపతీవ్రత
న్గురుసుతుఁ డాత్రిగర్త రథి - కుల్ బయివచ్చు టెఱుంగు దేకదా!
యరయగ సూతిసూతి బనాు - శాస్త్రధురంధరు,డట్లుగాన సూ
విరివిడువంగ దీరిక ల - భింపని మ మ్మెటులాడ బాడియే.
వ. అని పల్కు గోపాలువచనంబుల బాటింపక.
ఉ. చంపగ లేడితం డతడు - చావ డికేమిటికోయి నీసమ
ర్థింపులు! నేటిదాక మని - రే నభిమన్యు ఘటోత్కచుల్ కటా!
చంపక యుంచువారె తృణ - సన్నిభునీతని జేసి! నన్నుగా
రింపగలాడెనూతసుతు - డేరి వనంబనిలేదు మాధవా!

ఉ. అమ్ముల విద్య నేర్పిన మ - హామహుఁ ద్రోణుని కీర్తిసైతము
వమ్మొనరించె గాండివ మ - హా • వశ్యము నీకిడి తారకమ్మహా
యమ్ముగ దోలుకోని తెగ - బాహ్యము జేరఁడ కర్ణ, కృష్ణ! క
య్యమ్మున కిట్లు నీవు గల - వంచు గదా స్మృతిబూని వచ్చితిన్!

వ. అనిన స్వామి కవలి కడయుండు వాలుజెత్తికి గోవిందుండగని

చ. ఎవడు శరాసనం బొరుల - కిమ్మను వాని శిరమ్ము గూల్చు ని
శ్చయముగ జేసితిం బ్రతిన కోపము పొంగితి నీతడన్న చే
లవముగ నన్ను దిట్టిన దిరమ్మగు తాళిమిబూని. ధర్మ సం
భవుడవుగాక నాకిపుడ - వశ్యము చంపక దీని దీరనిన్.

వ. అనుచు ధర్మజాభిముఖుండై యసి గొను ధనంజయుని వారించి వాసుదేవుం డిట్లనియె.

తోడి — త్రిపుట

ప॥ చాలునిక శాంతింపు మర్జున శ్రీ చనదు నీకిది పాపవర్జన ॥చా॥
అ॥ప॥ వాలుమాపెద వితడు కర్ణుడె-ప్రభుడు పితృసముడగ్రజన్ముడే॥

చరణము

అరిపరాభవఖిన్నుడై ని - న్నన్న యని పాటింపదగునే
దొరకిరే నీకన్నదమ్ములు - తురకు బ్రతినలు దీర్చుకొనగా॥చా॥

మ. సకలజ్ఞ ల్వచియింపగా వినవొ! హింస - సాపూర్వకంబౌ ప్రతి
జ్ఞకు భంగమ్ము ఘటింప దెన్నడటులం - గావింపకున్నన్, మహా
త్ములకున్ మాటయు ప్రాణముం బెరుకున్ - మారాడకీ ధర్మపు
త్రకు నిందింపుము నేను నీ ప్రతినదీ- ఱ దక్కు నీయున్నయున్.

వ. అనవిని క్రీడియు ధర్మపుత్రు నీక్షించి,

ఉ. ఆయుధపాణులై బవర - మం దరిపీపుల నొంచు భీమమా
ద్రేయుల కొక్కవేళ నను - దిట్టగ జెల్లిన జెల్లుగాక రా
ధేయునకోడి దూఱి యల - తీఱ శిబిరమ్మున నాడుదాని యు
ట్లీయెడ పాఱిపోతవగు శ్రీ నీవును నన్నిటులాడ జెల్లునే?

గీతమాలిక

సుబలతనయునితో నల్లు - జూదమాడి
ధార్తరాష్ట్రులతో నిరో - ధమ్ము, రాజ్య
నాశనమ్ము మహారణ్య - వాస దాస్య
దైన్యము దెచ్చిపెట్టి యిం - తేయును సిగ్గు
పడ, పరోనిజనైజ ద్రో - పది కొలువున
బన్నమందుట వేల్పుట - వ్యాకుల్జతియుగు
కుంతి పగవారికొంపల - గుడుచుటయును
నిరుపమాన మహాధను - ర్నిగమవేది
భరత కులదీపకుడు గురు - కరుడు చేతి
కెదిగివచ్చిన పడిపదా - జేండ్లకొడుకు
నేలపాలౌట యిన్ని నీ - మూలముననె
మూఁడె నని సేయుజాలని - వాడపెల్లు
తాల్మిగని యుండకే ప్రల్ల - దములువలుక
నేల! మున్నేమొ చేసితి - నింకనైన
చెడుగు పోకడలుడిగి మా - చెప్పినట్లు
మెదలుకొనవదగు నొకమూల - నొదిగియుండి

వ. ఇట్లు ధర్మజుఁ మాలనాడి కొంతవడికి పశ్చాత్తాపమంగది కటకటం బడుచు వాసుదేవున కిట్లనియె

శా. రాధానందనుగూల్పనైతి, వర ధ - ర్మాధర్మనిష్ణాతు నీ
యోధాగ్రేసరు ధర్మజాతునిటులే * మోప్రేలి ఘోరాఘవా
ధోధింగూలితి నంతయున్నగతికిన్ - దూరుండనైతిన్ జగ
న్నాథా! నాశిరముత్తరించుకొనెదం గదత్పాప నిర్ముక్తికై.

మంజరులు

అనినన్విని వసుదేవతనూజుం - డను పార్థా! యిదియేమి?
కొనకాత్మహత్య జేసికొనగ నీ - కు మతిపోయెనా యేమి?
కాకున్న గర్హగెల్వజాలకి - కఁణి యూహించినావో?
నీకింతటి భీతియేమిటికి గాం - డీవధరుండవు గావా!

వ. అనవిని కిరీటియు,

సీ. రాజసూయమహాధ్వ • రమ్ము సేయించితి
విశ్వంబు రాజుల • నెల్ల గెలిచి
ఖాండవ వారణ్యంబు • గాల్పించితివి హవ్య
వాహుచే మహేంద్రుని • బ్రతిఘటించి
యుష్టిపముఁ దెచ్చి • యుత్తరఁ గొసగితి
ద్రోణాదిసైన్యముల • ఘంటజయించి
ముజ్జగమ్ములను • మోహింపఁ జేసితి
గాంగేయాదుల నా • తుసుఁ గూల్చి

తే. గీ. చింది చెండాడినాఁడ గిరి • చిదపశిష్ట
ముగ త్రిగర్తుల సీరా • మ్మున నడిచ్చి
వెఱువ నొక్కింతయును బుర • హరున కేని
వెఱతునే సూతజునకు నో • వింక! నేను.

వ. అని పల్కిన గాండీవిం గని వాసుదేవుండును.

మ. అనిలో గర్ణుని గెల్తువో గెలువవో • యామాట యట్లుంచుమా
నిను నీవే నుతియించుకొంటి కడి ని • న్నే చంపుకొన్నట్టు లా
ననుమానింపకు మగ్రజుం గొని లె • మ్మా వేగమే సంగరా
వనికిం బోదము భీమసేనుఁ గటన్ • భారంబగున్ ఫల్గునా!

వ. అనిన సవ్యసాచియుఁ దానుధర్మజు నొవ్వనాడినపలుకులకు గటకటంబడుచు నన్నకుం బ్రణమిల్లి నాతూల నాడినపలుకులకు క్షమించి కర్ణు జంప సెలవిమ్మనిన ధర్మజుం డిట్లనియె.

చ. కలిగిన సిల్గులన్నిటికి • గారణ మేనని యుంటి వేవనం
బులను దపమ్ము సర్చుకొన • బోదు సుఖమ్మననుండు డెల్లరుం
గలనజయమ్ము గాంచెదవొ • కర్ణుని గూల్చి! సంగరావనిం
దొలఁగెదొ! వాని చేమ నియు • దోః కురునాథుసమాశ్రయింతువో!

వ. అని పల్కి కయ్యడిగ్గి మహారణ్యగమనోన్ముఖుం డగు ధర్మజు మాధవుండు వారించి ప్రసన్నుం జేయ నతండును కృష్ణార్జునుల నాశీర్వదించి యనుపవారలు వరదంబెక్కి యుద్ధావనికిం జనిరి.

శ్రీ

మహాభారతము



కర్ణవధ

కళ్యాణి—ఆది

ప॥ వినుడీ కర్ణవధ వినిపించెద - ననఘులార వివరమ్ముగా నేడు ॥వి॥

అ॥ప॥ అనుపమానదివ్యాస్త్రసంపన్నుఁ డా భృగురామునిశిష్యుఁడుకర్ణుఁడు

చరణము

యమతనయునిసెలవంది వేగకృ-ష్ణార్జునులాహవరంగమునకు పని
సమర మొనరించుభీమసేనునకు-సాయమ్మైరిభూభారమడంపగ ॥వి॥

సీ. హరిమేనికాంతి వా • నర కేతనప్రభ
ల్గవ్వడిరాక డె • ల్పగ బకారి
హర్షించిన శత్రుసం • హార మొనర్చుచు
సౌబలుందాకి మూ • ర్ఛవడ జేసి
సైనికులం గూడి • చయ్యన రాధేయు
డాఁ గర్ణుండు సం • దళిను సన్ని
రూపులై తనరి శ • త్రువుల నొంచుటఁ గాంచి
దివి జేంద్రతనయుఁ డా • దిక్కు గవిసి

తే. గీ. ద్రోణతనయాదుల న్వీర - ధులనొనర్చి
కురుకుమారులఁ బదుగురం - గూలనేసి
యంగ రాజు నెదుర్కొ-న నంతలోన
దుస్ససేనుండు వాయుపు - త్రునిఁ దలపడె.

చ. సమరమునూని తా ముభయ - సైనికులు న్వెఱగందిచూడ ను
గ్రముగ జెంగుచో బ్రళయ - కాలునిలీల గదన్ధరించి రో
సమున సుయోధనానుజుని - చయ్యనసేసె బకాంతకుండు వీ
రము సెడి నేలగూలె రుధి - రమ్మును గ్రక్కుచుదుస్ససేనుడున్.

వ. అట్లు నేలంగూలినదుశ్శాసనుంగదిసి మెడద్రొక్కి భీముండిట్లనియె

అఠాణా—ఖండగతి

ప॥ చిక్కితివిదోపాపి చేతికిన్నాళ్ళకిదె
చెల్లించు కొందు ప్రతిన కౌరవకులపాంసన ॥చి॥

అ॥ ప॥ యెక్కడికిబోయెదీవెవ్వాడు దిక్కునీ
కీ భీమసేనుడే నీపాలి యముడురా ॥చిక్కి॥

చరణము

కడిమిసెడిఅగ్రజా - జ్ఞాపాశములచేత
కట్టువడియున్నాడరా - బోనువడిన సింగమువలె ॥కడి॥
చెడుగ నీపనిదీర్ప చేకూరె - సమయమ్ము
కడముట్టదీస్తు నీ - కండ కావరమెల్ల ॥చిక్కి॥

సీ. నడురేయి కాశికా - నగరమ్మునన్లక్క
యిల్లు గాల్పించిన - ట్లిప్రుడు లేదె
నిద్రితుంద్రాటబం - ధించి యగాధంపు
టేట ద్రోయించిన - ట్లిపుడు లేదె
నమ్మించి యట్టు ల - న్నమున విసమ్ము గ
ల్పించి పెట్టించిన - ట్లిపుడు లేదె
సతి నేక వస్త్రను - సభకు ముందల పట్టి
యీడిచి తెచ్చిన - ట్లిపుడు లేదె.

గీ. అన్నగాచునో? సౌబలు - డడ్డుపడునో?
కర్ణుడేవచ్చి తప్పింప - గలడొ? యేది
పిలువు మొకపరి గొంతెత్తి - పిల్కుమార్తు
నుండగా వచ్చు మీవల్వ - రొక్కచోట.

వ. అని పల్కి.

సీ. ఆవేశమున బొంగు - చాకారము దూసి
జళిపించి విపుల వ - క్షమ్ము జీరి
యుబికిన శోణితం - బొగిపోయుటం గొని
ప్రతిన లోదలచి - యేవమ్ము గొనక
తల్లిచన్నాల చం - దమున దేనియవోలె
చవికి మెచ్చుచు సంత - సమున ద్రావి
మొగమున నెత్తురెల్ల - మొగి జల్లికొని భయం
కరమూర్తి నరసింహు - కరణి నొప్పి

తే. గీ. గడపి దుశ్శాసనుం బట్టు - కేకలిడుచు
నాడుచుం ద్రుళ్లుచు భుజమ్ము - లప్పళించి
గొఱియలంగాలె కురుసేన - దఱిమి తఱిమి
యొక్కచో నిల్చి పల్కె న - త్యుగ్రలీల.

శా. రండీ మూతుల మీసముల్ గలుగు శూ - రమ్మన్యులీసేనను
ద్దండుల్లావుగలట్టి యోధులు బలో - ద్దర్పమ్ము నన్నాదు
ర్కొండీ పాఱగ నేటికీరణి పా - ఱుంబోతులై, సంతతా
ఖండోత్తుంగ బలాతిధీరత మిమున్ - గాఱింపకే పోదునే!

తే. గీ. అనిన రోషించి కవచిమం - డాగికురుకు
మారదశకమ్ము దాకప - మీరతనయు,
భల్లదశకమ్మునన్ మహాబలసుతుండు
ధారుణిన్ ద్రొల్ల నేసె న - వ్వారితలలు

వ. అట్టియెడ కర్ణాది కౌరవ సైనికు లెల్లరును సమరవిముఖులై వెల వెల బాఱియుండ శల్యుడు రాధేయున కిట్లనియె.

భైరవి—ఆది

ప॥ తెల్లవోయి చూచెద వేటికినీ-వల్లగాకనా! సూతనందనా ।తె।
అ॥ప॥ యుల్లుదూఱియుండక వీరుడనని పొల్లుబీరమ్ము-లాడిరణమ్ము॥న॥

చ ర ణ ము

నమ్మికొన్నా నుకుకునాథుడు పాం-డవులే వురదాగటార్తు వీవనుచు
సొమ్మిదిన్న విశ్వాసమును జూపుము-కూర గణివై విటులూరక ॥ తె

తే. గీ. అనిన సమరోన్ముఖుండయ్యె ♦ సంగనృపతి
యంతలో వృషసేనుడు ♦ య్యనిలతనయు
పై నడఁవడింప గోపించి ♦ ఫల్గునుండు
వానిమస్తకమున్ ద్రుంచె ♦ బంటుతిరమున

మ. తనయుంగూల్చుటఁ జూచికర్ణుఁడును క్రో ♦ ధస్ఫూర్తిమై యింద్రనం
దను నుద్వేగముమీఱ దాకి నిఖిలా ♦ స్త్రప్రాభవం బేర్పడం
బెనగం గ్రీడియు వాడితూపులఁగమిం ♦ బెల్లేసి రాధాతనూ
జుని నొప్పించి యొకంత కిట్టులనియెన్ ♦ శౌరత్వ మేపారగన్.

ఉ. బాలకుఁ జేతివిల్వెనుక పాటున ద్రుంచి వధింపఁజేసి తీ
వాలమునం దధర్మముగ ♦ నందలకీ వృషసేను మూర్ధము
న్నేలకు డొల్లనేసితి వికే నీ వాగి సూడ ప్రతిజ్ఞ దీర్చుకో
జాలితి నాకికన్ మిగిలె ♦ సంగరమందు నిను వ్వధించుటల్.

క. అనిపల్క ఖచరతండము
తనువినుపింపగ సురేంద్ర ♦ తనయుడు రాధే
యుని దాకనంత ద్రోణా
యుని దుర్యోధనుని చెంత ♦ కరిగి యనెనిటుల్.

మోహన—ఆది

ప॥ నరనారాయణు లౌకృష్ణార్జును - లరయ
మెండే నవధ్యు లజేయులు ॥నర॥

అ॥ ప॥ గురుభీష్మాదుల - కన్న నధికుడే
పరికింపుము నీనమ్మిన కర్ణుడు ॥నర॥

చ ర ణ ము

సమ్మతింపుమిపుడేని సుయోధన - సంధిగావింతు కురుపాండవులకు
కమ్మగాననుభవింపు డెవరికా-గమ్ములవ్వారు పోరాటముడిగి ॥నర

చ నిలుపుము కర్ణునిన్ విజయు ♦ నిల్పుచు, శౌరియు ధర్మజుండునా
పలుకులు విశ్వసింతురు. - కపట్పకవైరియౌ ధర్మజాజ్ఞలో
మెలగుదు, కీర్తిమాన్యము స-మీకము, దానసమస్తభూజను
ల్గలహాముదక్క శ్రేయములు - గాంతుస, నీజనకుండు బ్రీతుడౌ

చ. అరయకుమీ యవధ్యుల మ - టంచుగృపున్నను నాథనంజయు
న్దురమున గూల్పనేర్తుమని, - ద్రోణుడుభీష్మసవధ్యులేగదా !
హరికరుణాకటాక్షమున నా - రథికల్మరుచే నడంగరే ?
కర మడిబీరపుందులుప - కర్ణుడు గూల్చగలాడె కవ్వడిన్ ?

ఉ. మాధవుఁడట్లురా వెడగు - మాటలు పల్కితిమింకసంధి యే
మాదిరియౌ నటన్న యను - మానము వీడగదోయి! మించిపో
శే దిపుడేని యూకొనుము - లెస్సయగున్ బ్రతుకంగనేర్తురెం
కేధృతి చీకటాల్మగలు - నీ తలితండ్రులు కౌరవేశ్వరా!

వ. అనవిని దుర్యోధనుం డిట్లనియె.

చ. అనుజులు చుట్టముల్గొడుకు - లందఱుఁజచ్చిన వెన్కయే మొగం
బున పగవారితో నిపుడు - పొందొనగూడుచుకొందు? నవ్వరే
వను జగమెల్ల కర్ణునిధ - నంజయు డొంచు రణంబునందటం
చనెదవు సింగమోటువడు - నా యెపుడేనియు నక్కకూనకున్?

వ. అనిపల్కిన సైనికులంబురికొల్పి సమరోన్ముఖుం డయ్యెడ కర్ణార్జునుల ద్వంద్వయుద్ధం బవలోకింపసుర పితృ విద్యాధర సంఘంబులును శచీపతి ప్రముఖదిక్పాలకులును నభోభాగమ్మున నిలిచియుండ నయ్యతిరథు లిర్వురుందా॥ పోరుచో గవ్వడి యేసిన బాణమ్ము లన్నియుం గర్ణుండు వారించుచు దివ్యాస్త్రములన్నిటి నుపసంహరించుచు గృష్ణార్జునులం జిక్కువరచు చున్నంత గనలి కమలాక్షుండు కౌంతేయున కిట్లనియె.

కాఫీ—ఆది

ప॥ ఏమిచింతపార్థా దివ్యాస్త్రము - లెల్లరాధేయుచేవమ్మె చనె॥ నేడు॥
అ॥ప॥ నీమనంబిచటలేదో, భయమందితివో॥ బడలితివో యూపేక్షింతు॥

చరణము

కావలసిన చక్రమ్ము నీకిడుదు—కంకమిూతూణమ్ము నదును మాడుము
దేవదానవుల గెల్చిన నీకుం—గృపాసముండుగదా యీకర్ణుండే!

మ. అనఁ గోపించి కిరీటి కర్ణుపయి నుగ్రా • హ్వాస్త్ర ప్రయోగమ్ము మొన
ర్చిన కర్ణుండు తదస్త్రముం గెలిచి వాయవ్యాస్త్రం బ్రమంచి, నొప్పించె గృ
ష్ణుని విష్ణుచ్చుతు నాటిగూర్చుకొని యు • గ్రాస్త్రశల్యాదాశేషుం డం
దనువు ల్గానక చేసె బాణవితతిం — దన్నెల్ల కర్జింపగన్.

సీ. అశ్వశానసమాఖ్యు—డగు నాగపుత్రుండు
నాగముఖాస్త్రంబు — నాటఁదనదు
తొంగటనుండఁ బ • సిండి యొఱంబెట్టి
యనుదినమ్మును దాని కర్చ సేయు
చుండు గర్ణుండు, పార్థుండు సూపెదుఘాటి
కాగతెకంగెసు • డాశరమ్ము
వడి వింటసంధించి కడగంటి • స్సుటి
పెట్ట శల్యుండంగ • విభునకపుడు

తే. గీ. చిత్తవైకల్యముం గల్గ, జేయదలచి
"సూటిచెడె, నేమిసంధాన • పాటవమ్ము!
సరిగా సంధింపు" మన గోప • సంభ్రమమున
సూతసుతుడంత మద్రభూ • నేత కనియె.

చ. అనవసర ప్రసంగము ర • వంతయు సేయక తేరుదోలుమా
వును నను బోటిజోదునకు • బోరున వంకలుపెట్టువాడవే!
విను వినుమా యి బాణమును • వింటను గూర్చెదు కర్ణుడెన్నడున్
జనములు నవ్వగా, తెలియ • జాల వొకింతయు మిత్రభావమున్

వ. అని పల్కి భుజగాస్త్రం బేసిన

తే. గీ. నర్జునుల మింటఁబెగయ బన్నగశరమ్ము
రా, మురారియు పంచాంగు – శప్రమాణ

మరద ముక్తోష్ఠలిం గ్రుంగ - సహాయు ంత
భార్గవుని కిరీటము హరించె - శాకభూపు,

వ. అంత, జంఘాతటసూతి శిఖరిహితింబగు నీలగిరి చెలువున నొప్పి తెల్లనిపాగంజుట్టి క్రమ్మఱందినస్తై గని యుక్కపుణుబాణాబాణమ్ముల దునిమి కోపతీవ్రమ్మున నొప్పంబాటి పంటలు నాటుల నొవ్వ నేయుచు కంకటమ్ము సించి మకుటకొండఱమ్ములు కులిసి పెద్ద పెట్టున పోరాడుచు దివ్యాస్త్రమ్ము లుపసంహరించుచున్నంత గాధేయుండు భార్గవాస్త్రంబు ప్రతిభావింపక శత్రుని కల్యాణ బంది కుందుచో భూసురశాపమ్మున నాతనియరదంపుజాపటికల్లు క్రుంగిన నేటున కనువు సెడ గన్నందు రోషవిసాదములు నలి కన్నరాలుక కథమ్ముడిగ్గి కష్టడి కిట్లనియెం.

ధన్యాసి—రూపకము

ప॥ ఆగుమా మహూర్తకాల - మర్జున నారిపమ్ము క్రుంగె ॥నా॥
అ॥ ప॥ రాగధర్మడ వాకించుకరిపచక్రము నెత్తుకొలదు ॥నా॥

నాట—ఆది

వీరరథునితో బోరుట-నీతిగాదు నినుబోటికి పూతాన్వయసంజాతుడ-వాతతరణధర్మవిదుడ ॥నా॥

క. విరిదలవాని నిరాయుధు
విరథుని నీబోటి ప్రబల - వీరు లెవరొక్కం
దు రే? యేయరు, నాపల్కుట
హారికిన్ మతి నీకు చెలిచి - యనిదలపకుమా,

వ. అన విని కృష్ణుం డిట్లనియె.

చ. చదివిన ధర్మశాస్త్రముల - సారము నేటి కెఱుంగవచ్చె నే?
మదమును గర్వము న్దురభి - మానము నేమయిపోయె? నీతితో
విదుడు బిడౌజసూతి యొక - వేళ నినుం గరుణించుగాక, చూ
పదుగద మృత్యుదేవతయు - కళ్యము నీప్రయి ప్రేమ కర్ణుడా!

ఉ. వంచకులై యమాయకుల - పాండుకుమారుల లక్కయింట గా
ల్పించుటధర్మమా? సభకు - నీడిచి ద్రోవది కట్టుచీర లా

ల్పం... - గెల్తుగదా! కిరీటిపుత్రుడుగూ
ల్పించ... తగవు - చెన్నొద విద్యోద సూతనందనా!

వ అని పల్కి ... చుచు నరపంబు పితెందిలో ముక్కు క్రిందికి ... బుడమి కులశైల కానన సముద్ర సహిత ... గాని రథచక్రంబులు కదలకుంటం జూచి ...

గీతమాలిక

అక్కటా! కాలమాసన్న - మైనయట్లు
దోచు నాకిక దైవమా! - తుదకునన్ను
... జావ - నాసినావె!
చినతనంబున అత్యుద్వే - వనపు విద్య
నభ్యసించుచు జన్నపు - జాపుజంపి
నట్టి నాకుమహిం... - బనపార్య
మగుచు శత్రువై శత్రు - డైయె నటించె
పుంజు వేల్పటి ... - పోల్కియయ్యెన్
కల్కి ... మా ... - ... కవచ
కుండలమ్ములు గొనిచనె - గురుడు భార్గ
వాస్త్రము స్ఫురింపకుండశ - న్నలు శపించె
మరియుమన్నాడ కొసకెట్లు - మానవ ప్రప
యత్నమునగాక దుర్విధి - ప్రాతికూల్య
మున రణావని నాసుయో - ధనుని కొఱకు
కన్నతల్లికి భారమై - గంగగలసి
గండముందప్పి వర్ణసం - కరతగాంచి
సోదరుల బాధపఱచు నీ - చునకు, కడగి
యన్నదమ్ములకెల్లు క - య్యములు పెట్టి
పార్థు దెగటార్తు నని ప్రగ - ల్భములుపల్కి
తమ్మిపూవులు కొలను చం - దమున వఱలు

కురుకులం బెల్ల మాయించు - క్రూరకర్ము
నకు, దురాత్మునకు న్నాకు - నలువురు నగు
బాటుగా కెట్లు విజయమ్ము - బడయనగును!
మిగుల నల్లాడు చీకటా - ల్మగల యుసురు
దగుల కెట్లుండును! సాధ్వీమ - తల్లి ద్రుపద
రాజసుతకు గల్పించు ప - రాభవాగ్ని
ననుదహింపక చల్లారు - నా తనంత
పెంచి పెద్దగ జేసి నా - మంచి చెడ్డ
లరసి మోదించురాధకు - నంగరాజ్య
మొసగి మన్నించి నట్టిదు - ర్యోధనునకు
ప్రియముగా సంచరించి జీ - వితము ధార
బోసితిని, దానకర్ణుడన్ - వాసి గంటి.
నిర్విచారముగా మర - ణింతు నింక.

వ. అని తలంచి గాండీవనిర్ముక్త శరపరంపరలకు మేనొగ్గుచు శల్యుంగని యరదంబునం గల గదాదండం బిమ్మన నమ్మద్రేశ్వరుం డకసక్కెముగ నిట్లనియె.

శంకరాభరణము—రూపకము

ప॥ సిగ్గువిడి గదాదండము - చేకొని పోరాడెదవా ॥సి॥
అ॥ప॥ బిగ్గఱగా పలుకకు మిక - భీముం డిది వినునేమో ॥సి॥

చరణము

క్రమపడి నీనేర్చుకొన్న - శరవిద్యయె యిట్లుండ
సమరమున గదం బట్టుట - సరిసరి! నగుబాటుగాదె ॥సి॥

క. గుఱిచెడియెం గాకోదర
శరమని చెప్పినను వినవు - సమరమున నికే
కరణి న్విజయుని గూల్చెద?
వరయుము, గదబట్టుటింక - హాస్యాస్పదమౌ

వ. ఆనవిని కర్ణుండు కటకటంబడుచు శల్యున కిట్లనియె.

తే. గీ. మణియని తలంచి చేనగ్ని కణము దాల్చు
నాకు దగుశాస్తి జేయుచు న్నాడ వీవు
వికటముగ బల్కుచున్ వ్యాధి * నీడితునకు
పెదవి విఱిచిన వైద్యుని విధము దోప

క. అని పల్కుచు గదకేలం
గొని కర్ణుం డంతలోన * కురువిభు డంపం
జని ద్రోణతనూజాతుం
డనియెన్ రాధేయుతోడ, నాటోపమునన్.

బాగు—ఖండగతి

ప॥ విశ్రాంతిగొనుము కురు * విభు డంప వచ్చితిని
వెఱవ నేమిటి కింక – విజయునకు రాధేయ ॥వి॥

అ॥ ప॥ అశ్రమంబున మాధ – వార్జునుల బడగూల్తు
నస్త్రవిద్యాపాట – వము సూపి నిన్గాతు

చ ర ణ ము

సావకాశముగ రథ – చక్రముల నెత్తుకొ
సమర మొనరుప రమ్ము – సరగ వీరాగ్రణీ!
భూవిభుడు నీమీద – భార మంతయు మోపి
భూమీవలయ మెల్ల – నేలగా నున్నాడు ॥వి॥

ఉ. ఎక్కటి పోరు పోరుటయె – యిచ్చోడ నీ తలపోట నూర కే
నొక్కెడ జూచుచుంటినీ, సు – యోధనుపిల్పున వచ్చినాడ నీ
యక్కఱదీర్ప నీకు జను – మచ్చోడ నించుక విశ్రమింపుమా
పెక్కులు వల్కనేమిటికి – పీచమడంచెద పార్థ కృష్ణులన్,

వ. అనిన గర్ణుండు.

ఉ. ఏలితి నీ ధరావలయ – మెల్లసుయోధను పేరిమీద, నీ
జాలితి యాచకప్రతతి – సమ్మదమందగ వాంఛితమ్ములన్
వ్రాలితి సంగరావని న – భంగుర వీరరసైకమూర్తినై
కూలుదుగాక సాయపడ – గోరుదునే యిక బాపనయ్యకున్

చ. అనవిని కౌంతేయుం డతిరయం - బున గాండీవము సదాంకుండునై
కినుక దలిర్పగా విజయు - డృష్టిం గూర్చి యెంచి యెంతయుం
బెనగఁదొడంగె నజ్జనం - బేగ సహస్ర మొకండు దండిమై
ధనువున గూర్చి వాలెనిడె - తామరసాక్షుని ప్రేరణంబునన్.

మోహన—ఖండగతి

ప॥ ఈమహాదివ్యాస్త్ర - మిప్పుడ రాధేయు శిర
మిల డొల్లగా జేయు - నేనిరుడనయేని॥ యీ॥

అ॥ ప॥ కామాదివిషయవాంఛా - రహితుడనయేని
సోమసేఖర పాద - సేవా రతుడనేని

చ ర ణ ము

మాతల్లి కుంతి సా - ధ్వీతిలక మగునేని
మాయన్న ధర్మజుడు - సత్యవ్రతుండేని
నాతమ్మ లనవరత నుత - నీతియుతులేని
నారాయణుండే యీ - యీ నాకు సారథియేని ॥యీ॥

వ. అనిపల్కి యయ్యస్త్రమ్ము విడిచిన

తే. గీ. రోదసీకుహరమ్ము మె - అుంగులగమి
నించి సైనికుల నొక్కర్చి మించి సర్వ
భూతకంపన మొనరించి - సూతసూతి
శిరము తెగిపడ ద్రుంచె నా - శరవరంబు.

ఉ. అంతట కన్నువిచ్చిజను - లందఱు సూడగ దివ్యతేజ మ
ల్లంతనె యద్భుతమ్ముగ ది - నాధిపబింబమునందు సొచ్చె, న
త్యంతవిషాదభారమున - నాత్మజు డట్లు గతించెనంచు భా
స్వంతుడు తత్క్షణంబ సనె - పశ్చిమవార్నిధి దానమాడగన్.

సీ. జన్నంపు టావును జంపినందుల కల్గి
విప్రోత్తముండు శ - పింపడేని
జమదగ్ని సూతిక - య్యమున నస్త్రముల స్ఫు
రింపబోవంచు శా - సింపడేని

కవచకుండలములు — [illegible] గాచె
[illegible] - చింత[illegible]
మిన్నేటికొడుకన్న - [illegible]
[illegible] - కలత[illegible]

తే. గీ. సూర్యాత్మజుడు [illegible] - [illegible]
చిత్తవిసర్ప [illegible] - [illegible]
కేశవ [illegible] - [illegible]
కర్ణుని [illegible] - [illegible] లేడు.

వ. అట్లు కర్ణుండు పడఁగాను గాసిల [illegible] మనమ్ము కరఁగియున్న యరదమ్మున దోలుకొని శల్యుండు సుయోధనుని కడకుం జనన కౌరవేంద్రుడును దీనాననుండై కర్ణ వధసంజనితదుఃఖావేశమ్మున నిట్లు వాపోవ దొడంగె.

నీలాంబరి—రూపకము

ప॥ నమ్ముకొన్న కర్ణుడుపడె - నాకికేటి బ్రతుకు ॥న॥
అ॥ప॥ బ్రహ్మవ్రాతదప్పింపగ - వశమె మానవులకు ॥న॥

చరణము

పాండుతనయులేవురట్లు - బ్రతికియుండిరా
ఖండనమున నాతమ్ములు ప్రాణమొడసిరా ॥న॥

తే. గీ. మనసుగలిసిన మేటినా - మంత్రరాజు
మంచి చెడ్డనెఱింగించు - మంత్రి సంగ
డీడు, వెన్నంటితిరుగాడు - తోడునీడ
వాడిగల జోదుకర్ణుండు నేడు లేడు

వ. అని విచారించుకురుపతికి శల్యకృపాశ్వత్థామలు ధైర్యమ్ము సెప్పుచున్నంత సంధ్యాకాలం బగుడు పోరుసాలించి కృష్ణార్జునులు పాంచజన్య దేవదత్తములు పూరించుచు శిబిరమ్ములకు జనిరి.



మహాభారతము



సామ్రాజ్యసిద్ధి

ఆనందభైరవి — రూపకము

ప॥ పాండవసామ్రాజ్యసిద్ధి - భవ్యచరిత మాలింపుడు ॥పాం॥

అ॥ ప॥ పుండరీకనయనుని కృప - బొందివిజయముంగాంచుటకు ॥పాం॥

చరణము

కానీనుడు పడినయంత - గౌరవపతి కయ్యమున
సేనాధిపతిత్వమునకు - జేసెను శల్యునభిషిక్తు ॥పాం॥

సీ. శల్యుండు కౌరవసైనికులం బురి
కొల్పి పెక్కురనాజి - గూల్చికడకు
పాండవాగ్రజుచేత - బ్రాణముల్గోల్పోయె
కురుసేన యంతయుం - గూలె కలన
కురునాథుడటభీతి - గొనిగదా కలిత మ
హాభుజుండై యొక్క - డై చనిచని
ద్వైపాయనం బన - దనరు హ్రదమున జ
లస్తంభనమ్మున - డాగియుండె

తే. గీ. పాండుసుతులయ్యది యెఱింగి - పద్మనాభ
సహితముగ నయ్యెడకు జేరి - సంతసమున
మడువునందున్న నృపుని వె - ల్వడగ జేయ
దలచుచో ధర్మజుడు సుయో - ధనున కనియె.

కన్నడ-కుమార శగతి

ప॥ కలవారంచరి కలన కొల్పించి పలమున మసగినాడవా ॥క॥
అ॥ప॥ తులువనీజాడ తెలియజాలమని తలంచి కులుకుచున్నాడవా ॥1॥

చరణము

మానధనుడవను మాట నేటితో మాప్చుకొన నెంచినాడవా
హీనపురంజావు చావ బొల్పడితి ఇది మేలనుకొన్నాడవా

చ. మడువున దాగినంత బరి • పూర్వక యుండుదొ! క్షత్రధర్మమున్
విడిచితి వంతెగాక పరు • వే కురువంశపు రాచవానికి
నడవడి, లోకులెల్ల నిను • నవ్వరొకో మగవాడవైన వె
ల్వడుము ప్రహ్లాదమ్మెకన్వాదలు • హారముగాముసుమా, సుయోధనా!

చ. అవని సమస్త మేలుకొను • మూలము న్మము గెల్చి, లేనిచో
బవరమునన్ మృతుండవయి • స్వర్గసుఖమ్ముల జూలగొమ్ము శా
త్రవులకు జంకి యిట్లిహ ప • రమ్ములకుం జెడనౌనె! రాజ రా
జవు రణకోవిదుండ వయి • క్షత్రియగౌరవ మేటగల్పెదే।

వ. అని పల్కు ధర్మజునకు మానధనుండగు సుయోధనుండిట్లనియె,

చ. అలసటనంది వచ్చితి భ • యంపడి కాదు రవంతనీకు, సే
నలు వివిధాయుధమ్ములును • నాకడ లే వొకరుండ నేపురి
రలు బవరమ్ము సెల్లునె! యు • రణ్యములందప మాచరింతుభూ
వలయము నీకొసంగితి నృ • పాలుడవై చిర మేలుకొమ్మికన్.

వ. అనవుడు పాండవాగ్రజుం డిట్లనియె.

చ. కలసిరి దానపూర్వకము • గా గ్రహియింపగ మేము బాపన
య్యల మనుకొంటివా! కురుకు • లాధమ! నిన్నల వ్యధించుటే
తలపగుగాని సర్వవసు • ధావలయం బిపు డేలుకొంట మా
తలపును గాదు నీకిచట • తప్పదు మృత్యువు లెమ్ము పోరికిన్

ఉ. తమ్ములు కర్ణసౌబలులు • తాము రణమ్మున జచ్చి చీయుచా.
యమ్మును జెప్పిచచ్చిరె! నృ • పాధమ! వల్కలధారవై యర

న్యాయమ్ముఁ జైతవాఁ జెఱచు ♦ హా! యపవిత్ర పదమ్ములుంచి వే
దమ్ములు నాగవించె గురు ♦ హాసము జూపుచు రమ్ము పోరికిన్.

వ. అని పల్కు ధర్మజాని పోటుమాటలకు దుర్యోధనుండు చిత్తంబు త్తలపడ బుట్టలోపలి కాలభుజగేంద్రము నివలె లేచుచు జలస్తంభనంబు డిసికొని మడుగు సంక్షోభింప కాలదండంబుబోని గదాదండంబు నంకపీఠంబున నమర్చుకొని బయల్వెడలి యుధిష్ఠిరానుమతమ్మున గదాయుద్ధంబొనర్ప భీమసేనుం గోరుకొని యాడనిడలపడు నెడ వచ్చార తీర్థయాత్రలు సేవించివచ్చిన బలరాముం డేతెంచి ప్రియశిష్యుల గదా యుద్ధమ్ము చూడ నభ్యుదయ కౌతుకేద్ధర్మజుం డెదురై యాదరించె నంత నెల్లరుం గలసి పాలికలనికిం జని భీమదుర్యోధనుల యుద్ధభూమి న్నిలిచిరి, అంత వారిద్దఱు వాసవవృత్రాసురు లట్లొండొరులఁ దాకి నేలవడంక లావును వేగంబును దర్పంబును జూపఱకు వెఱగుబుట్టింప బోరుచో గొంతవడికి వాయుసూనుం డలసటం జెంది యోటువడను న్నంత గుర్తించి కృష్ణానుమతమ్మున నర్జునుం డూరుతలమ్మున నప్ప ళించి సన్న జేయ గ్రహించి భీమసేనుండు రివ్వున నెగసి పోరాడు కురునరేంద్రుని యూరుభాగమ్ములనేయ దుర్యోధనుడు తొడలు విఱిగిపడియె నట్లుపడియున్న సుయోధనుని శిరమ్మును బకారి వామ పాదమ్మునం దన్ని పలువిధమ్ముల దూఱుచు నున్న ధర్మజాతుండు వారించినను వినక మరలనాతని శిరమ్మున దన్నునంత హలాయుధుం డగ్గి ప్రళయరుద్రుంబలె మండిపడుచు నెల్లవారల కిట్లనియె.

బిలహరి—రూపకము

ప॥ చూచితిరే! కీచకారి – సూపిన పెనుదుండగమ్ము ॥చూ॥

అ॥ ప॥ పీచమడతు వీని నొక్క – ప్రేటున మీ రెల్లరుగన ॥చూ॥

చ ర ణ ము

న్యాయమేకదా రణమున – నాభికి దిగువం గొట్టుట ॥
ఈ యధర్మయుద్ధము కను – లార జూచి సైపనగునే ॥చూ॥

క. అని కోపవేగమున రయ
మ్మున నున్న స్వకీయసీర • మును గైకొని భీ
మునిపై బడ వచ్చెనుగని
వనజాక్షుం డిట్టులనియె • బలరామునకున్.

ఉ. పాండుతనూభవుల్మనకు • బ్రాణసముల్ మఱియు న్దలంప నా
ఖుండవ దాన సఖ్యుడు • తలము ల్పనుకూర్పగ జెల్లు కిరీటి
ఖండన భూమి నూరువుల • భగ్నము చేయ ప్రతిజ్ఞ జేసె భీ
ముం డది నేటికి న్నెరపె • మోసముగాదు క్షమింపు మగ్రజా

వ. అనవిని సీరపాణియు కృష్ణా! తల దన్నినందుల కేమి సమాధానము జెప్పుమనన.

ఉ. తప్పిదమాను గాక దల • దన్నుట, యీతని దుష్కృతాళి నీ
తప్పును సేత పోల్పగ శ • తాంశము గాదు, తలంపు మే కలిం
దప్పక నాల్గుపాదముల • ధర్మమెటుల్నడచున్! బకాంతకుం
డప్పుడొనర్చినేమొ నృపు • నౌదల దన్ను ప్రతిజ్ఞసైతమున్!

వ. అనిపల్కు గోపాలుని సమాధానమ్మున శాంతించుకొనుచు హాలాయుధుండు సనె నంత ధర్మసూనుండు సుయోధను దుస్థితిం గని జాలివడి యతనిం గౌగలించుకొని,

ఉ. తమ్ముడ! నేడు నాకు పెద • తమ్ముడొనర్చినయట్టి దుష్టక
ర్మమ్ము సహింపు మేరికి ద • నమ్మగు బూర్వకృతమ్ము దాటగా
నెమ్మియి నీవె బల్ సుకృతి • వెంతయు నీగతి బంధుకోటి నా
లమ్మున జంపి చేకొనిన • రాజ్యము మాకు సుఖం బొసంగునే

వ. అని విచారించు ధర్మరాజునకు వాసుదేవుం డిట్లనియె.

తే. గీ. సమరవిజయమ్ము గైకొన్న • సంతసమున
కడల ప్రమోగించి విజయఢం • కారవమ్ము
కోరి సింగపు గద్దెపై • గూరుచుండ
కేడ్తు వేమిటి కోయమా • యికపు బావ!

వ. అనినవిని దుర్యోధనుండు కోపవిచారమ్ములు మాన్పించి గొన
పించుచుండెనంత లేచి భూతలంబు వీడికొని గోపాలుం జూచుచుం
జూచుచు నిట్లనియె,

నాదేశి—రూపకము

ప॥ నల్లగొల్లవాడ కపట - నాటక మాడించినావ ॥న॥
అ॥ ప॥ చల్లగా దాయాదుల కిల - సంగరమ్ము సంఘటించి ॥న॥

చరణము

పురమున మాతులుల కీవా - డి పాపపు బంధీకోలి
ధరణీవలయం బఖిలము - ధర్మజాతుల జుట్టినావ
సీ. మోహాహవమ్మున చక్ర • ముం దాల్పనని తొల్త
ప్రతినపట్టియును చే • బట్టి తీవు
కదనమందు శిఖండి • నెదుట నిల్పించి క
ల్పించి శాంతనవు గూ • ల్పించి తీవు
సంగరమ్మున ధర్మ • జాతుచే ననృతమా
డించి కుంభజుని జం • పించి తీవు
దురమందు క్రీడికి • నుపదేశం బొన
రించి కర్ణుని దుని • మించి తీవు
తే. గీ. తుదకు ననుగూడ రణమునం • దొడలు విఱుగ
నీవృకోదరుచేత గొ • ట్టించి తీవు
భరతవంశమ్ము జెఱుప బా • ల్పడితి వీవు
కంసదాసకుమార! విజ్ఞానదూర!
ఉ. నాలుగువేదము ల్చదివి • నాడ, మహేంద్రునిలీల భూతలం
బేలితి, నీప్సితమ్ముల ఘ • టించితి నర్థులకెల్ల, జన్మముల్
మేలుగ జేసితి న్యశము • మింటను మేదిని నిండునట్లుగా
నాలమునందు గూలితి, ము • రాంతక నాకిక లోపమున్నదే!
ఉ. సంపదలేక, బంధుగులు • సైనికులు న్మరిపెమ్ము లేక, వం
శంపు ప్రసక్తిలేక, పరు • షమ్ముగ కౌరవకాంతలెల్ల దూ

షింపగ ధర్మసంభవుని - చే గతిమాలిన పాడునేల మా
యింపుము, పెద్దకాల మిది - యేగద నీదగుప్రాప్తి కేశవా

వ. అనిపల్కు సుయోధను వెనుకటి యకృత్యమ్ములనిర్దేశించి యెత్తిపొడుచుచు గృష్ణుండు సాత్యకిసమేతుముగా పాండవులందోడ్కొని పాడుజేయున్న కౌరవ శిబిరమ్ములం బ్రవేశింపబోవ దక్కుజోదులెల్లరు దమతమ రథముల దిగిరి. కౌరవశిబిరమ్ములకడ గాంగేయులు రథమ్ములు డిగ్గనడ గాండీవాది సాధనమ్ములుగొని కృష్ణప్రేరణమ్మున నర్జునుండరదమ్ముడిగ్గినంత దగ్గములనాగలముడిచి శౌరియు తేరు దిగినంత రథుణం బారథమ్ము భగ్గనమండె నదిగని నరుండచ్చెరువంది కేలోడ్చి జనార్దనున కిట్లనియె.

ఆరభి—రూపకము

ప॥ ఆనతిమ్ము బావా నా - కరదము మండిన కార ॥మా॥
అ॥ప॥ ఏ నిది వినదగునదేని - యెంతయు నాశ్చర్యకరం ॥బా॥

చరణము

కంటికి రెప్పవలె మమ్ము - గాపాడితి వింతదనుక
వెంటనంటి పున్నెంబుల - పంటలీవు కౌంతేయుల
సీ. అనిన మురారాతి - యనియె వాసవి కిట్లు
ద్రోణ గాంగేయ క - ర్ణుల మహాస్త్ర
పావకజ్వాలల - బడియున్న దీని ర
క్షించితి నిట్టులో - యింతదనుక
జగడంపుగతు లింక - సాంతమయ్యెం గాన
గడకిట్లు గాలగా - విడచినాడ
దురము నారంభించు - తఱి నాకు మధుపర్క
మిడి నిన్ను జూపి రక్షింపు మనుచు
తే.గీ. ధర్మజుం డప్పగించి; యుద్ధమున నీగ
నేని క్షేమయి వ్రాలగా - నీక విజయ

మందజేసి కృతార్థుఁడ - వగుట కెల్ల
కారణము నాకు మేనత్త - కడుపుఁజలుఁడ
తే.గీ. అని సమాధానముగఁ జెప్పి - యచ్యుతుండు
వారి కార్యంబు నొనరించి - చేరె [illegible]
పతియు నందఱు నొంపుగా - [illegible]
కచట నిల్లను [illegible] - మాత్మజుండు.
ఉ. కౌరవనాథుఁ డక్షయము - గా బడగూర్చితి మంచు మమ్ము గాం
ధారిశిరోమణి ! [illegible] - నార్దన ! కీచకదూరి పోయి య
వ్వారల [illegible] - వారిజనాభుఁడు సత్వరమ్ముగా
వారణపట్టణమ్ము [illegible] - వచ్చె వెసం బనిదీర్చి యెంతయున్.
క. వారిజనాభుఁడు పాండు [illegible]
మారుల పనిదీర్చి సుఖము - మైయుండ నటన్
గౌరవపతి తలిదండ్రు
చేరుకొనుచు నెంతయేని - విలపించె నిటుల్

ముఖారి—ఆది

ప॥ తొడలు విఱిగి భూతలమును బడియుండినిధూళిధూసరితదేహుఁడ నైతిని
అ॥ప॥ బిడ్డలైన కొడుకుల మూలమ్మున గుడి చెడ రాకట్టము వార్థకమున

చ ర ణ ము

చీకటాలమ్మగలు మిగులింత కీడు—చేయునట్టిగ నొకడైన లేకుండ
శోకార్పించినదుష్టుఁడ [illegible]—శోకార్ణవనిర్మగ్నులం జేసి ।తొ॥
ఉ. ఎందరి గన్న నేమి ! తుద - కిట్టి సహాయుల జేసి నేటికిం
కుం దొడగూర్చితిన్ విధవ - కూతురు దిక్కుగ వార్థకమ్మునన్
బందుగులైన లేక పగ - వారల కొంపల కంపి కూటికై
వంద సుయోధనుం దొడలు - వాయు నిదే కరుణన్, క్షమింపుడీ
వ. అని పలవించుచు భానుమతిం దలచి,
చ. అరయఁగ నెందఱేన్ని యుఁగ - నట్టి లతాంగివి; నేను ద్రోవదిం
బరిభవముం బొనర్చిన - వమ్మున వాయుసుతుండు కోపసం

భరమున మానహాని సలు - పం దలపెట్టి పోసికి ! కావున
శరణము వేడుకొమ్మిప్పుడ - జాతరిపుఁ సమవర్తినందనున్.

గీ. ఇట్లు వలపించు ధరణీశ - శేంద్రుఁ డకు
కృపుఁడు కృతవర్మ ద్రౌణియు - వేఁగఁ జెంది
సర్వము నెఱింగి బిట్టు - విచారపడిరి
వారిలో ద్రౌణి పల్కె గో - పమ్ము మిగుల.

పూరి—ఆది

ప॥ నిన్నధర్మయుద్ధమ్మునగూల్చిరి నీతిమాలి వెడలించి పాండవులు॥ని
అ॥ప॥ అన్నవాన్న! తలదన్ననాకిభీముఁడన్యాయంబని తలపక॥శివశి॥ని॥

చరణము

నేఁడ పాండవము గావించి ద్రౌణి-నీమనోరథముదీర్పగా గలఁడు
వాడిసూపి రిపువార మెల్లను-గ్గూలవేసి నన్నభిషేకింపుము ॥ని॥

చ. అనవిని కౌరవేంద్రుఁ డపు - డా కృపుచే జలమంది ద్రోణనం
దను నభిషిక్తుఁ జేయ ప్రమ-దమ్మున ద్రౌణియు సింహనాదముం
బొనరిచి యాదవోత్తము కృ - పుల్గన కయ్యెడ దోడుగా గన
ల్గిన సనె పాండుపుత్ర శిబి - రంబుల వంకకు, జాసెసంజయున్.

ఉ. సైనికులెల్లరు న్గెలుపు - సంపద నుండు వెఱింగి మువ్వురు
న్మానుగ కొంత దవ్వరిగి - మార్గమున న్వటభూజ మొక్కెడం
గానబడ న్సమీపమున - నిర్మలశయ్య ధరణీతలమ్మునన్
మేనులువైచి నిద్రవోడ - మెలఁగ కృతవర్మకు ద్రౌణిమామకున్.

సీ. క్రోధాతిరయమునన్ - గురునందనుఁడు నిద్ర
వోవక యవ్వట - భూజశాఖ
గనుగొనుచో నులూ - కంబొండు కొమ్మపై
నిదురించువాయస - నివహములను
కంఠముల్నులిపి వ - ధమ్ములం నట్టి పా
ట్లలం బ్రచ్చుచుం జంపుట - దిలకించి

కౌశికం, బట్లుప - దేశమిచ్చె నటంచు
దలచి యుద్యాగ మేలు - కొలిపి తాను

తే. గీ. నావిధిం బాండవుల దెగ - టార్త్యననుచు
పాపభీతి సుంతయు లేక - వదరుచున్న
భాగినేయుని సత్క్రమ - పథమునందు
నిలుప శారద్వతుం డిట్లు - పలికె నపుడు

అఠాణా — రూపకము

ప॥ సిరు వీరధర్మముగనె-న్నిద్రాసక్తుల గూల్చుట
అ॥ప॥ గాకమ్ముల జంపు నా యు-పాకమా యుపదేశించుట ॥సి॥

చ ర ణ ము

1. అభినుతి పాత్రుండ ధను-రాచార్యాపుత్రుండవు
శుభకరుడవు భూసురుడవు-కౌరవజనాశ్రేయుడవు ॥సి॥

మ. ఉపకారంబగునే సుయోధనున కీ - యుద్రేక మూహింపగా ॥
నపకారంబగుగాక పాండవుల, కే - లా వంశవిచ్ఛేద మీ
విపు డన్యాయముగా నొనర్చెదవు! కా - దేని న్నమీపంబునన్
రిపులం గూల్పు మిదిచ్చె యట్లయి నకీ-ర్తించున్ జగంబుల్మినన్

వ. అనిపల్కు కృపుని ధర్మవచనంబులు పెడచెవింబెట్టి సౌప్తిక సమయంబున పాండవుల జతురంగసమేతముగ సమయింప సమకట్టి యుండునకు నడువ శార్దూల చర్మధారియై సర్వహారమ్ముల గలిగివాడొకం డల న్వాలుపుగాల్చుచు నొక్కెడ విభయంకరాకారమ్మగ నొక్క భూతమ్ము కట్టెదుర నిలువ గురునందనుండు భీతిల్లక ఘోరాస్త్రమ్ము లెన్నియేని ప్రయోగింప వాని నన్నింటి నభ్యాతంబు గ్రమింగినమిగుల వగచి సేయునదిలేక రథముండిగి మానంబున పార్వతీరమణుం దలంచుచు నాసీనుండై యుండ దనముంగట నొక్క శిఖజ్వాలగానంబడ నందుదన దేహంబాహుతిగావించుకొన నున్నంతనంత శివుండు ప్రత్యక్షమై యొక్క ఖడ్గంబు ద్రోణికిచ్చి యతం డెఱుంగకుండ నతని తనువున నావేశించెనంత నశ్వత్థామ కృపాణధారియై రథారూఢుండై కృప కృతవర్మలం దోడ్కొని శిబిరంబులకడ కరిగి తొల్త ధృష్టద్యుమ్నుడున్న నెడకుం జని శివుని దలంచుచు.

సీ. ఇరుగాల మొనయు నై - న్నురము ద్రొక్కి బిరాన
సమయించె ద్రుపదభూ - జాని తనయు
దంష్ట్రి యార్చుచు - దక్కు పాంచాలుర
నెల్లర వధియించె - హేతిధార
కరితురంగములపై - కత్తికి మోరలు చెక్కి
[illegible] గా - వింపదొడగె
కోపవేగమున ను - ద్రేకించి పైబడి
ద్రౌపదీతనయులం - దవిలి సంపె

తే. గీ. వేగుజామున నెల్లరన్ - వెస వధించి
తక్షణం బేగె యది సుయో - ధనున వెదుక
పటుప హర్షించి యతడు జీ - వముల విడిచె
ద్రౌణి వ్యాసాశ్రమము - జేరె - తప మొనర్ప.

చ. తెలతెలవార నయ్యెడి యుధిష్ఠిరముఖ్యు లెఱింగి కుందుచో
జలరుహనాభుగూడి పటు శౌర్యమునన్ విజయుండు భీముడుం
జలమున ద్రౌణి యున్నెడకు సత్వర మేగి తదాశ్రమంబునన్
లలి జపమాల ద్రిప్పుకొను రక్కసుబోలిన ద్రోణనందనున్

వ. కనుగొని కోపసంరంభులై.

లాడ—చతురశ్రగతి

ప॥ దోసమనక పసిబాలురజంపి దొంగజపముగాంచుచున్నావ ॥దో॥
అ ప॥ నీసదువంతయు నేలగలసెరా నిద్రాణుల నిసివేళ వధింతువ॥దో॥

చరణము

1. పాండుసుతుల కపకార మొనరించి-ప్రాణములకు వెడకుందువీవె
దుండగీడవై నీ వీనాటికి-ద్రోణుప్రతిష్ఠయు గంగగల్పితే ॥దో॥
2. గురుసుతుండవన్మరియాదన్నిను - బరిమార్పకుండ మేమురకున్న
యురకుండవుగదయూన్గాండివం బోవిప్రాధమ! లేచిరావేమి

తే. గీ. అనిన విని ద్రోణనందనుం - డాక్షణంబ
బ్రహ్మశిరము లోడఁదెచి యా - పాండవంబు
గాఁ దృణం బొండు మంత్రించి - కనలి విడువ
నంతఁ దమ్ముఁ గవియుచో - నాక్షణంబు,

ఉ. కన్యకి చేఁ దదస్త్రమును - గన్న నవేయఁగ జేయ నస్త్రముల్
దివ్యకు సిద్ధమైనయటు - చెచ్చెర దాకిన భస్మరాశిగా
నవ్యసుధాతలమ్ము నగు - నా శశ ముఖ్యముని వ్రజమ్ము దా
దవ్వు ఆనుచు నికచ్చి వసు - ధా సుర పార్థుల మందలించుచున్.

తే. గీ. ఇరువు రస్త్రమ్ము లుప సంహ - రింపు మనఁగ
నర్జునుం డస్త్రనర్థ్యం ద్రో - ణాత్మజాతు
డోప్పకున్నంత వ్యాసాదు - లప్పు డతని
మందలించుచు యుక్తించి - సంధిచేయ.

వ. ద్రౌణి శిరంబుసంగల రత్నంబును పాండవమధ్యమున నిప్పించెనంత గోపమ్ము విడువక గురునందనుం డయ్యస్త్రమ్ము త్తరా గర్భమ్ము నాటుచుగాక యని పల్కి ప్రజ్వలింపఁజేసిన శౌరియు జకం బడ్డిడి తదస్త్రము వారించి పరీక్షితునకు ప్రాణంబిడి మూడువేలేం డ్లన్నవస్త్రములు లభింపక దుర్గంధ దూషిత దేహుండవై యుండవు గాక యని యశ్వత్థామకు శాపంబిచ్చి శిరోరత్నంబును పాండవు లచే ద్రౌపదికిప్పించి యూఱడ నూరార్చె నంత ధర్మజుండు గాంధారీ ధృతరాష్ట్రముఖ్యుల నెల్ల నూరడించి కుంతివలన కర్ణుండు తనకన్న యనివిని సోదరులుం దానును జింతించి యెల్లవారికిందర్ప ణాదులొసంగి యనంతరంబొక్క శుభదినమ్మున శ్రీకృష్ణానుమతం బున పట్టాభిషిక్తుండై యెల్లరకుం గన్నులపండు వొనర్చి యంప శయ్యనున్న భీష్మునివలన సమస్తధర్మాధర్మము లెఱింగి యయ్యా పఘుండు మాఘమాసమ్మున శుక్లపక్షమునందలి యేకాదశినాడు

శ్రీకృష్ణుం డైశ్వర్యముగా హస్తిపురమున నేలి వ్యాసాదుల యను మతంబున నశ్వమేధం బొనర్చి సుఖముగ బెద్దకాలము రాజ్య పాలన మొనరుచుచో సకల సన్మంగళ ప్రదుండగు మాధవున కిట్లెల్లరు మంగళము పాడిరి,

మణిరంగు—మిశ్రగతి

ప॥ హారతిగోకులబాల గొను — మాశ్రితజనానుకూల కృష్ణ ॥హా॥

అ॥ప॥ నీరజభవసేవితపద — నిర్జరపాల నవ — నారసదళలోచనయుగ
సత్యావిలోలా — గోపాల కళ్యాణశీలా ॥హార॥

చరణము

ఘోరసంగరతరాజిత— చైద్యమాగధవార ప్రమథానవదు—ర్వార ప్రతిభావిభాసిత భీష్మకరాజాత్మజా—హృ—చ్చోరనందకు— మార దురితవి—దూర కౌస్తుభహార జాంబవతీవరా—వర కామిత జనకల్ప కా—పాహిమాం సకలాగమస్తుత లీల—కాంచనచేల దాన కాల నతసుర — జాల నీరద—నీల దేహజనార్దనా పావనా — ముని సం భావనా — సద్గుణనిధాన

క. గిరిజామనోంబురుహాబం
భర ! విశ్వంభర ! మహేశ ! పాపవినాశా !
కరుణన్ మత్కృతభారత
చరితము గైకొనుము దీని చంద్రార్కధరా.

—:౦:—

ప్రశంసాలేశము

1. తత్త్వజ్ఞాధారస మనుగతం ధాతతే శబ్దజాలం
మార్గః ప్రత్నం నవమపి మహః సంవిధత్తే సమస్తం
సారం పీత్వాఽమృత మహా! దదతా భారత క్షీరవార్ధేః
సుబ్రహ్మణ్యా! ప్రమద మతులం సార్థకీకృతనామా.

2. రస విసర సార సాహితీ - ప్రసృత సత్క
థా రచన శక్తి, సత్సభా - స్థలుల గాన
కళలు వెలయించి వినిపించు - గరిమ గలుగ
కథక వాచస్పతిత్వ మ - గ్గలపు బిరుదే!

2. హరికథాకథనమున నీ యతులశక్తి
స్వర్ణ కంకణ ఘంటికా - స్వనము దెలుపు
గొలిచి యమృతంబు దేవతా - వళికినిచ్చు
చంద్రునకు నీవిధమ్ము మే - ల్జను ఘటించు
ఇతో వ్యధిక మాధురీ మృదుల బంధ సంధానజా
జ్ఞానోహర కథాదికం బహుళ మోద మాపాదయే॥
నిరచ్య కవిచంద్ర! తద్దిగిభ భూషాయితాం
యశో విమల మల్లికాకుసుమ మాలికా హేళికాం

ఏలూరు
18—11—47

శ్రీ వెంకట పార్థసారథి కవు
శతావధానులు

శ్రీ కొండపల్లి ముద్రాశాల, రాజమండ్రి.